

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 335

ఆదివారం 25-2-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 335

SUNDAY Special

ఆదివారం 25-2-2024


SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



భారత్ తడబాటు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ తడబాటుకు గురైంది. ఇంగ్లండ్ 353 పరుగులు చేయగా.. టీమిండియా 7 వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది.

- వివరాలు 10లో



'బ్రహ్మోస్'తో యుద్ధ నౌకలకు

మరింత బలం

ప్రతి యుద్ధ నౌకలోనూ బ్రహ్మోస్ క్షిపణులను రక్షణ శాఖ ఏర్పాటు చేయనుంది. 200 మిసైల్స్ కొనుగోలు కోసం బ్రహ్మోస్ ఏరోస్పేస్‌తో భారత రక్షణ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది.

- వివరాలు 5లో



అమాయకుల ఇళ్లపైకే బుల్డోజర్లు

యూపీ సర్కార్ అమాయకుల ఇళ్లను కూల్చి వేస్తోందని.. నేరగాళ్లు తప్పించుకుంటున్నారని కాంగ్రెస్ నేత ప్రియాంక మండిపడ్డారు.


వివరాలు 6లో ▸



నాలుగు రాష్ట్రాల్లో పొత్తు

ఢిల్లీ, గుజరాత్, గోవా, హరియాణాలో కాంగ్రెస్, ఆప్ మధ్య పొత్తు ఖరారైంది. పంజాబ్‌లో విడిగానే పోటీపడనున్నాయి.

వివరాలు 6లో ▸



చెరువులోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

ఉత్తరప్రదేశ్‌లోని కాజ్‌గంజ్ జిల్లాలో ట్రాక్టర్ చెరువులోకి దూసుకెళ్లడంతో అందులో ప్రయాణిస్తున్న 24 మంది మరణించారు.

వివరాలు 6లో ▸



జాహ్నవి కేసుపై మళ్లీ సమీక్ష

జాహ్నవి కేసులో 'ప్రాసిక్యూషన్' నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత కాన్సులేట్ కార్యాలయం అమెరికా పోలీసులను కోరింది.

వివరాలు 6లో ▸


భలే మాంచి చౌక బేరమూ!

జనసేనతో చంద్రబాబు డీల్

కేవలం 24 అసెంబ్లీ, 3 పార్లమెంట్ స్థానాలు

నిరాశ, నిస్పృహల్లో జనసైనికులు

- ఊరించి ఉస్సూరుమనిపించారని ఆగ్రహం.. ఐదుగురి పేర్లు మాత్రమే ప్రకటించిన పవన్ కళ్యాణ్
- 94 అసెంబ్లీ అభ్యర్థుల పేర్లతో టీడీపీ జాబితా
- భయపడ్డట్టుగానే బలహీనత బహిర్గతం
- ఖరారు చేసిన సీట్లలో 52 సీట్లు ఓసీలకే
- తొలి జాబితాలోనే 21 మంది కమ్మ సామాజిక వర్గం వారికి చోటు
- బీసీలకు కేవలం 18.. మైనారిటీలకు ఒకే ఒక్క స్థానం
- కేవలం పది మంది మహిళలకే చోటు


టీడీపీ, జనసేన అభ్యర్థుల జాబితాలతో పవన్ కళ్యాణ్, చంద్రబాబు

సాక్షి, అమరావతి: అందరూ అనుకుంటున్నట్లుగానే జరిగింది. జనసేనను కేవలం 24 స్థానాలకే పరిమితం చేయడంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సక్సెస్ అయ్యారు. పవన్ కళ్యాణ్‌కు ఏం చెప్పారో.. ఏం ఆశ చూపారో కానీ.. పాతిక శాతానికి పైగా సీట్లు ఆశిస్తున్న జనసేన నేతల ఆశలపై నీళ్లు చల్లారు. ఈ మాత్రం సీట్ల కోసం ఇన్నాళ్ల నుంచి ఇంత హంగామా ఎందుకని, ఇలాగైతే రాజ్యాధికారం ఎలా సాధ్యమవుతుందని ఆ పార్టీ నేతలు పవన్ తీరుపై నిప్పులు చెరుగుతున్నారు. టీడీపీ–జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉండవల్లిలోని తన నివాసంలో విడుదల చేశారు. సీట్ల విషయంలో తాము చాలాసార్లు చర్చలు జరిపామని తెలిపారు. తొలి జాబితాలో 99 మంది అభ్యర్థులను ఎంపిక చేశామని, ఇందులో టీడీపీ నుంచి 94 మంది ఉన్నారని తెలిపారు. జనసేన 24 అసెంబ్లీ, 3 పార్లమెంటు సీట్లలో పోటీ చేస్తుందన్నారు. ఇలా వారిద్దరూ కలిసి ఉమ్మడి జాబితా విడుదల చేయగానే జనసేన నేతలు ఎక్కడికక్కడ భగ్గుమన్నారు. సీట్ల సంఖ్యలో బాబు చెప్పినట్టే తలూపుతూ తమ అధినేత పవన్ చారిత్రక తప్పిదం చేస్తున్నారని మండిపడ్డారు. పొత్తు పేరుతో జనసేన పార్టీని చంద్రబాబుకు హోల్ సేల్‌గా తాకట్టు పెట్టేశారని దుమ్మెత్తిపోశారు. రెండేళ్లుగా

మిగతా 7వ పేజీలో ▶

టీడీపీలో ఆగ్రహ జ్వాల

- చంద్రబాబు ఫ్లెక్సీలపై చెప్పులతో దాడి.. బాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు
- పలుచోట్ల మూకుమ్మడి రాజీనామాలు.. పార్టీ జెండాలు తగలబెడుతున్న కేడర్
- డబ్బున్న వారికే సీట్లిచ్చారని ఆగ్రహం.. పసుపు చొక్కాను సముద్రంలో కలిపిన శివరామరాజు

7లో


చిత్తూరు జిల్లా బి.కొత్తకోటలో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ వర్గీయులు

ఫ్యాక్ట్‌చెక్

ఉత్తరాంధ్రపై ఉత్తమాటలెందుకు?


- ఈ ప్రాంతం సాగునీటి ప్రాజెక్టులకు టీడీపీ పాలనలో పైసా కూడా విదల్చలేదు
- వైఎస్సార్ హయాంలోనే జలయజ్ఞం ప్రారంభం
- ఆ తర్వాత సాగునీటి ప్రాజెక్టులపై మీ బాబు నిర్లక్ష్యం
- వైఎస్ జగన్ సీఎం అయ్యాకే మళ్లీ పనుల పునఃప్రారంభం
- నిజాలు దాచి అసత్యాలు వల్లిస్తే ఎలా రామోజీ?

- వివరాలు 9లో

బాబుపై భక్తితోనే ఈ ఉన్మాద రాతలు

- పుష్కరాల వేళ ఆలయాలు కూల్చేసింది చంద్రబాబు కాదా?
- ఆ ప్రభుత్వ దురాగతాలను ఎందుకు ఎండగట్టలేదు రామోజీ?
- అప్పుడు భక్తుల మనోభావాలు దెబ్బతిన్నా కిమ్మనలేదెందుకు?
- వాటన్నింటినీ పునరుద్ధరించి ప్రారంభించింది జగన్ ప్రభుత్వంలోనే కదా..
- కరోనా కల్లోల వేళ అరాచక శక్తుల దుష్ట చర్యలకు ప్రభుత్వంపై నిందలా?

- వివరాలు 3లో



సంతకాలు చేస్తారా.. చస్తారా?

గురివింద రామోజీ-4

- తుపాకి గురిపెట్టి 'మార్గదర్శి' సహ వ్యవస్థాపకుడు జీజే రెడ్డి కుమారులకు రామోజీ బెదిరింపు
- ఫోర్జరీ సంతకాలతో అక్రమంగా షేర్ల బదిలీ
- రూ.1,59,69,600 విలువైన 288 షేర్ల బదిలీ
- న్యాయపోరాటం చేస్తున్న జీజే రెడ్డి కుటుంబం
- జీజే రెడ్డి కుమారుల ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు
- ఏ-1గా రామోజీ, ఏ-2గా శైలజా కిరణ్‌పై కేసు నమోదు

9లో

నేడు మంగళగిరి ఎయిమ్స్

జాతికి అంకితం



గుంటూరు జిల్లా మంగళగిరిలో నిర్మించిన ఎయిమ్స్‌ను ప్రధాని మోదీ ఆదివారం రాజ్‌కోట్ నుంచి వర్చువల్‌గా జాతికి అంకితం చేయనున్నారు. అలాగే విశాఖలోని పెదవాల్తేరు వద్ద స్టేట్ ఫుడ్ ల్యాబ్ క్యాంపస్‌లో నిర్మించిన మైక్రోబయాలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌తో పాటు మరో 4 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ప్రధాని ప్రారంభిస్తారు.

-2లో

నేడే గ్రూప్-2 ప్రిలిమ్స్

- రాష్ట్రవ్యాప్తంగా 1,327 కేంద్రాల్లో పరీక్ష
- ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు..
- పర్యవేక్షణకు 24 మంది ఐఏఎస్ అధికారులు.. ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు
- అధికారులతో సీఎస్ జవహర్‌రెడ్డి సమీక్ష



-2లో

జూలై 1 నుంచి

'భారత' చట్టాలు

వలసపాలన నాటి నేర న్యాయ వ్యవస్థ చట్టాలను సంస్కరించి నేటి ఆధునిక సమాజ అవసరాలకు తగ్గట్లుగా కేంద్రం రూపొందించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యా చట్టాలు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన నిబంధనలు మాత్రం ఇప్పుడే అమలుకావు.



-6లో



ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

బతుకు బండికి సర్కారే ఇంధనం



నేను దివ్యాంగుడిని. నాకు పదో తరగతి చదువుతున్న సమయంలో అంగ వైకల్యం ఏర్పడింది. విశాఖ కేజీహెచ్‌లో వైద్యం పొందడంతో ఆరోగ్యం బాగు పడింది. డిగ్రీ చదువుతున్న సమయంలో 2014లో మా బంధువుల అమ్మాయి పూర్ణమ్మతో వివాహం అయింది. మాకు పిల్లలు లేరు. కొన్నాళ్లు గడిచాక మళ్లీ రెండు కాళ్లకు అంగవైకల్యం ఏర్పడింది. దీంతో డిగ్రీ ద్వితీయ సంవత్సరంతో మానేశాను. మాలాంటి వారికి గతంలో ఏ ప్రభుత్వం అందించని సహాయం ఈ ప్రభుత్వ పాలనలో లభిస్తోంది. మాది అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం ఎం.నిట్టాపుట్టు గ్రామం. మాకున్న ఎకరం బంజరు భూమిలో వ్యవసాయం చేయగా వచ్చే తిండి గింజలతో, నా భార్య కూలి సొమ్ముతో గతంలో కష్టంగా జీవనం సాగించేవాళ్లం. నాకు 84 శాతం అంగవైకల్యం ఉందని వైద్యుల ధ్రువీకరణతో ఈ ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ మంజూరు చేసింది. ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్ ఇంటికి వచ్చి ఆ మొత్తాన్ని అందిస్తున్నాడు. విభిన్న ప్రతిభావంతుల కేటగిరీలో దరఖాస్తు చేసుకున్న వెంటనే ఈ ప్రభుత్వం రూ.లక్ష విలువ చేసే మూడు చక్రాల స్కూటీని మంజూరు చేసింది. ఏటా రైతు భరోసా కింద రూ.13,500 వస్తోంది. డ్వాక్రా సంఘంలో నా భార్య కొంత అప్పు తీసుకోగా సున్నా వడ్డీతో లబ్ధి చేకూరింది. మా నాన్నకు కూడా వృద్ధాప్య పింఛన్ వస్తోంది. ప్రభుత్వ సాయంతో మా జీవితం సాఫీగా సాగుతోంది. సీఎం జగన్ ప్రభుత్వమే మా జీవితాన్ని నడిపిస్తున్నారు. ఆయనకు రుణపడి ఉంటాం.

– పరదాని జగన్నాథం, ఎం.నిట్టాపుట్టు

(చుక్కల వెంకటరమణ, విలేకరి, జి.మాడుగుల)

అనాథనైన నాకు పెద్ద దిక్కయ్యారు



మా ఆయన సీతారాం పదేళ్ల క్రితం కన్ను మూశారు. ఆయన చనిపోయిన కొద్ది రోజులకే మా నాన్న భీముడు, అమ్మ లచ్చమ్మ కూడా వరుసగా కాలం చేశారు. పిల్లలు లేని నేను అనాథగా మిగిలిపోయాను. బతుకు తెరువుకోసం శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం గులివిందలపేటలో చిన్నపాటి పనులు చేసుకునేదాన్ని. నిరుపేదరాలినైన నాకు మా గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ దయతో ఓ ఇంటిని సమకూర్చి అందులో ఉండమని చెప్పారు. ఇటీవల అనారోగ్యం కారణంగా పని చేయలేకపోతున్నాను. ముఖ్యమంత్రి జగనన్న ఇస్తున్న పింఛన్ నాకు ఇప్పుడు అండగా నిలిచింది. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఒకటో తేదీ ఉదయాన్నే మా వలంటీర్ ఆ మొత్తాన్ని నా చేతిలో పెడుతున్నారు. రేషన్ బియ్యం ఉచితంగా అందుతున్నాయి. నాకు అవసరమైన మందులు ప్రతి నెలా 104 వాహనం ద్వారా ఉచితంగా సమకూరుతున్నాయి. ఈ ప్రభుత్వం దయతోనే నా అన్నవారు ఎవరూ లేకపోయినా చీకూ చింతా లేకుండా జీవనం సాగిపోతోంది. ముఖ్యమంత్రి జగన్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటాను.

– చింతాడ లక్ష్మి, గులివిందలపేట

(అల్లు నరసింహారావు విలేకరి, కొత్తూరు)

కష్టకాలంలో 'ఆసరా'గా నిలిచారు



మాది నిరుపేద కుటుంబం. నా భర్త వడివేలు కూరగాయల దుకాణంలో కూలీగా పని చేసేవాడు. కరోనా సమయంలో వ్యాపారాలు బంద్ కావడంతో పూట గడవక ఇబ్బందులు పడ్డాం. ఆ సమయంలో వైఎస్సార్ ఆసరా పథకం మా కుటుంబాన్ని ఆదుకుంది. రూ.12 వేలతో తిరుపతి జిల్లా కోటలోని మా కాలనీలోనే కూరగాయల బండి పెట్టుకుని వ్యాపారం ప్రారంభించాం. తాజా కూరగాయలు అమ్ముతూ వ్యాపారాన్ని విస్తరించాం. జగనన్న తోడు పథకంలో అదనంగా మరో రూ.10 వేలు వచ్చాయి. ఆ డబ్బులను కూడా వ్యాపారానికి ఉపయోగించాం. దీంతో మా జీవితం గాడిలో పడింది. అప్పులు తీర్చుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకున్నాం. వైఎస్సార్ ఆసరాలో నాలుగేళ్లు సాయం అందింది. హైస్కూల్ చదువుతున్న మా అబ్బాయికి అమ్మఒడిలో ఏడాదికి రూ.15 వేలు వస్తోంది. జగనన్న లే అవుట్‌లో మాకు ఇంటి స్థలం కేటాయించారు. ఉన్నంతలో వ్యాపారం చేసుకుంటూ ఆనందంగా బతుకుతున్నాం. మాలాంటి పేదవాళ్లకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– పేట పావని, కోట

(యాకసిరి మధు, విలేకరి, కోట)

28న వైఎస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ జమ

- మూడో విడతలో 53.58 లక్షల మందికి రూ.1078.36 కోట్లు రైతు భరోసా జమ
- ఒక్కొక్కరికి రూ.67,500 చొప్పున ఐదేళ్లలో రూ.34,288.17 కోట్ల పెట్టుబడి సాయం
- ఇచ్చిన హామీకంటే ప్రతి రైతుకూ రూ.17,500 ఎక్కువ అందించిన సీఎం జగన్
- రబీ 2021–22, ఖరీఫ్–2022కు సంబంధించి 10.79 లక్షల మందికి రూ.215.98 కోట్ల సున్నా వడ్డీ రాయితీ
- సున్నా వడ్డీ రాయితీ కింద ఐదేళ్లలో 84.67 లక్షల మందికి రూ.2,050.53 కోట్ల లబ్ధి
- తాడేపల్లి నుంచి బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాలకు జమ చేయనున్న సీఎం జగన్



సాక్షి, అమరావతి: వైఎస్సార్ రైతు భరోసా కింద 2023–24 సీజన్ మూడో విడత పెట్టుబడి సాయంతో పాటు రబీ–2021–22, ఖరీఫ్–2022 సీజన్‌లో అర్హత పొందిన రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ రాయితీ సొమ్ముల పంపిణీకి రంగం సిద్ధమైంది. రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ కింద 64.37 లక్షల రైతు కుటుంబాలకు రూ.1,294.34 కోట్ల సాయం అందించనున్నారు. మూడో విడత రైతు భరోసా కింద 53.58 లక్షల మందికి రూ.1,078.36 కోట్లు సాయమందిస్తారు. రబీ 2021–22, ఖరీఫ్–2022కు సంబంధించి 10.79 లక్షల మందికి రూ.215.98 కోట్ల సున్నా వడ్డీ రాయితీ సొమ్ము అందిస్తారు. ఈ నెల 28న తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి ఈ సొమ్ము జమ చేయనున్నారు.

ఒక్కో రైతు కుటుంబానికి రూ.67,500

ఎన్నికలకు ముందు ఏటా రూ.12,500 చొప్పున ఐదేళ్లలో రూ.50 వేల సాయం ఇస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన వెంటనే అంతకంటే మిన్నగా ఏటా 3 విడతల్లో రూ.13,500 చొప్పున ఐదేళ్లలో రూ.67,500 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఇచ్చిన హామీకంటే రూ.17,500 ఎక్కువగా ప్రతి రైతుకూ సాయం అందించి సీఎం జగన్ రైతన్నల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు. భూ విస్తీర్ణంతో ముడిపెట్టకుండా చివరికి 5 సెంట్ల భూమి ఉన్న రైతుకు సైతం రూ.13,500 చొప్పున ఏటా పెట్టుబడి సాయం అందిస్తున్నారు. ఇలా 2019–20లో 46,69,375 మందికి రూ.6,173 కోట్లు, 2020–21లో 51,59,045 మందికి రూ.6,928 కోట్లు, 2021–22లో 52,38,517 మందికి రూ.7,016.59 కోట్లు, 2022– 23లో 51,40,943 మందికి రూ.6,944.50 కోట్లు చొప్పున పెట్టుబడి సాయం అందించారు.

2023-24లో గరిష్ఠంగా 53.58 లక్షల కుటుంబాలకు లబ్ధి

2023–24లో తొలి విడతలో 52,57,263 రైతు కుటుంబాలకు రూ.3,942.95 కోట్లు, రెండో విడతలో 53,52,905 కుటుంబాలకు రూ.2,204.77 కోట్లు సాయం అందించారు. కాగా మూడో విడతలో 53,58,368 రైతు కుటుంబాలకు రూ.1,078.36 కోట్లు జమచేయనున్నారు. లబ్ధిదారుల్లో 51,00,063 మంది భూ యజమానులు కాగా, భూమి లేని ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ సాగుదారులు 1,64,705 మంది, దేవదాయ, అటవీ భూమి సాగుదారులు 93,600 మంది ఉన్నారు. తొలి విడతతో పోల్చుకుంటే రెండో విడతలో 95,642 మంది పెరగ్గా, రెండో విడతతో పోల్చుకుంటే మూడో విడతలో మరో 5,463 మంది పెరిగారు. మూడో విడత సాయంతో కలిపి ఈ ఏడాది 53.58 లక్షల మందికి రూ.7,226.08 కోట్ల పెట్టుబడి సాయం అందించగా, ఈ ఐదేళ్లలో సగటున 51.13 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.67,500 చొప్పున రూ.34,288.17 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించినట్టవుతుంది.

క్రమం తప్పకుండా సున్నా వడ్డీ రాయితీ

వడ్డీ భారం తగ్గించడంతో పాటు రైతుల్లో ఆర్థిక క్రమశిక్షణ తీసుకురావడమే లక్ష్యంగా 2019 ఖరీఫ్ సీజన్ నుంచి వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోంది. సీజన్‌లో రూ.లక్ష లోపు తీసుకున్న రుణాన్ని ఏడాది లోపు చెల్లించిన వారిలో ఈ క్రాప్ ప్రామాణికంగా అర్హులైన రైతుల పొదుపు ఖాతాలకు సీజన్ చివర్లో సున్నా వడ్డీ రాయితీని ఈ ప్రభుత్వం జమ చేస్తోంది. ఇలా ఇప్పటి వరకు 73.88 లక్షల రైతు కుటుంబాలకు రూ.1,834.55 కోట్లు చెల్లించింది. ఈ మొత్తంలో చంద్రబాబు ఆయన పాలించిన ఐదేళ్లలో 39.07 లక్షల మంది రైతులకు ఎగ్గొట్టిన రూ.1,180.66 కోట్లు కూడా ఉన్నాయి.

తాజాగా రబీ –2021–22 సీజన్‌లో అర్హత పొందిన 4.48 లక్షల మంది రైతులకు రూ.84.30 కోట్లు, ఖరీఫ్–2022 సీజన్‌లో అర్హత పొందిన 6.31లక్షల మందికి రూ.131.68 కోట్లు వెరసి 10.79 లక్షల మందికి రూ.215.98 కోట్లు జమ చేయనున్నారు. తాజాగా జమ చేసే మొత్తంతో కలిపి ఈ ఐదేళ్లలో 84.67 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.2,050.53 కోట్లు జమ చేశారు. అదే చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 40.61 లక్షల మందికి రూ.685.46 కోట్ల వడ్డీ రాయితీని మాత్రమే చెల్లించారు. గత ప్రభుత్వంతో పోలిస్తే రైతుల సంఖ్య రెట్టింపు కాగా, వడ్డీ రాయితీ సొమ్ము మూడు రెట్లు ఎక్కువగా అందించినట్టయింది.

ఇచ్చిన మాట కంటే ఎక్కువగా ఇస్తున్న సీఎం జగన్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీకంటే మిన్నగా వైఎస్సార్ రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించి రైతులకు అండగా నిలిచారు. ఇప్పటికే రూ.65,500 చొప్పున సాయం అందించగా, మిగిలిన సాయం ఈ నెల 28న జమ చేస్తున్నాం. తాజా సాయంతో కలిపి ఈ 5 ఏళ్లలో 34,288 కోట్ల పెట్టుబడి సాయం అందించినట్టయ్యింది. రైతు రుణ మాఫీ, అన్నదాత సుఖీభవ పథకాల కింద చంద్రబాబు రైతులకు ఇచ్చిన సాయంకంటే రెట్టింపు సాయం ఒక్క రైతు భరోసా పథకం కిందే ఇచ్చాం.

– కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి

నేడు మంగళగిరి ఎయిమ్స్ జాతికి అంకితం

- మైక్రోబయాలజీ, మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ల ప్రారంభం
- రూ.233 కోట్లతో 9 క్రిటికల్ కేర్ బ్లాక్‌లకూ శంకుస్థాపన
- వర్చువల్‌గా కార్యక్రమాలను నిర్వహించనున్న ప్రధాని మోదీ

సాక్షి, అమరావతి: మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థాన్(ఎయిమ్స్)ను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాజ్‌కోట్ నుంచి వర్చువల్‌గా జాతికి అంకితం చేయనున్నారు. రూ.1618.23 కోట్లతో 183.11 ఎకరాల్లో 960 పడకలతో ఎయిమ్స్‌ని నిర్మించారు. ఇందులో 125 సీట్లతో కూడిన వైద్య కళాశాల ఉంది. విశాఖ పెదవాల్తేరు వద్ద స్టేట్ ఫుడ్ ల్యాబ్ క్యాంపస్‌లో రూ.4.76 కోట్లతో నిర్మించిన మైక్రోబయాలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌తో పాటు రూ.2.07 కోట్ల విలువైన మరో 4 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ప్రధాని ప్రారంభిస్తారు. అలాగే ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌లో భాగంగా రూ.230 కోట్ల విలువైన 9 క్రిటికల్ కేర్ బ్లాక్‌లకు కూడా ప్రధాని వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. వీటిలో ప్రధానంగా వైఎస్సార్, నెల్లూరు, శ్రీకాకుళం, తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు, విజయనగరం జిల్లాల్లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో రూ.23.75 కోట్ల చొప్పున, తెనాలి జిల్లా ఆస్పత్రిలో రూ.44.50 కోట్లు, హిందూపూర్ జిల్లా ఆస్పత్రిలో రూ.22.25 కోట్లతో చేపట్టనున్న క్రిటికల్ కేర్ బ్లాకుల్ని నిర్మించనున్నారు.

ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకోండి

స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు



ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లపై వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు ఎయిమ్స్ పరిపాలన భవన్‌లో శనివారం అధికారులతో సమీక్షించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, డాక్టర్ భారతీప్రవీణ్ పవార్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినీ పాల్గొంటారని, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని కృష్ణబాబు సూచించారు. అనంతరం ఎయిమ్స్ ప్రాంగణంలోని సభా వేదికను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమీక్షలో ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ మురళీధర్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జె నివాస్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ (ట్రైనింగ్–నేకో) నిధి కేసర్వాని, ఎయిమ్స్ డైరెక్టర్, సీఈవో డాక్టర్ మధబానంద కర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర)/రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ) : వాల్తేర్ డివిజన్ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు 26న ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారని వాల్తేర్ డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. అదే రోజు ప్రధాని దేశవ్యాప్తంగా 554 రైల్వేస్టేషన్‌ల ఆధునికీకరణ, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. వాల్తేర్ డివిజన్ పరిధిలో 443.47 కోట్లతో అమృత్ భారత్ పథకం కింద కొత్తవలస, సింహాచలం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్, నౌపడ జంక్షన్, పర్లాకిమిడి, బొబ్బిలి జంక్షన్, పార్వతీపురం, అరకు, రాయగడ స్టేషన్లతో పాటు ఒడిశాలో జయ్‌పూర్, కోరాపుట్ స్టేషన్‌ల ఆధునికీకరణ చేపట్టనున్నారు. పలాస–విశాఖ సెక్షన్‌లో రూ.218 కోట్లతో నిర్మించనున్న 4 ఆర్‌ఓబీలకు శంకుస్థాపన చేస్తారని డీఆర్ఎం చెప్పారు.

గుణదల రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి..

గుణదల రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనులకు ప్రధాని వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారని విజయవాడ రైల్వే డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ తెలిపారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

సరుకు రవాణా ఇక రయ్ రయ్



- రాష్ట్రం మీదుగా రెండు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు
- విజయవాడ-ఇటార్సీ కారిడార్‌కు తాజాగా ప్రతిపాదన
- డీపీఆర్ రూపొందించాలని ఆదేశించిన రైల్వే శాఖ
- పోర్టులు, జాతీయ రహదారులను అనుసంధానిస్తూ రైల్వే కారిడార్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ఊతమిచ్చేలా సరుకు రవాణా దిశగా కీలక ముందడుగు పడింది. ప్రత్యేకంగా సరుకు రవాణా కోసం డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ల నిర్మాణానికి రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఇప్పటికే విజయవాడ–ఖరగ్‌పూర్ ఫ్రైట్ కారిడార్ ప్రాజెక్ట్ సన్నాహక పనులు ప్రారంభం కాగా... తాజాగా విజయవాడ–నాగ్‌పూర్–ఇటార్సీ ఫ్రైట్ కారిడార్‌కు రైల్వే శాఖ ఆమోదించింది. ఈ మేరకు సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక(డీపీఆర్) రూపొందించాలని ఆదేశించింది. దీంతో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీఎఫ్‌సీసీఐఎల్) కార్యాచరణను వేగవంతం చేసింది. ప్రస్తుతం గంటకు గరిష్ఠంగా 75 కి.మీ. వేగంతో సాగుతున్న సరుకు రవాణా.. ఈ కారిడార్ల నిర్మాణం తరువాత గంటకు 125 కి.మీ. వేగానికి చేరుతుంది. తూర్పు, మధ్య భారతాలను అనుసంధానిస్తూ నిర్మించనున్న ఈ రెండు ఫ్రైట్ కారిడార్లతో రాష్ట్రంలో సరుకు రవాణా ఊపందుకోనుంది. ఏపీలో పోర్టుల ద్వారా ఎగుమతి, దిగుమతి వాణిజ్యం అమాంతంగా పెరగడంతోపాటు పోర్టు అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతుంది.

రూ.44 వేల కోట్లతో ఈస్ట్ కోస్ట్ కారిడార్

తూర్పు తీరం ప్రాంతంలో గల పోర్టులను అనుసంధానిస్తూ సరుకు రవాణా కోసం ప్రత్యేకంగా ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ నిర్మాణాన్ని రైల్వే శాఖ చేపట్టింది. విజయవాడ నుంచి ఖరగ్‌పూర్ వరకు మొత్తం 1,115 కి.మీ. ఈ ఫ్రైట్ కారిడార్ కోసం డీపీఆర్‌ను ఖరారు చేసింది. రూ.44వేల కోట్లతో దీని నిర్మాణాన్ని ఆమోదించింది. ఏపీలోని బందరు, కాకినాడ, గంగవరం, విశాఖ, మూలాపేట పోర్టుతో పాటు ఒడిశాలోని గోపాల్‌పూర్, ధమ్రా, పారాదీప్ పోర్టులను అనుసంధానిస్తూ దీనిని నిర్మిస్తారు. విశాఖపట్నం, కాకినాడ పారిశ్రామిక ప్రాంతాలతో కూడిన విశాఖపట్నం–చెన్నై పారిశ్రామిక కారిడార్‌తోపాటు పశ్చిమ బెంగాల్‌లోని కాళీనగర్ పారిశ్రామిక ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి ఈ కారిడార్ దోహదపడుతుంది. ఈ కారిడార్ సర్వే పనులను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసి పనులు ప్రారంభిస్తారు.

975 కి.మీ. సౌత్‌వెస్ట్ కారిడార్

ఆంధ్రప్రదేశ్ ద్వారా దక్షిణ, మధ్య భారతాలను అనుసంధానిస్తూ సౌత్ వెస్ట్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ నిర్మించాలని రైల్వే శాఖ తాజాగా నిర్ణయించింది. విజయవాడ నుంచి నాగపూర్ (మహారాష్ట్ర) మీదుగా ఇటార్సీ (మధ్యప్రదేశ్) వరకు మొత్తం 975 కి.మీ. మేర ఈ కారిడార్ నిర్మిస్తారు. అందుకోసం డీపీఆర్ రూపొందించాలని రైల్వే శాఖ ఇటీవల ఆదేశించింది. డీపీఆర్ రూపొందించిన తరువాత ప్రాజెక్ట్ అంచనా వ్యయంపై తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రధానంగా సముద్ర తీరం లేని మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతాన్ని తూర్పు తీరంలోని పోర్టులతో అనుసంధానిస్తూ ఈ కారిడార్‌ను నిర్మిస్తారు. డీపీఆర్ త్వరగా ఖరారు చేసి 2030 నాటికి ఈ కారిడార్‌ను నిర్మాణాన్ని కూడా పూర్తి చేయాలని రైల్వే శాఖ భావిస్తోంది.

నేడే గ్రూప్-2 ప్రిలిమ్స్

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నిర్వహించనున్న గ్రూప్–2 ప్రిలిమ్స్‌కు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) డా.కేఎస్ జవహర్‌రెడ్డి చెప్పారు. శనివారం ఆయన కలెక్టర్లు, ఎస్పీలు, ఏపీపీఎస్సీ అధికారులతో వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. గ్రూప్–2 ప్రిలిమ్స్ నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,327 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. నిరంతర పర్యవేక్షణ కోసం 24 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు, 51 మంది ఏపీపీఎస్సీ అధికారులు, 450 మంది రూట్ అధికారులు, 1,330 మంది లైజనింగ్ అధికారులను నియమించినట్లు చెప్పారు. 24,142 మంది ఇన్విజిలేటర్లు, మరో 8,500 మంది ఇతర సిబ్బందిని ఆయా పరీక్షా కేంద్రాల్లో నియమించామన్నారు. పటిష్ట బందోబస్తు కోసం 3,971 మంది పోలీస్ సిబ్బంది.. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాలు తదితర మెటీరియల్‌ను సురక్షితంగా తరలించేందుకు 900 మంది ఎస్కార్ట్ సిబ్బందిని నియమించామని చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాలను సీసీటీవీ కెమెరాలతో అనుసంధానించామన్నారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరిరక్షణకు విద్యార్థి సైన్యం

'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రాజెక్ట్'కు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం

- పైలట్ ప్రాజెక్ట్‌గా నవోదయ, ఏకలవ్య, కేంద్రీయ విద్యాలయాల్లో అమలు
- మట్టి నమూనాల సేకరణ, విశ్లేషణపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు శిక్షణ



పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ర్యాలీ నిర్వహిస్తున్న 'ఏకలవ్య' విద్యార్థులు

సాక్షి, అమరావతి: ఎరువులు, పురుగు మందుల్ని మితిమీరి వినియోగించడం వల్ల దిగుబడులు రాక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున భూసార పరీక్షలు చేయిస్తూ ప్రతి రైతుకు సాయిల్ హెల్త్ కార్డులను అందజేస్తోంది. శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు తగిన మోతాదులో ఎరువులు, మందులు వాడేలా ఆర్బీకే స్థాయిలో అవగాహన కల్పిస్తోంది. తాజాగా మరో అడుగు ముందుకేసి భవిష్యత్ తరాలకు భూసార పరిరక్షణపై అవగాహన కల్పించేలా 'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రాజెక్ట్' చేపట్టింది. భవిష్యత్ తరాలకు భూసార పరిరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. విద్యార్థుల్లో ప్రకృతిపై ఆరాధన భావం పెంపొందించడం, వ్యవసాయంపై ఆసక్తి, ఉత్సుకత, రైతుల కష్టంపై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించడం, వారిపట్ల బాధ్యతాయుత ప్రేమ, సాగుపై ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ అమలు చేస్తోంది.

6–12వ తరగతి విద్యార్థులకు అవగాహన

తొలి దశలో రాష్ట్రంలోని 29 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 13 జవహర్ నవోదయ పాఠశాలలతో పాటు 8 కేంద్రీయ విద్యాలయాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా దీనిని చేపడుతున్నారు. విద్యా శాఖ సమన్వయంతో వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమం అమలు చేస్తోంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో 6 నుంచి 12వ తరగతి విద్యార్థులకు భూసార పరిరక్షణ–చేపట్టాల్సిన కార్యక్రమాలపై కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో అవగాహన కల్పిస్తారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులకు కూడా మట్టి నమూనాల సేకరణ, రసాయనిక విశ్లేషణ, యాప్ ద్వారా ఫలితాల నమోదు, సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీపై ఎస్‌హెచ్‌సీ మొబైల్ యాప్ ద్వారా శిక్షణ ఇస్తారు. ఇందుకు అవసరమైన సాయిల్ టెస్టింగ్ పరికరాలను పాఠశాలలకు సరఫరా చేస్తున్నారు. మట్టి నమూనాల సేకరణ, పరీక్ష, విశ్లేషణ కోసం ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేస్తున్నారు.

ప్రతి పాఠశాల పరిధిలో 50 నమూనాలు

ప్రతి పాఠశాల పరిధిలోని గ్రామంలో సీజన్‌కు 25 చొప్పున ఖరీఫ్, రబీ సీజన్లలో కనీసం 50 శాంపిల్స్‌కు తక్కువ కాకుండా సేకరించనున్నారు. వీటిని పాఠశాలలకు అందజేసిన సాయిల్ టెస్టింగ్ కిట్ ద్వారా విశ్లేషించి ఫలితాలను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ ప్రక్రియ ఏప్రిల్ 24వ తేదీలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. జూన్ 15న ఆయా పాఠశాలల పరిధిలోని గ్రామాల్లో సభలు నిర్వహించి రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేస్తారు. భూమిలో ఉండే పోషక లోపాలను వివరిస్తూ, కోల్పోయిన భూసారం తిరిగి పొందాలంటే భూమికి ఎలాంటి పోషకాలు అందించాలి, సాగువేళ ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు, పురుగుల మందులు వినియోగించాలి, ఎలాంటి యాజమాన్య పద్ధతులు పాటించాలనే అంశాలపై గ్రామసభల్లో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తారు.

విద్యార్థి దశ నుంచే ఆసక్తి



విద్యార్థి దశ నుంచే సాగు, రైతులపై గౌరవ భావం పెంపొందించడం, భూసారం పట్ల ఆసక్తి కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ చేపట్టింది. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే అన్ని పాఠశాలలకు విస్తరిస్తాం. ఈ ప్రాజెక్ట్ కింద విద్యార్థులే స్వయంగా మట్టి నమూనాలు సేకరించి, పాఠశాలకు అందించిన కిట్ ద్వారా భూసార పరీక్షలు చేస్తారు. మట్టిలో ఏ లోపం ఉందో గుర్తిస్తారు. దీనివల్ల భూసార పరిరక్షణపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కలుగుతుంది.

– చేవూరు హరికిరణ్, స్పెషల్ కమిషనర్, వ్యవసాయ శాఖ

ఇదండీ సంగతి



క్లుప్తంగా...

పరిపాలనా రాజధానిగా అనువైన ప్రాంతం విశాఖ

ఏపీఐటీఏ సీఈవో డీవీ రామకోటిరెడ్డి



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న రామకోటిరెడ్డి తదితరులు

మధురవాడ: పరిపాలనా రాజధానిగా విశాఖ పట్నం అన్ని విధాలా అనువైన ప్రాంతమని ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ (ఏపీఐటీఏ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ డీవీ రామకోటిరెడ్డి అన్నారు. మధురవాడలోని గాయత్రి ఇంజినీరింగ్ కళాశాలలో ఐఈటీఈ స్టూడెంట్ ఫోరం, గాయత్రి విద్యా పరిషత్ ఈసీఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'హార్డ్‌వేర్ ఎక్స్‌పో'ను ఆయన ప్రారంభించారు. సావనీర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ ఇప్పటికే రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా ఉందని, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్, పోర్టు, లాజిస్టిక్స్, ఎడ్యుకేషన్, టూరిజం అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, పెట్రోలియం, మైన్స్, ఐటీ వంటి వాటికి ప్రధాన కేంద్రంగా ఉందన్నారు. ఇన్ఫోసిస్, అదానీ వంటి కంపెనీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశాఖకు తీసుకొచ్చిందని వివరించారు. కాగా.. రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన 280 మంది 70 రకాల వర్కింగ్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ఎక్స్‌పోలో టాప్–10లో నిలిచిన నమూనాలకు స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్స్ అభివృద్ధి చేయడానికి అవసరం అయిన సహాయ సహకారాలను ప్రభుత్వం తరఫున అందిస్తామని కోటిరెడ్డి చెప్పారు. ప్రిన్సిపాల్ ఏబీ కోటేశ్వరరావు, డీన్ మంచికంటి శ్రీనివాస్, కో–ఆర్డినేటర్ కీర్తిప్రియ పాల్గొన్నారు.

ముస్లింలను మరోసారి దగా చేసిన చంద్రబాబు

ఏపీ హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్ మండిపాటు



సాక్షి, అమరావతి: ముస్లింలను చంద్రబాబు మరోసారి దారుణంగా దగా చేశారని, రానున్న ఎన్నికల కోసం టీడీపీ ప్రకటించిన 94 మంది అభ్యర్థుల జాబితాలో కేవలం ఒక్క ముస్లిం నాయకుడికి మాత్రమే అవకాశం కల్పించారని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ బీఎస్ గౌస్ లాజమ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు రాజకీయ జీవితమంతా ముస్లింలను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ఇటీవల ప్రకటించిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లలో ఆరుగురు ముస్లింలకు అవకాశం ఇవ్వడం గొప్ప విషయమన్నారు. క్యాబినెట్ నుంచి నామినేటెడ్ పదవుల వరకు ముస్లింలకు సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేస్తున్నారని, మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గౌస్ లాజమ్ వివరించారు. ఇప్పటికైనా టీడీపీలోని ముస్లిం నేతలు కళ్లు తెరిచి ఆ పార్టీకి రాజీనామా చేసి మైనారిటీలకు సముచిత స్థానం ఇస్తున్న వైఎస్సార్‌సీపీలోకి రావాలని ఆయన హితవు పలికారు.

27న రాష్ట్రంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యటన



సాక్షి, అమరావతి: పొత్తులపై తీవ్ర రాజకీయ చర్చ కొనసాగుతున్న ప్రస్తుత సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ నెల 27వ తేదీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. విశాఖపట్నం, విజయవాడ, ఏలూరులో జరుగనున్న బీజేపీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఢిల్లీ నుంచి నేరుగా విశాఖపట్నం చేరుకుని, అక్కడ వివిధ రంగాలకు సంబంధించిన విద్యావేత్తలతో మధ్యాహ్నం భేటీ అవుతారు. అనంతరం సాయంత్రం విజయవాడలోని ఓ ప్రముఖ హోటల్‌లో బీజేపీ రాష్ట్ర శాఖ కోర్ కమిటీతో సమావేశమవుతారు. అనంతరం ఏలూరుకు చేరుకుని అక్కడ ఐదు లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించిన పార్టీ బూత్ కమిటీ నాయకుల సమావేశంలో పాల్గొంటారు.

'సామాజిక అన్యాయం'పై మీ వైఖరేంటి?

చంద్రబాబు, పవన్‌లకు సోషల్ జస్టిస్ ఫోరం బహిరంగ లేఖ

సాక్షి, అమరావతి: 'దశాబ్దాల నుంచి సామాజిక అన్యాయానికి గురవుతున్న వర్గాలపట్ల మీ వైఖరి ఏమిటి? దీనిపై ఈ నెల 28వ తేదీన తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్న మీ ఉమ్మడి బహిరంగ సభా వేదిక నుంచి స్పష్టత ఇవ్వాలి' అని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లను సోషల్ జస్టిస్ ఫోరం(ఎస్‌జేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ విషయమై చంద్రబాబు, పవన్‌లకు శనివారం రాసిన బహిరంగ లేఖను ఎస్‌జేఎఫ్ రాష్ట్ర చైర్మన్ యర్రాకుల తులసీరామ్ యాదవ్, కన్వీనర్ రావి శ్రీనివాస్ మీడియాకు విడుదల చేశారు. రాష్ట్రంలో సామాజిక అన్యాయానికి గురవుతున్న వర్గాల వివరాలను ఇప్పటికే టీడీపీ, జనసేన పార్టీ కార్యాలయాలకు పలుమార్లు పంపించామని తెలిపారు. తమకు సామాజిక అన్యాయం జరుగుతోందని మొరపెట్టుకున్నప్పటికీ పాలక, ప్రతిపక్షాలు స్పందించకపోతే ప్రజాస్వామ్యంలో అన్యాయానికి గురవుతున్న వర్గాలకు న్యాయం ఎలా జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తంచేశారు. రిజర్వేషన్ల విషయంలో టీడీపీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందన్నారు.

బాబుపై భక్తితోనే ఉన్మాదరాతలు

కృష్ణా పుష్కరాలవేళ చంద్రబాబు ప్రభుత్వం పదుల సంఖ్యలో ఆలయాలు కూల్చేస్తే రామోజీకి చీమకుట్టినట్టయినా లేదు. అప్పుడు భక్తుల మనోభావాలు దెబ్బతిన్నట్టు ఆయనకు అనిపించలేదు. పచ్చ కళ్ల మత్తులో జోగుతున్న ఈనాడుకు నిలదీయాలన్న ధ్యాసే లేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని బాధ్యతగా పునరుద్ధరిస్తే కనీసం ప్రశంసించేందుకు కూడా మనసు రాలేదు. పైగా కరోనా కల్లోల వేళ కొన్ని అసాంఘిక శక్తులు చేసిన దుష్టచర్యలను ఆనాడే జగన్ హయాంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేస్తే ఇప్పుడు సర్కారును బాధ్యులను చేస్తూ ఈనాడులో వికృతరాతలు. ఎలాగోలా భక్తుల్లో అలజడి రేపితే మతఘర్షణలకు దారితీయదా... తద్వారా తెలుగుదేశానికి కలసిరాదా... ఈ ప్రభుత్వానికి అప్రదిష్ట కలగదా... అన్న ఉన్మాద రాతలకు తెగబడింది. 'జగన్ ఏలుబడిలో దేవుళ్లకూ రక్షణ కరవే' అంటూ ఓ అబద్ధాన్ని వండివార్చింది.



చంద్రబాబు హయాంలో పుష్కరాల పేరిట విజయవాడలో కూల్చివేసిన ఒక ఆలయం

పుష్కరాలవేళ నాడు ఆలయాలు కూల్చేసింది చంద్రబాబు కాదా...

- అప్పటి ప్రభుత్వ దురాగతాల్ని ఎందుకు ఎండగట్టలేదు రామోజీ?
- అప్పుడు భక్తుల మనోభావాలు దెబ్బతిన్నా కిమ్మనలేదెందుకు?
- వాటన్నింటినీ పునరుద్ధరించి ప్రారంభించింది జగన్ ప్రభుత్వంలోనే కదా...
- కరోనా కల్లోల వేళ అరాచక శక్తుల దుష్ట చర్యలకు ప్రభుత్వంపై నిందలా?
- అప్పట్లోనే వాటిని చక్కదిద్ది కట్టుదిట్ట చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో మతాల మధ్య చిచ్చు రేపేందుకు 'ఈనాడు' పూనుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వంపై దుష్ప్రచారానికి తెరతీసింది. తద్వారా తెలుగుదేశం పార్టీకి రాజకీయంగా ప్రయోజనం కల్పించేందుకు యత్నించింది. కరోనా విపత్కర వేళ ఎవరూ రోడ్డుపైకి రాలేకపోయిన రోజుల్లో వివిధ ఆలయాల్లో చోటు చేసుకున్న 26 దుస్సంఘటనలను ఉదహరిస్తూ దానికీ జగన్ ప్రభుత్వానికి ముడిపెట్టింది. 2020 మార్చి 12 నుంచి 2021 ఏప్రిల్ 16వ తేదీ మధ్య కొన్ని అసాంఘిక శక్తులు ఉద్దేశ పూర్వకంగా పనిగట్టుకొని ఆలయాల్లో కొన్ని దురాగతాలకు పాల్పడ్డాయి. వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వం ఆలయాల్లో స్వామివార్ల నిత్య పూజలకు, భక్తుల దర్శనాలకు ఎలాంటి విఘాతం కలగకుండా అప్పటికప్పుడే పునరుద్ధరణ చర్యలు చేపట్టింది. భవిష్యత్‌లో మరోచోట అలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. దేవదాయశాఖ పరిధిలోని అన్ని ఆలయాలతోపాటు ప్రైవేట్ యాజమాన్యాల పరిధిలోని ఆలయాల్లో యుద్ధప్రాతిపదికన సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. రాత్రివేళల్లో ఆలయాల వద్ద పోలీసు గస్తీని పెంచింది. తద్వారా రాష్ట్రంలో మరెక్కడా ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చేసింది. కానీ చంద్రబాబుపై తనకున్న 'స్వామి భక్తి'తో పూర్తిగా ఉన్మాదిగా మారిన 'ఈనాడు' ఇప్పుడు.. ఉద్దేశపూర్వకంగా చేసిన ఘటనలను మరోసారి తెరపైకి తీసుకువచ్చింది.

నాడు ఆలయాలు కూల్చేస్తే నోరెత్తలేదేమీ...

టీడీపీ హయాంలో పవిత్ర కృష్ణానదీ తీరాన విజయవాడ నగరంలో పదుల సంఖ్యలో పవిత్ర దేవాలయాలను అధికారికంగా కూల్చేశారు. ఆ సంఘటనలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నా.. 'ఈనాడు' కనీసం స్పందించనైనా లేదు. పైగా చంద్రబాబు ఓ గొప్ప విజనరీగా, దార్శనికుడిగా చూపిస్తూ ఆకాశానికెత్తేసింది. నాడు కూల్చేసిన ఆలయాలను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తిరిగి పునర్నిర్మించడంతో పాటు రాష్ట్రంలోని ఇతర దేవాలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టారు. కేవలం నాలుగున్నరేళ్లలోనే రాష్ట్ర వ్యాప్తంగా దేవదాయశాఖ రూ.539 కోట్లతో 815 పురాతన ఆలయాలను పునరుద్ధరించి, కొత్తగా ఆలయాలు నిర్మించింది. టీటీడీ ఆధ్వర్యంలో రాష్ట్రనలుమూలల 2,872 ఆలయాల నిర్మాణం శరవేగంగా సాగుతోంది.

దేవుడి ఆస్తుల రక్షణకు జగన్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు

- రాష్ట్రంలోని దేవుడి ఆస్తులు, విలువైన భూములు పెద్ద ఎత్తున ఆక్రమణలకు గురయ్యాయి. చట్టంలోని లొసుగులను అడ్డుపెట్టుకొని కొందరు పెత్తందార్లు దర్జాగా వాటిని కైంకర్యం చేసేశారు.
- అలాంటి దుశ్చర్యలను కట్టడి చేస్తూ జగన్ ప్రభుత్వం ఓ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఆక్రమణలపై కోర్టు ప్రక్రియ ద్వారా కాలయాపన లేకుండా ఆక్రమణదారునికి కేవలం ఒక నోటీసు ఇచ్చి... వారం రోజుల తర్వాత ఆ భూమిని స్వాధీనం చేసుకునే అధికారాన్ని ఆర్డినెన్స్ ద్వారా దేవదాయశాఖకు కట్టబెట్టింది.
- ఇప్పటి వరకు ఆ భూములు స్వాధీనం చేసుకోవడానికి దేవదాయ శాఖ అధికారులు ముందుగా ఎండోమెంట్ ట్రిబ్యునల్‌లో పిటీషన్ వేయాల్సి ఉండేది. ట్రిబ్యునల్ ఆక్రమణదారునికి సైతం తమ లాయర్ల ద్వారా వాదనలు వినిపించుకునే అవకాశమిచ్చింది. ట్రిబ్యునల్ దానిపై నిర్ణయం వెలువరించేవరకూ ఆ భూములు అనుభవించుకునే వెసులుబాటు ఆక్రమణదారులకే లభించేది.
- ఒకవేళ ట్రిబ్యునల్ దేవదాయశాఖకు అనుకూలంగా తీర్పునిస్తే, దానిపై మళ్లీ అప్పీల్ చేసుకుని కాలయాపన చేసే వెసులుబాటు ఆక్రమణదారులకుంది. దానివల్ల స్వాధీన ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చేది కాదు. కొత్త చట్టంతో దానికి కళ్లెం వేయగలిగింది.
- ఇంకోవైపు ఉమ్మడి, విభజిత ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ ఖజానా నుంచి తొలిసారి ఆలయ అభివృద్ధి పనులకు నేరుగా నిధులను మంజూరు చేసేలా చర్యలు చేపట్టింది.
- ఏడాదికి రూ.5 లక్షల లోపు ఆదాయం ఉండే ఆలయాలన్నింటినీ కేవలం ఆయా ఆలయాల వంశపారంపర్య ధర్మకర్తలకు, లేదంటే వంశపారంపర్య అర్చకులకు, ఇతర హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించేందుకు కూడా ఆదేశాలు జారీ చేసింది.
- రాష్ట్రంలోనూ ఆలయాల నిర్వహణ, దేవదాయ శాఖ నిర్వహణలోనూ రాజకీయ జోక్యాన్ని పూర్తిగా తగ్గిస్తూ వివిధ స్వామీజీలు, రిటైర్డు జడ్జిలు, రిటైర్డు దేవదాయ శాఖ అధికారులు సభ్యులుగా ఉండే ధార్మిక పరిషత్‌ను సుదీర్ఘకాలం తర్వాత 2022లో జగన్ ప్రభుత్వం రెండో విడత ఏర్పాటు చేసింది.

ఈనాడు రోత రాతల వెనుక బాబు హస్తం

- విజయవాడలో 40కిపైగా గుళ్లను చంద్రబాబు కూల్చారు
- వాటిని పునర్నిర్మించింది సీఎం జగనే
- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



సాక్షి, అమరావతి: పథకం ప్రకారం ఏదో ఒక వంకతో దేవదాయ శాఖపై బురద చల్లుతూ ఈనాడు రాస్తున్న రోత రాతల వెనుక చంద్రబాబు హస్తం ఉందేమోనని అనుమానం కలుగుతోందని ఉప ముఖ్యమంత్రి (దేవదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాలనలోనే రాష్ట్రంలోని దేవాలయాల సంరక్షణ, అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. గోదావరి పుష్కరాల్లో చంద్రబాబు స్నానాలు చేస్తూ తన అందచందాలను చూపించేందుకు చేసిన నిర్వాకం కారణంగా 29 మందికిపైగా చనిపోతే ఈనాడు పత్రిక కళ్లకు కనబడలేదని అన్నారు. కృష్ణా పుష్కరాల పేరుతో విజయవాడలో 40కుపైగా గుళ్లను చంద్రబాబు కూల్చివేసినా ఈనాడుకు చీమ కుట్టినట్టు కూడా అనిపించలేదన్నారు. చంద్రబాబు కూలగొట్టిన ఆలయాలను వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పునర్నిర్మించడంతోపాటు కోట్లాది రూపాయలతో రాష్ట్రంలోని అనేక దేవాలయాలను అభివృద్ధి చేస్తోందని, హిందూ ధర్మానికి విస్తృత ప్రచారం కల్పిస్తూ ప్రజల్లోకి తీసుకువెళుతోందని వివరించారు. 2019 నాటికి రాష్ట్రంలో 1,621 దేవాలయాలకు మాత్రమే ధూప దీప నైవేద్యాలు (డీడీఎన్) వర్తింపజేశారని, సీఎం జగన్ ప్రభుత్వం ఇప్పుడు 10 వేల దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలను ఇస్తోందని చెప్పారు. వంశపారంపర్య అర్చకత్వ హక్కులు కల్పించారన్నారు. దేవదాయ శాఖను ఎంతగా బలోపేతం చేస్తున్నామో ఈనాడు అధినేత రామోజీరావు తెలుసుకుంటే మంచిదని చెప్పారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా మహా కుంభాభిషేకం జరుపుతున్నామని, ఇది చరిత్ర పుటల్లోకి ఎక్కిందని తెలిపారు.

24 సీట్లే ఎక్కువని పవన్ భావించాడేమో

టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థుల జాబితా హాస్యాస్పదంగా ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. జనసేనకు 24 సీట్లే ఎక్కువని పవన్ భావించాడేమో? అని అన్నారు. పేదల పక్షాన నిలబడేందుకు సిద్ధం అని వైఎస్సార్‌సీపీ చెబుతుందని, మరి టీడీపీ, జనసేన కూటమి దేనికి సిద్ధం అని ఆయన ప్రశ్నించారు.

ఆ నిబంధన చట్ట విరుద్ధం

- దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అర్హతలపై హైకోర్టు కీలక తీర్పు
- మూడేళ్లు హైకోర్టులో ప్రాక్టీస్ చేసి ఉండాలన్న నిబంధన కొట్టివేత
- ఆ పోస్టుకు పిటిషనర్లను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశం
- సీజే నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు

సాక్షి, అమరావతి: దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ నియామకానికి అర్హతల విషయంలో హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అసిస్టెంట్ కమిషనర్ పదవికి దరఖాస్తు చేసుకునే వ్యక్తి తప్పనిసరిగా మూడేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి ఉండాలన్న నిబంధనను చట్ట విరుద్ధంగా ప్రకటించి, దానిని కొట్టేసింది. హైకోర్టులో కనీసం మూడేళ్లు న్యాయవాదిగా ఉంటే సరిపోతుందని దేవదాయ చట్టంలోని సెక్షన్ 4(5)(ఏ) చెబుతుంటే, అందుకు విరుద్ధంగా సర్వీసు నిబంధనల్లో రూల్ 3(5)(1) మాత్రం మూడేళ్లు న్యాయవాదిగా 'ప్రాక్టీస్' చేసి ఉండాలని చెబుతోందని తెలిపింది. సెక్షన్ 4(5)(ఏ)లో ఎక్కడా 'ప్రాక్టీస్' ప్రస్తావన లేదని, కేవలం హైకోర్టు న్యాయవాది అయితే చాలని మాత్రమే ఉందని, అందువల్ల రూల్ 3(5)(1) చట్ట విరుద్ధమని హైకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బార్ కౌన్సిల్‌లో ఎన్‌రోల్ అయిన ప్రతి వ్యక్తీ ఆ హైకోర్టు న్యాయవాది అవుతారని తెలిపింది. అసిస్టెంట్ కమిషనర్ పోస్టుకు పిటిషనర్లు ప్రతిభావంతులైతే వారి దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది.

హైకోర్టును ఆశ్రయించిన మహిళా న్యాయవాదులు

ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) 2021లో దేవదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానించింది. అభ్యర్థి తప్పనిసరిగా న్యాయ విద్యను అభ్యసించాలని, హిందూ మతాన్ని ఆచరిస్తుండాలని, మూడేళ్ల పాటు ఏపీ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి ఉండాలని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. ఈ పోస్టుకు చీరాల, గుంటూరు, బెజవాడ కోర్టుల న్యాయవాదుల సంఘంలో సభ్యులైన కర్రెద్దుల రేఖ, కాకి లలిత, మూలే మంజులాదేవి కూడా దరఖాస్తు చేసుకున్నారు. రాతపరీక్షకు, ఇంటర్వ్యూకు సైతం హాజరయ్యారు. అయితే హైకోర్టులో మూడేళ్లపాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయలేదన్న కారణంతో వారిని అసిస్టెంట్ కమిషనర్ పోస్టుకు పరిగణనలోకి తీసుకోలేదు. దీనిని సవాలు చేస్తూ రేఖ ఓ పిటిషన్, లలిత, మంజులాదేవి కలిసి మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు వ్యాజ్యాలపై సీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది.

చట్టంలో లేనిది నిబంధనలో ఉంది...

పిటిషనర్ల తరఫు న్యాయవాదులు జీవీ శివాజీ, పి.దుర్గాప్రసాద్ వాదనలు వినిపిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు, ధర్మాదాయ సర్వీసు నిబంధనల్లో రూల్ 3(5)(1) ప్రకారం ప్రత్యక్ష భర్తీ విధానంలో అసిస్టెంట్ కమిషనర్‌గా నియమితులయ్యే వ్యక్తి తప్పనిసరిగా హైకోర్టులో మూడేళ్లపాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి ఉండాలన్నారు. ఇది దేవదాయ చట్టంలోని సెక్షన్ 4(5)(ఏ)కు విరుద్ధమని, దానిని కొట్టేయాలని కోరారు. సెక్షన్ 4(5)(ఏ) ప్రకారం మూడేళ్లు హైకోర్టు న్యాయవాదిగా ఉంటే చాలన్నారు. దేవదాయ శాఖ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. నిబంధనల ప్రకారం హైకోర్టులో మూడేళ్ల పాటు ప్రాక్టీస్ చేయనందున పిటిషనర్లను అసిస్టెంట్ కమిషనర్ పోస్టుకు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఈ పోస్టుకు పరిగణనలోకి తీసుకోవడంలేదంటూ కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లను 2022లోనే ధర్మాసనం కొట్టేసిందని తెలిపారు.

ఉచిత పందేరాలపై డేగ కన్ను

- ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా ఎన్నికల సంఘం నిఘా
- 29 చోట్ల ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు
- 12 వాణిజ్య శాఖ డివిజన్లలో మొబైల్ చెక్‌పోస్టులు
- వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

సాక్షి, అమరావతి: వచ్చే సాధారణ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఎన్నికల సంఘం నిఘా వ్యవస్థను పటిష్టం చేసింది. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల వద్ద ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడమేగాక, మొబైల్ చెకింగ్, టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసింది. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు తదితరాల అక్రమ రవాణాలను అడ్డుకునేలా సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాల మధ్య సమన్వయం కోసం ఎన్‌జీవోలు, పౌర సంస్థల భాగస్వామ్యం, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ తదితర శాఖలతో ఇంటిగ్రేటెడ్ చెకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశాలిచ్చారు. తదనుగుణంగా రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ గిరిజాశంకర్ 'సాక్షి'తో చెప్పారు. పగలు రెండు టీమ్‌లు, రాత్రి రెండు టీమ్‌లు నిరంతరాయంగా పనిచేస్తూ.. వస్తున్న సమాచారం ఆధారంగా సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్‌కు చెందిన ఆఫీసర్లతో 29 చోట్ల ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా ఉచితాలను పంపిణీ చేయకుండా అడ్డుకునేలా పోలీసు శాఖ, సెబ్, అటవీ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. దీంతో పాటు 12 డివిజన్లలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ నేతృత్వంలో వాహనాలను తనిఖీ చేసేలా మొబైల్ చెకింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అనధికారంగా పెద్ద ఎత్తున వస్తువులను నిల్వ చేసిన గొడౌన్లు, స్టాక్ పాయింట్ల గుర్తింపునకు 109 సర్కిల్స్‌లో ర్యాపిడ్ యాక్షన్ టీంలను ఏర్పాటు చేశారు. ఇంకా ఎన్నికల కోడ్ అమల్లోకి రాకున్నా తనిఖీలను ముమ్మరంగా చేస్తున్నామని, ఇప్పటి వరకు బిల్లుల్లేకుండా తరలిస్తున్న రూ.3.07 కోట్ల విలువైన వస్తువులను జప్తు చేసినట్టు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు చెప్పారు. రూ.50,000 విలువ దాటిన వస్తువులకు ఈవే బిల్లు తప్పనిసరని సూచించారు. సాధారణంగా రూ.200 విలువ దాటిన వస్తువు కలిగి ఉంటే దాని కొనుగోలుకు సంబంధించిన బిల్లు దగ్గర ఉండాలని, ఎన్నికల సమయంలో ప్రజలు ఈ అంశాన్ని గుర్తుపెట్టుకుని ప్రతీ కొనుగోలుకు బిల్లులు తీసుకోవాలని చెప్పారు.

23,090 పోలింగ్ కేంద్రాల్లో నిఘా నేత్రం

- ఆయా కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్
- మొత్తం 46,880 కెమెరాల ఏర్పాటు
- ఆడియో, వీడియో, రికార్డ్, వీక్షణ, సీసీటీవీ సేవల కోసం ప్రతిపాదనలకు ఆహ్వానం
- మార్చి ఒకటో తేదీలోగా ఆసక్తిగల సంస్థలు బిడ్ దాఖలు చేయాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం వెల్లడి

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు లైవ్ వెబ్ కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు, కెమెరాలు, సిబ్బంది, టీవీ స్క్రీన్స్ ఏర్పాటు ఇలా

స్థానం వివరాలు	ప్రాంతాల సంఖ్య	మొత్తం కెమెరాల సంఖ్య	సిబ్బంది సంఖ్య	టీవీ స్క్రీన్స్
పోలింగ్ కేంద్రాలు	23,090	46,180	23,090	--
రిటర్నింగ్ అధికారులు	200	---	200	200
జిల్లా ఎన్నికల అధికారులు	26	--	78	26
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి	1	--	7	2
చెక్‌పోస్టులు	700	700	-	-

సాక్షి, అమరావతి: వచ్చే సాధారణ ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ రోజు అవసరమైన ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ముమ్మరం చేసింది. లోక్‌సభకు, రాష్ట్ర శాసనసభకు ఏక కాలంలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో అవకతవకలు జరగకుండా నిఘా వ్యవస్థ ఏర్పాటునకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం సిద్ధమైంది. రాష్ట్రంలో మొత్తం 46,165 పోలింగ్ కేంద్రాలుండగా అందులో 50 శాతం మేర అంటే 23,090 పోలింగ్ కేంద్రాల్లో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నిర్ణయించింది. ఇందులో భాగంగా 25 లోక్‌సభ నియోజకవర్గాలు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 23,090 పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ స్ట్రీమింగ్ (ఆడియో, వీడియో, రికార్డు, వీక్షణ, సీసీటీవీ తదితర సేవలు అందించేందుకు ఆసక్తి గల సంస్థల నుంచి ప్రతిపాదనలను ఆహ్వానించింది. వచ్చే నెల 1వ తేదీలోగా ఆసక్తిగల సంస్థలు బిడ్‌లు దాఖలు చేయాల్సిందిగా స్పష్టం చేసింది. సాంకేతిక బిడ్‌ను వచ్చే నెల 2న, ఆర్థిక బిడ్‌ను వచ్చే నెల 3న తెరుస్తామని పేర్కొంది. ఎంపికైన బిడ్డర్ రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీకి ఏకకాలంలో జరిగే ఎన్నికల పోలింగ్ రోజు ప్రత్యక్ష వెబ్ ప్రసారాన్ని (ఆడియో–వీడియోతో కూడిన)టర్న్‌కీ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు అవసరమైన వెబ్ ఆధారిత వెబ్ స్ట్రీమింగ్ సాఫ్ట్‌వేర్‌తో పాటు సంబంధిత వస్తువులను సరఫరా చేయాల్సి ఉంటుంది. సురక్షిత క్లౌడ్ వాతావరణంలో సెటప్ చేసిన సర్వర్‌లోని ఆడియో–వీడియో స్ట్రీమింగ్ సాఫ్ట్‌వేర్‌తో సర్వర్‌ను ఏర్పాటు చేయాలి. ఇందుకు అవసరమైన స్థలాన్ని తప్ప ఎలాంటి హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం అందించదు. ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ రోజు తగిన సిబ్బందితో సహా లైవ్ వెబ్ స్ట్రీమింగ్ చేయాలి. రికార్డు చేసిన బ్యాకప్‌ను సమర్పించాలి. అలాగే రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో 55 ఇంచుల ఎల్‌ఈడీ టీవీలను ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ రోజు ఒక్కో కార్యాలయంలో ఒక్కో సిబ్బంది ఉండాలి. మొత్తం 26 జిల్లాల ఎన్నికల అధికారుల కార్యాలయాల్లో టీవీ స్క్రీన్స్‌ను అమర్చాలి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో రెండు టీవీ స్క్రీన్స్ ఏర్పాటు చేయాలి. నిరంతరాయంగా లైవ్ వెబ్ కాస్టింగ్ అందించడానికి అవసరమైన బ్యాటరీ బ్యాకప్ అందించాల్సి ఉంటుంది.

ఎన్నికలకు 'సిద్ధం' కావాలని తెలియజేసేలా సభ

- మార్చి 3న మేదరమెట్లలో సభకు 15 లక్షల మంది వస్తారని అంచనా
- పార్టీ నేతలతో నెల్లూరులో సమీక్షించిన ఎంపీ విజయసాయిరెడ్డి



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల సమీపంలో మార్చి 3న సిద్ధం సభను విజయవంతంగా నిర్వహిస్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయి రెడ్డి తెలిపారు. పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని తెలియజేసేలా సభ ఉంటుందని చెప్పారు. సిద్ధం సభ విషయమై నగరంలోని జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో కలసి ఆయన శనివారం సమీక్ష నిర్వహించారు. తిరుపతి, ప్రకాశం, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమన్వయకర్తలు పాల్గొన్నారు. అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు మూడు సిద్ధం సభలు భీమిలి, ఏలూరు, రాప్తాడులో నిర్వహించామని, మేదరమెట్లలో నిర్వహించే ఆఖరి సభకు 15 లక్షల మంది రావొచ్చని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. సభలో సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు నాలుగేళ్ల 10 నెలల కాలంలో అందించిన పాలన, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు తమ పాలనలో అందించిన మేలును వివరిస్తారని చెప్పారు. భీమిలి, ఏలూరు తర్వాత రాప్తాడులో జరిగిన సభ అజరామరమని, ప్రజలను ఉత్తేజ పరిచేలా ఉందన్నారు. తమ పార్టీ మేనిఫెస్టో తయారవుతోందని, త్వరలో విడుదలవుతుందని తెలిపారు. నెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా శరత్ చంద్రారెడ్డి పోటీ చేయరన్నారు. త్వరలోనే జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, అన్నా రాంబాబు, కె.నాగార్జునరెడ్డి, ఎమ్మెల్సీలు పి.చంద్రశేఖర్‌రెడ్డి, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మేరిగ మురళీధర్, సమన్వయకర్తలు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మహ్మద్ ఖలీల్, దద్దాల నారాయణయాదవ్, తాటిపర్తి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాదరెడ్డి, చెవిరెడ్డి అభినవ్‌రెడ్డి, విజయా డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, మేయర్ స్రవంతి,పాల్గొన్నారు.

'సిద్ధం' తర్వాత మేనిఫెస్టో ప్రకటన

- వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



కొమ్మాది: 'సిద్ధం' సభ పూర్తయిన తర్వాత వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో, చివరి జాబితాను సీఎం వైఎస్ జగన్ ప్రకటిస్తారని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి విశాఖకు వచ్చిన వైవీ సుబ్బారెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేసిన పథకాలు, అభివృద్ధే వైఎస్సార్‌సీపీని 2024 ఎన్నికల్లో గెలిపిస్తాయని చెప్పారు. 175కు 175 శాసనసభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమన్నారు. టీడీపీకి 40కి పైగా స్థానాల్లో అసలు అభ్యర్థులే లేరని.. జనసేనతో పొత్తు పెట్టుకున్నా అదే దుస్థితిలో ఉందన్నారు. పవన్‌కళ్యాణ్ తన భవిష్యత్‌ను చంద్రబాబు కళ్లలో చూసుకుంటున్నారని, అందుకే 24 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఎన్ని కూటములు, ఎన్ని పార్టీలు, ఎన్ని చీలికలు వచ్చినా చివరికి గెలిచేది వైఎస్సార్‌సీపీయేనని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడు చంద్రబాబుకు సూపర్‌సిక్స్, సూపర్ సెవన్ గుర్తుకు వస్తాయని.. ఆ తర్వాత వాటిని మర్చిపోతారని విమర్శించారు. టీడీపీ ఎంత మంది బీసీలకు టికెట్ ఇచ్చిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్‌కు ఏపీలో స్థానం లేదని, ఆ పార్టీని ఈ తరం మర్చిపోయిందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కరణం ధర్మశ్రీ, తిప్పల నాగిరెడ్డి, సమన్వయకర్త కె.కె.రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆయనలో జీవముండెను;
ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** బ.పాడ్యమి రా.7.15 వరకు, తదుపరి విదియ, **నక్షత్రం:** పుబ్బ రా.12.20 వరకు, తదుపరి ఉత్తర, **వర్జ్యం:** ఉ.6.35 నుండి 8.24 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.27 నుండి 5.13 వరకు, **అమృతఘడియలు:** సా.5.5.13 నుండి 7.01 వరకు.

సూర్యోదయం : 6.26
సూర్యాస్తమయం : 6.01
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

నవీన్ పట్నాయక్ (ఒడిశా సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

నోటిఫికేషన్ ఎప్పుడొస్తుందనే దానితో నిమిత్తం లేకుండా ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. పాలకుడు కూడా అలాగే ఉండాలి. ఎన్నికలు ఎప్పుడున్నాయనే దానితో నిమిత్తం లేకుండా ప్రజలకు దగ్గరగా ఉండాలి.

ఎంత దగ్గరగా? ప్రజలకు అవసరం లేనంత దగ్గరగా! ప్రజలకసలు పాలకుడే గుర్తుకు రానంత దగ్గరగా! మనసులో పటం కట్టుకుని ఉన్నా కూడా... 'మనిషిని ఒకసారి చూస్తే బావుణ్ణు' అనిపించేంత దగ్గరగా! వేడుకలో 'ఇంకా రాడేం' అని వందల తలల పైనుంచి తలెత్తి వెతుక్కునేంత దగ్గరగా! విలాపంలో ఎప్పుడొచ్చాడో తెలియకనే వచ్చి గట్టిగా గుండెకు హత్తుకునేంత దగ్గరగా!

పాతికేళ్లుగా చూస్తున్నాను. ఒడిశా ప్రజలెప్పుడూ నన్ను ఇది కావాలి, అది కావాలి అని అడగలేదు. నేనూ పాతికేళ్లుగా ప్రజలకు ఇదిస్తాను, అదిస్తాను అని చెప్పలేదు. ప్రజలకు ఏం కావాలో పాలకుడికి తెలిసుంటే పాలకుడిని ఏమీ అడిగే పనిలేదని ప్రజలకు తెలిసుంటుంది.



ప్రకృతి ఏ నోటిఫికేషన్‌ను చూసి పండ్లు ఫలాలను ప్రసాదిస్తుంది?! పాలకుడు కూడా ప్రకృతిలా ఉండాలి. చెట్టులా నీడవ్వాలి. నదిలా నీరివ్వాలి. సూర్యుడిలా ప్రాణకణమై జీవం పోయాలి.

"మార్నింగ్ నవీన్ జీ!"

పాండియన్!! ఎప్పుడొచ్చాడో తెలియకుండా వచ్చి, పక్కన నిలుచుని ఉన్నాడు. అతడూ అంతే. నోటిఫికేషన్ లేకుండా వచ్చేస్తాడు.

"మార్నింగ్ పాండియన్..." అన్నాను.

నా చేతిలోని వాటర్ ట్యూబ్‌ను చొరవగా అందుకుని మొక్కలకు నీళ్లు పడుతూ...

"నవీన్‌జీ! ఏ మొక్కకు ఎన్ని గుటకల నీళ్లు అవసరం అవుతాయో అంత కచ్చితంగా మీకెలా తెలుస్తుంది?" అని అడిగాడు పాండియన్! ఇన్నేళ్లలో ఒక్కరు కూడా నన్నీ ప్రశ్న అడగలేదు!

"తెలుస్తుంది పాండియన్. మొక్కలకు దగ్గరగా ఉంటుంటే, రోజూ మొక్కలను దగ్గరగా చూస్తుంటే..." అన్నాను నవ్వుతూ.

పాండియన్ భలే మనిషి. భలేగా ఉండే మనుషులు ప్రజల పనుల్లో తలమునకలై ఉన్న పాలకుడిని ఎప్పుడూ హుషారుగా ఉంచుతారు.

"ఏమిటిలా వచ్చారు ఆఫీసర్?!" అని అడిగాను పాండియన్‌ని... అతడు మొక్కలను తడుపుతున్న తీరును శ్రద్ధగా గమనిస్తూ.

పాండియన్ ఐఏఎస్ ఆఫీసర్. పదకొండేళ్లుగా ఒడిశాకు నా పర్సనల్ సెక్రెటరీగా ఉన్నారు. ఈమధ్యే జాబ్ వదిలేసి పార్టీలోకి వచ్చేశారు. వయసులో బాగా చిన్నవాడు. నాకిప్పుడు 77 ఏళ్లు కాకుండా 49 ఏళ్లు ఉండి ఉంటే నేను పాండియన్‌లా ఉంటానని అనుకోవటం నాకు గొప్ప శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. అంతలా పనిచేస్తాడు.

"నవీన్‌జీ... మనం ఈసారి కొన్ని సీట్లను పోగొట్టుకోబోతున్నామా?" అని అడిగాడు పాండియన్!

పార్టీకి ఇప్పుడున్నవి లోక్‌సభలో 12 సీట్లు, అసెంబ్లీలో 111 సీట్లు. పాండియన్ అడుగుతున్నది వీటిల్లో కొన్ని తగ్గబోతున్నాయా అని.

"నవీన్‌జీ... రాజ్యసభలో ఖాళీ అయిన మూడు సీట్లనూ మనం గెలవగలిగి ఉండీ వాటిలో ఒక సీటును బీజేపీకి ఇచ్చేశాం. అలాగే 'ఒడిశాలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాకుండా ఎవరూ ఆపలేరు...' అని రాజ్‌నాథ్ సింగ్ అనడంపైన కూడా మీరేమీ మాట్లాడటం లేదు. ఈ రెండూ నెత్తి మీద పెట్టుకుని 'మా పార్టీకే ఓటు వెయ్యండి...' అని ఓటర్లను ఎలా అడుగుతాం అని మన పార్టీ వాళ్లు అంటున్నారు..." అన్నారు పాండియన్.

"మరి మీకేమనిపిస్తోంది?" అని అడిగాను.

పాండియన్ మౌనంగా ఉన్నారు.

కొన్ని క్షణాల తర్వాత – "మొక్కలకు అంటుకట్టడం మంచిదే కదా అనుకుంటున్నాను నవీన్‌జీ..." అన్నారు.

ఉదయపుటెండకు చెమట పట్టి మెరుస్తున్న అతడి ముఖంలో నాకొక తోటమాలి కనిపించాడు. ఒడిశాకొక కొత్త తోటమాలి!

యెల్లో సేనలు డీలా!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



పెత్తందారు ప్రమాదకరమైనవాడు. వాడు దశకంఠుడిలా కనిపిస్తాడు. మహాబలాఢ్యునిగా గోచరిస్తాడు. నల్లధనం కొండ మీద పడగవిప్పి కూర్చున్న నల్లతాచు వాడు. కనుక భయంకరంగానే కనిపిస్తాడు. వేయి పడగల కర్కోటకుడు పెత్తందారు. ఒక్కో వ్యవస్థలోకి ఒక్కో పడగను దూర్చి ప్రజాస్వామ్యాన్ని చెరపట్టిన విషసర్పం వాడు. ఆ సర్పరాజు పేరు ఏదైనా కావచ్చు. తక్షకుడు, కర్కోటకుడు, కాలకేయుడు, పింజారకుడు, చంద్రబాబు నాయుడు, రామోజీరావు... ఇలా! పేరేదైనా సరే పెత్తందార్ల దోపిడీకి కాపుకాయడమే ఆ రాజు పని. భయంకరంగా కనిపిస్తున్నాడని వాడికి భయపడితే పేదల బతుకులు ఎప్పటికీ మారవు. మన ఏడున్నర దశాబ్దాల ప్రజాస్వామ్యం ఇదే విషయాన్ని నిరూపించింది. ఈ విషసర్పపు కోరలు పీకేస్తేనే పేదలకు శాప విమోచనం దొరుకుతుంది. ఆ పని చేయడానికి నేను సిద్ధమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిస్తున్నారు. తనతో కలిసి నడవడానికి సిద్ధమా అని ప్రశ్నిస్తూ జనసామాన్యాన్ని ఆయన సమాయత్తం చేస్తున్నారు.

పేద పిల్లలకు బండ్రోతు చదువులు... సంపన్నులకు దొరబాబు చదువులా? ఎన్నాళ్లీ దుర్నీతి? ఇది ప్రజాస్వామ్యమా... పెత్తందారీస్వామ్యమా?... ఇన్నాళ్లూ పెత్తందారీస్వామ్యమే విద్యారంగాన్ని పరిపాలించింది. ఈ దుష్పాలన ఇంకానా... ఇకపై చెల్లదని ఐదేళ్ల కింద జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో చాటింపు వేశారు. ఒక్క చదువే కాదు, సమస్త జీవన రంగాల్లోని అమానవీయత, అసమానతలపై ఆయన యుద్ధం ప్రకటించారు. రాజ్యాంగం ప్రసాదించిన సమాన అవకాశాలను అందిపుచ్చుకునే సామర్థ్యాన్ని పేదవర్గాలకు సమకూర్చేందుకు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. నవయుగానికి అవసరమైన 'మాగ్నాకార్టా'ను తనదైన పద్ధతిలో అమలు చేయడం ప్రారంభించారు. అది సత్ఫలితాలనిస్తున్నది.

రెండేళ్లు కోవిడ్ కోతకు గురైన ఈ అయిదేళ్ల పదవీ కాలంలోనే వైఎస్ జగన్ ప్రభుత్వం అద్భుతాలు చేసి చూపెట్టింది. ఒకపక్క ఆర్థికాభివృద్ధి సూచికలు ఊర్ధ్వ చలనాన్ని సూచిస్తుంటే, అదే సమయంలో మానవాభివృద్ధి సూచికలు కూడా అంతకంటే వేగంగా పరుగులు తీశాయి. ఇది గతంలో ఎన్నడూ చూడని అనుభవం. మానవాభివృద్ధిరంగంలో జగన్ ప్రభుత్వం చేస్తున్న వ్యయం ఇంకో పది పదిహేనేళ్లలో సమాజాన్ని ఉన్నత స్థాయికి చేర్చబోతున్నదని పలువురు ఆర్థిక నిపుణులు అంచనాలు వేస్తున్నారు. కొన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలపై చేసే వ్యయాన్ని గతంలో కొందరు ఆర్థికవేత్తలు తప్పుపట్టేవారు. 'గుడ్ ఫిలాసఫీ బట్ బ్యాడ్ ఎకనామిక్స్' అంటూ వెటకారం చేసేవారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం భారీ ఎత్తున చేపట్టిన మానవాభివృద్ధి కార్యక్రమాల్లో ఏ ఒక్కదానిపైనా ఆర్థికవేత్తలు ఇటువంటి వ్యాఖ్యానం చేయకపోవడం విశేషం. పైపెచ్చు ఈ ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం కూడా 'గుడ్ ఫిలాసఫీ అండ్ గుడ్ ఎకనామిక్స్'గా పరిగణన పొందాయి. అందువల్లనే అవి సత్ఫలితాలనిస్తున్నాయి. మానవాభివృద్ధి సూచికల్లో, స్థూల ఉత్పత్తి పెరుగుదలలో, ఉపాధి కల్పనలో ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని పేద వర్గాల్లో ఒక గొప్ప రాజకీయ చైతన్యం తొణికిసలాడుతున్నది. సాధికారతలోని ఆత్మగౌరవ భావన వారి అనుభవంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తున్నది. సాధికారత పథంలో మహిళలు ముందడుగు వేశారు. ఈ కారణాల వలన రాష్ట్రంలో వైఎస్ జగన్ రాజకీయ శిబిరం శత్రు దుర్భేద్యంగా కనిపిస్తున్నది. అతి భయంకరుడూ, గండర గండడనుకున్న పెత్తందారులను తరిమికొట్టొచ్చన్న భావన బలపడుతున్నది. ఈ పెత్తందారీ శిబిరానికి తెలుగు నాట కాపలాదార్లయిన సర్పరాజులు చంద్రబాబు, రామోజీ వగైరాలని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చంద్రబాబు పార్టీ కూడా చాలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని చెబుతున్నది కదా! మరి వాళ్లెట్లా పెత్తందారీ వర్గాల ప్రతినిధులవుతారు? ఈ సంశయం కొంతమందికి కలగవచ్చు.

చంద్రబాబు పార్టీది పూటకూళ్ల సంక్షేమ సిద్ధాంతం. అన్న క్యాంటీన్లు, అక్క క్యాంటీన్లకు ఇందులో ప్రాధాన్యం ఉంటుంది. ప్రతి సంక్షేమ పథకం వెనుక ఒక ఫిలాసఫీ ఉండాలి. ఆ పథకాన్ని అమలు చేయడం వల్ల లబ్ధిదారుకు కలిగేది తాత్కాలిక ఉపశమనమైతే దాన్ని కంటితుడుపు సంక్షేమమంటారు. తాత్కాలిక ఉపశమనంతోపాటు లబ్ధిదారుని అభ్యున్నతికీ, సాధికారతకూ ఉపయోగపడే విధంగా పథకాన్ని డిజైన్ చేస్తే అది మానవాభివృద్ధి పథకం కింద లెక్క. ఉదాహరణకు పేద జంటలకు పెళ్లి కానుక అందజేసే పథకాన్ని చంద్రబాబు కూడా అమలు చేశారు. పద్దెనిమిది వేల అర్హులైన జంటలకు ఎగవేసినందువల్ల తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వారికి చెల్లించిందనేది

> చంద్రబాబు పార్టీది పూటకూళ్ల సంక్షేమ సిద్ధాంతం. అన్న క్యాంటీన్లు, అక్క క్యాంటీన్లకు ఇందులో ప్రాధాన్యం ఉంటుంది. ప్రతి సంక్షేమ పథకం వెనుక ఒక ఫిలాసఫీ ఉండాలి. ఆ పథకాన్ని అమలు చేయడం వల్ల లబ్ధిదారుకు కలిగేది తాత్కాలిక ఉపశమనమైతే దాన్ని కంటితుడుపు సంక్షేమమంటారు. తాత్కాలిక ఉపశమనంతోపాటు లబ్ధిదారుని అభ్యున్నతికీ, సాధికారతకూ ఉపయోగపడే విధంగా పథకాన్ని డిజైన్ చేస్తే అది మానవాభివృద్ధి పథకం కింద లెక్క. ఉదాహరణకు పేద జంటలకు పెళ్లి కానుక అందజేసే పథకాన్ని చంద్రబాబు కూడా అమలు చేశారు. పద్దెనిమిది వేల అర్హులైన జంటలకు ఎగవేసినందువల్ల తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వారికి చెల్లించిందనేది వేరే విషయం. దాన్ని కాసేపు పక్కన పెడదాం. ఇదే పథకాన్ని 'కల్యాణమస్తు' పేరుతో జగన్ ప్రభుత్వం కూడా అమలు చేసింది. కానీ అది కాదు అసలు విషయం. పథకానికి అర్హత ప్రమాణాలను కొత్తగా నిర్దేశించింది. వధువుకు 18 యేళ్లు, వరుడికి 21 యేళ్లు వయఃపరిమితి చట్టపరమైన నిబంధన. దాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని నిర్ణయించింది. దాంతోపాటు పదవ తరగతి ఉత్తీర్ణతను కూడా అర్హతగా చేర్చింది. అందువల్ల తప్పనిసరి టెన్త్ పాసవుతారు. ఆడపిల్లలకు పెళ్లి కోసం ఇంకో మూడేళ్ల గడువుంటుంది. ఇంటర్ వరకూ 'అమ్మ ఒడి' కూడా లభిస్తున్నందువల్ల ఆ పిల్లలు ఖచ్చితంగా ఇంటర్ కూడా పూర్తి చేస్తారు. డిగ్రీలో చేరుతారు. ఈ విధంగా ఒక్కో సంక్షేమ పథకాన్ని వారి కాళ్ల మీద నిలబడటానికి తోడ్పతే విధంగా డిజైన్ చేశారు. ఇది ఉదాహరణ మాత్రమే! జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమం వెనుక ఇటువంటి ఎంపవర్‌మెంట్ ఫిలాసఫీ ఉంటుంది.

వేరే విషయం. దాన్ని కాసేపు పక్కన పెడదాం. ఇదే పథకాన్ని 'కల్యాణమస్తు' పేరుతో జగన్ ప్రభుత్వం కూడా అమలు చేసింది. కానీ అది కాదు అసలు విషయం. పథకానికి అర్హత ప్రమాణాలను కొత్తగా నిర్దేశించింది. వధువుకు 18 యేళ్లు, వరుడికి 21 యేళ్లు వయఃపరిమితి చట్టపరమైన నిబంధన. దాన్ని కచ్చితంగా అమలుచేయాలని నిర్ణయించింది. దాంతో పాటు పదవ తరగతి ఉత్తీర్ణతను కూడా అర్హతగా చేర్చింది. అందువల్ల తప్పనిసరి టెన్త్ పాసవుతారు. ఆడపిల్లలకు పెళ్లి కోసం ఇంకో మూడేళ్ల గడువుంటుంది. ఇంటర్ వరకూ 'అమ్మ ఒడి' కూడా లభిస్తున్నందువల్ల ఆ పిల్లలు కచ్చితంగా ఇంటర్ కూడా పూర్తి చేస్తారు. డిగ్రీలో చేరుతారు. ఈ విధంగా ఒక్కో సంక్షేమ పథకాన్ని వారి కాళ్ల మీద నిలబడటానికి తోడ్పతే విధంగా డిజైన్ చేశారు. ఇది ఉదాహరణ మాత్రమే! జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమం వెనుక ఇటువంటి ఎంపవర్‌మెంట్ ఫిలాసఫీ ఉంటుంది.

ఈ ఫిలాసఫీ సంక్షేమ పథకాలకు మాత్రమే పరిమితం కాలేదు. ప్రభుత్వ ప్రాధమ్యాల్లో కూడా ఇది ప్రతిఫలిస్తుంది. విద్య, వైద్యం, వ్యవసాయం, స్వయం ఉపాధి వంటి రంగాలకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ పేదవర్గాల ప్రజలు కూడా పెద్దవారితో సమానంగా నిలబడేందుకు అవకాశాలు కల్పించింది. ఇండియాలోని అత్యున్నతస్థాయి కార్పొరేట్ విద్యను రాష్ట్రంలోని పేద విద్యార్థి కూడా అభ్యసించగలిగే ఏర్పాట్లు చేసింది. నాణ్యమైన వైద్యం పేదల ఇళ్ల వాకిళ్లకు చేరువైంది. చిన్న సన్నకారు రైతులు కూడా లాభసాటి సేద్యం చేయడానికి అనేక కార్యక్రమాలను అమలుచేస్తూ ఆర్‌బీకే సెంటర్ల పేరుతో గ్రామ గ్రామానా ఊతకర్రలను నిలబెట్టింది. పేదవర్గాల తలరాతలు మార్చే ఇటువంటి ప్రాధమ్యాలు చంద్రబాబు సర్కారులో కనిపించలేదు. విభజిత రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో చంద్రబాబు దేనికి ప్రాధాన్యతనిచ్చారో అందరికీ తెలిసిందే. అమరావతి సింగిల్ పాయింట్ ఎజెండా. అదో అతి పెద్ద రియల్ ఎస్టేట్ వెంచర్. కాంట్రాక్టర్లకూ, పెట్టుబడులు పెట్టిన పెత్తందార్లకూ మాత్రమే ఉపయోగపడే ఎజెండా. ఒక తాత్కాలిక సెక్రటేరియట్‌ను కట్టి అందులో 30 శాతం కమిషన్‌ను తీసుకున్నట్టు ఇప్పుడు ఆధారాలు లభించాయి.

పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏటీఎమ్‌గా మార్చుకున్నారని ఈ దేశ ప్రధాని స్వయంగా చెప్పిన విషయాన్ని ఈ రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదు. కమిషన్ల కక్కుర్తికి ప్రతిష్ఠాత్మకమైన పోలవరాన్ని ఆయన బలిపెట్టారు. నాసిరకం పనుల కారణంగా డయాఫ్రమ్ వాల్ దెబ్బతిని పనుల్లో అవాంఛనీయమైన ఆలస్యం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఈ రకంగా చంద్రబాబు తీరని ద్రోహం చేసిన వారయ్యారు. ఇదొక్కటే కాదు ఆయన ప్రభుత్వ ప్రాధమ్యాల వల్ల భారీగా లబ్ధిపొందిన వారు ఆయన, ఆయన అంతరంగికులు, కాంట్రాక్టర్లు, సంపన్నులు. చిల్లర లబ్ధి పొందిన వాళ్లు జన్మభూమి కమిటీల్లోని టీడీపీ కార్యకర్తలు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రాధమ్యాల వల్ల లబ్ధి పొందినవారు రాష్ట్రంలోని 85 శాతం కుటుంబాల ప్రజలు.

ఈ ప్రాధమ్యాల కారణంగానే జగన్ ప్రభుత్వానికి 'పేదల ప్రభుత్వం' అనే పేరు వచ్చింది. ఈ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే తెలుగుదేశం, యెల్లో మీడియా కూటమికి పెత్తందార్లు అనే పేరు వచ్చింది. ఇంగ్లిషు మీడియం, అంతర్జాతీయ స్థాయి బోధనా పద్ధతులు మన పేదవర్గాల భవిష్యత్తును సుందరంగా మార్చివేస్తాయి. జగన్ ప్రభుత్వ వైద్య విధానాలు బీదా బిక్కీ తేడా లేకుండా ఆరోగ్య సమాజాన్ని నిర్మిస్తాయి. వ్యవసాయ విధానాలు సాగుబాటను సంపన్నం చేస్తాయి. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్నారు కనుకనే వారిని పెత్తందారుల తొత్తులుగా పరిగణించవలసి వస్తున్నది. ఈ ఫిలాసఫీని పక్కన పెట్టి జగన్‌మోహన్‌రెడ్డి పేదవాడా? ఆయనది పేదల ప్రభుత్వం ఎట్లా అవుతుందని చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు వితండవాదాన్ని లేవదీస్తున్నారు. ఒక నాయకుడు ధనికుడా, పేద వాడా అన్నది కాదు సమస్య. ఆ నాయకుని విధానాలు ఎవరి పురోభివృద్ధికి తోడ్పడుతున్నాయనేదే ముఖ్యం. ఆ లెక్కన జగన్ ప్రభుత్వం నిస్సందేహంగా పేదల ప్రభుత్వమే! చంద్రబాబు పార్టీ పెత్తందార్ల వేదికే!

> జనసేన పార్టీని తన ప్రయోజనాల కోసం చంద్రబాబే పెట్టించాడనే అభిప్రాయానికి తాజా అభ్యర్థుల ప్రకటన మరింత బలం చేకూర్చింది. కనీసం మూడో వంతు సీట్లయినా వస్తాయని ఆశిస్తున్న జనసేన కార్యకర్తలు 24 సీట్ల లెక్కతో తీవ్ర నిరాశలో కూరుకొని పోయారు. ఈ రెండు పార్టీల బలంతోనే జగన్ పార్టీని ఎదుర్కోలేమనీ, బీజేపీని కూడా తమ తరఫున రంగంలోకి దించాలనేది చంద్రబాబు తలపోత. బీజేపీ వాళ్లు తన వంటి ఊసరవెల్లిని నమ్ముతారో లేదోనని నాలుగేళ్లుగా పవన్ కల్యాణ్ ద్వారా లాబీయింగ్ నడిపిస్తున్నారు. అదేకాకుండా తన సొంత మనుషులను కూడా ఆ పార్టీలోకి జొప్పించారు. ఇప్పటివరకు బీజేపీ ఈ కూటమిలో చేరుతుందో లేదో స్పష్టత లేదు.
>
> పరిస్థితులను గమనిస్తుంటే చంద్రబాబు వంటి మోసకారి నేతను నమ్మలేమని బీజేపీ భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. అదే నిజమైతే చంద్రబాబు – పవన్ పార్టీలే కూటమిగా పోటీ చేయాలి. 24 సీట్లతో జూనియర్ భాగస్వామి పాత్ర పవన్‌ది. ఈ మాత్రం సీట్లకే ఎన్ని గంభీరోపన్యాసాలు చేశారు పవన్? వాళ్లు 'సిద్ధం' అంటే మేము 'యుద్ధ'మని మొన్ననే ఆయన గర్జించినట్టు కూడా గుర్తు.

రాష్ట్రంలోని పేదవర్గాల్లో ఈ రకమైన అవగాహన బలపడుతున్నది. ఫలితంగా పెత్తందారీ రాజకీయ శిబిరం తీవ్ర సంక్షోభంలోకి కూరుకొని పోయింది. జనసేన పార్టీని తన ప్రయోజనాలకోసం చంద్రబాబే పెట్టించాడనే అభిప్రాయానికి తాజా అభ్యర్థుల ప్రకటన మరింత బలం చేకూర్చింది. కనీసం మూడో వంతు సీట్లయినా వస్తాయని ఆశిస్తున్న జనసేన కార్యకర్తలు 24 సీట్ల లెక్కతో తీవ్ర నిరాశలో కూరుకొని పోయారు. ఈ రెండు పార్టీల బలంతోనే జగన్ పార్టీని ఎదుర్కో లేమనీ, బీజేపీని కూడా తమ తరఫున రంగంలోకి దించాలనేది చంద్రబాబు తలపోత. బీజేపీ వాళ్లు తనవంటి ఊసరవెల్లిని నమ్ముతారో లేదోనని నాలుగేళ్లుగా పవన్ కల్యాణ్ ద్వారా లాబీయింగ్ నడిపిస్తున్నారు. అదేకాకుండా తన సొంత మనుషులను కూడా ఆ పార్టీలోకి జొప్పించారు. ఇప్పటివరకు బీజేపీ ఈ కూటమిలో చేరుతుందో లేదో స్పష్టత లేదు.

పరిస్థితులను గమనిస్తుంటే చంద్రబాబు వంటి మోసకారి నేతను నమ్మలేమని బీజేపీ భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. అదే నిజమైతే చంద్రబాబు – పవన్ పార్టీలే కూటమిగా పోటీ చేయాలి. 24 సీట్లతో జూనియర్ భాగస్వామి పాత్ర పవన్‌ది. ఈ మాత్రం సీట్లకే ఎన్ని గంభీరోపన్యాసాలు చేశారు పవన్? వాళ్లు 'సిద్ధం' అంటే మేము 'యుద్ధ'మని మొన్ననే ఆయన గర్జించినట్టు కూడా గుర్తు. ఒకసారెప్పుడో జనసేన కార్యకర్తల సభలో అభిమానులు 'సీఎం... సీఎం' అనే నినాదాలు చేశారు. అందుకు పవన్ చెప్పిన సమాధానం ఏమిటి? 'మొన్నటి ఎన్నికల్లో కనీసం 40 సీట్లలో గెలిపించి ఉన్నట్లయితే సీఎం పదవి అడిగేవాడిని. ఇప్పుడెలా అడుగుతామ'ని అశక్తతను ప్రకటించాడు. ఇప్పుడు కూడా అంతే! 40 సీట్లలో పోటీ కూడా చేయడం లేదు. పోటీ చేస్తున్న 24 సీట్లలో పావలా పర్సెంట్ గెలిచినా 6 సీట్లే. కనుక ఐదేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా ఆయన సీఎం పదవి అడగలేరు. ఎందుకంటే అయిదేళ్ల తర్వాత కూడా కూటమి కొనసాగుతుందని ఆయనే చెప్పారు కనుక!

రెండు పార్టీలూ కలిసి 99 మంది అభ్యర్థులను ప్రకటించాయి. ఇందులో 18 మందే బీసీ వర్గాలకు చెందినవారు. ఇంకా ప్రకటించాల్సింది 76 సీట్లు. అందులో 14 రిజర్వుడు సీట్లున్నాయి. పోతే 62 సీట్లు. వాటిలో బీసీలకు, మైనారిటీలకు ఏమాత్రం కేటాయిస్తారో చూడాలి. ఆ వర్గాల గురించి మాట్లాడే అర్హత టీడీపీ కోల్పోయినట్టే! బీసీ ఓట్లు పూర్తిగా దూరమైనట్టే! అభ్యర్థుల ఎంపికలో ప్రయోగాలు చేయడానికి కూడా చంద్రబాబు భయపడినట్టు స్పష్టంగా తెలుస్తున్నది. పవన్ కల్యాణయితే తన అభ్యర్థిత్వాన్ని కూడా తొలి జాబితాలో ప్రకటించుకోలేని స్థితిలో ఉన్నారు. కేటాయించిన 24 సీట్లలో ఐదుగురి పేర్లే ఆయన ప్రకటించగలిగారు. పాపం, ఆయన ముఖకవళికల్లో ఎక్కడా ఉత్సాహం కనిపించలేదు. పార్టీ శ్రేణులు జావగారిపోకుండా ఉండేందుకే కుప్పం నుంచి తన పేరును బాబు ప్రకటించారు గానీ, చివరి నిమిషంలో అక్కడ మార్పు ఉంటుందనేది విశ్వసనీయ సమాచారం. కానీ తొలి జాబితాతోనే శ్రేణులు డీలా పడ్డాయి. అధికార వైసీపీ ఇప్పటికే సగం యుద్ధాన్ని గెలిచింది. మన పెత్తందారు ఇంకెంతమాత్రమూ బలాఢ్యుడు కాదు. అతడొక గాలి తీసిన బెలూన్ మాత్రమే.

vardhelli1959@gmail.com

పెరిగే వయసుతో... నచ్చే రుచుల మార్పు

విశ్లేషణ



కె.బి. గోపాలం

రుచి కేవలం నాలుక మీద మాత్రమే తెలుస్తుంది అని చాలామంది అనుకుంటారు. ఒక రకం తిండి మనకు ఇష్టమా లేదా అని తెలియడానికి నాలుక ఒక్కటే ఆధారం కాదు. ఉదాహరణకు మనం ఏదో ఒక పండును కొరుకుతాము. ఒక్కసారిగా మెదడుకు రకరకాల నాడీ రసాయన స్పందనలు అందుతాయి. వాటి కారణంగా ఆ పండును మరొకసారి మనం కొరుకుతామా లేదా అన్నది నిర్ణయం అవుతుంది. నాలుక మీద ఉండే రుచిని గుర్తించే కణాలను 'టేస్ట్ బడ్స్' అంటారు. అంగిలి అంటే నోటిలో పైభాగం, గొంతు లోపలి పక్క, ఇంకొంచెం కిందకు ఉండే ఈసోఫేగస్ లాంటివన్నీ తిండి గురించిన సమాచారాన్ని మెదడుకు చకచకా పంపిస్తాయి. దానితో నోటిలోకి అందిన తిండి రుచి తెలుస్తుంది.

మనకు కలకాలంగా ఆరు రుచులు అన్న సంగతి గురించి చెబుతున్నారు. శాస్త్రజ్ఞులు ఇంకొక పక్కన ఉన్నది ఐదు రుచులు మాత్రమే అంటున్నారు. తీపి, పులుపు, ఉప్పు, చేదులతోపాటు ఉమామి అనే ఒక కొత్త రుచిని కూడా ఈ మధ్యన చెబుతున్నారు. మనిషి వయసు పెరుగుతున్న కొద్దీ ఈ రుచులు తెలుసుకొని ఇష్టపడే లక్షణాలు మారుతూ ఉంటాయట.

'రుచులు తెలిసేది మెదడు కారణంగానే! ఈ మెదడు మొండిగా ఉండదు. మారుతూ ఉంటుంది. కనుకనే వయస్సుతో పాటు రుచి, వాసనలను గ్రహించే తీరు మారుతూ పోతుంది' అంటున్నారు ఫిలడెల్ఫియా పరిశోధకురాలు జూలీ మెనెల్లా. ముఖ్యంగా బాల్యంలో అంటే మరీ చిన్న వయసులో రుచులను ఇష్టపడడంలో చాలా మార్పులు వస్తాయి అంటారావిడ. మరీ చిన్న వయసులో రుచి గురించిన తీరు చాలా వేరుగా ఉంటుంది. అయితే ఆ ప్రభావం మాత్రం చాలా కాలంగా కొనసాగుతుంది అని ఆమె వివరించారు.

తీపి, ఉప్పు రుచిగల తిండి పదార్థాలను ఇష్టపడడం అన్నది బాల్యంలో మెదడులో గట్టిగా పాతుకుపోయి ఉంటుంది. మానవ పరిణామం దృష్ట్యా చూస్తే తీపి అన్నది ఎక్కువ శక్తి గల ఆహార పదార్థాలతో సంబంధం కలిగిన విషయం. ఇక శరీరానికి ఎంతో అవసరమైన ఖనిజలవణాలు ఉప్పగా ఉండే తిండితో అందుతాయి. చిన్న వయసులో ఉన్న వారికి శరీరం పెరుగుదల కారణంగా చాలా శక్తి అవసరం ఉంటుంది అన్నది తెలుసు. 'అందుకే ఆ వయసులో ఎక్కువ శక్తిని అందించగల తీయని పదార్థాల వైపు దృష్టి ఉంటుంది. ఈ లక్షణం శరీరంలోనే సహజంగా ఉంటుంది.



శరీరానికి శక్తి ఆ రకంగా అందుతుంది' అంటారు మెనెల్లా. ఇక చేదు రుచి గురించి చూస్తే, చేదు రుచి మనకు ఇష్టం లేని పదార్థాలతో గట్టిగా ముడిపడి ఉంటుంది. అయినప్పటికీ వాటిని తిన్నందువల్ల నష్టం జరగదు, మంచి జరగవచ్చు అని అర్థమైతే అప్పుడు వాటిని అంగీకరించే మానసిక పరిస్థితి వస్తుంది.

బిడ్డలు తల్లి కడుపులో ఉండగానే ఆహార పదార్థాల రుచి అలవాటు అవుతుంది అని గమనించారు. గర్భంతో ఉన్న స్త్రీలకు చేదు రుచి పట్ల ఏవగింపు ఉంటుంది. తల్లి తీసుకుంటున్న ఆహారం ప్రభావం కడుపులోని బిడ్డ మీద కూడా పడుతుంది. తల్లి ఏదో మందు మింగితే కడుపులోని పాప ముఖం ముడుచుకుంటున్నట్టు అల్ట్రాసౌండ్ పరీక్షలలో కనిపించింది.

బాల్యం, యవ్వనం గడుస్తున్న కొద్దీ ఆ మేర రుచులకు స్పందించడం తగ్గుతుంది. చేదును అంగీకరించడం మొదలైన కొద్దీ, తీపి, ఉప్పుల మీద కొంత ఆసక్తి తగ్గినా తగ్గవచ్చు. కనుకనే యుక్త వయసు దాటిన తరువాత తిండి విషయంగా అంతగా పట్టింపు ఉండకపోవచ్చు. అప్పుడిక అంతకు ముందు ఏవగించుకున్న తిండి పదార్థాలను కూడా తినే పద్ధతి మొదలవుతుంది.

50వ పడిలో పడిన తరువాత నాలుక మీద అంతవరకు ఉన్న పదివేల రుచి కణాల సంఖ్య రాను రాను తగ్గుతుంది. అవి మళ్లీ తిరిగి పెరగవు. అంతకు ముందు మాత్రం అవి పది రోజులకు ఒకసారి సమసిపోయి తిరిగి పుడుతుంటాయి. పాడయిన కణాల స్థానంలో కొత్తవి రాకపోవడంతో రుచి తెలియడం తగ్గుతుంది. వాసన విషయంగా కూడా ఇదే పరిస్థితి ఉంటుంది.

అయితే ఈ మార్పులు అంతగా గుర్తించగలిగే స్థాయిలో ఉండకపోవచ్చు. ఏదో ఒక్క రుచీ, ఒక్క వాసనకే పరిమితం కాకపోవచ్చు. అంటే అన్ని వాసనలూ తెలియకుండా పోయే పరిస్థితి ఉండదు. ఏవో కొన్ని రకాలు, ఉదాహరణకు మల్లెల వాసన తెలియకపోవచ్చు, ఉల్లివాసన మాత్రం బాగా తెలియవచ్చు.

రుచులు తెలియకుండా పోవడానికి వయసు ఒకటే కారణం కాదు. రక్తపు పోటును తగ్గించడానికి వాడే కొన్ని మందులు కూడా ఈ రకం ప్రభావాన్ని చూపిస్తాయి. శ్వాస మండలంలోని పైభాగంలో వచ్చే ఆరోగ్య సమస్యల చికిత్సకు ఇచ్చే మందులు కూడా రుచి, వాసనలు తెలియకుండా చేస్తాయి. ఈ విషయం కోవిడ్ వల్ల తెలిసింది. అసలు కోవిడ్ గురించి మొదటి సూచనలుగా ఈ లక్షణాలను ఎంచుకున్నారు. ప్రభావం తగ్గిన తర్వాత చాలామందికి రుచి, వాసనలు తెలియడం తిరిగి మొదలయింది. కొందరికి మాత్రం ఆ రకంగా జరగలేదు.

వ్యాసకర్త సైన్స్ రచయిత | 98490 62055

తెరిచివున్నా చూడని కళ్ళు!

ఒక్కొక్కసారి మంచి పనులు చేయటానికి అబద్ధం చెప్పవలసి వస్తుంది. లోకోపయోగ కార్యం కోసం అసత్యం తప్పనిసరి అవుతుంది. ఏదో అతీత శక్తి మనిషి చేత ఆ విధంగా తానే చెప్పిస్తుంది.

ఒక అడవిలో ఓ మునీశ్వరుడు కనులు తెరచుకొని మౌనంగా తపోనిష్ఠలో ఉన్నాడు. ఒక వేటగాడు ఒక లేడిని తరుముకుంటూ రాగా, లేడి ఆ తాపసి ముందు పరుగెత్తుతూ అదృశ్యమైంది. వేటగాడు తాపసిని చూసి 'లేడి ఎటువైపు వెళ్ళింది' అని అడిగాడు. తాపసి తాను చూడలేదని సైగలతో చెప్పాడు. వేటగాడు 'కళ్ళు తెరచే ఉండి, చూసి కూడా చూడలేదని చెప్పటం తప్పు కాదా' అన్నాడు. అప్పుడు ముని, ''ఓ వేటగాడా! నువ్వన్నది నిజమే! నేను కళ్ళు తెరిచే ఉన్నాను. నేను పలికింది సత్యమే. నా వంటి తాపసులం కొందరం ఈ అడవిలో తపస్సు చేసుకుంటూ జీవిస్తున్నాము. మా మనసు మమ్మల్ని విడిచిపెట్టి వెళ్ళిపోయి చాలా కాలమైంది. మెలకువ, కల, నిద్ర అనే మూడు అవస్థలు దాటి ఉన్న మాకు కన్ను తెరచినా ఏదీ కనబడదు. అలాగే మిగిలిన ఇంద్రియాలు కూడా! నా కళ్ళు తెరచి ఉండటం వల్ల నేను చూశానని నువ్వు భ్రమ పడుతున్నావు. అది సరి కాదు. ఈ లౌకిక నేత్రం తెరచివున్నా దాని వెనక ఉండి చూసేది మనసే కదా! మనసు లేనపుడు కనులు తెరచినా, మూసినా జరిగేది ఒకటే. కాబట్టి మేం చూసినా చూడని వారమే!'' అన్నాడు.

జ్యోతిర్మయం

ఈ మాటలలో ఒక్క మాట కూడా వేటగానికి అర్థం కాలేదు. అయినా, తపోధనుల పట్ల ఉండే శ్రద్ధాభక్తుల వల్ల ఎక్కువ వాదించకుండా వెళ్ళిపోయాడు. ఒక విధంగా మౌని చెప్పింది నిజమే. మనసు లేనపుడు కనులు తెరచినా చూడలేదు. మరొక విధంగా, లేడిని కాపాడటానికి బోయవానికి అసత్యం చెప్పి ఉండవచ్చు. మేలు కలిగించే అసత్యం చెప్పినా దోషం లేదని ఆర్యోక్తి ఉండనే ఉంది.

– డాక్టర్ చెంగల్వ రామలక్ష్మి

క్లుప్తంగా...

'సంద్రమా'శ్చర్యాలు

- సీ ఫేజ్ విన్యాసాలకు రిహార్సల్స్



సాక్షి, విశాఖపట్నం: భారత నౌకాదళం విశాఖ కేంద్రంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిలాన్-2024 విన్యాసాలు కీలక దశకు చేరుకున్నాయి. ఈనెల 19 నుంచి 23 వరకు జరిగిన హార్బర్ ఫేజ్ విన్యాసాలు విజయవంతంగా ముగిశాయి. అనంతరం సీఫేజ్ విన్యాసాలకు రంగం సిద్ధమైంది. 27వ తేదీ వరకూ జరిగే వీటిని విజయవంతంగా నిర్వహించేందుకు శనివారం రిహార్సల్స్ నిర్వహించారు. తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో సముద్ర జలాల్లో యుద్ధ నౌకలు, విమానాలు, జలాంతర్గాములు మోహరించాయి. విన్యాసాలకు అవసరమైన ఏర్పాట్లను ఆయా దేశాల ప్రతినిధులు చర్చించారు. ఆదివారం, సోమవారం యుద్ధ వాతావరణాన్ని తలపించే విన్యాసాల్లో వివిధ దేశాలకు చెందిన 15 యుద్ధ నౌకలతోపాటు విమానాలు పాలుపంచుకోనున్నాయి. భారత్‌కు చెందిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, చేతక్ హెలికాప్టర్లు, సీహాక్స్ హెలికాప్టర్లు, మిగ్-29 ఎయిర్‌క్రాఫ్ట్‌లు భాగస్వామ్యం కానున్నాయి. ముఖ్యంగా భారత యుద్ధ విమాన వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య సీ ఫేజ్ విన్యాసాల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

1 నుంచి మల్లన్న స్పర్శదర్శనాలు నిలిపివేత

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో మార్చి 1 నుంచి 11 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల మల్లన్న స్పర్శ దర్శనం నిలిపివేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు తెలిపారు. శనివారం ఈఓ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని క్షేత్ర పరిధిలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 11 రోజుల పాటు మల్లన్న స్పర్శదర్శనం నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాలకు అవకాశం ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్చి 1 నుంచి 11 వరకు అన్ని ఆర్జిత సేవలు పూర్తిగా నిలిపివేశామని, భక్తులందరూ సహకరించాలని కోరారు.

శివస్వాములకు మార్చి 5 వరకు మాత్రమే..

మార్చి 1 నుంచి 5వ తేదీ వరకు శివస్వాములకు విడతల వారీగా నిర్దిష్ట వేళల్లో మాత్రమే ఉచిత స్పర్శదర్శనం కల్పించనున్నట్లు ఈవో తెలిపారు. మార్చి 5వ తేదీ రాత్రి 7.30గంటల నుంచి 11వ తేదీ వరకు భక్తులందరినీ అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తామన్నారు.

రమణదీక్షితులపై కేసు నమోదు

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, శ్రీవారి ఆలయంపై ఆలయ గౌరవ ప్రధానార్చకులు రమణదీక్షితులు చేసినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై టీటీడీ స్పందించింది. టీటీడీ ప్రతిష్టను దిగజార్చేలా రమణదీక్షితులు వ్యాఖ్యలు చేశారని, దీనిపై చర్యలు తీసుకోవాలని టీటీడీ సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ జీఎం ఎల్.మురళి సందీప్ తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో రమణదీక్షితులు టీటీడీ ఈవో ధర్మారెడ్డిపై, తిరుమల పవిత్రతను దెబ్బతీసే వ్యాఖ్యలతోపాటు, హిందూ ధర్మంపై చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు.

ఆ గొంతు నాది కాదు: రమణదీక్షితులు

శ్రీవారిని శనివారం ఉదయం శ్రీవారి ఆలయ గౌరవ ప్రధానార్చకులు రమణదీక్షితులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయనను మీడియా ప్రతినిధులు కలసి శ్రీవారి ఆలయంలో కైంకర్యాలు ఏవిధంగా జరుగుతున్నాయో పరిశీలించారా.. అని ప్రశ్నించగా గతంలో లానే జరుగుతున్నాయని చెప్పారు. టీటీడీ అధికారుల ఫిర్యాదు, పోలీసుల కేసు నమోదుపై ప్రశ్నించగా.. ఆ వీడియోలో ఉన్నది తాను కాదని, తన స్వభావం అదికాదని, అయితే తనను ముద్దాయిలా చూసేంత పని తానేమి చేయలేదని తెలిపారు. మరి పోలీసులకు ఫిర్యాదు చేశారా అని అడగ్గా... చూద్దాంలే అంటూ వెళ్లిపోయారు.

'బ్రహ్మోస్'తో యుద్ధ నౌకలకు మరింత బలం



- 200 మిసైల్స్ కొనుగోలుకు బ్రహ్మోస్ ఏరోస్పేస్‌తో రక్షణ శాఖ ఒప్పందం
- రూ.19వేల కోట్లతో క్షిపణుల కొనుగోలుకు రంగం సిద్ధం
- భారత యుద్ధ నౌకలన్నింటిలోనూ బ్రహ్మోస్‌లను ఏర్పాటు చేయడమే లక్ష్యం

సాక్షి, విశాఖపట్నం: ఇండో పసిఫిక్ రీజియన్‌లో తిరుగులేని శక్తిగా ఎదుగుతున్న భారత రక్షణ దళం మరో కీలక అడుగు ముందుకువేసింది. సముద్ర జలాల్లోకి అడుగు పెట్టాలంటే దాయాది దేశాలకు భయం పుట్టేలా చేసేందుకు ఆయుధ సంపత్తిని ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకుంటున్న భారత నౌకాదళం... మిసైల్స్ మహారాజుగా ఎదిగే దిశగా దూసుకుపోతోంది. అత్యంత శక్తిమంతమైన, భారత నౌకాదళ ప్రధాన ఆయుధమైన బ్రహ్మోస్ క్షిపణులను ప్రతి యుద్ధ నౌకలో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు భారత్, రష్యా జాయింట్ వెంచర్‌గా ఉన్న బ్రహ్మోస్ ఏరోస్పేస్ మన దేశంలోనే రూపొందిస్తున్న బ్రహ్మోస్ క్షిపణులను భారీగా కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రూ.19 వేల కోట్లతో 200 మిసైల్స్ కొనుగోలు చేసేలా బ్రహ్మోస్ ఏరోస్పేస్‌తో భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇటీవల ఢిల్లీలో ఎంవోయూ చేసుకుంది. భారత యుద్ధ నౌకలన్నింటిలోనూ బ్రహ్మోస్‌లని ఏర్పాటు చేయడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యమని రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

బ్రహ్మోస్ కొనుగోలుకు ఫిలిప్పీన్స్ ఒప్పందం

భారతదేశంలో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేసేందుకు ప్రపంచంలోని చాలా దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ జాబితాలో తొలి కొనుగోలుదారుగా ఫిలిప్పీన్స్ నిలిచింది. దాదాపు 375 మిలియన్ డాలర్లతో మిసైల్స్ కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇటీవల చైనా నుంచి కవ్వింపు చర్యలు ఎదుర్కొంటున్న ఫిలిప్పీన్స్ ఇబ్బందులు పడుతోంది. వీటికి చెక్ పెట్టేందుకు బ్రహ్మోస్‌ను కీలక ఆయుధంగా మలచుకోవాలని ఫిలిప్పీన్స్ భావించి ఈ ఒప్పందం చేసుకుంది. బ్రహ్మోస్ మాత్రమే కాకుండా తేజస్ యుద్ధ విమానాలను సైతం కొనుగోలు చేసేందుకు ఫిలిప్పీన్స్ ఆసక్తి చూపిస్తోందని భారత నౌకాదళ వర్గాలు చెబుతున్నాయి.

భారత్‌తో భాగస్వామ్యం కోసం అన్ని దేశాల ఆసక్తి

సాగర జలాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని కష్టాల్లో ఏ దేశం ఉన్నా సాయం చేసేందుకు ముందు వరుసలో ఉంటోంది భారత నౌకాదళం. ఇటీవల సముద్రపు దొంగల దాడుల్లో పలు దేశాల వర్తక నౌకలు చిక్కుకోవడంతో వాటిని కాపాడే బాధ్యతను ఇండియన్ నేవీ తీసుకుని సఫలీకృతమైంది. అందువల్ల భారత్‌తో భాగస్వామ్యం పెంచుకునేందుకు అన్ని దేశాలూ ఆసక్తి చూపిస్తున్నాయి. విశాఖ కేంద్రంగా జరుగుతున్న మిలాన్-2024లో రికార్డు స్థాయిలో ఏకంగా 51 దేశాలు పాల్గొనడమే ఇందుకు నిదర్శనం. మరోవైపు నౌకాదళంలో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలిచేందుకు భారత్ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఆయుధ సంపత్తిని పెంచుకుంటోంది.

స్వావలంబన దిశగా భారత్

బ్రహ్మోస్ క్షిపణి ఎగుమతి వల్ల దేశ రక్షణ రంగంలో స్వావలంబన పెరుగుతుంది. భారతదేశంలోని ప్రతి నౌక, జలాంతర్గామి, విమానాలు, ఆయుధ వ్యవస్థ తయారీలో భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో దూసుకుపోతోంది. భారత నావికాదళం 2047 నాటికి పూర్తిగా స్వావలంబన సాధించేదిశగా అడుగులు వేస్తోంది.

మహిళలు మరింత పురోగతి సాధించాలి

సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పి.ఎస్.నరసింహ



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ దంపతులు, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌లను సన్మానిస్తున్న న్యాయవాదులు

విశాఖ సిటీ/బొబ్బిలి: ప్రతి మహిళా సాధికారిత దిశగా ఎదగాలని సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ పి.ఎస్.నరసింహ ఆకాంక్షించారు. నగరంలోని మహిళా న్యాయవాదుల ఆధ్వర్యంలో శనివారం 'మహిళా సాధికారత-రాజ్యాంగ పరమైన ఆవశ్యకత' అనే అంశంపై గ్రీన్ పార్క్ హోటల్‌లో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇంత మంది మహిళా న్యాయవాదులను విశాఖపట్నంలో చూడటం ఇదే ప్రప్రథమమన్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ మహిళా సాధికారితపై 400 మంది మహిళా న్యాయవాదులతో ఇటువంటి సదస్సు జరగడం సంతోషకరమన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ సదస్సునుద్దేశించి మాట్లాడుతూ మహిళలు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్.రాంబాబు మాట్లాడుతూ విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఉమాబాల, అనురాధ పదవులు చేపట్టారని తెలిపారు. అనంతరం సుప్రీం కోర్టు, హైకోర్ట్ చీఫ్ జస్టిస్‌లు, సీనియర్ న్యాయమూర్తులను శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సదస్సుకు సీనియర్ న్యాయవాది డి.అరుణ కుమారి అధ్యక్షత వహించారు. హైకోర్ట్ జడ్జిలు జస్టిస్ బి.ఎస్.భానుమతి, జస్టిస్ చీమలపాటి రవి, విశాఖపట్నం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ ధర్మమే గెలవాలి

ఎల్లప్పుడూ ధర్మమే గెలవాలని, దానికోసం న్యాయవాదులు ఎంతకైనా తెగించాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నర్సింహ సూచించారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో రూ.31.20 కోట్లతో నిర్మించనున్న నాలుగు కోర్టుల భవన సముదాయ నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం న్యాయమూర్తులు, న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత న్యాయవాద విద్య చదివిన వారు జిల్లా కోర్టుల్లో ప్రాక్టీస్ చేసేందుకు సుముఖత చూపడం లేదని, వారు సుముఖత చూపేలా అడ్వకేట్ జనరల్, ఇతర న్యాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బొబ్బిలి రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్య శ్రీరామ్, హైకోర్టు న్యాయమూర్తి దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

టీటీడీకి కానుకగా 25 సాహివాల్ జాతి గోవులు

తిరుపతి రూరల్: టీటీడీకి గుజరాత్‌కు చెందిన 25 సాహివాల్ జాతి గోవులను ప్రకాశం జిల్లా దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ శనివారం కానుకగా ఇచ్చారు. తొలుత తిరుపతి ఎస్వీ గోశాలలో శాస్త్రోక్తంగా గోపూజ చేశారు. అనంతరం గోదానం కార్యక్రమంలో భాగంగా గోవుల మెడలోని పలుపు తాడును శాస్త్రోక్తంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఏవీ ధర్మారెడ్డికి అందించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన మాట్లాడుతూ శ్రీవారి నైవేద్యానికి రోజుకు 30 కిలోల నెయ్యి అవసరమవుతుందన్నారు. ఇందు కోసం టీటీడీలో ఉన్న గోవులతోపాటు మరో 500 దేశీయ గోవులు అవసరమని తెలిపారు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ గతంలో 25 గిర్ జాతి గోవులను కానుకగా ఇచ్చారని, తాజాగా మరో 25 సాహివాల్ గోవులను అందించడం అభినందనీయమన్నారు. దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్ మాట్లాడుతూ స్వామి వారి నైవేద్యం, పూజాధికార్యక్రమాలకు అవసరమైన పాలు, పెరుగు కోసం రానున్న రోజుల్లో మరో 50 గోవులను అందిస్తామన్నారు. అనంతరం దాత ఎమ్మెల్యే వేణుగోపాల్ దంపతులను ఘనంగా సత్కరించారు.

సీనియర్లను ఆదర్శంగా తీసుకోవాలి



బాపన్న చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ ఆకుల శేషసాయి, ఇతర న్యాయమూర్తులు

యువ న్యాయవాదులకు హైకోర్టు జడ్జి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి సూచన

నరసాపురం: యువ న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యాలను పెంచుకునే క్రమంలో సీనియర్ న్యాయవాదుల క్రమశిక్షణ, సంప్రదాయాలను ఆదర్శంగా తీసుకోవాలని హైకోర్టు సీనియర్ జడ్జి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలోని కోర్టు సముదాయాల ప్రాంగణంలో శనివారం సీనియర్ న్యాయవాది అందే బాపన్న చిత్రపటం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ క్రమశిక్షణ, వృత్తి నిబద్ధత, నైపుణ్యాల అభివృద్ధి వంటివి సీనియర్ న్యాయవాదుల వద్దే దొరుకుతాయన్నారు. ఎందరో ఉద్దండులైన న్యాయమూర్తులను, న్యాయవాదులను అందించిన చరిత్ర నరసాపురం బార్‌కు ఉందని చెప్పారు. మరో ముఖ్య అతిథి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య మాట్లాడుతూ ఓపిక ఉన్నంత వరకూ సీనియర్ న్యాయవాదులు కోర్టుకు రావాలని సూచించారు. అందే బాపన్న తన తండ్రి సమకాలికులని గుర్తుచేసుకున్నారు. మరో అతిథి, హైకోర్టు జడ్జి, జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ అందే బాపన్న లాంటి సీనియర్ న్యాయవాదుల నుంచి యువ న్యాయవాదులు వృత్తి నైపుణ్యాలను గ్రహించాలన్నారు. మరో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానేపల్లి హరనాథ్ మాట్లాడుతూ అందే బాపన్న చిత్రపటాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఏపీ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సీవై సోమయాజులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురోషోత్తమ కుమార్, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు బీవీ కృష్ణారెడ్డి, నరసాపురం జడ్జిలు పి.విజయదుర్గ, వై.శ్రీనివాసరావు, వరలక్ష్మి పాల్గొన్నారు.

భక్తజన సాగరం..అంతర్వేది క్షేత్రం



సఖినేటిపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేదిలో వెలసిన శ్రీలక్ష్మీనృసింహ స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు శనివారం మాఘ పౌర్ణమి పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. తొలుత భక్తులు స్వామితో పాటు సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరించారు. దీంతో సముద్ర తీరం, ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ప్రధానార్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్, స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, వేద పండితుడు చింతా వెంకటశాస్త్రి ఆధ్వర్యంలో పేరూరు ఉద్దండ పండితులు స్వామివారి మూర్తిని శిరస్సుపై పెట్టుకుని సముద్ర స్నానం చేయించారు. తొలుత ఆలయం నుంచి ఉత్సవమూర్తులను గరుడ పుష్పక వాహనంపై, సుదర్శన చక్రధారుడైన నృసింహస్వామి (చక్ర పెరుమాళ్ స్వామి)ని పల్లకీలో ఊరేగిస్తూ సాగర తీరానికి తోడ్కొని వచ్చారు. అక్కడ దేవస్థానం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిలో స్వామి, అమ్మవార్లను ఆశీనుల్ని గావించారు. నారసింహస్వామికి పంచామృతాలు, కొబ్బరి నీళ్లతో అభిషేకం చేశారు. కొత్తపేట డీఎస్పీ కేవీ రమణ, ఆలయ చైర్మన్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా కలిదిండి కుమారరామ గోపాలరాజా బహద్దూర్, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ పాల్గొన్నారు. సముద్ర స్నానం అనంతరం స్వామివారిని అర్చకులు ఊరేగింపుగా వసంత మండపానికి తోడ్కొని వచ్చారు. అక్కడ దద్దోజనం, పానకం నైవేద్యంగా సమర్పించారు. తర్వాత ఊరేగింపుగా స్వామివారు ఆలయానికి చేరుకున్నారు.

ఉప లోకాయుక్తగా రజని ప్రమాణ స్వీకారం



కర్నూలు (సెంట్రల్): ఉమ్మడి ఏపీ, విభజన ఏపీ లోకాయుక్త చరిత్రలో తొలి మహిళా ఉప లోకాయుక్తగా నియమితులయిన పగిడి రజని బాధ్యతలు స్వీకరించారు. కర్నూలులోని లోకాయుక్త కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ఆమెతో లోకాయుక్త చైర్మన్ జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి రాజ్యాంగంపై ప్రమాణం చేయించారు. అనంతరం ఆమె తన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పదవీ బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, కర్నూలు రేంజ్ డీఐజీ విజయారావు, కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, లోకాయుక్త రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

తిరుపతి ఆవిర్భావ వేడుక భగవత్ సంకల్పం

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి
- తిరుపతిలో శోభాయాత్ర నిర్వహణ



ఆధ్యాత్మిక శోభాయాత్రలో పెద్ద జీయర్, చిన్న జీయర్ స్వాములతో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

తిరుపతి కల్చరల్: పరంధాముడు వెలిసిన వెంకటాద్రి పాదాల చెంత జగద్గురువు శ్రీరామానుజాచార్యుల అమృత హస్తాలతో శంకుస్థాపన చేసిన ఆధ్యాత్మిక తిరుపతి నగరానికి ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం భగవత్ సంకల్పమని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. తిరుపతి 894వ పుట్టిన రోజు వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆధ్యాత్మిక శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఒక్క తిరుపతి నగరానికి మాత్రమే ఆవిర్భావ దినోత్సవం నిర్వహించుకోవడం మహద్భాగ్యమన్నారు. 1,130 ఫిబ్రవరి 24న జగద్గురు శ్రీరామానుజాచార్యులు తిరుపతి నగరానికి శంకుస్థాపన చేశారన్నారు. చిదంబరం నుంచి తీసుకొచ్చిన శ్రీగోవిందరాజస్వామి ప్రతిమను ప్రతిష్టించడంతో పాటు ఈ ప్రాంతానికి గోవిందరాజపురంగా నామకరణం చేయగా, నేడు తిరుపతిగా భాసిల్లుతోందన్నారు. ఆలయ గోపురంపై కూడా మొట్టమొదటి శాసనంలో తిరుపతి ఆవిర్భావం గురించి చారిత్రక ఆధారాలు ఉన్నాయని వివరించారు. అంతటి చరిత్ర కలిగిన తిరుపతి ఆవిర్భావ వేడుకను ఫిబ్రవరి 24న సాంప్రదాయంగా, ఆచారంగా జరుపుకునేందుకు టీటీడీ క్యాలెండర్‌లో భాగం చేస్తూ టీటీడీ పాలక మండలిలో తీర్మానించనున్నట్లు తెలిపారు. టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరాన్ని తిరుమల తరహాలో తీర్చిదిద్దేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఎంపీ డాక్టర్ గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి, జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, జిల్లా ఎస్పీ మలికా గార్గ్ పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



కుటుంబంతో జస్టిస్ జేకే మహేశ్వరి

తిరుమల: తిరుమల శ్రీవారిని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జున శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం పలుకగా, అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, శ్రీలంక హై కమిషనర్ వెంకటేష్ ఉన్నారు.

ఐదో వంతు జీవ జాతులు...
అంతరించే ముప్పు



ఐరాస తాజా నివేదిక వెల్లడి | పర్యావరణ విధ్వంసమే కారణం

ఆహారం, పునరుత్పాదన వంటి అవసరాల నిమిత్తం వేలాది జీవ జాతులు వలస బాట పట్టడం ప్రపంచవ్యాప్తంగా అనాదిగా జరుగుతూ వస్తున్న ప్రక్రియ. పలు జంతు, పక్షి జాతులైతే కోట్ల సంఖ్యలో వలస వెళ్తుంటాయి. ఈ క్రమంలో కొన్ని పక్షి జాతులు ఏటా 10 వేల కిలోమీటర్లకు పైగా సుదీర్ఘ ప్రయాణాలు చేస్తుంటాయి! పర్యావరణ సంతులన పరిరక్షణకు కూడా ఎంతగానో దోహదపడే ప్రక్రియ ఇది. కానీ గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల ప్రభావం జంతువులు, పక్షుల వలసపై కూడా విపరీతంగా పడుతోంది. ఈ ప్రమాదకర పరిణామంపై ఐరాస తీవ్ర ఆందోళన వెలిబుచ్చింది. దీనికి తక్షణం అడ్డుకట్ట వేయకపోతే కనీసం ఐదో వంతు వలస జీవులు అతి త్వరలో అంతరించి పోయే ప్రమాదం పొంచి ఉందని తాజా నివేదికలో హెచ్చరించింది.

ప్రపంచవ్యాప్తంగా పలు కారణాలతో ఏటా వలస బాట పట్టే అసంఖ్యాక జీవ జాతులపై తొలిసారిగా సమగ్ర అధ్యయనానికి ఐక్యరాజ్య సమితి తెర తీసింది. ఇందులో భాగంగా 1997 ఐరాస ఒప్పందం ప్రకారం రక్షిత జాబితాలో చేర్చిన 1,189 జీవ జాతులను లోతుగా పరిశీలించారు. పరిశోధనలో తేలిన అంశాలను 5,000 పై చిలుకు జీవ జాతుల తీరుతెన్నులను 50 ఏళ్లుగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ద కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్), లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ సంస్థల గణాంకాల సాయంతో విశ్లేషించారు. విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. 22 శాతం జీవ జాతులు అతి త్వరలో పూర్తిగా అంతరించనున్నట్టు తేలింది. మొత్తమ్మీద 44 శాతం జీవ జాతుల సంఖ్య నిలకడగా తగ్గుముఖం పడుతూ వస్తున్నట్టు వెల్లడైంది. ఈ వివరాలతో కూడిన తాజా నివేదికను ఐరాస ఇటీవలే విడుదల చేసింది. ''ప్రపంచవ్యాప్తంగా ఏకంగా ఐదో వంతు వలస జీవజాతులు అంతరించే ప్రమాదంలో పడ్డాయి. జీవజాతుల వలసలు కొత్తగా మొదలైనవి కావు. అనాదిగా భూమ్మీదా, సముద్రంలోనూ అత్యంత కఠినతరమైన, భిన్న వాతావరణ పరిస్థితుల గుండా ఏటా వందల కోట్ల సంఖ్యలో సాగుతుంటాయి. ఇన్నేళ్లలో ఏనాడూ లేని ముప్పు ఇప్పుడే వచ్చి పడటానికి ప్రధాన కారణం మానవ జోక్యం, తత్ఫలితంగా జరుగుతున్న వాతావరణ మార్పులు, సాగుతున్న పర్యావరణ విధ్వంసమే'' అని తేల్చింది. ఇప్పటికైనా కళ్లు తెరిచి నష్ట నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరముందని ఐరాస వలస జాతుల సంరక్షణ సదస్సు కార్యదర్శి అమీ ఫ్రాంకెల్ అన్నారు. గత వారం ఉజ్బెకిస్తాన్‌లోని సమర్థండ్‌లో జరిగిన సదస్సు భేటీలో ఈ అంశాన్నే ఆయన నొక్కిచెప్పారు. ''ప్రపంచవ్యాప్తంగా 30 శాతం భూ, సముద్ర భాగాల సమగ్ర పరిరక్షణకు కృషి చేస్తామంటూ 2022 గ్లోబల్ బయో డైవర్సిటీ సమిట్‌లో పాల్గొన్న దేశాలు ప్రతిజ్ఞ చేశాయి. దాన్ని నెరవేర్చాల్సిన సమయం వచ్చింది'' అన్నారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

ప్రమాదపుటంచుల్లో...

1979 ఐరాస రక్షిత జాబితాలోని 1,189 జీవ జాతులను నివేదిక లోతుగా పరిశీలించింది. అనంతరం ఏం చెప్పిందంటే...

- ప్రపంచవ్యాప్తంగా 44 శాతం వలస జీవ జాతుల సంఖ్య నానాటికీ భారీగా తగ్గుముఖం పడుతోంది.
- 22 శాతం అతి త్వరలో అంతరించేలా ఉన్నాయి. మొత్తమ్మీద ఐదో వంతు అంతరించే ముప్పు జాబితాలో ఉన్నాయి.
- ఇది జీవవైవిధ్యానికి తీవ్ర విఘాతం. మన జీవనాధారాలపైనా, మొత్తంగా ఆహార భద్రతపైనా పెను ప్రభావం చూపగల పరిణామం.
- ఆవాస ప్రాంతాలు శరవేగంగా అంతరిస్తుండటం మూడొంతుల జీవుల మనుగడకు మరణశాసనం రాస్తోంది.
- జంతువులు, చేపల వంటివాటిని విచ్చలవిడిగా వేటాడటం కూడా ఆయా జాతుల మనుగడను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.
- కార్చిచ్చులు, గ్లోబల్ వార్మింగ్ వంటివి ఇందుకు తోడవుతున్నాయి.
- భారీ డ్యాములు, గాలి మరలకు తోడు ఆకస్మిక వరదలు, అకాల క్షామాలు తదితరాల వల్ల వలస దారులు మూసుకుపోవడం, మారిపోవడం జరుగుతోంది. ఇది పలు జీవ జాతులను అయోమయపరుస్తోంది.


తక్షణం వలస జీవ జాతుల సంరక్షణ చర్యలకు పూనుకోవాల్సిన ఆవశ్యకతను నివేదిక నొక్కిచెప్పింది. అందుకు పలు సిఫార్సులు చేసింది...

ఏం చేయాలి?

- జీవావరణాల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలి.
- భారీ డ్యాములు తదితరాల పర్యావరణ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తగు నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి.
- ఈ అన్ని సమస్యలకూ తల్లి వేరు పర్యావరణ విధ్వంసం. కార్చిచ్చులకైనా, అకాల వరదలు, క్షామాలకైనా, గ్లోబల్ వార్మింగ్‌కైనా అదే ప్రధాన కారణం. కనుక దానికి వీలైనంత త్వరలో చెక్ పెట్టేందుకు దేశాలన్నీ కృషి చేయాలి.

కాంగ్రెస్ ఎజెండాలో 'అభివృద్ధి' లేదు: మోదీ

రాయ్‌పూర్: బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు మినహా కాంగ్రెస్ మరొకటి ఆలోచించలేకపోతోందని ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. దేశాభివృద్ధి ఆ పార్టీ అజెండాలోనే లేదన్నారు. ''సుదీర్ఘ పాలనలో దేశ నిర్మాణంపై కాంగ్రెస్ దృష్టి పెట్టలేదు. దేశ భవిష్యత్తును పట్టించుకోలేదు. ప్రభుత్వాలను ఎలా ఏర్పాటు చేయాలి? సొంత ప్రయోజనాలు ఎలా నెరవేర్చుకోవాలి అనే దానిపైనే దృష్టంతా ఉండేది'' అన్నారు. కాంగ్రెస్ దశ, దిశ ఇప్పటికీ మారలేదని మండిపడ్డారు. శనివారం 'వికసిత్ భారత్, వికసిత్ ఛత్తీస్‌గఢ్' కార్యక్రమంలో మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. రూ.34,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. పలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. వచ్చే ఐదేళ్లలో మన దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఖాయమని పునరుద్ఘాటించారు.



రూ.1.25 లక్షల కోట్లతో 700 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యం
వచ్చే ఐదేళ్లలో వేలాది గోదాములు: మోదీ

న్యూఢిల్లీ: దేశంలో సహకార రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల నిల్వ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం అమలుకు రూ.1.25 లక్షల కోట్లకుపైగా నిధులు వెచ్చించనున్నారు. అలాగే వచ్చే ఐదేళ్లలో 700 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సృష్టించనున్నారు. ఇందులో భాగంగా 11 రాష్ట్రాల్లో 11 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల(పీఏసీ) పరిధిలో నిర్మించిన 11 గోడౌన్లను మోదీ ప్రారంభించారు. రాబోయే ఐదేళ్లలో వేలాది గోదాములు నిర్మించబోతున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. 500 పీఏసీల పరిధిలో గోదాముల నిర్మాణానికి, వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన పనులకు మోదీ శంకుస్థాపన చేశారు. 18,000 పీఏసీలను కంప్యూటీకరించే ప్రాజెక్టును ప్రారంభించారు. దేశంలో ఆహార ధాన్యాల నిల్వకు సరైన సదుపాయాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ సమస్యను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని తప్పుపట్టారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ.1.25 లక్షల కోట్లలో వ్యయంతో రాబోయే ఐదేళ్లలో 700 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యం సృష్టించే పథకానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. రైతులు తమ పంట ఉత్పత్తులను గోదాముల్లో నిల్వ చేసుకోవచ్చని, వాటిపై రుణం పొందవచ్చని, మార్కెట్‌లో సరైన ధర లభించినప్పుడు పంటలు విక్రయించుకోవచ్చని తెలియజేశారు.

కేబినెట్ భేటీకి యాక్షన్ ప్లాన్‌తో రండి

కేంద్ర మంత్రులకు ప్రధాని మోదీ సూచన

లోక్‌సభ ఎన్నికలు మరో 100 రోజులలోపే జరుగనున్న నేపథ్యంలో మార్చి 3వ తేదీన కేంద్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయించారు. ఈ భేటీని ఆయన కీలకంగా భావిస్తున్నారు. స్పష్టమైన, ఆచరణ యోగ్యమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని కేబినెట్ సమావేశానికి హాజరు కావాలని మంత్రులకు ఆయన సూచించినట్లు ప్రభుత్వ వర్గాలు శనివారం వెల్లడించాయి. కేబినెట్ భేటీలో మంత్రులంతా వారి యాక్షన్ ప్లాన్ సమర్పించాలని ప్రధానమంత్రి పేర్కొన్నట్లు తెలియజేశాయి.

నాలుగు రాష్ట్రాల్లో పొత్తు

కాంగ్రెస్, ఆప్ ఒప్పందం

- ఢిల్లీలో కాంగ్రెస్‌కు 3, ఆప్‌కు 4
- ఆప్‌కు గుజరాత్‌లో 2, హరియాణాలో ఒక స్థానం
- పంజాబ్‌లో విడిగానే బరిలోకి

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీ సహా నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ పొత్తు ఖరారైంది. ఢిల్లీ, గుజరాత్, గోవా, హరియాణాల్లో సీట్ల పంపకం పూర్తయింది. ఢిల్లీలో కాంగ్రెస్ 4, ఆప్ 3 చోట్ల బరిలో దిగుతాయి. న్యూఢిల్లీ, వెస్ట్ ఢిల్లీ, సౌత్ ఢిల్లీ, ఈస్ట్ ఢిల్లీ స్థానాల్లో ఆప్, చాందినీ చౌక్, నార్త్ ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ సీట్లలో కాంగ్రెస్ బరిలో ఉంటాయి. గుజరాత్‌లో 24 స్థానాల్లో కాంగ్రెస్, రెండు స్థానాల్లో (భావ్‌నగర్, భరూచ్) ఆప్ పోటీ చేస్తాయి. హరియాణాలో కురుక్షేత్ర స్థానంలో ఆప్, మిగతా 9 చోట్లా కాంగ్రెస్ బరిలో ఉంటాయి. గోవాలో మొత్తం రెండు సీట్లతో పాటు చండీగఢ్ లోక్‌సభ స్థానంలోనూ కాంగ్రెసే పోటీ చేస్తుంది. కాంగ్రెస్ నేత ముకుల్ వాస్నిక్, ఆప్ ప్రధాన కార్యదర్శి సందీప్ పాఠక్ శనివారం ఈ మేరకు మీడియాకు వెల్లడించారు. పంజాబ్‌లో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పొత్తుతో సంబంధం లేకుండా అక్కడి 13 స్థానాల్లో విడిగానే పోటీ చేయాలని రెండు పార్టీలూ నిర్ణయించాయి. గుజరాత్‌లో భరూచ్ స్థానాన్ని ఆప్‌కు కేటాయించడాన్ని దివంగత కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్ కుమారుడు ఫైజల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అక్కడ అహ్మద్ పటేల్ పలుమార్లు గెలిచారు. ఈసారి కూడా కాంగ్రెస్ టికెట్‌పై తాను పోటీ చేస్తానని, దీనిపై పార్టీ అధిష్టానాన్ని కలిసి చర్చిస్తానని ఫైజల్ చెప్పారు.

ఒడిస్సియస్ ఒరిగింది

చంద్రుడిపై దిగగానే పడిపోయిన ల్యాండర్

వాషింగ్టన్: చంద్రునిపై కుదురుగా దిగని లాండర్ల జాబితాలోకి ఒడిస్సియస్ కూడా చేరింది. అమెరికాకు చెందిన ప్రైవేటు సంస్థ ఇంట్యూటివ్ మెషీన్స్ ప్రయోగించిన ఈ ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై దిగుతూనే ఓ పక్కకు పడిపోయింది. చంద్రుడి నేలకు సమాంతరంగా వాలిపోయింది. దాంతో ల్యాండర్ సమాచార వ్యవస్థల నుంచి సంకేతం అందుకోవడానికి కొన్ని నిమిషాల ముందు ల్యాండర్ పక్కకు పడిందని ఇంట్యూటివ్ మెషీన్స్ (ఏఎం) సీఈవో స్టీవ్ ఆల్టెమస్ ధ్రువీకరించారు. అది నిర్దేశిత ప్రదేశంలోనో, ఆ దగ్గర్లోనో దిగి ఉంటుందన్నారు. ఒడిస్సియస్ నుంచి డేటా స్వీకరిస్తున్నట్టు ఏఎం, నాసా వెల్లడించాయి. అది మోసుకెళ్లిన పరికరాల్లో చాలా పేలోడ్స్ పని చేసే స్థితిలోనే ఉంటాయని భావిస్తున్నట్టు చెప్పాయి. జపాన్ అంతరిక్ష సంస్థ 'జాక్సా' తాజాగా పంపిన 'మూన్ స్నైపర్' ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై తలకిందులుగా దిగడం తెలిసిందే.

చంద్రుడి దక్షిణ ధ్రువ సమీపంలో ల్యాండర్ కాలుమోపిన 'మాలాపెర్ట్ ఎ' బిలం వాస్తవానికి ల్యాండింగ్‌కు ప్రమాదభరితమైన ప్రదేశం. కానీ చంద్రుడిపై శాశ్వత స్థావరం నెలకొల్పడానికి దోహదపడే గడ్డకట్టిన నీరు అక్కడ పుష్కలంగా ఉంటుందనే ఉద్దేశంతో ఆ చోటునే ఎన్నుకున్నారు. లాండింగ్‌కు 30 సెకండ్ల ముందు ఒడిస్సియస్‌లోని 'ఈగిల్ కామ్' ల్యాండర్ నుంచి దూరంగా వెళ్లి ల్యాండింగ్ ఘట్టాన్ని చిత్రీకరించాల్సి ఉంది. కానీ నేవిగేషన్ అవసరాల దృష్ట్యా ల్యాండింగ్ సమయంలో కామ్‌ను స్విచాఫ్ చేశారు. ''ఒడిస్సియస్ పొజిషనింగ్‌కు సంబంధించిన ఫొటో చాలా ముఖ్యం. అందుకోసం ఈగిల్ కామ్‌ను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. అది సుమారు 8 మీటర్ల దూరం నుంచి ఒడిస్సియస్‌ను ఫొటో తీస్తుందని ఆశిస్తున్నాం'' అని ఏఎం తెలిపింది. అయితే లాండింగ్‌కు కాస్త ముందు చంద్రునిపై షోంబర్గర్ క్రేటర్ ప్రాంతాన్ని దాదాపు 10 కిలోమీటర్ల ఎత్తు నుంచి ఒడిస్సియస్ ఫొటో తీసి పంపింది. సౌరఫలకాలు లాండర్ పై భాగంలో, యాంటెన్నా కింది భాగంలో ఉండిపోవటంతో దాన్నుంచి డేటా సేకరణ కూడా కష్టసాధ్యమవుతోంది. చంద్రుడి కక్ష్యలో పరిభ్రమిస్తున్న నాసా ఉపగ్రహం లూనార్ రీకానసన్స్ ఆర్బిటర్ (ఎల్ఆర్వో) త్వరలో ఒడిస్సియస్ ఆనుపానులు కనిపెట్టనుంది. ల్యాండర్ కచ్చితంగా ఏ ప్రాంతంలో ఉందో గుర్తించి ఫొటోలు తీయనుంది.





ఇటీవల ల్యాండింగ్‌కు ముందు ఒడిస్సియస్ తీసిన చంద్రుని ఉపరితలం ఫొటో (ఇన్‌సెట్‌లో) ల్యాండర్ ఇలా పక్కకు ఒరిగిందంటూ వివరిస్తున్న ప్రయోగ సంస్థ సిబ్బంది

సొంత జిల్లాల్లో 'నో పోస్టింగ్'

రాష్ట్రాలకు ఈసీ ఆదేశాలు

సాక్షి, న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఒక జిల్లాలో మూడేళ్లుగా పనిచేస్తున్న వారిని బదిలీపై అదే లోక్‌సభ స్థానం పరిధిలోని మరో జిల్లాకు పంపొద్దని పేర్కొంది. వారు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయొచ్చనే కారణంతో ఈ నిర్ణయం తీసుకుంది. బదిలీల్లో ఈ నిబంధనను విధిగా పాటించాలని ఆదేశిస్తూ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సొంత జిల్లాల్లో అధికారులకు పోస్టింగులు ఇవ్వకూడదని ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికల విధుల్లో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులను సొంత జిల్లాల్లో కొనసాగించరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది. మూడేళ్లకు మించి ఒకే జిల్లాలో పనిచేస్తున్న అధికారులను కొనసాగించవద్దంటూ ఆదేశాలిచ్చింది.

అమాయకుల ఇళ్లపైకే బుల్డోజర్లు

యోగి సర్కారుపై ప్రియాంక ధ్వజం



శనివారం యూపీలోని మొరాదాబాద్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్, ప్రియాంక

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా నిప్పులు చెరిగారు. బుల్డోజర్లతో అమాయక ప్రజల ఇళ్లను కూల్చివేస్తున్నారని, ప్రభుత్వ నిర్వాకం వల్ల నేరగాళ్లు మాత్రం నిక్షేపంగా తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. ఆమె శనివారం ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో తన సోదరుడు రాహుల్ గాంధీతోపాటు భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్నారు. బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయాయని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు రోజుల తరబడి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. రైతుల మొర ఆలకించే తీరిక పాలకులకు లేదా? అని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రైతులపైకి జీపులు నడిపించి చంపిన నాయకుల ఇళ్లపైకి, మహిళలను వేధించిన దుర్మార్గుల ఇళ్లపైకి, ప్రశ్నాపత్రాలను లీక్ చేసినవారి ఇళ్లపైకి బుల్డోజర్లు వెళ్లడం లేదని ధ్వజత్తారు. అమాయకుల ఇళ్లు మాత్రమే బుల్డోజర్ల కింద నలిగిపోతున్నాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా మహిళలు, చిన్నారులు, రైతులకు అన్యాయం జరుగుతుండడం వల్లే యాత్రలో 'న్యాయ్' పదాన్ని చేర్చామన్నారు. ఆదివారం ఆగ్రాలో యాత్రలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పాల్గొంటారని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

ఆ పిల్లలు రీల్స్ చూడరు: రాహుల్

దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ఇక యువత రోజుకు 12 గంటలు మొబైల్ ఫోన్లు చూడక ఏం చేస్తారని రాహుల్ ప్రశ్నించారు. ఆయన శనివారం యూపీలోని సంభాల్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్రలో మాట్లాడారు. రోజుకు ఎన్ని గంటలు ఫోన్ వాడుతున్నారని యువతను ప్రశ్నించగా 12 గంటలని బదులిచ్చారు. దాంతో రాహుల్ ఈ మేరకు స్పందించారు. సంపన్నులు, బడా వ్యాపారవేత్తల పిల్లలు ఫోన్లలో రీల్స్ చూడరని, రోజంతా డబ్బులు లెక్కపెట్టుకొనే పనిలోనే ఉంటారని అన్నారు.

జూలై 1 నుంచి 'భారత' చట్టాలు

న్యూఢిల్లీ: వలసపాలన నాటి నేర న్యాయ వ్యవస్థ చట్టాలను సంస్కరించి నేటి ఆధునిక సమాజ అవసరాలకు తగ్గట్లుగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యా చట్టాలు జూలై ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన నిబంధనలు మాత్రం ఇప్పుడే అమలుకావు. హిట్ అండ్ రన్ కేసులపై ట్రక్కు డ్రైవర్లు దేశవ్యాప్తంగా కొద్దివారాల క్రితం ధర్నాకు దిగిన నేపథ్యంలో ఈ నిబంధనల అమలును ప్రస్తుతానికి పక్కనబెట్టారు. ఈ మూడు నూతన చట్టాలకు గత ఏడాది డిసెంబర్ 21న పార్లమెంట్ ఆమోదం తెలపగా డిసెంబర్ 25వ తేదీన రాష్ట్రపతి ముర్ము ఆమోద ముద్ర వేశారు. ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసిజర్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్1872ల స్థానంలో ఈ మూడు చట్టాలు తెచ్చిన సంగతి తెల్సిందే. దోషులను శిక్షించడంకంటే ముందు బాధితులకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతోనే ఈ చట్టాలను తెచ్చామని బిల్లులపై చర్చ సందర్భంగా పార్లమెంట్‌లో హోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. ఐపీసీలో లేని ఉగ్రవాదం అనే దానికి తొలిసారిగా కొత్త చట్టంలో సరైన నిర్వచనం పొందుపరిచారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించి దాని స్థానంలో 'దేశ వ్యతిరేక నేరాలు' అనే సెక్షన్‌ను జతచేశారు. వేర్పాటువాదం, సాయుధపోరాటాలు, దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచే చర్యలు, దేశ, విదేశాల్లో ఉంటూ చేసే విధ్వంసకర కుట్రలు, దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసే కుట్ర, విద్వేష ప్రసంగాలు.. ఇలా పలు రకాల నేరాలను ఇకపై దేశవ్యతిరేక నేరాలుగా పరిగణిస్తారు. ఈ నేరాలకు గరిష్ఠంగా జీవితఖైదు పడొచ్చు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించి దేశద్రోహం అనే నిర్వచించారు. దోషులకు మేజిస్ట్రేట్ విధించే జరిమానా మొత్తాలను పెంచారు. అన్ని భాగస్వామ్య వర్గాల సలహాలు, సూచనలు స్వీకరించి సమగ్ర చర్చలు, సంప్రతింపుల తర్వాతే ముసాయిదా బిల్లులు చట్టాలుగా రూపుదాల్చాయని అమిత్ షా అన్నారు.

ఐదు గంటలపాటు విమానంలోనే..

ముంబై ఎయిర్‌పోర్టులో నిలిచిన ఎయిర్ మారిషస్ విమానం

ముంబై: సాంకేతిక సమస్యతో ముంబై ఎయిర్‌పోర్టులో నిలిచిపోయిన ఎయిర్ మారిషస్ విమానంలో సుమారు 200 మంది ప్రయాణికులు ఐదు గంటల పాటు బందీలుగా మారారు. చివరికి ఆ విమానాన్ని రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎయిర్ మారిషస్‌కు చెందిన ఎంకే 749 విమానం శనివారం ఉదయం 4.30 గంటలకు ముంబై విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకోవాల్సి ఉంది. బయలుదేరాల్సిన సమయానికి విమానంలో సమస్య గుర్తించారు. నిపుణులొచ్చి లోపాన్ని సరిచేసినా, ఫలితం లేకపోయింది. చివరికి ఉదయం 10 గంటల సమయంలో సర్వీసును రద్దు చేస్తున్నట్లు పైలట్ ప్రకటించారని బాధిత ప్రయాణికులు చెప్పారు. ఐదు గంటలపాటు తమను కిందికి కూడా దిగనివ్వలేదన్నారు. ఏసీ సరిగ్గా పనిచేయక ఆరోగ్య సమస్యలున్న వారు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని చెప్పారు. ఈ ఘటనపై ఎయిర్ మారిషస్ స్పందించలేదు.

'హల్ద్వానీ' సూత్రధారి ఢిల్లీలో అరెస్ట్

హల్ద్వానీ: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఈ నెల 8వ తేదీన మదరసా కూల్చివేత సమయంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలకు ప్రధాన సూత్రధారి అబ్దుల్ మాలిక్ ఎట్టకేలకు దొరికాడు. పరారీలో ఉన్న అతన్ని ఢిల్లీలో అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 81కి చేరింది. హల్ద్వానీలో ప్రభుత్వ స్థలంలో మాలిక్ అనుమతుల్లేకుండా మదరసా నిర్వహిస్తున్నాడు. దాన్ని అధికారులు కూల్చడంతో పథకం ప్రకారమే స్థానికులను పోలీసులపైకి ఉసిగొల్పినట్లు అనుమానిస్తున్నారు.

చైనాలో ఘోర అగ్ని ప్రమాదం..

15 మంది మృతి, మరో 44 మందికి గాయాలు

బీజింగ్: చైనాలోని జియాంగ్సు ప్రావిన్సులోని నాన్జింగ్ నగరంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 15 మంది చనిపోగా మరో 44 మంది గాయాలపాలయ్యారు. శుక్రవారం ఉదయం ఓ బహుళ అంతస్తుల భవనంలోని మొదటి అంతస్తులోని ఎలక్ట్రికల్ సైకిళ్లు ఉంచే ప్రాంతంలో మంటలు మొదలైనట్లు అధికారులు చెప్పారు. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. నెల వ్యవధిలో చైనాలో జరిగిన రెండో అతిపెద్ద అగ్ని ప్రమాదమిది.

పాక్ భూభాగంలో ఇరాన్ సర్జికల్ స్ట్రైక్స్

ఇస్లామాబాద్: ఇరాన్ వైమానిక దళం పాకిస్తాన్ భూభాగంలో సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. ఈ దాడుల్లో జైష్–అల్–ఆదిల్ అనే ఉగ్ర సంస్థ కమాండర్ సహా పలువుర్ని హతమార్చినట్లు అక్కడి మీడియా తెలిపింది. పాక్ భూభాగంలో ఉన్న జైష్–అల్–ఆదిల్ కమాండర్ ఇస్మాయిల్ షా బక్ష్, తదితర ఉగ్రవాదులు దాడుల్లో మృతి చెందినట్లు ఇరాన్ మిలటరీ తెలిపినట్లు అందులో పేర్కొంది. ఇరాన్ నెల క్రితం కూడా పాక్ భూభాగంలో సర్జికల్ స్ట్రైక్ జరిపింది. పాక్ సరిహద్దు భూభాగంలోకి ప్రవేశించి జైష్–అల్–ఆదిల్ స్థావరాలపై దాడులు చేపట్టింది.

చెరువులోకి ట్రాక్టర్.. 24 మంది మృతి

కాస్‌గంజ్(యూపీ): ఉత్తరప్రదేశ్‌లోని కాజ్‌గంజ్ జిల్లాలో శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో 8 మంది చిన్నారులు సహా మొత్తం 24 మంది చనిపోయారు. ఈటా జిల్లా జైథారా గ్రామం నుంచి కొందరు గంగా నదిలో స్నానాలు చేసేందుకు ట్రాక్టర్‌లో బయలుదేరారు. పటియాలి–దరియావ్‌గంజ్ రహదారిలో వెళ్తూ ముందున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసేందుకు ట్రాక్టర్ డ్రైవర్ యత్నించాడు. ఈ క్రమంలో అదుపుతప్పిన ట్రాలీ రోడ్డు పక్కనే ఉన్న సుమారు 8 అడుగుల లోతయిన చెరువులోకి దూసుకుపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది చిన్నారులు సహా 24 మంది చనిపోగా 20 మంది గాయపడ్డారు.

హామీలపై సమాచారం.. ఓటర్ల హక్కు: సీఈసీ

చెన్నై: ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు ఆచరణ సాధ్యమేనా? అనేది తెలుసుకొనే హక్కు ఓటర్లకు ఉందని ముఖ్య ఎన్నికల కమిషనర్(సీఈసీ) రాజీవ్ కుమార్ చెప్పారు. అయితే, ఈ అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని గుర్తుచేశారు. మేనిఫెస్టోలో హామీలను పొందుపర్చే హక్కు రాజకీయ పార్టీలకు ఉన్నట్లే.. ఆయా హామీల్లో నిజమెంత? వాటిని అమలు చేయడానికి నిధులు ఎక్కడి నుంచి ఎలా సేకరిస్తారో తెలుసుకునే హక్కు ఓటర్లు ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై న్యాయస్థానం విచారణ కొనసాగిస్తోందని వెల్లడించారు. రాజీవ్ కుమార్ శనివారం చెన్నైలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీలు, వాటిని అమలు చేసే విధానం, నిధుల సేకరణ మార్గాలను రాజకీయ పార్టీలు తప్పనిసరిగా వెల్లడించేలా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఒక 'ప్రొఫార్మా' సిద్ధం చేశామని తెలిపారు.

రష్యా నిఘా విమానాన్ని కూల్చేశాం: ఉక్రెయిన్

కీవ్: యుద్ధం మూడో ఏడాదిలోకి అడుగిడిన వేళ రష్యా ఏ50 నిఘా విమానాన్ని కుప్పకూల్చినట్టు ఉక్రెయిన్ ప్రకటించింది. రష్యా నిఘా విమానాన్ని ఉక్రెయిన్ బలగాలు నేలమట్టం చేయడం ఈ నెల రోజుల్లో ఇది రెండోసారి! అజోవ్ తీర ప్రాంతంలో భారీ యుద్ధవిమానం మంటల్లో కాలిపోతున్న వీడియోను ఉక్రెయిన్ మీడియా ప్రసారం చేసింది. రూ.2,900 కోట్ల విలువైన ఆ నిఘా విమానం అందించే కచ్చితమైన సమాచారంతోనే 650 కిలోమీటర్ల దూరంలోని లయాలపై కూడా రష్యా సేనలు క్షిపణి దాడులు చేస్తాయని తెలుస్తోంది. దాన్ని కోల్పోవడం రష్యాకు పెద్ద దెబ్బేనని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

రెండో ప్రపంచయుద్ధం నాటి బాంబు వెలికితీత

లండన్: రెండో ప్రపంచయుద్ధంకాలంలో బ్రిటన్‌పై శత్రుదేశం జారవిడిచిన 500 కేజీల బరువైన పేలని బాంబును అధికారులు తాజాగా కనుగొన్నారు. ఇప్పటికీ అది పేలే సామర్థ్యం కల్గిఉండటం విశేషం. దీంతో హుటాహుటిన ఏకంగా 10,000కుపైగా స్థానికులను అక్కడి నుంచి ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. యుద్ధంకాకుండా శాంతికాలంలో బ్రిటన్‌లో ఇలా పౌరులను తరలించడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి. నైరుతి బ్రిటన్‌లోని ప్లైమౌత్ తీరపట్టణంలో ఈ ఘటన జరిగింది. పట్టణంలోని ఒక ఇంటి పెరట్లో నేలలో మంగళవారం ఈ భారీ బాంబును కనుగొన్నారు. అందర్నీ వేరే చోటుకు తరలించాక దీనినీ దగ్గర్లోని సముద్రజలాల్లోకి తీసుకెళ్లి పేల్చేశామని బ్రిటన్ రక్షణ మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది.

నవాల్నీ మృతదేహం అప్పగింత

మాస్కో: రష్యా ప్రతిపక్ష నేత అలెక్సీ నవాల్నీ మృతదేహాన్ని అధికారులు ఎట్టకేలకు తల్లి లుడ్మిలాకు అప్పగించినట్లు సన్నిహితుడొకరు తెలిపారు. తాజా పరిణామాన్ని నవాల్నీకి చెందిన యాంటీ కరప్షన్ ఫౌండేషన్ శుక్రవారం ఈ మేరకు ధ్రువీకరించింది. నవాల్నీ గత వారం దుర్భరమైన ఆర్కిటిక్ పీనల్ జైల్లో వివాదాస్పద రీతిలో మృతి చెందడం తెలిసిందే.

జాహ్నవి కేసుపై పునఃసమీక్షకు వినతి

వాషింగ్టన్: అమెరికాలో నిర్లక్ష్యంగా వాహనం నడిపి, తెలుగు విద్యార్థిని కందుల జాహ్నవి ప్రాణాలను బలిగొన్న పోలీసు అధికారిపై చర్యలు తీసుకోలేమన్న ప్రాసిక్యూషన్ కార్యాలయం నిర్ణయాన్ని పునస్సమీక్షించాలని అక్కడి భారత కాన్సులేట్ కార్యాలయం పోలీసు విభాగాన్ని కోరింది. ప్రాసిక్యూషన్ అటార్నీ కార్యాలయం నిర్ణయంతో జాహ్నవి కుటుంబం తీవ్ర నిరుత్సాహానికి గురైందని తెలిపింది. 'జాహ్నవి కందుల మృతిపై కింగ్ కౌంటీ ప్రాసిక్యూషన్ అటార్నీ ఇటీవల విడుదల చేసిన దర్యాప్తు నివేదిక గురించి బాధిత కుటుంబంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నాం. జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేందుకు అవసరమైన అన్ని రకాల సాయాన్ని అందజేస్తాం'అని భారత కాన్సులేట్ శుక్రవారం 'ఎక్స్'లో పేర్కొంది.

ముంబై లోకల్ రైల్లో ఆర్థిక మంత్రి నిర్మల

ముంబై: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ముంబై లోకల్ ట్రైన్‌లో ఘాట్‌కోపర్ నుంచి కళ్యాణ్ దాకా దాదాపు 30 కిలోమీటర్లు ప్రయాణించారు. ప్రయాణికులంతా ఆమెతో సెల్ఫీలు తీసుకున్నారు. ముంబై సబర్బన్ రైళ్లలో రోజుకు 65 లక్షల మంది ప్రయాణిస్తుంటారు. నిర్మలతో ప్రయాణికుల సెల్ఫీలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా షేర్ అవుతున్నాయి. లోకల్ రైలు ప్రయాణ కష్టాలను కొందరు మహిళా ప్రయాణికులు ఆమెకు ఏకరవు పెట్టారు. గతేడాది నవంబర్‌లో కేరళలో నిర్మల వందేభారత్ రైలులో ప్రయాణించి అందులోని ప్రయాణికులను ఆశ్చర్యపరిచారు.

భలే మాంచి చౌక బేరమూ!

▶ మొదటి పేజీ తరువాయి

పనులన్నీ మానుకుని పార్టీ కోసం పని చేస్తుంటే, మరీ దారుణంగా 24 సీట్లతో ఎలా పొత్తు పెట్టుకుంటారని దుయ్యబట్టారు.

బాబు బలహీనత బహిర్గతం

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖరారులోనే చంద్రబాబు బలహీనత బహిర్గతమైంది. ఎటువంటి ప్రయోగాలు లేకుండా చాలా సాదాసీదాగా టీడీపీ–జనసేన ఉమ్మడి జాబితాను ప్రకటించారు. ఇందులో దాదాపు అన్నీ పాత ముఖాలే ఉన్నాయి. ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో రకరకాల భయాలు, అనుమానాలతో ఉన్న చంద్రబాబు వాటన్నింటినీ జాబితాలో తేటతెల్లం చేశారు. కొత్తదనం అనే మాటే లేకుండా అభ్యర్థులను ఎంపిక చేశారు. బీసీల పార్టీ అని చెప్పుకుంటూ కూడా ఆ వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదు. ప్రకటించిన 94 సీట్లలో బీసీలకు కేవలం 18 సీట్లు మాత్రమే ఇచ్చారు. గతంలో కంటే తక్కువ సీట్లు కేటాయించడం గమనార్హం. తన సొంత సామాజికవర్గానికి (కమ్మ) మాత్రం ఏకంగా 21 సీట్లు కేటాయించి తన ప్రాధాన్యత ఏమిటో చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. 94 సీట్లలో 52 మంది ఓసీ అభ్యర్థులే ఉన్నారంటే టీడీపీ ప్రాధాన్యత ఇట్టే అర్థమవుతోంది. మహిళలకు ఎక్కువ అవకాశం కల్పించామని ప్రకటించినా, 94లో పది మంది మాత్రమే ఉన్నారు. దీన్నిబట్టి వారికి ఏ స్థాయిలో అవకాశం ఇచ్చారో అర్థం చేసుకోవచ్చు. కాపు సామాజిక వర్గానికి చెందిన వారికి కేవలం ఏడు సీట్లు మాత్రమే ఇచ్చారు. ఈ జాబితాలో మైనారిటీలకు కేవలం ఒకే ఒక్క సీటు కేటాయించి వారికి టీడీపీలో ఉన్న గౌరవం ఏపాటిదో స్పష్టం చేశారు.

ఒత్తిడి తట్టుకోలేక ఎట్టకేలకు తొలి జాబితా

టీడీపీలో తీవ్ర నైరాశ్యం నెలకొనడంతో ఎట్టకేలకు తొలి జాబితాలో చంద్రబాబు కొందరు అభ్యర్థులను ఖరారు చేశారు. సీట్లు ఖరారు చేయకుండా పవన్‌తో చర్చలకే పరిమితమవడం, బీజేపీతో పొత్తు కోసం తాపత్రయ పడుతుండడంతో టీడీపీలో ఆందోళన నెలకొంది. ఒకవైపు వైఎస్సార్‌సీపీ ఒక ప్రణాళిక ప్రకారం అభ్యర్థులను ఖరారు చేస్తూ ముందుకెళుతున్న తరుణంలో చంద్రబాబు స్తబ్దుగా ఉండడంపై క్యాడర్‌లో తీవ్ర నిరుత్సాహం ఏర్పడింది. తాము ఎన్ని సీట్లలో పోటీ చేసే విషయాన్ని తేల్చక పోవడంపై జనసేన నేతల్లోనూ అసహనం పెరిగిపోయింది. బీజేపీతో పొత్తు విషయం తేలాకే సీట్లు ప్రకటించాలనే ఆలోచనతో ఇన్నాళ్లూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఎదురు చూశారు. కానీ ఆ పార్టీ నుంచి సరైన స్పందన రాకపోవడంతో ప్రస్తుతానికి కొన్ని సీట్లలోనైనా అభ్యర్థులను ఖరారు చేసి క్యాడర్‌లో అసహనాన్ని తగ్గించాలని నిర్ణయించారు. అందులో భాగంగానే శనివారం 99 మందితో జనసేన–టీడీపీ తొలి ఉమ్మడి అభ్యర్థుల జాబితా ప్రకటించారు. పొత్తులో మొత్తంగా జనసేనకు 24 ఎమ్మెల్యే, 3 ఎంపీ సీట్లు దక్కాయి. తన పార్టీకి కేటాయించిన 24 సీట్లకుగాను పవన్ ప్రస్తుతం కేవలం ఐదు సీట్లలోనే అభ్యర్థులను ప్రకటించారు. మిగిలిన ఎమ్మెల్యే, ఎంపీ సీట్లకు త్వరలో అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు.



పారాచూట్ నేతలకు ప్రాధాన్యత

తొలి జాబితాలో పారాచూట్ నేతలకు ప్రాధాన్యత లభించింది. ఉన్నట్టుండి ఊడిపడిన వెనిగండ్ల రాము, సరిపల్లె రాజేష్, ఎస్ రోషన్, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, వీఎం థామస్ వంటి వారికి సీట్లు ప్రకటించేశారు. అక్కడ పార్టీ కోసం సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న నేతలను పక్కనపెట్టేశారు. తొలి జాబితాలోనే తనతోపాటు తన కుమారుడు, తన బావమరిదికి చంద్రబాబు టికెట్లు ప్రకటించారు. తనకు కుప్పం, తన కుమారుడు లోకేష్‌కు మంగళగిరి, బావమరిది బాలకృష్ణకు హిందూపురం సీట్లు ఖరారు చేశారు. జనసేనకు కేటాయించిన సీట్లు పోగా, మిగిలిన సీట్లలో తమ పార్టీ పోటీ చేస్తుందని బాబు తెలిపారు. బీజేపీ కూడా కలిసి వస్తే తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తమ దగ్గర డబ్బులు లేకపోవచ్చు కానీ ప్రజాబలం ఉందని, విలువలతో కూడిన రాజకీయాలు చేశామని చెప్పుకొచ్చారు. మాఘపౌర్ణమి లాంటి శుభ దినాన టీడీపీ–జనసేన అభ్యర్థులను ప్రకటించామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి పోటీ చేస్తున్నామన్నారు. అభ్యర్థుల ఎంపిక కోసం తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చేయనంత కసరత్తు చేశానన్నారు. దాదాపు 1.30 కోట్ల మంది అభిప్రాయాలు తీసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని, విద్యావంతులకు, యువత, మహిళలకు ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు.

40 స్థానాల్లో జనసేన పోటీ చేస్తున్నట్లు లెక్కట!

ఎక్కువ స్థానాలు తీసుకుని ప్రయోగం చేసేకంటే, తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా ముందుకెళ్తున్నామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పార్టీ, వ్యక్తి ప్రయోజనాలు దాటి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్నామని తెలిపారు. కొందరు 45 కావాలి.. 75 కావాలన్నారని, 2019లో పది స్థానాలన్నా గెలిచి ఉంటే ఇప్పుడు ఎక్కువ స్థానాలు అడగడానికి అవకాశం ఉండేదని చెప్పారు. జనసేనకు కేటాయించిన 24 స్థానాలే కనబడుతున్నాయి కానీ.. 3 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తే 21 స్థానాలు జనసేనలో భాగమవుతాయని తనకు తాను సర్దిచెప్పుకున్నారు. ఈ లెక్కన పార్లమెంటు స్థానాల పరిధిని కలుపుకుంటే 40 స్థానాల్లో జనసేన పోటీ చేస్తున్నట్లు లెక్క అని సరికొత్త లెక్క చెప్పారు. పొత్తు బలంగా ఉండాలని బీజేపీని దృష్టిలో పెట్టుకున్నామని తెలిపారు.

నియోజకవర్గం	జిల్లా	అభ్యర్థి
1. ఇచ్ఛాపురం	శ్రీకాకుళం	బెందాళం అశోక్
2. టెక్కలి	శ్రీకాకుళం	కె అచ్చెన్నాయుడు
3. ఆముదాలవలస	శ్రీకాకుళం	కూన రవికుమార్
4. రాజాం (ఎస్సీ)	విజయనగరం	కొండ్రు మురళి
5. కురుపాం (ఎస్టీ)	అల్లూరి	టీ జగదీశ్వరి
6. పార్వతీపురం (ఎస్సీ)	అల్లూరి	విజయ్ బోనెల
7. సాలూరు (ఎస్టీ)	అల్లూరి	గుమ్మడి సంధ్యారాణి
8. బొబ్బిలి	విజయనగరం	బేబి నాయన
9. గజపతినగరం	విజయనగరం	కొండపల్లి శ్రీనివాస్
10. విజయనగరం	విజయనగరం	పూసపాటి అతిథి
11. విశాఖ తూర్పు	విశాఖ	వెలగపూడి రామకృష్ణబాబు
12. విశాఖ పశ్చిమ	విశాఖ	గణబాబు
13. అరకు వ్యాలీ (ఎస్టీ)	అల్లూరి	దొన్ను దొర
14. పాయకరావుపేట (ఎస్సీ)	అనకాపల్లి	వంగలపూడి అనిత
15. నర్సీపట్నం	అనకాపల్లి	చింతకాయల అయ్యన్నపాత్రుడు
16. తుని	కాకినాడ	యనమల దివ్య
17. పెద్దాపురం	కాకినాడ	నిమ్మకాయల చిన్నరాజప్ప
18. అనపర్తి	తూర్పుగోదావరి	నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
19. ముమ్మిడివరం	అంబేద్కర్ కోనసీమ	దాట్ల సుబ్బరాజు
20. పి. గన్నవరం (ఎస్సీ)	అంబేద్కర్ కోనసీమ	ఎస్ రాజేష్
21. కొత్తపేట	అంబేద్కర్ కోనసీమ	బి సత్యానందరావు
22. మండపేట	అంబేద్కర్ కోనసీమ	వి జోగేశ్వరరావు
23. రాజమండ్రి సిటీ	తూర్పుగోదావరి	ఆదిరెడ్డి వాసు
24. జగ్గంపేట	కాకినాడ	జ్యోతుల నెహ్రూ
25. ఆచంట	పశ్చిమగోదావరి	పితాని సత్యనారాయణ
26. పాలకొల్లు	పశ్చిమగోదావరి	నిమ్మల రామానాయుడు
27. ఉండి	పశ్చిమగోదావరి	మంతెన రామరాజు
28. తణుకు	పశ్చిమగోదావరి	అరిమిల్లి రాధాకృష్ణ
29. ఏలూరు	ఏలూరు	బడేటి రాధాకృష్ణ
30. చింతలపూడి (ఎస్సీ)	ఏలూరు	సొంగా రోషన్
31. తిరువూరు (ఎస్సీ)	ఎన్టీఆర్	కొలికపూడి శ్రీనివాస్
32. నూజివీడు	ఏలూరు	కే పార్థసారథి
33. గన్నవరం	కృష్ణా	వై వెంకట్రావు
34. గుడివాడ	కృష్ణా	వెనిగండ్ల రాము
35. పెడన	కృష్ణా	కాగిత కృష్ణప్రసాద్
36. మచిలీపట్నం	కృష్ణా	కొల్లు రవీంద్ర
37. పామర్రు (ఎస్సీ)	కృష్ణా	వర్ల కుమార్ రాజా
38. విజయవాడ సెంట్రల్	ఎన్టీఆర్	బొండా ఉమ
39. విజయవాడ ఈస్ట్	ఎన్టీఆర్	గద్దె రామ్మోహన్
40. నందిగామ (ఎస్సీ)	ఎన్టీఆర్	తంగిరాల సౌమ్య
41. జగ్గయ్యపేట	ఎన్టీఆర్	శ్రీరాం తాతయ్య
42. తాడికొండ (ఎస్సీ)	గుంటూరు	తెనాలి శ్రావణ్
43. మంగళగిరి	గుంటూరు	నారా లోకేష్
44. పొన్నూరు	గుంటూరు	డి నరేంద్ర
45. వేమూరు (ఎస్సీ)	బాపట్ల	నక్కా ఆనంద్‌బాబు
46. రేపల్లె	బాపట్ల	అనగాని సత్యప్రసాద్
47. బాపట్ల	బాపట్ల	వి నరేంద్రవర్మ
48. ప్రత్తిపాడు (ఎస్సీ)	గుంటూరు	బి. రామాంజనేయులు
49. చిలకలూరిపేట	పల్నాడు	పత్తిపాటి పుల్లారావు
50. సత్తెనపల్లి	పల్నాడు	కన్నా లక్ష్మీనారాయణ
51. వినుకొండ	పల్నాడు	జీవీ ఆంజనేయులు
52. మాచర్ల	పల్నాడు	జూలకంటి బ్రహ్మానందరెడ్డి
53. యర్రగొండపాలెం (ఎస్సీ)	ప్రకాశం	జి ఎరిక్‌సన్‌బాబు
54. పర్చూరు	బాపట్ల	ఏలూరి సాంబశివరావు
55. అద్దంకి	బాపట్ల	గొట్టిపాటి రవికుమార్
56. సంతనూతలపాడు (ఎస్సీ)	బాపట్ల	బీఎన్ విజయ్‌కుమార్
57. ఒంగోలు	ఒంగోలు	దామచర్ల జనార్థన్
58. కొండెపి	ఒంగోలు	డీవీబీ స్వామి
59. కనిగిరి	ఒంగోలు	ఎం ఉగ్రనరసింహారెడ్డి
60. కావలి	నెల్లూరు	కావ్య కృష్ణారెడ్డి
61. నెల్లూరు సిటీ	నెల్లూరు	పి నారాయణ
62. నెల్లూరు రూరల్	నెల్లూరు	కే శ్రీధర్‌రెడ్డి
63. గూడూరు (ఎస్సీ)	తిరుపతి	పి సునీల్‌కుమార్
64. సూళ్లూరుపేట (ఎస్సీ)	తిరుపతి	ఎన్ విజయశ్రీ
65. ఉదయగిరి	నెల్లూరు	కాకర్ల సురేష్
66. కడప	వైఎస్సార్	మాధవిరెడ్డి
67. రాయచోటి	అన్నమయ్య	ఎం రాంప్రసాద్‌రెడ్డి
68. పులివెందుల	వైఎస్సార్	బీటెక్ రవి
69. మైదుకూరు	వైఎస్సార్	పి సుధాకర్‌యాదవ్
70. ఆళ్లగడ్డ	నంద్యాల	భూమా అఖిలప్రియ
71. శ్రీశైలం	నంద్యాల	బి.రాజశేఖర్‌రెడ్డి
72. కర్నూలు	కర్నూలు	టీజీ భరత్
73. పాణ్యం	నంద్యాల	గౌరు చరితారెడ్డి
74. నంద్యాల	నంద్యాల	ఎన్ఎండీ ఫరూఖ్
75. బనగానపల్లె	నంద్యాల	బీసీ జనార్ధన్‌రెడ్డి
76. డోన్	నంద్యాల	కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి
77. పత్తికొండ	కర్నూలు	కేఈ శ్యాంబాబు
78. కోడుమూరు (ఎస్సీ)	కర్నూలు	బి దస్తగిరి
79. రాయదుర్గం	అనంతపురం	కాల్వ శ్రీనివాసులు
80. ఉరవకొండ	అనంతపురం	పి కేశవ్
81. తాడిపత్రి	అనంతపురం	జేసీ అస్మిత్‌రెడ్డి
82. శింగనమల (ఎస్సీ)	అనంతపురం	బి శ్రావణి
83. కళ్యాణదుర్గం	అనంతపురం	అమిలినేని సురేంద్రబాబు
84. రాప్తాడు	సత్యసాయి	పరిటాల సునీత
85. మడకశిర (ఎస్సీ)	సత్యసాయి	ఎంఈ సునీల్‌కుమార్
86. హిందూపురం	సత్యసాయి	ఎన్ బాలకృష్ణ
87. పెనుకొండ	హిందూపురం	సవిత
88. తంబళ్లపల్లె	అన్నమయ్య	జయచంద్రారెడ్డి
89. పీలేరు	అన్నమయ్య	ఎన్ కిశోర్‌కుమార్‌రెడ్డి
90. నగరి	చిత్తూరు	గాలి భానుప్రకాష్
91. జీడీ నెల్లూరు (ఎస్సీ)	చిత్తూరు	వీఎం థామస్
92. చిత్తూరు	చిత్తూరు	గురజాల జగన్‌మోహన్
93. పలమనేరు	చిత్తూరు	అమర్‌నాథ్‌రెడ్డి
94. కుప్పం	చిత్తూరు	చంద్రబాబునాయుడు
జనసేన అభ్యర్థులు		
1. తెనాలి	గుంటూరు	నాదెండ్ల మనోహర్
2. నెల్లిమర్ల	విజయనగరం	లోకం మాధవి
3. అనకాపల్లి	అనకాపల్లి	కొణతాల రామకృష్ణ
4. రాజానగరం	తూర్పుగోదావరి	బత్తుల బలరామకృష్ణ
5. కాకినాడ రూరల్	కాకినాడ	పంతం నానాజి

టీడీపీలో ఆగ్రహ జ్వాల

చంద్రబాబు ఫ్లెక్సీలపై చెప్పలతో దాడి

- బాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు
- పలుచోట్ల నేతలు మూకుమ్మడి రాజీనామా
- నమ్మించి మోసం చేశారని మండిపాటు
- డబ్బున్న వారికి సీట్లిచ్చారని ఆగ్రహం
- పసుపు చొక్కాను సముద్రంలో కలిపిన శివరామరాజు
- చలో ఉండవల్లికి పిలుపునిచ్చిన నెల్లిమర్ల నేతలు
- రోడ్డెక్కి ఆందోళనలు.. పార్టీ జెండాలు తగలబెడుతున్న క్యాడర్
- పార్టీ ఆఫీసుకు తాళం వేసిన పి.గన్నవరం నేతలు
- అనంతపురం పార్టీ కార్యాలయంలో ఫర్నీచర్ ధ్వంసం



కళ్యాణదుర్గంలో మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కార్యాలయంలో చంద్రబాబు ఫ్లెక్సీలు చించేస్తున్న దృశ్యం

సాక్షి, అమరావతి/సాక్షి నెట్‌వర్క్: చంద్రబాబు.. పవన్ కళ్యాణ్‌తో కలిసి టీడీపీ–జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించిన వెంటనే తెలుగుదేశం పార్టీలో ఆగ్రహ జ్వాలలు మిన్నంటాయి. సీటు దక్కని నేతలు, వారి అనుచరులు రోడ్డెక్కి చంద్రబాబు తీరును తూర్పారపడుతున్నారు. జనసేన పొత్తులో సీట్లు పోయిన నేతలు తమను మోసం చేశారంటూ నిప్పులు చెరుగుతున్నారు. పలుచోట్ల చంద్రబాబు ఫ్లెక్సీలు, టీడీపీ జెండాలను కార్యకర్తలు తగలబెట్టారు. మరికొన్ని చోట్ల పార్టీ నేతలు నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. పార్టీ కార్యాలయాలకు తాళాలు వేశారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. డబ్బున్న వారికే చంద్రబాబు సీట్లు ఇచ్చారని కార్యకర్తలు దుమ్మెత్తిపోస్తున్నారు. దీంతో ఆ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. విజయనగరం జిల్లా టికెట్‌ను కొండపల్లి శ్రీనివాస్‌కు ఇవ్వడాన్ని మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు, ఆయన వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగారు. తనతో పని చేయించుకుని చంద్రబాబు మోసం చేశారంటూ ఆయన ఇన్‌ఛార్జి పదవికి రాజీనామా చేశారు. ఆయనతోపాటు 500 మంది అనుచరులు పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. గజపతినగరంలో ఆదివారం నిరసనకు ఆయన పిలుపునిచ్చారు.



చిత్తూరు జిల్లా బి.కొత్తకోటలో శంకర్ వర్గీయుల రాస్తారోకో

ర్యాలీలు.. రాజీనామాలు

☛ నెల్లిమర్ల టికెట్‌ను జనసేన పార్టీ అభ్యర్థి లోకం మాధవికి కేటాయించడంపై అక్కడి నాయకులంతా భగ్గుమన్నారు. టికెట్ దక్కుతుందనుకున్న టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు పార్టీ నేతలతో సమావేశమై నిర్ణయం మార్చుకోకపోతే రాజీనామా చేస్తామని హెచ్చరించారు. ఉండవల్లిలోని చంద్రబాబు ప్యాలెస్ వద్ద నిరసన తెలుపుతామని ప్రకటించారు.

☛ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం సీటును మహాసేన రాజేష్‌కు ఇవ్వడంతో అక్కడి టీడీపీ నేతలు తిరుగుబాటు చేశారు. కిర్లంపూడి మండలం గోనేడ నుండి రామవరం వరకు కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పలువురు నేతలు పార్టీ పదవులకు రాజీనామా చేశారు. పి.గన్నవరం టీడీపీ కార్యాలయాన్ని మూసివేశారు.

☛ చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె సీటును తనకు ఇవ్వకపోడంతో బీసీ నేత, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు నేతలు రాజీనామాలు ప్రకటించారు. బి.కొత్తకోటలో రాస్తారోకో చేశారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. పెద్దమండ్యం బస్టాండులో దిష్టి బొమ్మను దహనం చేశారు. బస్టాండు కూడలికి సమీపంలో ఉన్న టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు శిద్దవరం ప్రసాద్ కారు అద్దాన్ని పగలగొట్టారు.

☛ అన్నమయ్య జిల్లా రాయచోటి సీటు రాంప్రసాద్‌రెడ్డికి ఇవ్వడంతో రమేష్ కుమార్‌రెడ్డి వర్గం చంద్రబాబు ఫ్లెక్సీలపై చెప్పులతో దాడి చేసి పార్టీ జెండాలు దహనం చేసింది. ఆయనకు మద్దతుగా పలువురు నేతలు రాజీనామాలు చేస్తున్నారు.

☛ నెల్లూరు జిల్లా ఉదయగిరి సీటు బొల్లినేని రామారావుకు ఇవ్వకపోవడంతో ఆయన వర్గం నేతలు పార్టీకి రాజీనామాలు ప్రకటించారు. ఉదయగిరిలో టీడీపీ ఎలా గెలుస్తుందో చూస్తానంటూ బొల్లినేని మండిపడ్డారు. విశాఖపట్నం పశ్చిమ సీటు ఇవ్వకపోవడంతో టీడీపీ విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ రాజీనామా చేశారు.

పసుపు చొక్కా సముద్రుడికి అర్పణం

☛ పశ్చిమగోదావరి జిల్లా ఉండి సీటు తనకు ఇవ్వకుండా మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజుకు ప్రకటించడంతో మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు రాజీనామాకు సిద్ధమయ్యారు. అంతర్వేదిలో సముద్రస్నానం చేసి పసుపు చొక్కాను సముద్రంలో కలిపి టీడీపీకి, తనకు రుణం తీరిపోయినట్లు ప్రకటించారు.

☛ అవనిగడ్డ సీటు తనకు ఇవ్వకపోవడంపై మహదానందంగా ఉందని మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పంజరం నుంచి బయటకు వచ్చిన పక్షి లాగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందినట్లు ఉందన్నారు. డబ్బు రాజకీయాలకు ప్రధానమై పోయిందని, పార్టీలు ధనవంతుల కోసం అన్వేషిస్తున్న తరుణంలో తనలాంటి వారు ఎన్నికల్లో నిలబడాలని భావించడం సమంజసం కాదన్నారు.

☛ పెడన టికెట్‌పై గంపెడాశలు పెట్టుకున్న సీనియర్ నేత బూరగడ్డ వేదవ్యాస్ తనకు సీటు రాలేదని తెలిసి వెంటనే కుప్పకూలిపోయారు. కృత్తివెన్ను మండలం చినపాండ్రాకలో ప్రచారంలో ఉన్న ఆయన ఒక్కసారిగా కిందపడిపోయారు.

☛ యర్రగొండపాలెంలో టీడీపీ అభ్యర్థిగా ఎరిక్షన్‌బాబును ప్రకటించడంతో పార్టీలోని సీనియర్ నేతలు డాక్టర్ మన్నె రవీంద్ర, అజితారావు వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తొలి జాబితాలో మార్కాపురం, గిద్దలూరు అభ్యర్థులను ప్రకటించకపోవటంతో మాజీ ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సీట్లు జనసేనకు కేటాయిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

☛ సంతనూతలపాడు అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బీఎస్ విజయ్‌కుమార్ పేరు ప్రకటించటంతో ఆ పార్టీ కేడర్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కొండపిలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామికి టికెట్ ఇవ్వడాన్ని బెల్లం, పోతుల వర్గాలు వ్యతిరేకిస్తున్నాయి. ఒంగోలు టీడీపీ అభ్యర్థిగా దామచర్ల జనార్దన్ పేరును ఖరారు చేయడంతో జనసేన నుంచి ఆ టికెట్ ఆశిస్తున్న రియాజ్ రగిలిపోతున్నారు.

☛ అనకాపల్లి టీడీపీ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణకు అధిష్టానం సీటు నిరాకరించడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. నిన్నగాక మొన్న జనసేన పార్టీలో చేరిన కొణతాల రామకృష్ణకు సీటు కేటాయించడం దుర్మార్గమని మండిపడ్డారు. అనకాపల్లి నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేయడం ఖాయమని స్పష్టం చేశారు.

భగ్గుమన్న ఉమ్మడి అనంతపురం జిల్లా

ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండ అభ్యర్థిగా సవితను ప్రకటించడంతో మాజీ ఎమ్మెల్యే, శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి వర్గం రెచ్చిపోయింది. ఆయన వర్గీయులు చంద్రబాబు ఫ్లెక్సీలను తగులబెట్టారు. పెనుకొండలోని బి.కె పార్థసారథి ఇంటి ముందు బైఠాయించి, ఆందోళన చేశారు. కళ్యాణదుర్గం సీటును కాంట్రాక్టర్ సురేంద్రబాబుకు ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి అనుచరులు వీరంగం సృష్టించారు. పార్టీ కార్యాలయంలో ఫ్లెక్సీలు చించివేసి ఆందోళనకు దిగారు. శింగనమల టికెట్ బండారు శ్రావణికి ఇవ్వడాన్ని టూమెన్ కమిటీ సభ్యులు, మరో వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ మాట కాదని అధిష్టానం ప్రకటించిందని, ఆమె ఎలా గెలుస్తుందో చూస్తామంటూ ఆ వర్గం నేతలు తెగేసి చెబుతున్నారు. మరోవైపు వారి వర్గీయులు అనంతపురంలోని టీడీపీ జిల్లా కార్యాలయానికి చేరుకుని గొడవకు దిగారు. ఫ్లెక్సీలను చించేశారు. కార్యాలయ అద్దాలు పగులగొట్టారు. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. రాయదుర్గం టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, ఆయన వర్గీయులు అధిష్టానంపై భగ్గుమంటున్నారు. కాలవ శ్రీనివాసులుకు సహాయ నిరాకరణ చేయాలంటూ దీపక్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ పూల నాగరాజుపై వారి వర్గీయులు ఒత్తిడి చేస్తున్నారు. గతంలో కాలవ శ్రీనివాసులు మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అరాచకాలు చెప్పుకుంటూ ఏకరువు పెడుతున్నారు. మడకశిర టీడీపీ అసెంబ్లీ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు డాక్టర్ సునీల్‌కుమార్‌కు కేటాయించడంపై నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గం మండిపడింది. టికెట్ ప్రకటించగానే మాజీ ఎమ్మెల్యే ఈరన్న, తనయుడు సునీల్‌కుమార్... గుండుమల తిప్పేస్వామి మద్దతు కోరడానికి ఆయన ఇంటికి వెళ్లారు. అప్పటికే అక్కడ గుమిగూడిన గుండుమల అనుచరులు వారిని ఇంట్లోకి రాకుండా అడ్డుకున్నారు. తలుపులు మూసేసి, ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని దూషిస్తూ చెప్పులు విసిరారు.

కాపు సోదరులకు పవన్ కళ్యాణ్ వెన్నుపోటు

- జన సైనికులారా ప్యాకేజీ రాజకీయాలకు బలికావద్దు
- టీడీపీ, జనసేన పార్టీలు గందరగోళంలో ఉన్నాయి
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి: టీడీపీతో పొత్తులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 60, 70 సీట్లు సాధిస్తాడని, ఈ సారి తప్పకుండా ముఖ్యమంత్రి అవుతాడని సీఎం, సీఎం అని కేకలేస్తున్న జన సైనికులకు తిక్క దిగిందని, కాపు సోదరులకు పవన్ వెన్నుపోటు పొడిచాడని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. జనసైనికులారా ఇకనైనా ప్యాకేజీ రాజకీయాలకు బలికావద్దని హితవు పలికారు. మంత్రి రాంబాబు శనివారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ ఎక్కడ పోటీ చేసేదీ ప్రకటించుకున్నారని, పవన్ మాత్రం ఆయన సీటు ఎక్కడో కూడా ప్రకటించుకోలేకపోయాడని ఎద్దేవా చేశారు. టీడీపీ, జనసేన కూటమి గందరగోళంలో ఉందని వ్యాఖ్యానించారు. జనసేనకు 24 అసెంబ్లీ నియోజకవర్గాలు, 3 లోక్‌సభ సీట్ల కేటాయింపుతో జన సైనికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. అసలు పవన్‌ రాజకీయ నాయకుడే కాదన్నారు. రంగా హత్య తర్వాత కాపు, కమ్మ సామాజికవర్గాల మధ్య ఉన్న అగాధాన్ని పూడ్చేందుకు పవన్ వారధిలా పార్టీని పెట్టాడని దుయ్యబట్టారు. కాపులను చంద్రబాబు దొడ్లో గంపగుత్తగా కట్టేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. ముద్రగడను ఎన్నో విధాలుగా వేధించిన చంద్రబాబు సరసన చేరి కాపులను మోసం చేస్తున్నాడన్నారు. ద్రోహం చేస్తున్నావని నీ గుండె చెబుతోంది వినమని పవన్‌కు హితవు పలికారు. టీడీపీ, జనసేనతో పాటు బీజేపీ కూడా పొత్తులో ఉంటుందని వీరు చెప్పుకోవడమే తప్ప ఆ పార్టీ ఎక్కడా స్పష్టం చేయలేదని అన్నారు. ఎంత మంది కలిసి కట్టకట్టుకొని గుంపులుగా వచ్చినా ప్రజల ఆశీర్వాదం ఉన్న సీఎం వైఎస్ జగన్‌ని ఓడించలేరని చెప్పారు. రాష్ట్రంలో ఏ విషయంపైనైనా సీఎం వైఎస్ జగన్‌కు మాత్రమే స్పష్టత ఉందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో 175 సీట్లలో విజయం సాధించి సీఎం వైఎస్ జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు.

కాపు భవన్ అంటూ దొంగ శంకుస్థాపన చేసిందెవరు?

మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై మరోసారి మండిపడిన పేర్ని నాని

కోనేరుసెంటర్: టీడీపీ మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై బందరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) మరోమారు విరుచుకుపడ్డారు. ఘాటైన వ్యాఖ్యలు, పదునైన పదాలతో 'కొల్లు.. ఆపు నీ సొల్లు' అంటూ గత ప్రభుత్వంలో మాజీ మంత్రి కొల్లు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరిగిన వైఫల్యాలను ఎండగట్టారు. అబద్ధాలాడటం, చేతగాని పనులు చేపట్టడం.. మీకే సాధ్యం తప్ప మాకు వంట పట్టవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిలకలపూడి రైల్వే స్టేషన్ సమీపంలోని నవీన్ మిట్టల్ కాలనీలో రాష్ట్ర కాపు సంక్షేమ సంఘం భవన నిర్మాణం కోసం ఆనాడు టీడీపీ ఆధ్వర్యంలో కొల్లు రవీంద్ర శంకుస్థాపన చేసి వదిలేసిన శిలాఫలకం వద్ద శనివారం పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. నవీన్ మిట్టల్ కాలనీలో 2019 ఎన్నికలకు 15 రోజులు ముందు కాపు భవనం అని రూ.2 కోట్ల నిధులతో దొంగ శంకుస్థాపనలు చేసింది నువ్వు కాదా..? అని కొల్లును ప్రశ్నించారు. మచిలీపట్నం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్ని కిట్టు ముఖ్యమంత్రితో మాట్లాడుకుని నిధులు మంజూరు చేయించుకుని పనులు ప్రారంభిస్తే.. వాటిని దొంగ సంతకాలు అని ప్రచారం చేస్తున్న నీచమైన రాజకీయం కొల్లు రవీంద్రదని ధ్వజమెత్తారు. తమ రాజకీయ జీవితంలో తన తండ్రిగానీ, తానుగానీ, తన కుమారుడు గానీ కొల్లు రవీంద్ర లాగా ప్రజలను ఏనాడూ మోసం చేయలేదన్నారు. చెరువులో కాపు భవనం కడతానని చెప్పి శంకుస్థాపన చేసి గాలికొదిలేసిన ఘనుడు కొల్లు రవీంద్ర అని మండిపడ్డారు. నీకు దమ్ము, ధైర్యం ఉంటే బందరు నియోజకవర్గంలో తన కుమారుడు పేర్ని కృష్ణమూర్తి(కిట్టు) ఇప్పటి వరకు చేసిన శంకుస్థాపనలకు సంబంధించి ఏ ఒక్కచోటైనా అభివృద్ధి పనులు జరగడం లేదని నిరూపించగలవా? అని ప్రశ్నించారు.



కాపు భవనం స్థలానికి సంబంధించిన చెరువును చూపుతున్న పేర్ని నాని

బాబుకే భ'జనసేన'!

దాని ఫలితమే టీడీపీ పొత్తులో కేవలం అరకొర సీట్లకు పరిమితం ● ఆ పార్టీ కష్టాల్లో ఉంటే జనసేనే పైకి లాగిందన్న పవన్

- కానీ, అదే టీడీపీ ఇంతకన్నా బలంగా ఉన్నప్పుడే 2009లో టీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు కేటాయించింది
- అప్పుడు తెలంగాణలో 119 సీట్లు ఉండగా, అందులో 45 సీట్లు టీఆర్ఎస్‌కే
- ఆ మహాకూటమిలో ఉమ్మడి ఏపీలో ఉభయ కమ్యూనిస్టులకు 32 సీట్లు కూడా ఇచ్చింది
- 2014లో బీజేపీకి కూడా చాలా ప్రాధాన్యత సంఖ్యలో సీట్లు కేటాయించింది
- కానీ, జనసేనకు ఇప్పుడు ఇంతేనా అంటూ అభిమానుల మండిపాటు
- పార్టీ ఆవిర్భావం నుంచీ తమ అధినేత బాబు సేవ లోనేనని ఆగ్రహావేశాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో చాలా రాజకీయ పార్టీల మాదిరే జనసేన కూడా పూర్తిగా తోకపార్టీగా మారిపోవడంపట్ల ఆ పార్టీ శ్రేణులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన–టీడీపీ మధ్య కుదిరిన పొత్తులో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకుగాను పవన్ పార్టీకి కేవలం 24 అసెంబ్లీ స్థానాలు.. మూడు లోక్‌సభ స్థానాలను మాత్రమే చంద్రబాబు కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో తెలుగుదేశం గతంలో వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకున్నప్పుడు వాటికి కేటాయించిన సీట్లతో పోల్చితే ఇప్పుడు జనసేనకు కేటాయించిన సీట్లు చాలా తక్కువని జనసేన నేతలు, కార్యకర్తలు తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారు. చంద్రబాబు అరెస్టయి రాజమండ్రి జైలులో ఉన్న సమయంలో పవన్‌కళ్యాణ్ స్వయంగా జైలుకెళ్లి ఆయన్ను కలిసొచ్చిన తర్వాత అక్కడికక్కడే పొత్తు ప్రకటన చేసిన తీరుతో తమ పార్టీకి తప్పకుండా 40–45 స్థానాలకు మధ్య సీట్ల కేటాయింపు ఉంటుందని జనసేన శ్రేణులు భావించారు. కానీ, తీరా శనివారం కేవలం 24 అసెంబ్లీ స్థానాలేనని ప్రకటించడం ఆ పార్టీ శ్రేణులతో పాటు రాజకీయ వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి.

అప్పట్లో టీఆర్ఎస్‌కు మూడో వంతు సీట్లు

గతంలో పొత్తుల పెట్టుకున్నప్పుడు ఆయా పార్టీలకు టీడీపీ కేటాయించిన సీట్లకు ఇప్పుడు జనసేనకు కేటాయించిన సీట్ల సంఖ్యకు పొంతనే లేదని అటు జనసేనలో తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఉదా.. 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహాకూటమి పేరుతో ఉమ్మడి ఏపీలో టీఆర్ఎస్, ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. అప్పట్లో టీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో ఉన్న మొత్తం సీట్లలో మూడో వంతుకు పైగా కేటాయించింది. అంటే.. 119 సీట్లకు 45 సీట్లను కేటాయించగా.. ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా 32 సీట్లను కేటాయించింది. నిజానికి.. అప్పట్లో జరిగిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ఓటములు చవిచూసింది. అయినా, టీడీపీ ఆ పార్టీకి ఎక్కువ సీట్లను కేటాయించింది. అయితే, ఇప్పుడు ఏపీలో గత అసెంబ్లీ ఎన్నికల కంటే ప్రస్తుతం జనసేన బాగా పుంజుకుందని పవన్‌కళ్యాణ్ కొంత కాలంగా చెబుతున్నారు. అలాంటప్పుడు 175 సీట్లలో మూడో వంతు 33 శాతం సీట్లు కాకుండా కేవలం 13 శాతం సీట్లకే పవన్ అంగీకరించడాన్ని పవన్ అభిమానులు జీర్ణించుకోలేక ఆయన్ను తూర్పారబడుతున్నారు.



పవన్‌కు సీఎం పదవి అంతే సంగతులా!?

ఇక పవన్‌కళ్యాణ్‌ను సీఎంగా చేయడమే తమందరి లక్ష్యమని ఆ పార్టీ శ్రేణులందరూ భావిస్తూ ఉంటారు. కానీ, ఈ పొత్తులో జనసేనకు కేవలం 24 అసెంబ్లీ, మూడు లోక్‌సభ స్థానాలను మాత్రమే కేటాయించడంతో పవన్ ఇక ఎప్పటికీ సీఎం అయ్యే అవకాశాలను పూర్తిగా వదులుకున్నారని అటు జనసేన పార్టీ లోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. వాస్తవానికి.. 2024 ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకోవాలన్న ఆలోచన మొదలైనప్పటి నుంచి సీఎం అభ్యర్థిత్వంపై పవన్ పార్టీ సమావేశాల్లో 'పొత్తులు, ఎన్నికల వ్యూహం నాకు వదిలేయండి' అంటూ పార్టీ శ్రేణులందర్నీ మభ్యపెట్టారు. అలాగే, గత ఎన్నికల్లో 30–40 సీట్లు గెలిచి ఉంటే సీఎం పదవిలో వాటా కావాలని అడిగే అవకాశం ఉంటుందని.. టీడీపీ అధినేత స్థానంలో తానున్నా జనసేనకు సీఎం పదవిలో వాటా ఇచ్చేవాడ్ని కాదని పవన్ పార్టీ సమావేశాల్లో అనేకసార్లు పార్టీ శ్రేణులను నిరుత్సాహపరిచే తీరులో వ్యాఖ్యానించారు. దీనికితోడు.. పొత్తులో చంద్రబాబే సీఎం అభ్యర్థి అని లోకేశ్ ఓ ఇంటర్వ్యూలో సైతం వెల్లడించారు. ఇవన్నీ చూస్తుంటే.. సీఎం పదవి వాటా చర్చకు ద్వారాలు మూసుకున్నట్లేనని స్పష్టమవుతోందని వారంటున్నారు.

2014లో బీజేపీకి ఇచ్చిన సీట్లతో పోల్చినా..

ఇక 2014 ఎన్నికల్లో టీడీపీ–బీజేపీ–జనసేన పొత్తులో జనసేన ఒక్కచోట కూడా పోటీచేయలేదు. ఆ సమయంలో విభజిత ఏపీలోనే బీజేపీకి 15 అసెంబ్లీ స్థానాలు, ఐదు లోక్‌సభ స్థానాలను టీడీపీ కేటాయించింది. అప్పటికి రాష్ట్రంలో కేవలం 2–3 శాతం ఓట్లకే బీజేపీ పరిమితమైంది. కానీ, ఇప్పుడు జనసేనకు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు శాతం ఓట్లు రాగా.. ఇప్పుడు తమ పార్టీ ఓట్ల శాతం 15 శాతం ఉంటుందని పవన్ కళ్యాణ్ చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో 24 అసెంబ్లీ సీట్లు, మూడు లోకసభ సీట్లు తీసుకోవడం చాలా తక్కువని వారు అభిప్రాయపడుతున్నారు.

బాబు కోసమే పవన్ ఆరాటం

2014 జనసేన ఏర్పాటు నుంచీ పరిశీలిస్తే.. పవన్‌కళ్యాణ్ కార్యక్రమాలన్నీ తన సొంత పార్టీ కంటే చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ప్రయోజనాల కోసమే ఆరాటపడి పని చేస్తున్నట్లు అర్థమవుతోందని జనసేన శ్రేణులు ఘంటాపథంగా చెబుతున్నారు. ఎందుకంటే..

- పార్టీ ఏర్పాటుచేసి కూడా 2014 ఎన్నికల్లో ఒక్క స్థానంలో కూడా పోటీచేయకుండా పూర్తిగా చంద్రబాబును సీఎం చేసేందుకే పవన్ పనిచేశారు.
- ఆ ఎన్నికల్లో టీడీపీ అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలుచేయకపోయినా పవన్ ఆయన్ను సమర్థిస్తూనే వచ్చారు.
- ఇక 2019 ఎన్నికల్లో జనసేన బీఎస్పీ, ఉభయ కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకోగా, అది కూడా కేవలం చంద్రబాబు రాజకీయ ప్రయోజనాల కోసమే.
- ఎందుకంటే అప్పటి ప్రభుత్వ వ్యతిరేక ఓటు వైఎస్సార్‌సీపీకి వెళ్లకుండా టీడీపీకి సహకరించారనే విమర్శలున్నాయి.
- తిరిగి 2024 ఎన్నికల సమయానికి వచ్చేసరికి.. వైఎస్ జగన్ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వను అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అంటే.. జగన్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలని కారణంగా లాభపడే అవకాశం చంద్రబాబు ఒక్కరికే ఉంటుంది. అందుకే పవన్ ఇప్పుడు టీడీపీతోనే పొత్తుపెట్టుకున్నారు.
- మరోవైపు.. గత పదేళ్లుగా జనసేన పార్టీ సంస్థాగతంగా బలోపేతానికి పవన్ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం కూడా టీడీపీకి అనుకూలాంశమే. ఇవన్నీ బాబుకు భజన చేసేవేనని జనసేన శ్రేణులు విమర్శిస్తున్నారు.

ఈమాత్రానికి జనసేన ఎందుకు?

టీడీపీలో కలిపేసి ఉపాధ్యక్ష పదవి తీసుకో

- జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌కు వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి 'సజ్జల' చురకలు
- కనీసం చంద్రబాబైనా తానెక్కడ పోటీచేస్తున్నానో ప్రకటించుకున్నాడు
- కానీ, తానెక్కడ పోటీచేస్తానన్నది చెప్పుకోలేని దుస్థితిలో పవన్
- జనసేనకు పడేసిన 24 సీట్లలో ఐదు మినహా మిగిలిన సీట్లలో అభ్యర్థులను ఖరారుచేసేది బాబే ● పవన్ అభిమానులను చూస్తే జాలేస్తోంది

సాక్షి, అమరావతి : టీడీపీ, జనసేనల మధ్య సీట్ల పంపకాన్ని పరిశీలిస్తే.. చంద్రబాబు ఎంత పడేస్తే అంత తీసుకుని జనసేన ఓట్లను గంపగుత్తగా టీడీపీకి అప్పగించడమే తన నైజమని పవన్‌కళ్యాణ్ చాటిచెప్పుకున్నారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. జనసేన టీడీపీ అనుబంధ విభాగమని మరోమారు రుజువు చేసుకున్నారని.. ఈ మాత్రానికి జనసేనను నడపడమెందుకు? టీడీపీలో కలిపేసి ఆ పార్టీ ఉపాధ్యక్ష పదవి తీసుకో అంటూ పవన్‌కళ్యాణ్‌కు ఆయన చురకలంటించారు. జనసేనను టీడీపీలో కలిపిస్తే పవన్ వెనకున్న ఓట్లు తనకు రావేమోననే నెపంతోనే చంద్రబాబు డ్రామాలాడుతున్నారన్నారు. కనీసం చంద్రబాబైనా తాను కుప్పంలో పోటీచేస్తానని ప్రకటించుకున్నారని.. పవన్ మాత్రం తానెక్కడ పోటీచేస్తానో చెప్పుకోలేని దుస్థితికి చేరుకున్నారని సజ్జల ఎద్దేవా చేశారు. జనసేనకు పడేసిన 24 సీట్లలో పవన్ ప్రకటించిన ఐదు సీట్లు మినహా మిగిలిన సీట్లలో అభ్యర్థులను కూడా చంద్రబాబే ఖరారు చేస్తారన్నారు. పోటీకాదు.. విజయావకాశాలే ప్రధానమని పవన్ అంటున్నారంటే తనకు బలం లేదని అంగీకరించినట్లు స్పష్టమవుతోందన్నారు. టీడీపీ, జనసేన ఎన్ని జిమ్మిక్కులు చేసినా గత ఎన్నికల కంటే అత్యధిక స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయభేరి మోగించడం ఖాయమని సజ్జల ధీమా వ్యక్తంచేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఆయన ఏమన్నారంటే..

- ఒక రాజకీయ పార్టీని పెట్టుకుని, తన సామాజికవర్గాన్ని, అభిమానుల్ని పవన్‌కళ్యాణ్ ఇలా మోసం చేయడం దారుణం. పవన్ అభిమానించే వారిని చూస్తే జాలేస్తోంది. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిలా వ్యవహరించలేని దుస్థితికి పవన్ చేరుకోవడంవల్లే.. జనసేన ఎన్ని సీట్లలో పోటీచేస్తుందో కూడా చంద్రబాబే చెబుతున్నారు. బహుశా జనసేనకు ఇచ్చిన 24 సీట్లలోనే బీజేపీకి చంద్రబాబు ఇస్తాడేమో తెలియదు. ఓ వైపు బీజేపీతో పొత్తు కోసం వెంపర్లాడుతూనే మరోవైపు పవన్‌ను చంద్రబాబు పూర్తిగా మింగేశాడు.


వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సమావేశంలో సజ్జల రామకృష్ణా రెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

- కేవలం 24 సీట్లకు పరిమితమైన పవన్ ఎవరిపై యుద్ధం చేస్తాడో చెప్పాలి? వాటిల్లో అభ్యర్థులు కూడా ఎవరో పూర్తిగా తెలియకుండా ఎవరిపై యుద్ధం చేస్తావు?
- ఒక రాజకీయ పార్టీకి విశ్వసనీయత కలిగిన నాయకుడు ఉంటే.. ఆ పార్టీ నిర్మాణం ఎలా ఉంటుందో సీఎం జగన్‌ను చూసి నేర్చుకోవచ్చు. ఒక రాజకీయ పార్టీ ఎలా ఉండాలో జగన్ చూపిస్తుంటే.. ఒక రాజకీయ పార్టీ ఇంత దరిద్రంగా ఉంటుందా అనేది జనసేనను చూస్తే సరిపోతుంది. ఇక ఆయనపై ఆశలు పెట్టుకున్న వారు ఆలోచించుకుని నిర్ణయం తీసుకోవాలి.
- ప్రజాబలం లేకే జనసేనతో జత కలిసినా ఉనికి చాటుకోలేమనే భయంతో బీజేపీ పొత్తు కోసం చంద్రబాబు పాకులాడుతున్నారు. కాంగ్రెస్‌కు ఆర్థికంగా సహాయం చేసి పరోక్షంగా వైఎస్సార్‌సీపీ ఓట్లు చీల్చాలని చంద్రబాబు ఎత్తులు వేస్తున్నారు. అవేవీ సఫలం కావు.
- ప్రజల ఆకాంక్షలను సీఎం జగన్ అర్థం చేసుకున్నారు కాబట్టే సామాజిక న్యాయంలో ఆయనొక బెంచ్ మార్క్‌ను సృష్టించారు. దాన్ని చేరుకోవడం చంద్రబాబు, పవన్‌లకు జన్మలో సాధ్యంకాదు.
- ఇక సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలనవల్ల ప్రతి ఇంట్లో వచ్చిన విప్లవాత్మక మార్పును గుర్తుచేసి వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని కోరుతూ.. కుప్పం సహా 175కు 175 అసెంబ్లీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా మేం అడుగులేస్తున్నాం.

బాబు అండ్ కో ఎంతకైనా తెగిస్తారు

● పార్టీ న్యాయ విభాగం సమావేశంలో సజ్జల

వచ్చే ఎన్నికల్లో అధికారం కోసం దింపుడు కళ్లెం ఆశతో చంద్రబాబు అండ్ కో ఎంతకైనా తెగిస్తారని.. ఎన్నికల కమిషన్‌కు తప్పుడు ఫిర్యాదులతో తప్పుదోవ పట్టిస్తుంటారని.. వాటన్నింటిని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా ఎదుర్కోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ విభాగం ఆధ్వర్యంలో తాడేపల్లిలోని ఓ హోటల్‌లో శనివారం సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న 'సజ్జల' మాట్లాడుతూ.. రానున్న 50–60 రోజులు చాలా కీలకమైనవని, ఈ సమయంలో లీగల్ సెల్ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ అభ్యర్థులకు నామినేషన్లు, ఇతర డాక్యుమెంట్లు వంటి వాటిపై అవగాహన కల్పించాలని.. పార్టీ నేతలకు అవసరమైన చోట్ల న్యాయ సహాయం అందించాలన్నారు. చంద్రబాబు లాంటి వ్యక్తులు ఎన్నికల కమిషన్ వద్ద పదేపదే తప్పుడు ఫిర్యాదులు చేస్తారని.. ఇప్పటికే ఓటర్ల జాబితా విషయంలో ఆ పార్టీ అదే పనిచేసిందని.. వాటిని మనం సరైన రీతిలో ఎదుర్కొన్నామని సజ్జల గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో.. లీగల్ సెల్ కీలకంగా వ్యవహరించాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. 2024లో వైఎస్సార్సీపీ విజయానికి లీగల్ సెల్ ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. అలాగే, ప్రతిపక్షాల దుష్టపన్నాగాలను ధీటుగా ఎదుర్కొంటామన్నారు. వైఎస్సార్‌సీపీలోని ప్రతీ కార్యకర్త, నాయకుడికి వైఎస్సార్‌సీపీ న్యాయ విభాగం అండగా ఉంటుందని.. ఎన్నికల నామినేషన్ మొదలు, కౌంటింగ్ పూర్తయి, తిరిగి వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేసే వరకు న్యాయవాదులు అహర్నిశలు పనిచేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో వ్యవహరించాల్సిన అంశాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, హైకోర్టు న్యాయవాది ఆర్. ఎల్లారెడ్డి, విశ్రాంత తహశీల్దార్ రోషన్ అలీ, రాష్ట్ర నలుమూల నుంచి వచ్చిన న్యాయవాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన ఓటమి ఖాయం


- ప్యాకేజీ కోసం పార్టీని తాకట్టు పెట్టిన స్వార్థపరుడు పవన్
- రంగాను చంపిన.. ముద్రగడను అవమానించిన పార్టీ టీడీపీ
- మంత్రి ఆర్కే రోజా



తిరుపతి రూరల్: స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా పొత్తు పెట్టుకున్న టీడీపీ, జనసేన పార్టీలు 2024 ఎన్నికల తర్వాత కనుమరుగవడం ఖాయమని మంత్రి ఆర్కే రోజా అన్నారు. తిరుపతిలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా ప్రకటించిన అభ్యర్థుల్లో.. చంద్రబాబు సహా అందరూ వైఎస్సార్‌సీపీ నాయకుల చేతిలో ఘోరంగా ఓడిపోతారన్నారు. టీడీపీ, జనసేన అభ్యర్థుల జాబితా చూసిన తర్వాత 'వై నాట్ 175'కు మరింత బలం చేకూరిందన్నారు. ప్రజాబలం ఉన్న సీఎం జగన్‌ను ఎదుర్కొనే శక్తి లేక.. చంద్రబాబు, పవన్ పొత్తు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఒకసారి బీజేపీ సంకలో, మరోసారి కాంగ్రెస్ సంకలో దాక్కొని స్వార్థ రాజకీయాలు చేసే నక్కజిత్తుల చంద్రబాబును మించిన వారు దేశంలోనే మరొకరు ఉండరని విమర్శించారు. కమీషన్ల కోసం పోలవరాన్ని, ప్యాకేజీ కోసం ప్రత్యేక హోదాను, రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం అమరావతిని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. కేవలం 24 సీట్ల ప్యాకేజీ కోసం జనసేన పార్టీని చంద్రబాబు, లోకేశ్ వద్ద తాకట్టు పెట్టిన స్వార్థపరుడు పవన్ కళ్యాణ్ అని మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. వంగవీటి రంగాను చంపిన.. కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడను అవమానించిన టీడీపీతో పొత్తు పెట్టుకోవడం పవన్‌కళ్యాణ్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. గెలుస్తాననే నమ్మకం లేకపోవడం వల్లే పవన్ తాను పోటీ చేసే స్థానాన్ని ప్రకటించుకోలేకపోయారని విమర్శించారు. కాపు సోదరులు కూడా పవన్ నీతిమాలిన రాజకీయాలను గుర్తించారని.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడ పోటీ చేసినా పవన్‌ను మరోసారి చిత్తుగా ఓడిస్తారని చెప్పారు.

నమ్మించి.. నట్టేట ముంచి

- తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే శంకర్‌కు మొండిచేయి



బి.కొత్తకోట: అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్‌కు టికెట్ ఇవ్వకుండా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని ఆయన వర్గం భగ్గుమంటోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏకైక బీసీ నేతగా ఉన్న ఆయనకి టికెట్ నిరాకరించడమే కాకుండా అవమానకరంగా వ్యవహరించారని, ఇక మా బీసీల సత్తా చూపిస్తామంటూ సవాల్ విసురుతున్నారు. శనివారం చంద్రబాబు ప్రకటించిన పార్టీ అభ్యర్థుల జాబితాలో శంకర్ పేరు స్థానంలో కొత్తగా పార్టీలో చేరిన జయచంద్రారెడ్డి పేరు ఉండడమే ఈ ఆగ్రహానికి కారణం. కొత్త వ్యక్తి అభ్యర్థిత్వాన్ని ఎలా పరిగణనలోకి తీసుకున్నారని, పార్టీ శ్రేణుల అభిప్రాయం తెలుసుకోకుండా ఏకపక్షంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తున్నారు.

ఖర్చుకు ఒకరు, టికెట్‌కు ఇంకొకరా...

ఐదేళ్లపాటు పార్టీ కార్యక్రమాలకు కోట్లు ఖర్చుచేసి పార్టీకి అండగా నిలబడిన శంకర్‌ను చంద్రబాబు వాడుకుని వదిలించుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మినీ మహానాడు, యువగళం, పీలేరు సభ.. ఇలా కార్యక్రమాల నిర్వహణ కోసం శంకర్ కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి.. పార్టీనే నమ్ముకున్నందుకు చంద్రబాబు మోసగించి తన నైజం చాటుకున్నారని దుయ్యబడుతున్నారు. రెండేళ్లుగా ప్రతి సమావేశంలో టికెట్ శంకర్‌కే అని చెబుతూ వచ్చిన బాబు మాటలు నమ్మి మోసపోయానని శంకర్ తన వర్గీయుల వద్ద మదన పడుతున్నారు. దీనిపై త్వరలోనే శంకర్ ఓ నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు

సామాజిక న్యాయాన్ని గాలికొదిలేసిన టీడీపీ, జనసేన

- ప్యాకేజీ స్టార్ సీటుపై క్లారిటీ ఇవ్వని చంద్రబాబు
- 24 సీట్లు తీసుకున్న పవన్ ఎలా సీఎం అవుతాడు
- మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్‌సీపీయే
- పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్



సాక్షి, విశాఖపట్నం: తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రకటించిన తొలి జాబితాను పరిశీలిస్తే.. సామాజిక న్యాయాన్ని పూర్తిగా గాలికొదిలేశాయన్న విషయం అర్థమవుతోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో ఎంతమంది బీసీ, ఎస్సీ, ఎస్టీలకు స్థానం కల్పించాయో ఆ రెండు పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. శనివారం ఎండాడలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని, అదే తమ పార్టీకి బలమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన వాటిమధ్య ఉన్న పొత్తే బలమని భావిస్తూ ఎన్నికల బరిలోకి దిగుతున్నాయన్నారు. తుప్పు పట్టిన సైకిల్, పగిలిపోయిన గ్లాసులకు గోల్డ్ కలర్ వేసుకుని తాము బలంగా ఉన్నామన్న భ్రమల్లో తేలియాడుతున్నారని ఎద్దేవా చేశారు. పవన్‌కళ్యాణ్ 24 సీట్లతోనే ముఖ్యమంత్రి అవుతాడా, తన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏం సమాధానం చెబుతాడని ప్రశ్నించారు.

వాళ్లు ఒకరినొకరు నమ్మడం లేదు

టీడీపీ, జనసేన విడుదల చేసిన జాబితాను పరిశీలిస్తే కాపులను కమ్మ కులస్తులు.. కమ్మ కులస్తులను కాపులు నమ్మడం లేదని తేలిపోయిందని అమర్‌నాథ్ అన్నారు. వంగవీటి మోహన్‌రంగా నుంచి ముద్రగడ పద్మనాభం వరకు కాపులను వేధించి.. హింసించిన చంద్రబాబును ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. రెండు పార్టీల ఉమ్మడి జాబితాలో సోషల్ ఇంజనీరింగ్ జరిగిందని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని.. అక్కడ సోషల్ ఇంజనీరింగ్ కన్నా ప్యాకేజీ ఇంజనీరింగ్ కనిపించిందని అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్ ఎక్కడ నుంచి పోటీ చేయాలన్న విషయాన్ని స్పష్టత ఇవ్వలేదని అమర్‌నాథ్ అన్నారు. చంద్రబాబు పొత్తు ధర్మానికి విరుద్ధంగా రెండు సీట్లను ప్రకటిస్తే, పవన్ కళ్యాణ్ అందుకు ప్రతిగా రెండు సీట్లు ప్రకటిస్తే అందరూ పవన్‌ను అభినందించారన్నారు. అదేవిధంగా ఇప్పుడు చంద్రబాబు 94 సీట్లను ప్రకటిస్తే.. పవన్ కళ్యాణ్ కేవలం ఐదు సీట్లతో ఎందుకు సరిపెట్టుకున్నారని మంత్రి ప్రశ్నించారు. ఎవరు ఎన్ని పొత్తులతో ఎన్నికల బరిలోకి దిగినా.. వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

'ముష్టి'కే మురిసిన పవన్!

- 25 సీట్లు తీసుకోవడానికి ముష్టి వాళ్లమా అంటూ సభల్లో ప్రసంగం
- ఇప్పుడు టీడీపీ విదిల్చిన 24 సీట్లకే అంగీకారం
- నియోజకవర్గాల్లో నేతల తీవ్ర నిరసన
- జగ్గంపేట సీటు రాలేదని కన్నీరుపెట్టుకున్న పాఠంశెట్టి
- ఎన్నికలయ్యాక తాను, భార్య ప్రాణాలు విడుస్తామంటూ ఆవేదన

సాక్షి, అమరావతి, /సాక్షి ప్రతినిధి, కాకినాడ: చంద్రబాబు ఇచ్చే 25 సీట్లు తీసుకోవడానికి ముష్టి వాళ్లమా అంటూ వివిధ సభల్లో మాట్లాడిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. ఇప్పుడు టీడీపీ విదిల్చిన 24 అసెంబ్లీ, 3 లోక్‌సభ స్థానాలకు మురిసిపోవడంపై జనసేన శ్రేణుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. పొత్తు పేరుతో జనసేన పార్టీని చంద్రబాబుకు పవన్ హోల్‌సేల్‌గా తాకట్టు పెట్టేశారని, చారిత్రక తప్పిదం చేశారని నాయకులు, అభిమానులు నిప్పులు చెరుగుతున్నారు. మరీ 24 అసెంబ్లీ సీట్లతోనే సరిపెట్టుకోవడం దారుణమని మండిపడుతున్నారు. ఇది జనసేనా? తెలుగుసేన అనాలా అంటూ ధ్వజమెత్తుతున్నారు. శనివారం టీడీపీ, జనసేన ఉమ్మడి జాబితా విడుదలైన అనంతరం రాష్ట్రంలో పలు నియోజకవర్గాల్లో జనసేన నేతలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలో టీడీపీ నేతలు ఎన్ని అవమానాలకు గురి చేసినా పార్టీని భుజాన వేసుకొని, గ్రామ గ్రామానా తిరుగుతున్న జనసేన ఇన్‌చార్జి పాఠంశెట్టి సూర్యచంద్రరావు.. ఆ స్థానాన్ని టీడీపీ నేత జ్యోతుల నెహ్రూకు ప్రకటించడంతో షాకయ్యారు. పాదయాత్రలో ఉండగానే పార్టీ శ్రేణుల వద్ద కన్నీరు పెట్టుకున్నారు. 'రబ్బరు చెప్పులు వేసుకునే మన లాంటి పేదవాళ్లు ఎమ్మెల్యే సీటు ఆశించకూడదు' అంటూ విలపించారు. 'ఈ రోజు నుంచి ఎన్నికలయ్యే వరకూ మంచి నీళ్లు తప్ప ఏమీ ముట్టుకోను. ఎన్నికలయ్యాక నేను, నా భార్య ప్రాణం విడిచిపెట్టేస్తాం' అంటూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. కొత్తపేట నుంచి జనసేన టికెట్ ఆశించిన బండారు శ్రీనివాస్ 'మనం పవన్‌ను నమ్మాం. కానీ, అతను మనల్ని నమ్మలేదు' అని ఆవేదనతో అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం, పి.గన్నవరం, కొత్తపేట తదితర నియోజకవర్గాలను టీడీపీకి కట్టబెట్టడంతో స్థానిక జనసేన నేతలు పవన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజా పరిణామాలు చూస్తే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో జనసేనకు తప్పనిసరిగా దక్కుతాయని ఆశించిన పిఠాపురం, రాజోలు, రాజమహేంద్రవరం రూరల్, నిడదవోలు వంటి స్థానాలు కూడా వస్తాయన్న నమ్మకం కలగడంలేదని ఆ నియోజకవర్గాల జనసేన నాయకులు ఆందోళన చెందుతున్నారు.


కన్నీరు పెట్టుకుంటున్న జనసేన ఇన్‌చార్జి పాఠంశెట్టిని ఓదారుస్తున్న మహిళలు

తాను పోటీ చేసే స్థానం సహా 19 సీట్లపై సస్పెన్స్..

టీడీపీ 94 మందితో తొలి జాబితా ప్రకటించింది. బాబు తనతో సహా తన కుటుంబం నుంచి ముగ్గురి పేర్లను ప్రకటించారు. కుప్పం నుంచి తాను, మంగళగిరి నుంచి తనయుడు లోకేశ్, హిందూపురం నుంచి బావమరిది బాలకృష్ణ పేర్లు ప్రకటించుకున్నారు. మరి జనసేన అధినేత పవన్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారన్న విషయంపై ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. ఇదేమి పద్ధతని జనసేన వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. కనీసం పార్టీ అధినేత పోటీ చేసే స్థానంపై ఓ స్పష్టత ఉండాలి కదా అన్నది వారి ఆవేదన. గత ఎన్నికల్లో ఓడిపోయిన భీమవరం లేదా కాకినాడ జిల్లా పిఠాపురం నుంచి పవన్ పోటీ చేస్తారని అభిమానులు భావించారు. కానీ, పవన్ స్థానంపైనే స్పష్టత రాలేదు. ఇక టికెట్లు ఆశిస్తూ లక్షలాది రూపాయలు తగలేసుకుంటూ.. కాళ్లరిగేలా ఊరూరా తిరుగుతున్న ఆశావహుల పరిస్థితి ప్రశ్నార్థకమనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో సర్వత్రా వ్యక్తమవుతోంది. సీట్లు కేటాయింపులో బాబు చెప్పినట్టుగా పవన్ తలాడిస్తూ తమను నిలువునా ముంచేశారని ఆశావహుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అసలు పార్టీకి కేటాయించిన సీట్లే 24 కాగా, వాటికి కూడా అభ్యర్థులను ప్రకటించకుండా కేవలం ఐదుగురితోనే తొలి జాబితా విడుదల చేయడంతో పార్టీలో గందరగోళం నెలకొంది. ఈ 19 సీట్లలో పేర్లను ఇప్పటికీ పవన్ ప్రకటించకుండా ఎందుకు దాస్తున్నారో తెలియడంలేదని జనసేన పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.

పొత్తులో పవన్ మాటకు విలువే లేదా?

జనసేన – టీడీపీ పొత్తులో చంద్రబాబు తమ అధినేత మాటకు కనీసం విలువ కూడ ఇవ్వలేదన్న చర్చ జనసేనలో సాగుతోంది. గతంలో తణుకు నియోజకవర్గంలో పవన్ పర్యటించిన సమయంలో అక్కడి స్థానిక పార్టీ ఇన్‌చార్జి వి. రామచంద్రరావును ఉద్దేశించి మాట్లాడుతూ, మొదట నుంచి పార్టీని నమ్ముకున్న వారికే ఈ ఎన్నికల్లో పార్టీ టికెట్ కేటాయిస్తామని పరోక్షంగా అభ్యర్థి ఖరారుపై హామీ ఇచ్చారు. దీంతో అప్పటి నుంచి రామచంద్రరావు నియోజకవర్గంలో పనిచేసుకుంటున్నారు. ఇప్పుడు ఆ సీటుకు టీడీపీ అభ్యర్థిని ప్రకటించడం చూస్తే పొత్తులో పవన్‌కు టీడీపీ కనీస విలువ ఇవ్వలేదని స్పష్టమవుతోందని నాయకులు అంటున్నారు.

క్లుప్తంగా...

ఉత్సాహంగా యూబీఐ వార్షిక క్రీడోత్సవం

సాక్షి, అమరావతి: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల వార్షిక క్రీడోత్సవం స్థానిక వీఆర్ సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగింది. క్రికెట్, బ్యాడ్మింటన్, రన్నింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూబీఐ బ్రాంచ్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు యూబీఐ జోనల్ మేనేజర్ ఎం.రవీంద్రబాబు, ఆర్ఎం ఎం.శ్రీధర్, ఏజీఎం హరీష్, రామలింగేశ్వరరావు, మూర్తి బహుమతులు అందజేశారు.

లైంగిక దాడి కేసులో ఇద్దరికి జీవిత ఖైదు


రాహుల్‌మీనా, ఏఎస్పీ

చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా): ఇద్దరు బాలికలపై లైంగికదాడి చేసిన ఇద్దరు నిందితులకు కాకినాడలోని పోక్సో ప్రత్యేక కోర్టు జీవితఖైదు విధించిందని చింతూరు ఏఎస్పీ రాహుల్‌మీనా తెలిపారు. వివరాలను శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆయన వెల్లడించారు. 2019లో చింతూరు మండలం మామిళ్లగూడెంకు చెందిన మిడియం రమేష్, ముచ్చిక లక్ష్మణరావు అదే గ్రామానికి చెందిన ఇద్దరు బాలికలపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా వీరిలో ఒకరిని హత్యచేసి ఉరేసుకుని చనిపోయినట్లుగా చిత్రీకరించారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో పోక్సో స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు ఇద్దరు నిందితులకు జీవితఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు.

వాళ్లు పొత్తు పెట్టుకున్నామని ఇప్పటికే చెప్పారు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



సాక్షి, అమరావతి: 'టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నట్లు ఆ పార్టీల నేతలు ఇప్పటికే స్పష్టంగా చెప్పారు. కాబట్టే ఇప్పుడు సీట్ల సర్దుబాటుపై కూడా చర్చించుకున్నారు. ఇక మా విషయానికి వస్తే పొత్తులపై జాతీయ నాయకత్వం నిర్ణయించాల్సి ఉంది' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. టీడీపీ-జనసేన సీట్ల ప్రకటనపై ఆమెను ప్రశ్నించగా... 'పొత్తులో ఉన్నామని వాళ్లు చెప్పుకున్నారు. సీట్లపై కూడా చర్చించుకుంటున్నారు. మా పార్టీ పొత్తుల విషయాన్ని అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుంది. మేం క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపైనే దృష్టి పెట్టాం. పొత్తుపై మా జాతీయ నాయకత్వం ఒక నిర్ణయం తీసుకుని మాకు చెప్పే వరకు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల్లో మా కార్యక్రమాలు కొనసాగుతాయి' అని పురందేశ్వరి చెప్పారు.

తెలంగాణ

ప్రణాళిక బోర్డు వైస్‌చైర్మన్‌గా చిన్నారెడ్డి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్‌గా మాజీ మంత్రి జిల్లెల్ల చిన్నారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన్ను కేబినెట్ హోదాలో నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత ఉమ్మడి జిల్లాకు చెందిన చిన్నారెడ్డిని కీలకమైన ఈ పదవిలో నియమించడంతో రాష్ట్రంలో మరో ముఖ్యమైన నామినేటెడ్ పోస్టు భర్తీ చేసినట్టయింది. కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి విధేయుడిగా, సీఎం రేవంత్‌కు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన చిన్నారెడ్డి నాలుగుసార్లు వనపర్తి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు.

ప్రేమవేధింపులకు విద్యార్థిని బలి



యాచారం: ప్రేమపేరుతో వేధింపులు భరించలేక ఓ పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ నరేశ్, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం యాచారం మండలం ఆకులమైలారానికి చెందిన గుత్తి జంగయ్య, పద్మ దంపతుల కూతురు నవ్య(14) కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతోంది. అదే గ్రామానికి చెందిన తోటి విద్యార్థి కొమ్మగోని నందీశ్వర్ తనను ప్రేమించాలని నవ్యను వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని ఆరునెలల క్రితమే బాలిక తన కుటుంబసభ్యులకు చెప్పడంతో నందీశ్వర్‌ను హెచ్చరించారు. ఆ తర్వాత కొద్దిరోజులకు మళ్లీ వెంటపడటం ప్రారంభించాడు. గ్రామానికి చెందిన క్లాస్‌మేట్ రాజేశ్‌తోపాటు మరో విద్యార్థిని సహకారంతో ఇన్‌స్టాగామ్(బాలిక కుటుంబసభ్యుల ఫోన్)లో నవ్యను వేధిస్తున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన బాలిక శుక్రవారం సాయంత్రం పాఠశాల నుంచి వచ్చి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుంది. వ్యవసాయ పనులు ముగించుకుని రాత్రి 7 గంటలకు ఇంటికి చేరిన తల్లిదండ్రులు తలుపులు తెరిచి చూసేసరికి చీరతో ఉరేసుకుని కనిపించింది. నవ్య తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.


ఉత్తరాంధ్రపై ఉత్తమాటలెందుకు?

ఫ్యాక్ట్ చెక్

- వైఎస్ జగన్ సీఎం అయ్యాకే సాగునీటి ప్రాజెక్టుల పనుల పునఃప్రారంభం
- కరోనా కష్టాలు, భూసేకరణ ఇబ్బందులు, కోర్టు కేసులను అధిగమిస్తూ ఒక్కో అడుగు ముందుకు
- తోటపల్లి కాలువ పనులకు రెండు ప్యాకేజీల్లో పనులు
- రూ.137.80 కోట్లతో గజపతినగరం బ్రాంచి కెనాల్ పనులకు ప్రతిపాదనలు
- ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై ఈనాడు దగాకోరు రాతలు

సాక్షి ప్రతినిధి, విజయనగరం

నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, 14 ఏళ్ల ముఖ్యమంత్రి పదవీకాలం ఉన్నా చంద్రబాబు ఏనాడూ ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టలేదు. ఇప్పుడున్న ప్రాజెక్టుల్లో అధిక శాతం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన జలయజ్ఞం ఫలాలే. ఆయన అకాల మరణం తర్వాత మూడో దఫా అధికారం చేపట్టిన చంద్రబాబు.. ఆ ప్రాజెక్టుల పూర్తిపై చిత్తశుద్ధి చూపించలేదు. మొక్కుబడిగా నిధులు కేటాయించడమే తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడి పనులు అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. తన తండ్రి ఆశయాల మేరకు జలయజ్ఞం పూర్తిచేయాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వీటిపై దృష్టి సారించారు. అయితే, కరోనాతో రెండేళ్లు వృధా అయ్యాయి. ఇక భూసేకరణలో ఇబ్బందులు, న్యాయవివాదాలు తలెత్తినా వాటన్నింటినీ అధిగమిస్తూ ప్రాజెక్టులను పూర్తిచేయాలనే లక్ష్యంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వీటన్నింటినీ విస్మరించి 'ఈనాడు'లో రామోజీరావు ఎప్పటిలాగే విషంకక్కారు. ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులు ఈ దుస్థితిలో చిక్కుకుపోవడానికి చంద్రబాబు నిర్లక్ష్య పాలనే కారణమన్న విషయాన్ని మరుగున పరచడానికి ఆయన నానాపాట్లు పడ్డారు. 'ఉత్తరాంధ్రంటే ఉత్తదనుకుంటివా?' శీర్షికతో శుక్రవారం అవాస్తవాలను వండివార్చారు. ఇష్టారాజ్యంగా దగాకోరు రాతలు రాశారు. కానీ, వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. ప్రాజెక్టుల వారీగా ఈనాడు క్షుద్ర రాతలపై 'ఫ్యాక్ట్‌చెక్' ఏమిటంటే..



మడ్డువలస

విజయనగరం జిల్లా వంగర మండలం మడ్డువలస వద్ద సువర్ణముఖి నదిపై నిర్మించిన ప్రాజెక్టు ప్యాకేజీ-1 పనులను డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే రూ.130.60 కోట్ల వ్యయంతో పూర్తిచేయించారు. తద్వారా 24,877 ఎకరాల మేర భూములు సస్యశ్యామలంగా మారాయి. మళ్లీ వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండో ప్యాకేజీ పనుల కోసం రూ.26.90 కోట్లను మంజూరు చేశారు. ఇందుకు అవసరమైన భూసేకరణ పనులు జరుగుతున్నాయి.

వంశధార

శ్రీకాకుళం జిల్లా వంశధార ప్రాజెక్టు పనుల పూర్తికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.2,407.79 కోట్లను మంజూరు చేసింది. ఇప్పటికే 95 శాతం పనులు పూర్తయ్యాయి. రానున్న జూన్‌కల్లా పూర్తిచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. వంశధార ప్రాజెక్టు రెండో దశ పనుల కోసం 2004 నుంచి 2019 వరకూ అంటే 15 ఏళ్లలో రూ.1,614.82 కోట్లు ఖర్చుచేయగా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 2019 నుంచి నేటివరకూ అంటే నాలుగేళ్ల 10 నెలల కాలంలో రూ.400.40 కోట్లు ఖర్చుచేసింది. అయినప్పటికీ ఒడిశా అభ్యంతరాలతో నేరడి బ్యారేజీ నిర్మాణంలో జాప్యం తప్పట్లేదు. ప్రాజెక్టును సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో గొట్టా బ్యారేజీ కుడికాలువపై ఎత్తిపోతల పథకం నిర్మించి హిరమండలం రిజర్వాయరులో 12 టీఎంసీల వరకూ నీటిని నింపాలనే భగీరథ ప్రయత్నానికి ప్రభుత్వం నడుంబిగించింది. 2022 సెప్టెంబర్ 14న రూ.176.35 కోట్ల నిధులను మంజూరుచేసింది. ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయి. వచ్చే అక్టోబరు నాటికి ఇవి పూర్తికానున్నాయి.

మహేంద్రతనయ

శ్రీకాకుళం జిల్లా పలాస మండలం రేగులపాడు వద్ద మహేంద్రతనయ నదిపై ఆఫ్‌షోర్ ప్రాజెక్టు నిర్మాణానికి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో నాంది పలికారు. తర్వాత వచ్చిన చంద్రబాబు దీన్ని పూర్తిచేయడంపై చిత్తశుద్ధి చూపించలేదు. విపరీతమైన జాప్యంతో ఆ పనులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రద్దుచేసి, సవరించిన అంచనాలతో రూ.852.45 కోట్లతో 2022 సెప్టెంబరు 14న పరిపాలన ఆమోదాన్ని ఇచ్చింది. ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయి.

జంఝావతి

పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం రాజ్యలక్ష్మీపురం వద్ద 1976లో నిర్మాణ పనులను ప్రారంభించినా అంతర్రాష్ట్ర సమస్యతో జంఝావతి ప్రాజెక్టు పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. చంద్రబాబు తన పాలనలో ఏరోజు కూడా దాన్ని పూర్తిచేయడంపై దృష్టి పెట్టలేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఆసియాలోనే మొట్టమొదటి రబ్బర్ డ్యాంను అక్కడ నిర్మించి జాతికి అంకితం చేశారు. రెండో ప్యాకేజీ కింద కాలువ అభివృద్ధి పనులను ప్రస్తుతం రూ.3.26 కోట్లతో చేపడుతున్నారు.

తారకరామతీర్థ సాగర్

ఈ ప్రాజెక్టుతో ముంపునకు గురయ్యే విజయనగరం జిల్లాలోని కోరాడపేట, ఏటీ అగ్రహారం, పడాలపేట గ్రామాల వారికి పునరావాస పనులు ప్రస్తుతం పురోగతి సాధించాయి. కొన్నేళ్లుగా సారిపల్లి గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న రూ.77 కోట్ల పునరావాస ప్యాకేజీకి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుమతులిచ్చింది. ప్రాజెక్టు నిర్మాణానికి 2006 నుంచి 2019 వరకూ రూ.166.80 కోట్లు.. భూసేకరణకు రూ.57.06 కోట్లు ఖర్చుచేశారు. వైఎస్ జగన్ ప్రభుత్వం 2019 నుంచి ఇప్పటివరకూ రూ.56.56 కోట్లను నిర్మాణ పనులకు, భూసేకరణకు రూ.25.33 కోట్లను ఖర్చుచేసింది. 2025 మార్చి నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిచేసి విజయనగరం పట్టణ ప్రజలకు సమృద్ధిగా తాగునీరు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అవసరాలకు సరిపడా నీటి సరఫరా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేయిస్తోంది.

తోటపల్లి

ఉత్తరాంధ్రలో విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో 1,31,221 ఎకరాల ఆయకట్టుతో పాటు అదనంగా మరో 11,221 ఎకరాలను స్థిరీకరించేందుకు ఉద్దేశించిన తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు నిర్మాణానికి వైఎస్ రాజశేఖరరెడ్డి తన హయాంలో పూర్తిస్థాయిలో నిధులు సమకూర్చారు. ఆయన మరణానంతరం చంద్రబాబు కేవలం ప్రారంభోత్సవం చేశారు. కనీసం పిల్ల కాలువల నిర్మాణాన్ని సైతం గాలికి వదిలేశారు. ఆ మిగులు పనులను ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టింది. రూ.123.21 కోట్లు మంజూరు చేసి పరిపాలనామోదాన్ని ఇచ్చింది. నేటి వరకూ 64.59 కోట్లను వెచ్చించారు. 2025 మార్చి నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

గజపతినగరం బ్రాంచ్ కెనాల్

తోటపల్లి కుడి ప్రధాన కాలువ నుంచి గజపతినగరం బ్రాంచ్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి వైఎస్ రాజశేఖర రెడ్డి శంకుస్థాపన చేశారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాల చిన్నచూపు ఫలితంగా పనులు పడకేశాయి. వీటిన్నింటినీ రద్దుచేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 2022 ఏప్రిల్ 22న తాజా అంచనాలతో రూ.137.80 కోట్లతో మిగులు పనులు చేపట్టేందుకు పరిపాలనా అనుమతులిచ్చింది. ప్రసుత్తం భూసేకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

సంతకాలు చేస్తారా.. చస్తారా?



సాక్షి, అమరావతి: ఆదరించినవారికి ద్రోహ చేయడం, ఆశ్రయం కల్పించిన వారిని ముంచేయడం అంటే ఠక్కున చంద్రబాబే గుర్తుకు వస్తారు. కానీ ఆయన రాజగురువు రామోజీరావు కూడా ఆ విషయంలో రెండాకులు ఎక్కువే చదివారు. రామోజీ వ్యాపార సామ్రాజ్యానికి నల్లధనం సరఫరా యూనిట్‌గా నిలుస్తున్న మార్గదర్శి చిట్‌ఫండ్స్ నమ్మక ద్రోహం, మోసాల పునాదుల మీద ఏర్పడింది. నమ్మి ఆశ్రయం కల్పించిన మిత్రుడు, భాగస్వామి జీజే రెడ్డి కుటుంబాన్ని నిలువునా మోసం చేసి, వారి షేర్లను కొల్లగొట్టి.. తుపాకీతో బెదిరించి మరీ మార్గదర్శి చిట్‌ఫండ్స్‌ను హస్తగతం చేసుకోవడం రామోజీ వికృత వ్యాపారానికి నిదర్శనం. రామోజీ చేసిన ద్రోహంపై జీజే రెడ్డి వారసులు సీఐడీకి ఫిర్యాదు చేయడంతోపాటు న్యాయ పోరాటం చేయాల్సి వస్తోంది. పాయింట్ బ్లాంక్‌లో తుపాకి గురిపెట్టి రామోజీ చేసిన మైండ్ బ్లోయింగ్ దుర్మార్గం ఇదిగో ఇలా ఉంది..

ఆదరించిన చేయినే కాటేసిన రామోజీ..

కృష్ణాజిల్లా జొన్నలపాడుకు చెందిన జీజే రెడ్డి చెకొస్లోవేకియాలో ఉన్నత విద్య పూర్తి చేసిన అనంతరం ఢిల్లీలో నవభారత్ ఎంటర్‌ప్రైజెస్ అనే కంపెనీని ఏర్పాటు చేశారు. అదే జిల్లా పెదపారుపూడికి చెందిన రామోజీరావు అప్పట్లో నిరుద్యోగి. 1960లో కమ్యూనిస్ట్ పార్టీ నేత కొండపల్లి సీతారామయ్య సిఫార్సు చేయడంతో రామోజీకి జీజే రెడ్డి తన కంపెనీలో టైపిస్టుగా ఉద్యోగం ఇచ్చారు. అంతేకాదు.. రెండేళ్లకే అంటే 1962లో మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయడం కోసం రామోజీరావుకు జీజే రెడ్డి ఆర్థిక సహకారం అందించారు. ఆ కంపెనీలో జీజే రెడ్డికి 288 షేర్లు ఉన్నాయి. తదనంతర పరిణామాల్లో జీజే రెడ్డి చెకొస్లెవేకియాలో స్థిరపడి 1985లో అక్కడే చనిపోయారు. ఆయన భార్య కూడా 1986లో మరణించారు. కాగా జీజే రెడ్డి ఇద్దరు కుమారులు మార్టిన్ రెడ్డి, యూరి రెడ్డి మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో తమ తండ్రి వాటా షేర్లను తమ పేరిట బదిలీ చేయాలని చాలాసార్లు కోరినా రామోజీరావు ససేమిరా అన్నారు. ఆ షేర్లు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు.

తుపాకీతో బెదిరించిన రామోజీ

2014లో పత్రికల్లో వచ్చిన వార్తలు, నోటిఫికేషన్ల ద్వారా మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో షేర్ల వివరాలను మార్టిన్ రెడ్డి, యూరి రెడ్డి తెలుసుకున్నారు. అప్పటి నుంచి తమ తండ్రి పేరిట ఉన్న షేర్ల కోసం రామోజీరావును కలిసేందుకు రెండేళ్లపాటు ప్రయత్నించిన తరువాత... 2016 సెప్టెంబరు 29న రామోజీరావు ఆ సోదరులిద్దరికీ అపాయింట్‌మెంట్ ఇచ్చారు. తమ తండ్రి పేరిట ఉన్న షేర్లకు సంబంధించి షేర్ సర్టిఫికెట్ ఇవ్వాలని మార్టిన్ రెడ్డి రామోజీని కోరారు. అప్పుడు 2007-08 వార్షిక సంవత్సరానికి సంబంధించి షేర్లపై డివిడెండ్ కింద రూ.39,74,400 విలువైన యూనియన్ బ్యాంక్ చెక్ (నంబరు 137991)ను ఆయన వారికిచ్చారు. మిగిలిన సంవత్సరాల డివిడెండ్ కూడా చెల్లించాలని యూరీ రెడ్డి కోరారు. అవన్నీ సెటిల్ చేస్తానని చెప్పి రామోజీరావు వెళ్లిపోయారు. అనంతరం.. రామోజీరావు సిబ్బంది మార్టిన్ రెడ్డి, యూరి రెడ్డిని ఓ గదిలో కూర్చోమని చెప్పి వెళ్లారు. కాసేపటికి రామోజీ ఆ గదిలోకొచ్చి ఓ రూ.100 విలువైన స్టాంపు పేపర్‌పై రాసిన అఫిడవిట్ మీద సంతకం చేయమని మార్టిన్ రెడ్డికి చెప్పారు. తన వాటా షేర్లను తన సోదరుడు యూరి రెడ్డి పేరిట మార్చేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని అందులో రాసి ఉంది. అదే సమయంలో 2016 అక్టోబరు 5వ తేదీతో ఉన్న రూ.2,88,000 పోస్ట్ డేటెడ్ చెక్ (నంబరు 296460)ను యూరి రెడ్డికి ఇచ్చి తేదీ లేని ఫామ్ ఎస్‌హెచ్-4పై సంతకం చేయమని రామోజీరావు చెప్పారు. కానీ, దీనిపై సంతకం చేసేందుకు యూరి రెడ్డి నిరాకరించారు. దాంతో రామోజీరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ.. తుపాకీ తీసి అన్నదమ్ములు మార్టిన్ రెడ్డి, యూరి రెడ్డిల తలకు గురిపెట్టారు. 'మిమ్మల్ని కాపాడటానికి ఇక్కడ ఎవరూ లేరు. సంతకాలు చేయకపోతే కాల్చి పారేస్తా' అని బెదిరించారు. దాంతో ప్రాణభయంతో ఆ ఫామ్‌పై యూరి రెడ్డి సంతకం చేశారు. తమ షేర్లను ఎవరి పేరిట బదిలీ చేస్తోందని గానీ, తేదీ గానీ ఆ ఫామ్‌పై లేవు. తుపాకితో బెదిరించడంతో కేవలం ప్రాణభయంతోనే ఆ ఫామ్‌పై సంతకాలు చేసి అక్కడి నుంచి బయటపడ్డారు.

షేర్ల బదిలీకి సమ్మతించని సోదరులు

ప్రాణభయంతో ఆ ఫామ్‌పై సంతకం చేసినప్పటికీ తమ వాటా షేర్లను బదిలీ చేసేందుకు యూరి రెడ్డి, మార్టిన్ రెడ్డి సమ్మతించలేదు. అందుకే వారు రామోజీరావు ఇచ్చిన చెక్కును నగదుగా మార్చుకోలేదు. ఆ చెక్కును నగదుగా మారిస్తే షేర్ల బదిలీకి సమ్మతించినట్టు అవుతుంది. అందుకే వారు ఆ చెక్కును నగదుగా మార్చకుండా అలానే ఉంచారు. నిజానికి.. షేర్లు బదిలీ చేయాలంటే ఒక్క పత్రంపై సంతకం చేస్తే సరిపోదు. అందుకు సంబంధించిన చాలా పత్రాలపై సంతకాలు చేయాలి. చిట్‌ఫండ్స్ చట్టం, కంపెనీల చట్టం ప్రకారం నిర్దేశించిన అన్ని పత్రాలపై తాను సంతకాలు చేయలేదు కాబట్టి తాను షేర్లు బదిలీ చేసినట్లు కాదని యూరి రెడ్డి ధీమాగా ఉన్నారు. రామోజీరావు ఇచ్చిన చెక్కును నగదుగా మార్చుకోలేదు కాబట్టి షేర్ల బదిలీకి అంగీకరించలేదనడానికి బలమైన సాక్ష్యంగా ఉందని ఆయన భావించారు. ప్రాణభయంతో మరోసారి రామోజీని సంప్రదించేందుకు సాహసించలేదు. తమ షేర్లపై రావల్సిన డివిడెండ్‌ను కూడా అడగలేకపోయారు. దీంతో 2016 నాటికి ఒక్కోటి రూ.55,450 విలువ చేసే 288 షేర్లు అంటే రూ.1,59,69,600 మూలధన విలువైన షేర్లు ఆయన పేరిట ఉన్నాయి.

ఫోర్జరీ సంతకాలతో అక్రమంగా బదిలీ

కానీ అక్రమాల్లో ఆరితేరిన రామోజీ మాత్రం ఫోర్జరీ సంతకాలతో జీజే రెడ్డి షేర్లను తన కోడలు శైలజ కిరణ్ పేరిట బదిలీ చేసేశారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్ అక్రమాలపై ఇటీవల ఏపీ సీఐడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దాంతో కాస్త ధైర్యం చేసుకుని యూరి రెడ్డి మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో తన షేర్ల గురించి తెలుసుకోవాలని భావించారు. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయంలో పరిశీలించగా ఆయన పేరిట ఒక్క షేర్ కూడా లేదని తెలుసుకుని విస్తుపోయారు. ఆయన పేరిట ఉన్న 288 షేర్లను 2016లోనే శైలజ కిరణ్ పేరిట బదిలీ చేసినట్లు రికార్డుల్లో ఉంది. తాను సంతకాలు చేయకుండా ఎలా బదిలీ చేశారా అని పరిశీలిస్తే అసలు బాగోతం బయటపడింది. యూరి రెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసి మరీ ఆయన వాటా షేర్లను శైలజ కిరణ్ పేరిట అక్రమంగా బదిలీ చేసేసినట్లు వెల్లడైంది. షేర్ల బదిలీకి కంపెనీల చట్టంలో నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించకుండానే రామోజీరావు ఫోర్జరీ సంతకాలు, నకిలీ పత్రాలతో కథ నడిపించేశారు.

రామోజీ, శైలజలపై సీఐడీ కేసు

జీజే రెడ్డి పెద్ద కుమారుడు మార్టిన్ రెడ్డి ప్రస్తుతం విదేశాల్లో ఉండగా.. రెండో కుమారుడు యూరి రెడ్డి భారత్‌లో నివసిస్తూ తమ కుటుంబ ఆస్తి వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు. తమ షేర్లను రామోజీ రావు, శైలజ కిరణ్ ఫోర్జరీ పత్రాలతో అక్రమంగా బదిలీ చేసుకున్నారని యూరి రెడ్డి ఏపీ సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎందుకంటే కృష్ణా జిల్లాలోని తమ స్వగ్రామంలోని ఆస్తుల నుంచి సేకరించిన నిధులనే జీజే రెడ్డి మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్‌లో 37 బ్రాంచి కార్యాలయాల ద్వారా మార్గదర్శి చిట్‌ఫండ్స్ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. దీనిపై న్యాయ నిపుణులను సంప్రదించిన తరువాతే యూరి రెడ్డి తన షేర్ల అక్రమ బదిలీపై ఏపీ సీఐడీకి ఫిర్యాదు చేశారు. ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని నిర్ధారించుకున్న తరువాత సీఐడీ విభాగం కేసు నమోదు చేసింది. ఏ-1గా చెరుకూరి రామోజీరావు, ఆయన కోడలు చెరుకూరి శైలజ కిరణ్‌ను ఏ-2గా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. వారిపై ఐపీసీ సెక్షన్లు 420, 467, 120-బి రెడ్‌విత్ 34 కింద అభియోగాలు నమోదు చేసింది.

దేశానికే ఆదర్శం ఏపీ

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన
- రాజకీయాలకు కొత్త నిర్వచనం ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- ఓపెన్ మైండ్స్ ప్రతినిధులు, మేధావుల కితాబు
- యువత ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఓపెన్ మైండ్స్ సంస్థ ప్రెసిడెంట్ రాజశేఖర్‌రెడ్డి

తిరుపతి సిటీ: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా.. అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ యావత్ దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందని ఓపెన్ మైండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మేధావులు కొనియాడారు. శనివారం తిరుపతిలోని అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ విద్యాసంస్థలో ఓపెన్ మైండ్స్ సంస్థ, మేధావుల వర్గం సంయుక్త ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ సమగ్ర సమతుల్య అభివృద్ధి-భారతదేశానికి ఆదర్శం' అనే అంశంపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఓపెన్ మైండ్స్ సంస్థ అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలలో సమగ్రాభివృద్ధి సాధించి దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా అర్హత గల ప్రతి వ్యక్తికీ సంక్షేమ ఫలాలను ఏపీ ప్రభుత్వం అందిస్తోందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పథకాలను పారదర్శకంగా వలంటీర్ల ద్వారా ఇంటిగడప వద్దకే అందిస్తుండటం ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. మంచిచేసి ఉంటేనే ఓటు వేయండని పిలుపునిచ్చి దేశంలో సరికొత్త రాజకీయానికి నిర్వచనంగా సీఎం వైఎస్ జగన్ నిలిచారన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు: అన్నమాచార్య విద్యాసంస్థల చైర్మన్, ఓపెన్ మైండ్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సి.గంగిరెడ్డి మాట్లాడుతూ.. పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువేనని, విద్యతోనే సమాజంలో అంతరాలు, పేదరికం నశించిపోతుందని విశ్వసించి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన వ్యక్తి సీఎం జగన్ మాత్రమేనన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ దీవెన పథకాలను అమలు చేసి పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు ప్రొత్సహిస్తున్నారని తెలిపారు. నాడు-నేడుతో పాఠశాలల దిశ మార్చి, సీబీఎస్ఈ, టోఫెల్ శిక్షణ ఇవ్వడం అద్భుతమన్నారు. ఎడెక్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ఆన్‌లైన్ ద్వారా విదేశీ విద్యను పేద విద్యార్థులకు అందించడం చరిత్రాత్మకమన్నారు. ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విలేజ్ హెల్త్ సెంటర్లు, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష, అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభించి ఇంటివద్దకే ఉచితంగా వైద్యసేవలను అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా గుర్తింపు తెచ్చారని చెప్పారు. వైద్య రంగంలో సుమారు 55 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసి.. ఆరోగ్యశ్రీని రూ.25 లక్షలకు పెంచిన ఆరోగ్య ప్రదాత అని కొనియాడారు. 17 మెడికల్ కళాశాలలను నూతనంగా స్థాపించి వైద్య విద్యకు పెద్దపీట వేశారని తెలిపారు. నవరత్నాల ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎ.నారాయణమూర్తి మాట్లాడుతూ.. మంచి ప్రభుత్వాన్ని, నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థ, వలంటీర్లతో రాష్ట్రంలో నెలకొల్పిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. అనంతరం ఓటు హక్కు వినియోగించుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్వీయూ మాజీ ప్రిన్సిపల్ రామకృష్ణయ్య, సెంటర్ ఫర్ సౌత్ ఈస్ట్ ఏషియన్ స్టడీస్ ఎస్వీయూ రిటైర్డ్ డైరెక్టర్ జి.జయచంద్ర, సింహపురి యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ వి.నారాయణరెడ్డి, నగరంలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ

స్వామి పాదాలపై సూర్య కిరణాలు



జైనథ్: మండలంలోని అతి ప్రాచీన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో సూర్యకిరణాలు స్వామి వారి పాదాలను తాకాయి. శనివారం వేకువజామున సూర్యకిరణాలు కోనేరు మీదుగా నేరుగా స్వామి వారి పాదాలను తాకాయి. దీంతో గర్భగుడిలోని స్వా మి వారు సువర్ణ కాంతులతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు, భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మరికొన్ని రోజులపాటు స్వామి వారి పాదాలను సూర్యకిరణాలు తాకుతాయని, భక్తులు వేకువజామున వచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.



ఆస్ట్రేలియా చేతిలో భారత్ 'షూటౌట్'

రూర్కెలాలో జరుగుతున్న ప్రొ హాకీ లీగ్‌లో భారత్‌కు అనూహ్య పరాజయం ఎదురైంది. శనివారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ షూటౌట్‌లో 0-3 గోల్స్ తేడాతో ఓటమిపాలైంది. రెగ్యులర్ టైమ్‌లో ఇరు జట్లు 2-2తో సమంగా నిలిచాయి. భారత్ తరఫున 20వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ సింగ్, 29వ నిమిషంలో అమిత్ రోహిదాస్ పెనాల్టీ కార్నర్ల ద్వారా గోల్స్ సాధించారు. ఆస్ట్రేలియా ఆటగాళ్లలో 23వ నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్ ద్వారా బ్లేక్ గోవర్స్ గోల్ చేయగా...53వ నిమిషంలో టామ్ క్రెయిగ్ మరో గోల్‌తో స్కోరును సమం చేశాడు. దాంతో మ్యాచ్ 'షూటౌట్'కు వెళ్లింది. ఇందులో ఆస్ట్రేలియా తరఫున షాట్ ఆడిన ముగ్గురూ టామ్ వికామ్, ఆగిల్‌వీ ఫ్లయిన్, టిమ్ బ్రాండ్ సఫలం కాగా...భారత్ తరఫున ప్రయత్నించిన ముగ్గురు లలిత్ కుమార్, సుఖ్‌జీత్ సింగ్, ఆకాశ్‌దీప్ సింగ్ గోల్ చేయడంలో విఫలమయ్యారు. ఆస్ట్రేలియాకు లభించిన నాలుగు పెనాల్టీ కార్నర్లతో పాటు ఒక పెనాల్టీ స్ట్రోక్‌ను కూడా సమర్థంగా నిలువరించి పట్టుదల కనబర్చిన భారత్‌కు ఈ తుది ఫలితం తీవ్ర నిరాశ కలిగించింది.

భారత్ తడబాటు

- తొలి ఇన్నింగ్స్‌లో 219/7
- యశస్వి అర్ధసెంచరీ
- బషీర్‌కు 4 వికెట్లు
- మరో 134 పరుగులు వెనుకంజ





యశస్వి జైస్వాల్‌ను బౌల్డ్ చేసిన షోయబ్ బషీర్‌కు స్టోక్స్, ఫోక్స్ అభినందన

భారత స్పిన్నర్ జడేజా మిగిలిన మూడు వికెట్లను పడగొట్టిన మన స్పిన్ పిచ్‌పై ప్రత్యర్థి ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ ఆ తర్వాత అంతకు మించి పట్టు సాధించాడు. ఇది భారత తొలి ఇన్నింగ్స్‌ను దెబ్బకొట్టింది. అలాగే 'అంపైర్ కాల్' భారత వికెట్లను ప్రభావితం చేసింది. క్రీజులో ప్రధాన బ్యాటర్ అంటూ లేకుండా చేయడంతో పరుగుల పరంగా టీమిండియా వెనుకబడింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ పైచేయి సాధించడం ఖాయమైంది.

రాంచీ: మ్యాచ్‌కు ముందు రోజు వికెట్‌ను పరిశీలించిన ఇరు జట్ల వర్గాలు 'పిచ్‌పై అంచనా కష్టం. ఏ రోజు టర్న్ అవుతుందో కచ్చితంగా చెప్పలేం' అని అభిప్రాయపడ్డాయి. అనూహ్యంగా రెండో రోజే పిచ్ పూర్తిగా స్పిన్‌కు స్వర్గధామమైంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో మిగిలిపోయిన మూడు వికెట్లను జడేజా పడేశాడు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ తమ యువ ఆఫ్‌స్పిన్నర్ బషీర్‌తో వరుసగా ఓవర్లు వేయించాడు. అతను 31 ఓవర్లు నిర్విరామంగా బౌలింగ్ చేసి విలువైన వికెట్లను పడేయడంతో ఆతిథ్య భారత్ కష్టాల పాలైంది. శనివారం ఆట నిలిచే సమయానికి టీమిండియా 73 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (117 బంతుల్లో 73; 8 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే రాణించాడు. బషీర్ 4 వికెట్లు పడగొడితే మరో స్పిన్నర్ హార్ట్‌లీ కూడా 2 వికెట్లు తీసి భారత్ కష్టాల్ని పెంచాడు.

మరో 51 పరుగులు...

రెండో రోజు 302/7 ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఇంగ్లండ్ 104.5 ఓవర్లలో 353 పరుగుల వద్ద ఆలౌటైంది. మరో 14.5 ఓవర్లు ఆడి తొలి రోజు స్కోరుకు 51 పరుగులు జోడించింది. జో రూట్ (274 బంతుల్లో 122 నాటౌట్; 10 ఫోర్లు) అజేయంగా నిలువగా... చకాచకా బౌండరీలు బాదిన ఒలీ రాబిన్సన్ (96 బంతుల్లో 58; 9 ఫోర్లు, 1 సిక్స్) టెస్టుల్లో తొలి సారి అర్ధ శతకాన్ని సాధించాడు. వీరిద్దరు 8వ వికెట్‌కు 102 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. ఎట్టకేలకు రాబిన్సన్‌ను అవుట్ చేయడం ద్వారా జడేజా ఈ జోడీని విడగొట్టాడు. 347 పరుగుల వద్ద ఈ వికెట్ పడగా, మరో ఆరు పరుగుల వ్యవధిలో బషీర్ (0), అండర్సన్ (0) వికెట్లను కూడా జడేజానే తీయడంతో లంచ్‌కు ముందే ఇంగ్లండ్ ఆట ముగిసింది.

రాణించిన యశస్వి

ఈ సిరీస్‌లో అసాధారణ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఈ టెస్టులోనూ తొలి ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. లేదంటే పరిస్థితి మరింత భిన్నంగా ఉండేది! కెప్టెన్ రోహిత్ (2) మూడో ఓవర్లోనే వెనుదిరిగాడు. తర్వాత వచ్చిన శుబ్‌మన్ గిల్‌తో జైస్వాల్ జోడి కుదరడంతో తొలి సెషన్‌లో మరో వికెట్ పడలేదు. ఇక రెండో సెషన్‌ను సాఫీగా నడిపిస్తున్న తరుణంలో బషీర్ స్పిన్ భారత్‌ను పదేపదే కష్టాల్లోకి నెట్టేసింది. జట్టు స్కోరు 86 పరుగుల వద్ద గిల్‌ను బషీర్ ఎల్బీగా అవుట్ చేశాడు. దీంతో రెండో వికెట్‌కు 82 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. రజత్ పటిదార్ (17) క్రీజులోకి రాగా... జైస్వాల్ 89 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు. కానీ మరోవైపు పటిదార్ బషీర్‌కే వికెట్ అప్పగించాడు. టీ విరామానికి ముందు అనుభవజ్ఞుడైన ఆల్‌రౌండర్ జడేజా (12; 2 సిక్సర్లు)ను అవుట్ చేయడం ద్వారా బషీర్ భారత్‌ను చావుదెబ్బ తీశాడు. 131/4 స్కోరు వద్ద రెండో సెషన్ ముగిసింది.

ధ్రువ్ నిలకడ

ఆఖరి సెషన్‌లో కూడా స్పిన్ హవానే కొనసాగింది. దీంతో భారత్ 47 పరుగుల వ్యవధిలో మరో మూడు వికెట్లను కోల్పోయింది. ముందుగా జట్టు స్కోరు 150 పరుగులు దాటిన కాసేపటికి యశస్విని బషీర్ బౌల్డ్ చేశాడు. ఇది జట్టును కోలుకోనివ్వలేదు. దాంతో స్వల్ప వ్యవధిలో సర్ఫరాజ్ (14), అశ్విన్ (1)లను హార్ట్‌లీ పెవిలియన్ చేర్చాడు. 177 స్కోరు వద్ద 7 వికెట్లను కోల్పోయిన దశలో ధ్రువ్ జురెల్ (58 బంతుల్లో 30 బ్యాటింగ్; 2 ఫోర్లు, 1 సిక్స్), కుల్దీప్ (72 బంతుల్లో 17 బ్యాటింగ్; 1 ఫోర్) చూపించిన తెగువ భారత్‌ను ఆలౌట్ కాకుండా ఆపగలిగింది. ఇద్దరు 17.4 ఓవర్ల పాటు ప్రత్యర్థి స్పిన్, పేస్‌కు ఎదురునిలిచి అబేధ్యమైన 8వ వికెట్‌కు 42 పరుగులు జోడించారు.

స్కోరు వివరాలు:

ఇంగ్లండ్ తొలిఇన్నింగ్స్: 353

భారత్ తొలిఇన్నింగ్స్: యశస్వి (బి) బషీర్ 73; రోహిత్ (సి) ఫోక్స్ (బి) అండర్సన్ 2; శుబ్‌మన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) బషీర్ 38; పటిదార్ (ఎల్బీడబ్ల్యూ) (బి) బషీర్ 17; జడేజా (సి) పోప్ (బి) బషీర్ 12; సర్ఫరాజ్ (సి) రూట్ (బి) హార్ట్‌లీ 14; జురెల్ బ్యాటింగ్ 30; అశ్విన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) హార్ట్‌లీ 1; కుల్దీప్ బ్యాటింగ్ 17; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (73 ఓవర్లలో 7 వికెట్లకు) 219. వికెట్ల పతనం:** 1-4, 2-86, 3-112, 4-130, 5-161, 6-171, 7-177. **బౌలింగ్:** అండర్సన్ 12-4-36-1, రాబిన్సన్ 9-0-39-0, బషీర్ 32-4-84-4, హార్ట్‌లీ 19-5-47-2, రూట్ 1-0-1-0.

ఆంధ్ర 172 ఆలౌట్

రంజీ ట్రోఫీ క్వార్టర్స్

ఇండోర్: మధ్యప్రదేశ్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కోల్పోయింది. మ్యాచ్ రెండో రోజు శనివారం ఆంధ్ర తమ మొదటి ఇన్నింగ్స్‌లో 68.3 ఓవర్లలో 172 పరుగులకే ఆలౌటైంది. ఫలితంగా మధ్యప్రదేశ్‌కు 62 పరుగుల ఆధిక్యం దక్కింది. ఆంధ్ర బ్యాటర్లలో కరణ్ షిండే (38), కెప్టెన్ రికీ భుయ్ (32) మాత్రమే కొద్దిగా పోరాడగలిగారు. ఎంపీ బౌలర్లలో అనుభవ్ అగర్వాల్, కుమార్ కార్తికేయ చెరో 3 వికెట్లు తీయగా... అవేశ్ ఖాన్, కుల్వంత్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం మధ్యప్రదేశ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 21 పరుగులు చేసి తమ ఓవరాల్ ఆధిక్యాన్ని 83 పరుగులకు పెంచుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో మధ్యప్రదేశ్ 234 పరుగులకు ఆలౌటైంది.



భుయ్

893*

రంజీ ట్రోఫీలో ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ ముగిసే సరికి ఆంధ్ర బ్యాటర్ రికీ భుయ్ చేసిన పరుగులు. ప్రస్తుతం ఈ సీజన్‌లో అత్యధిక పరుగుల జాబితాలో అతను అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో ఒకే సీజన్‌లో ఆంధ్ర తరఫున అత్యధిక పరుగులు (868) చేసిన అమోల్ మజుందార్ (2012-13) రికార్డును భుయ్ సవరించాడు.

బెంగళూరును గెలిపించిన శోభన

2 పరుగులతో యూపీ పరాజయం



బెంగళూరు: ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేసిన తొలి భారత బౌలర్‌గా శోభన ఆశ (5/22) నిలిచింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో విజయం దిశగా వెళుతున్న యూపీ వారియర్స్‌ను శోభన తన అద్భుత బౌలింగ్‌తో బ్రేక్ వేసింది. శనివారం చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 2 పరుగుల తేడాతో యూపీని ఓడించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. రిచా ఘోష్ (37 బంతుల్లో 62; 12 ఫోర్లు), సబ్బినేని మేఘన (44 బంతుల్లో 53; 7 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలు చేశారు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 50 బంతుల్లోనే 71 పరుగులు జోడించారు. కెప్టెన్ స్మృతి మంధాన (13), సోఫీ డివైన్ (1), ఎలైస్ పెరీ (8) విఫలమయ్యారు. యూపీ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో చివరి ఐదు ఓవర్లలో బెంగళూరు 42 పరుగులే చేయగలిగింది. అనంతరం యూపీ 20 ఓవర్లలో 7 వికెట్లకు 155 పరుగులు చేసింది. గ్రేస్ హారిస్ (23 బంతుల్లో 38; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), శ్వేత సెహ్రావత్ (25 బంతుల్లో 31; 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. ఛేదనలో 16 ఓవర్లు ముగిసే సరికి యూపీ స్కోరు 126/3. గెలుపు కోసం 24 బంతుల్లో 32 పరుగులు చేయాల్సిన స్థితి. అయితే శోభన జోరుకు 17వ ఓవర్లో 3 వికెట్లు కోల్పోయి జట్టు తడబాటుకు గురైంది. తర్వాతి 2 ఓవర్లలో 19 పరుగులు రాబట్టి గెలుపుపై యూపీ ఆశలు పెంచుకుంది. చివరి ఓవర్లో 11 పరుగులు అవసరం కాగా, తొలి 5 బంతుల్లో 6 పరుగులు వచ్చాయి. శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్ తరహాలోనే ఆఖరి బంతికి 5 పరుగులు అవసరం కాగా... దీప్తి శర్మ 2 పరుగులే తీయగలిగింది.

ప్రొ కబడ్డీ 'ప్లే ఆఫ్స్'కు రంగం సిద్ధం

రేపటినుంచి హైదరాబాద్‌లో మ్యాచ్‌లు



సాక్షి, హైదరాబాద్: పదో సీజన్ ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) కీలక దశ మ్యాచ్‌లకు హైదరాబాద్ వేదికవుతోంది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సోమ, బుధ, శుక్రవారాల్లో 'ప్లే ఆఫ్స్' మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సందర్భంగా శనివారం ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. లీగ్ చైర్మన్ అనుపమ్ గోస్వామి టోర్నీ విశేషాలను వెల్లడించారు. గత తొమ్మిదో సీజన్లతో పోలిస్తే ఈ సారి టోర్నీ ఇంకా ఎక్కువ సంఖ్యలో అభిమానులకు చేరువైందని... 12 ఫ్రాంచైజీలకు చెందిన నగరాలు అన్నింటిలో మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించగలిగామని ఆయన అన్నారు. గ్రూప్ దశలో టాప్-2లో నిలిచిన పుణేరీ పల్టన్, జైపూర్ పింక్ పాంథర్స్ ఇప్పటికే సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. సెమీస్‌లో తలపడే ఇతర రెండు జట్లను ఖరారు చేసేందుకు రెండు ఎలిమినేటర్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో ఢిల్లీని పట్నా, గుజరాత్‌ను హర్యానా ఢీకొంటాయి. ఈ నెల 26న ఎలిమినేటర్ మ్యాచ్‌లు, 28న సెమీఫైనల్స్, మార్చి 1న ఫైనల్ నిర్వహిస్తారు. హైదరాబాద్ నగర అభిమానులు ఈ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూసేందుకు రూ. 250 - రూ. 3000 మధ్య 'బుక్‌మైషో'లో టికెట్లు అందుబాటులో ఉన్నాయి.

సినిమా


రీల్

గ్యాంగ్‌స్టార్స్

బాక్సాఫీస్‌ను లూటీ చేయడానికి గ్యాంగ్‌స్టర్‌గా మారారు కొందరు స్టార్స్. వెండితెరపై ఈ హీరోలు గ్యాంగ్‌వార్ చేస్తున్నారు. గ్యాంగ్ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రాల్లో గ్యాంగ్‌స్టర్స్‌గా మారిన ఆ కోలీవుడ్ గ్యాంగ్‌స్టార్స్ గురించి తెలుసుకుందాం.

గ్యాంగ్‌స్టర్ రంగరాయ

గ్యాంగ్‌స్టర్ రంగరాయ శక్తివేల్ నాయకర్‌గా మారారు కమల్‌హాసన్. 'థగ్ లైఫ్' సినిమాలో కమల్‌హాసన్ చేస్తున్న పాత్ర పేరు రంగరాయ శక్తివేల్ నాయకర్. 1987లో చేసిన 'నాయకన్' (తెలుగులో 'నాయకుడు') చిత్రం తర్వాత హీరో కమల్ హాసన్, దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా ఇది. 37 ఏళ్ల తర్వాత కమల్, మణిరత్నం కాంబోలో వస్తున్న ఈ సినిమాలో త్రిష, దుల్కర్ సల్మాన్, 'జయం' రవి, నాజర్, గౌతమ్ కార్తీక్, జోజూ జార్జ్, ఐశ్వర్యా లక్ష్మి కీలక పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రం పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. 'నా పేరు రంగరాయ శక్తివేల్ నాయకర్. కాయల్ పట్టినమ్. నన్ను క్రిమినల్, గుండా, యాకుజా అని పిలుస్తారు. యాకుజా అంటే జపాన్ భాషలో గ్యాంగ్‌స్టర్ అని అర్థం' అంటూ 'థగ్ లైఫ్'లోని తన పాత్ర గురించి ఈ సినిమా టైటిల్ టీజర్ అనౌన్స్‌మెంట్ వీడియోలో చెప్పుకొచ్చారు కమల్. ఆర్. మహేంద్రన్, కమల్‌హాసన్, మణిరత్నం, ఎ. శివ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ స్వరకర్త. 2025లో ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నారు.



● కమల్‌హాసన్



● సూర్య

స్టూడెంట్ టు గ్యాంగ్‌స్టర్

'సూరరై పోట్రు' ('ఆకాశం నీ హద్దురా!') వంటి సందేశాత్మక బయోపిక్ తీసిన తర్వాత హీరో సూర్య, దర్శకురాలు సుధ కొంగర ఓ గ్యాంగ్‌స్టర్ ఫిల్మ్ చేయనున్నారు. ఈ పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ మూవీలో సూర్యతో పాటు దుల్కర్ సల్మాన్, నజ్రియా ఫాహద్, విజయ్ వర్మ లీడ్ రోల్స్ చేస్తారు. ఈ ఏడాది వేసవిలో ఈ సినిమా చిత్రీకరణ ఆరంభం అవుతుంది. చెన్నై, తిరుచ్చి లొకేషన్స్‌తో పాటు హర్యానాలో కూడా కొంత షూటింగ్ ప్లాన్ చేశారట. ఇక కథ రీత్యా స్టూడెంట్ స్థాయి నుంచి గ్యాంగ్‌స్టర్ వరకు ఎదిగే వ్యక్తి పాత్రలో సూర్య కనిపిస్తారని కోలీవుడ్ సమాచారం. 2డీ ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ ఈ సినిమాను నిర్మించనుంది. ఈ సినిమాకు సంబంధించిన మ్యూజిక్ సిట్టింగ్స్‌ను ఆరంభించారు సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్. ఇది జీవీ ప్రకాశ్‌కు నూరవ చిత్రం కావడం విశేషం.



● ధనుష్

ఇటు చెన్నై... అటు ముంబై

తమిళనాడులో ఒకటి, ముంబైలో మరొకటి... ఇలా రెండు గ్యాంగ్‌లు మెయిన్‌టైన్ చేస్తున్నట్లున్నారు హీరో ధనుష్. ముందు తమిళనాడుకు వెళితే... ధనుష్ హీరోగా నటించి, స్వీయ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రాయన్'. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. సందీప్ కిషన్, కాళిదాసు, సెల్వ రాఘవన్, ప్రకాశ్‌రాజ్, దుషారా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ముగ్గురు అన్నదమ్ములు (ధనుష్, సందీప్ కిషన్, కాళిదాసు)ల మధ్య నార్త్ చెన్నై నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా అట 'రాయన్'. ధనుష్ టైటిల్ రోల్ చేస్తున్న ఈ చిత్రం, ఆయనకు కెరీర్‌లో యాభైవ చిత్రం కావడం విశేషం. ఓ గ్యాంగ్‌స్టర్ చెఫ్‌గా ఎందుకు కొత్త జీవితం ప్రారంభించాల్సి వచ్చింది? గ్యాంగ్‌స్టర్ గొడవలు అతని కుటుంబాన్ని, జీవితాన్ని ఏ విధంగా ప్రభావితం చేశాయనే అంశాలు 'రాయన్' చిత్రంలో ఉంటాయని టాక్. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ డైరెక్టర్. ఈ చిత్రాన్ని ఈ ఏడాదే విడుదల చేయాలనుకుంటున్నారు. మరోవైపు ముంబై గ్యాంగ్‌స్టర్స్ మాఫియా నేపథ్యంలో సాగే 'డీఎన్ఎస్' (వర్కింగ్ టైటిల్) సినిమాలో ధనుష్ హీరోగా నటిస్తున్నారని తెలిసింది. నాగార్జున ఓ లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈ సినిమాలో రష్మికా మందన్నా హీరోయిన్. కథ రీత్యా ధనుష్, నాగార్జున ఈ సినిమాలో గ్యాంగ్‌స్టర్స్ రోల్స్ చేస్తున్నారని ఫిల్మ్‌నగర్ సమాచారం. దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. పుస్కూరు రామ్మోహన్, సునీల్ నారంగ్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'ధారావి' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారట మేకర్స్. ఈ సినిమా 2025లో విడుదలయ్యే అవకాశం ఉంది.

ఈ సినిమాలతో పాటు గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో తమిళంలో మరికొన్ని చిత్రాలు రానున్నాయి.

సంతోష్ శివన్‌కు కాన్స్ అవార్డు



● సంతోష్ శివన్

ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సంతోష్ శివన్‌కు అరుదైన గౌరవం లభించింది. కాన్స్ చలన చిత్రోత్సవాల్లో అందించే ప్రతిష్ఠాత్మకమైన పియర్ ఏంజెనీ అవార్డు ఈ ఏడాది సంతోష్ శివన్‌ను వరించింది. మే 14 నుంచి మే 25 వరకు 77వ కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్‌లో జరగనుంది. మే 24న సంతోష్ శివన్ అవార్డు అందుకోనున్నారని హాలీవుడ్ సమాచారం. కాగా ఈ అవార్డును అందుకోనున్న తొలి భారతీయుడు కూడా సంతోష్ శివనే అనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇక సినిమాటోగ్రఫీ విషయంలో విశిష్ట సేవలు అందించి, రెట్రో ఫోకస్ అండ్ మోడ్రన్ లెన్స్‌ను కనుగొన్న ఫ్రెంచ్ శాస్త్రవేత్త పియర్ ఏంజెనీకి నివాళిగా 2013లో ఆయన పేరిట పియర్ ఏంజెనీ అవార్డు ఆరంభించారు కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వాహకులు. అప్పట్నుంచి ప్రతి ఏటా ఒక ఛాయాగ్రాహకుడికి ఈ అవార్డుని ప్రదానం చేస్తూ వస్తున్నారు. ఈ ఏడాది సంతోష్ శివన్ అందుకోనున్నారు. ఇక ఛాయాగ్రాహకుడిగా సంతోష్ చేసిన చిత్రాల్లో హిందీ 'దిల్ సే', 'ముంబైకర్' (దర్శకుడిగానూ), తెలుగులో 'స్పైడర్', తమిళంలో 'తుపాకీ', మలయాళంలో 'ఉరుమి' (దర్శకుడిగానూ), వంటి పలు చిత్రాలు ఉన్నాయి. కేవలం సినిమాటోగ్రాఫర్‌గానే కాదు.. దర్శకుడిగా, నటుడిగా, నిర్మాతగా కూడా నిరూపించుకున్నారు.

రజాకార్ వాయిదా



● బాబీ సింహా

బాబీ సింహా, వేదిక, అనుష్యా త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'రజాకర్'. యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం మార్చి 1న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, హిందీ భాషల్లో విడుదల కావాల్సింది. అయితే వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి కాకపోవడం వల్ల వాయిదా వేసినట్లు శనివారం యూనిట్ ప్రకటించింది. మార్చి 15న రిలీజ్ చేస్తామని తెలిపారు. ''మా చరిత్ర.. మా పూర్వీకుల బాధలు, త్యాగాలు.. ఈ గడ్డ కోసం పోరాడిన వాళ్ల చరిత్ర చెప్పడానికే ఈ సినిమా తీశాను. రజాకార్లు చేసిన అన్యాయాల గురించి చెప్పేందుకే సినిమా చేశాం'' అని ఇటీవల యాటా సత్యనారాయణ పేర్కొన్నారు.


రాణి రావడం ఖాయం



● కంగనా రనౌత్

బాలీవుడ్ హిట్ ఫిల్మ్ 'క్వీన్'కు సీక్వెల్‌గా 'క్వీన్ 2'ని రూపొందించే చాన్స్ ఉందని ఈ చిత్రదర్శకుడు వికాస్ బాల్ చెబుతున్నారు. కంగనా రనౌత్ లీడ్ రోల్‌లో రాజ్‌కుమార్ రావు కీలక పాత్రలో నటించిన చిత్రం 'క్వీన్'. 2014 మార్చి 7న విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తాజాగా 'క్వీన్' సీక్వెల్ గురించి ఓ ఇంటర్వ్యూలో స్పందించారు వికాస్. ''క్వీన్' సినిమా విడుదలై దాదాపు పదేళ్లు కావస్తోంది. కానీ ఇప్పటికీ చాలామంది నన్ను 'క్వీన్ 2' సినిమా గురించే అడుగుతున్నారు. 'క్వీన్ 2'కి కథ రెడీగానే ఉంది. ఎప్పుడన్నది ఇప్పుడే చెప్పలేను కానీ క్వీన్ రావడం ఖాయం'' అన్నారు వికాస్. ఇక ఈ సీక్వెల్‌లోనూ కంగనా రనౌత్‌నే కథానాయికగా తీసుకుంటారా? అనే విషయంపై క్లారిటీ ఇవ్వలేదు. ఇదిలా ఉంటే.. వికాస్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'సైతాన్' మార్చి 8న విడుదల కానుంది. ఈ సినిమాలో అజయ్ దేవగన్, మాధవన్, జ్యోతిక లీడ్ రోల్స్ చేశారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగానే వికాస్ 'క్వీన్ 2' గురించి వెల్లడించినట్లుగా తెలుస్తోంది.

శనివారమే వేట!



● నాని

''కోపాలు రకరకాలుగా ఉంటాయి.. ఒక్కొక్క మనిషి కోపం ఒక్కొక్కలా ఉంటుంది.. కానీ ఆ కోపాన్ని క్రమబద్ధంగా పద్ధతిగా వారంలో ఒక్కరోజు మాత్రమే చూపించే ఎవరినైనా చూశారా.. నేను చూశాను'' అంటూ నటుడు ఎస్‌జె సూర్య చెప్పే డైలాగ్స్‌తో విడుదలైంది 'సరిపోదా శనివారం' టీజర్. నాని హీరోగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం'. ఆగస్ట్ 29న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. శనివారం (ఫిబ్రవరి 24) నాని పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ని విడుదల చేశారు. నాని చేస్తున్న సూర్య పాత్ర ఒకే ఒక్క రోజు (శనివారం) మాత్రమే కోపం చూపిస్తుందని టీజర్ ద్వారా స్పష్టం చేశారు. వారంలో జరిగే ఘటనలను పేపర్ పై రాసుకుని, తనని ఇబ్బందిపెట్టేవారిని శనివారం వేటాడతాడు సూర్య. ఇక నాని హీరోగా సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నట్లు దానయ్య తెలిపారు.

రాక్షసులపై యుద్ధం



● మాళవిక, గోపీచంద్, ప్రియాభవానీ

'శ్రీ మహా విష్ణువు దశావతారాలలో పరశురాముడు ఆరవ అవతారం. తన గొడ్డలితో సముద్రాన్ని వెనక్కి పంపి పరశురామ క్షేత్రం అనే అద్భుతమైన భూమిని సృష్టించాడు. రాక్షసులు తమ క్రూరత్వంతో అమాయకులను ఇబ్బంది పెట్టినప్పుడు భగవంతుడు వారిని ఆపడానికి బ్రహ్మ రాక్షసుడిని పంపిస్తాడు. అతను రాక్షసులపై యుద్ధం ప్రకటించే కరుణలేని పోలీసు' అంటూ సాగుతుంది 'భీమా' ట్రైలర్. గోపీచంద్ హీరోగా ఎ. హర్ష దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మించిన చిత్రం 'భీమా'. ప్రియా భవానీ శంకర్, మాళవికా శర్మ కథానాయికలు. మార్చి 8న ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ చిత్రం ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో గోపీచంద్ మాట్లాడుతూ– ''చాలా మంచి సినిమా. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు'' అన్నారు. ''ఈ చిత్రంలో ప్రేక్షకులు ఒక డిఫరెంట్ గోపీచంద్‌ని చూస్తారు'' అన్నారు ఎ. హర్ష. ''శివరాత్రికి శివుని ఆశీస్సులతో ఈ సినిమా అందరినీ అలరిస్తుందని కోరుకుంటున్నాను'' అన్నారు రాధామోహన్.

సీక్వెల్ ప్లాన్ ఉంది



● కీర్తి కుమార్

'వెన్నెల' కిశోర్ హీరోగా నటించిన చిత్రం 'చారి 111'. సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో మురళీ శర్మ కీలక పాత్ర చేశారు. 'మళ్లీ మొదలైంది' ఫేమ్ టీజీ కీర్తికుమార్ దర్శకత్వంలో అదితి సోనీ నిర్మించిన ఈ చిత్రం మార్చి 1న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో కీర్తి కుమార్ మాట్లాడుతూ– ''సుమంత్‌గారితో తీసిన 'మళ్లీ మొదలైంది' సినిమా సమయంలో 'వెన్నెల' కిశోర్‌గారికి 'చారి 111' స్టోరీలైన్ చెప్పాను. ఓకే చెప్పారు. ఆయన్ను దృష్టిలో పెట్టుకునే ఈ సినిమా కథ రాశాను. స్పై కామెడీ ఫిల్మ్ 'జానీ ఇంగ్లిష్' తరహాలో 'చారి 111' చిత్రం ఉంటుంది. ఈ చిత్రానికి సీక్వెల్ ఆలోచన ఉంది'' అని చెప్పుకొచ్చారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



బలిజ/ M.Tech / C.Govt. సైంటిస్ట్ / ఇస్రో/ 85000/-PM / 5'11"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6305007091 [HA-14220]

బెస్త, గంగపుత్ర/M.Tech, IIT/Govt. Asst. Exq. ఇంజినీర్/RWS/50,000/-PM/ 6'ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14220]

ముదిరాజ్/కట్నం ప్రసక్తి లేదు/M.Tech/ C.Govt.Asst. మేనేజర్/SBI/60,000/-PM /5'11"ఎత్తు/28 సం॥ అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14220]

క్రిస్టియన్ మాదిగ/M.Tech/ C.Govt. ఎలక్ట్రికల్ ఇంజినీర్/ రైల్వే/80,000/-PM/ 5'10"ఎత్తు/29 సం॥ అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9059354962 [HA-14220]

రజక/B.Tech/ Govt.Asst. ఇంజినీర్/ ఎలక్ట్రికల్ Dept/ 90,000/-PM/ 5'11" ఎత్తు / 29 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-14220]

క్రిస్టియన్ మాల/M.Tech, IIT/C.Govt. సైంటిస్ట్/DRDO/1 Lakh. PM/6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-14220]

క్రిస్టియన్ మాల/ కట్నం ప్రసక్తి లేదు/ 28/5'9"/B.Tech/C.Govt.రిసెర్చ్ ఆఫీసర్/ DRDO/1 Lakh. PM అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14225]

మున్నూరు కాపు/B.Tech (సివిల్) /Govt. A.E.E/R&B/14 Lakh PA/5'8" ఎత్తు/28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph : 9912280929 [HA-14225]

SC మాదిగ/B.Tech,IT/ C. Govt.డిప్యూటీ మేనేజర్/SBI/1 Lakh PM/5'9"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9676995093, 6304407230 [HA-14225]

కుల ప్రసక్తిలేదు/48 సం॥ల HIV పాజిటివ్ ఉండి ఆరోగ్యంగా ఉన్న వరునికి HIV పాజిటివ్ ఉండి ఆరోగ్యంగా ఉన్న వధువు కావలెను. Ph: 8019431389 [HA-14226]

డైరెక్ట్ కాపు/రెండో పెళ్లి 49 Y నో ప్రొపర్టీస్ పిల్లలు ఉన్నవారు మాత్రమే ఫోన్ చేయాలి లేదా పేరెంట్స్ మాత్రమే మాట్లాడాలి. కుల ప్రసక్తిలేని వధువు కావలెను. నోబ్రోకర్స్. Ph: 9113610761 [HA-14226]

తెలుగు క్షత్రియ (CNB)/6'26Y/MA, ఒరిజినల్లీ వైజాగ్, బెంగళూరులో సెటిల్డ్, ఇండస్ట్రియలిస్ట్, పెట్రోల్ ప్రొపర్టీస్, సెటిల్డ్ వరునికి వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ వధువు కావలెను. Ph: 9845134062 (డైరెక్ట్) [HA-14226]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/ kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/MBA/Very Handsome Boy / BBA/ MBA/Working / 1994 / 6'/ 70Cr/Father-Builder *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/BE / BITS / Own Industry/V. Handsome Boy/1993/5'7"/50Cr *B.Sc/ Own Business / 500Cr / 1995 / 5'9". * Cont:K.C.Reddy-Hyd.Ph: 9849321309

Reddy/Business/B.Tech/ MS/1994/5'11"/ 150Cr *1988/5'8"/200Cr *1994/5'11"/ 250Cr. *1997/6'/150Cr. * Cont: K.C. Reddy - Hyd.Ph: 9347807015/ 9849321309

Reddy/CATHOLIC / V.Handsome Boy / B.Tech/MBA/ SWE/ Hyd/30L/ yr/5cr/ Father Industrialist. * Cont : K.C. Reddy - Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/ H1/ USA/V.Handsome Boy/1991 / 5'11"/ 200Cr *1997/6'/400Cr * B.Tech / NIT/MBA (ISB)/MBA/USA/ 1993/ 6'/ 100Cr * Cont: K.C. Reddy- Ph: 9347807015

Reddy/B.Tech /MS/ H1 / USA/ Political Family / 1995 / 5'9" / Rich Family/ Father Big Contractor. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/MBBS/MD/DM/1995/5'10"/200 Cr *1994/5'10"/75Cr *1993/5'10"/ 50Cr. * Cont : K.C. Reddy-Mar-Bureau - Hyd- Ph: 9347807015/9849321309

Reddy/IIT/B.Tech/SWE/ 1994/5'9"/V. Handsome Boy/1Cr/yr/30Cr/ *B.Tech/ MBA/ 1991/5'10"/ 75L/yr/50Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Divorcee/ B.Tech/ MBA/MS/ Business/1981/5'8"/500Cr *MBBS/MD/ 1994/5'9"/50Cr. * Cont. K.C.Reddy- Hyd-Ph: 9347807015/9849321309

Reddy/Doctor/ USA / 1995/5'8"/ 10Cr *1992/5'11"/10Cr *1983/5'6"/50Cr *1975/6'/ 700K *1989/5'8"/30Cr. *Cont: K.C. Reddy -Hyd. Ph: 9347807015/9849321309

వరుడు కావలెను

Reddy/B.Tech / MS/H1/USA / Most Beautiful / 1997/ 5'5"/ 60Cr *1989/ 5'6"/ 170K/30Cr. * Cont: K.C.Reddy-Mar- Bur-Hyd.Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/MBA/Most Beautiful/ Own Business/1994/5'4"/20Cr *IIIT/ MS/ USA/120K/1996/5'3"/20Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy / IIIT / Dual Degree / Most Brilliant Girl / Most Beautiful/ 2000 / 5'7" / 45L/yr/10Cr. *Cont. K.C.Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/MS / H1/USA / Most Beautiful / 1997/5'5"/ 60Cr-*1998/ 5'4"/ 10Cr *IIIT/1996/5'3"/120K/20Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/ MS / USA / Most Beautiful/ 1996/ 5'8"/15Cr *1990/5'8/ 30Cr/160K *1996/5'5"/ 10Cr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015/9849321309

Reddy/MBBS/PG *1995 / 5'7"/10Cr *USA-doc/1996/5'8"/40Cr *PM/1996/ 5'3"/6Cr *1995/5'5"/100Cr *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/Rich Family *B.Tech/1998/ 5'4"/40Cr/ *1995/5'3"/50Cr *1990/ 5'4"/ 50Cr *1992/5'4"/20Cr *Cont: K.C. Reddy -Hyd-Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/Beautiful *1993/ 5'7"/ 100Cr *1988/5'3"/400Cr *2000/5'3"/20 Cr/1991/5'7"/10Cr *Cont: K.C. Reddy- Hyd-Ph: 9347807015/9849321309

Reddy/Divorcee /B.Tech / 1993 / 5'7"/ 15Cr *MD/1993/5'8"/40Cr *B.Tech/ 1993/ 5'6"/ 50Cr *1986/5'6"/20Cr * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015 /9849321309

Reddy/USA-Citizen/Most Brilliant Girl/ 1000Cr/1999/5'6" *Doctor/ USA/ 1995/5'7" * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015/9849321309

[D-639]

రెడ్డి: 32Y/5'8"/ MBA/Business/ 1 లక్ష నెలకు/ 15Cr ప్రాపర్టీ, రెడ్డి/ 35y/5'7"/ Doctor/ MBBS/ MD/ MS/ 2 Lakhs PM/ 50Cr ప్రాపర్టీ కల్గిన వరులకు వధువులు కావలెను. డైరెక్ట్ 8897213126, 8019468462 [H-801483]

కాపు: 5'5" 55 Yrs/ డైరెక్ట్, కుల పట్టింపు లేదు. నెలకు RS. యాభై వేల ఆదాయం కలిగి, సుమారుగా అరకోటి స్థిరాస్తి గల వ్యక్తికి మంచి మనస్సున్న వధువు కావలెను. పిల్లలు ఉన్నా సంతోషమే. Ph: 8341482731 [H-1177614]

కాపు. 53 సం॥లు, 5'10", రంగు, పర్సనాలిటీ గల వరుడికి సహధర్మచారిణిగా మంచి కుటుంబంలోని వధువు కావలెను. డైరెక్ట్ 89858 00554. [B-1263098]

★★

కాపు/ 51 / 5'8"/ అమెరికన్ సిటిజన్/ B.Tech (JNTU) & MS(USA) వరునకు Age: 33-43, SWE. India/USA వధువు కావలెను. నోబ్రోకర్స్, డైరెక్ట్. Ph: 8555961146 [HA-2381]

కాపు/33/5'7"/ MBA/HR / 13L/BLR *27/6'0"/ ఇంటర్ /Emp (Gold shop) Hyd *32/5'3"/10th/Car Driver. *34/5'10"/M.Tech/Project Lead/15L/ 5'9"/ M.Tech/Asst. Professor/Hyd/6L అబ్బాయి లకు తగిన కాపు అమ్మాయిలు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, Hyd. S.రాములు గౌడ్. 8790690309 [H-801542]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Business, BE, 26, 6' 1", 500 Crores, Hyd, Hansome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి M Tech (IIT), MS, 30, 6' 2", Engineer, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BBA (USA), 27, 5' 7", 100 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Europe, BE, MS, 28, 5' 11", Project Engineer, 32 K Euros. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Business MBA, 32, 5' 3", Rich Family, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 6", Developer, 110 K, 3 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), 28, 5' 7", 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE, MS, 25, 5' 2", SWE, Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
98480 11818, 93933 11818

రెడ్డి BE, MBA, 30, 5' 8", Sr Analyst, 30 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 10", SWE, 140 K, 35 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 6' 1", PG Doctor, Rich, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, M Tech, 33, 6', 16 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 27, 5' 5", Product Manager, 200 K, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 7", SWE, 170 K, 40 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 6", PG Doctor, Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 25, 5' 6", Analyst, 70 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


LETTER

క్రిస్టియన్ - మాల, 29 సం॥ 5.8", SW 11L PA, అందమైన వరునకు తగిన వధువు కావలెను. నోకాస్ట్‌బార్ (N.C.B) ✆ 8123238453, వాట్సప్: 9849908063 [O-192096]

డైరెక్ట్. రజక 33/5'9" B.Tech Govt జాబ్ (సచివాలయం పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్) సొంత ఇల్లు, వైజాగ్ అబ్బాయికి డిగ్రీ, జాబ్ కల్గిన ఏదైనా కులం, హిందూ అమ్మాయి కావలెను. ఫోన్: 93912 27048 [V-797190]

డైరెక్ట్ కమ్మ 35/5'9"/ B.B.M., 85PM, బిజినెస్ చేయు వరుడికి 1st, 2nd, విడో, డైవోర్స్ వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలు ఉన్నా ok. ఫోన్: 93915 21674 [V-786753]

వరుడు కావలెను



37y/కుల పట్టింపు లేదు/Govt. ఎంప్లాయ్/8 లక్షలు (PM), డైవర్స్ 30 ఎకరాల పొలం, కోట్ల ఆస్తి వెల్ సెటిల్డ్ అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK Any Profession OK) సంప్ర: 8332006483 [H-787995]

రెడ్డి/30yrs/5'5"/కుల పట్టింపు లేదు/ఫైయిర్/ M.Com/ Govt.ఎంప్లాయ్/70K (PM)/ వెల్ సెటిల్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK, 1st & 2nd మ్యారేజ్ OK) సంప్ర : 8008474869 [H-787995]

2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/39yrs M.Sc PhD/ M.Phil/ Govt.ప్రొఫెసర్ 3 లక్షలు (PM) సొంత ఇల్లు+కారు & 100 కోట్ల ఆస్తి గల పిల్లలు లేని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం & పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7396213324 [H-787995]

గౌడ/C.A / చార్టెడ్ అకౌంటెంట్/ 50,000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-14220]

యాదవ/ఏకైక కుమార్తె/ M.Sc/Govt. Jr.Asst. / రెవెన్యూ Dept/40,000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14220]

SC హిందూ మాల/B.Tech/ Govt. Asst. ఇంజినీర్/ ట్రాన్స్‌కో/ 60,000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-14220]

SC హిందూ మాదిగ/B.Tech/ Govt. Asst. ఇంజినీర్/RWS/ 60,000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9059354962 [HA-14220]

బ్రాహ్మణ/24/5'3"/ డిగ్రీ * 27/5'3"/ఇంటర్ *32/5'2"/ఇంటర్ *28/5'2"/డిగ్రీ *34/5'3"/డిగ్రీ వధువులకు వరులు కావలెను. బిజినెస్, జాబ్ పురోహితులు కూడా సంప్ర: Ph: 7842635086 [HA-14225]

SC మాల/ B.Tech / C.Govt.Jr. ఇంజినీర్ / రైల్వే /60,000/-PM / 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14225]

గౌడ/B.Tech /C.Govt. బ్యాంక్ క్యాషియర్/ SBI / 38000/-PM/ 5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515942275 [HA-14225]

క్రిస్టియన్ మాల/25/5'5"/ B.Tech/ C. Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 60,000/-PM అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14225]

2వ పెళ్లి/BC/కుల ప్రసక్తి లేదు/ B.Tech/ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్/1 Lakh PM/5'4" ఎత్తు/ 36 సం॥లు/ ఒక పాప గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14225]

యాదవ/B.Tech (EEE) / C.Govt.Asst. మేనేజర్/యూనియన్ బ్యాంక్/ఏకైక కుమార్తె / 5'4"ఎత్తు/25 సం॥ల వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [HA-14225]

SC మాల & క్రిస్టియన్/M.Tech, IT / C.Govt.డిప్యూటీ మేనేజర్/ SBI/ 65000/-PM/ 5'4"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-14225]

కమ్మ/విడో/54Y/5'2"/Gunturలో సొంత ఫ్లాట్లు/ Hydలో సొంత బిజినెస్, రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (ఆర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-787995]

రెడ్డి/విడో/వయస్సు : 30, డిగ్రీ/Own Business/ అందమైన వధువుకి వరుడు కావలెను. (కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు) ఇల్లరికం OK, అన్ని కులాల వారికి సంబంధాలు చూడబడును. Ph: 9849337176 [H-787995]

రెడ్డి/విడో, కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ Age:29, Qly: డిగ్రీ/ సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd (ఇల్లరికం Ok). Ph: 9515673252 [HA-14226]

ఆర్యవైశ్య/22y&24y&26y&28y&30y&32y&34y&35y&36y&37y&38y&40y&42y&44y&45y&47y&49y&50y&51y&53y&54y&56y&58y&59y/శ్రీ. సుజా గుప్తా "మా సేవ" (Since 1998): PH/WA: 9291503949 [HA-14226]

నాయుడు/విడో/ 51y/Govt. Principal/ Own Institute/ 10 Lakhs Income కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 8121608458 [H-801543]

రెడ్డి/విడో/57y/5'5"/V.Fair/ Govt. Teacher/ సొంత ఇల్లు & రెంట్స్/ 28 ఎకరాల పొలం/3L pm పిల్లలులేని వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. ఇల్లరికం Ok. Ph: 7093717220 [H-801543]

బ్రాహ్మిణ్స్/విడో/55y/5'3"/Govt. School Teacher/ 4 ఎకరాల వ్యవసాయ భూమి/ సొంత ఇల్లు గల వధువుకి మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 8074953735 [H-801543]

(కుల పట్టింపులేదు) రెడ్డి/విడో/35y/ డిగ్రీ/ పెద్ద స్థిరాస్తి కలిగి పిల్లలులేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. ఆస్తి పట్టింపులేదు. ఫోటోలు వాట్సప్ సెండ్ Ph: 9885492498 [H-801543]

2వ పెళ్లి/కాపు/41y / సాఫ్ట్‌వేర్ ఇంజినీర్/75000/- pm వధువుకి తగిన సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 8340059430 [H-801543]

రెడ్డి: డైవర్సీ/29y/B.E, MBA/Govt Job/ 90K P/M వెల్ సెటిల్ ఫ్యామిలీ వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309344166 [H-799804]

కుల పట్టింపులేదు : విడో/46y/ ఇండస్ట్రీస్ & పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ Dept/1.5L P/M/ Own House/ 19 ఎ॥ ల్యాండ్ కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. Ph: 9032746947 [H-799804]

కాపు:/26y/డైవర్సీ/B.Tech/SWE/1L P/M/సొంతఫ్లాట్లు, కోట్ల ప్రాపర్టీగల పిల్లలులేని వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9985746131 [H-799804]

కుల ప్రసక్తి లేదు: విడో/55y/ విజయవాడ Hydలో Own House (Rents), ల్యాండ్. Well Settled పిల్లలులేని ఏ బాదర బందీలేని ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7997175138 [H-799804]

రెడ్డి: విడో/28y/ M.Tech/1.5L P/M/ 4ఎ॥ ఫాంల్యాండ్ గల సాంప్రదాయ కుటుంబపు వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9640667754 [H-799804]

రెడ్డి: 40y/5'4"/Fair/ G.employ/ Late Marriage/ 20 Acars Mango తోట, 15 Cr ప్రాపర్టీ కల్గిన అందమైన వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు Job/Business Ok Ph: 7396608019, 8019484384 [H-801483]

కమ్మ: 45y/5'5"/MBA/ బిజినెస్/ 2 లక్షలు నెలకు, 20 Cr ప్రాపర్టీ కల్గిన వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు Ph: 8019484384, 7396608019 [H-801483]

వైశ్య: 53y/5'4"/విడో/Own Restaurent/ 3 లక్షలు నెలకు 40Cr ప్రాపర్టీ కల్గిన వధువుకు వరుడు కావలెను. పిల్లలున్నా OK కుల ప్రసక్తి లేదు. Ph: 7396608019, 8019484384 [H-801483]

వేదికలు



జయసింహ పరిణయ వేదిక, వధువు, వరుల సమాచారం కొరకు సంప్రదించండి. Whatsapp No. 9000803380 [HA-9413]

మైత్రిరెడ్డి కళ్యాణ వేదిక రెడ్డిలకు మాత్రమే Local/Abroad సంబంధాలు చూడబడును Free Registration Hyderabad, L.B.Nagar G.S. Reddy Ph: 8897213126, 8019468462 [HA-801483]

కేవలం యాదవ / కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజా యాదవ్. www.gokulmarriage.com, HYD: 9440831748, GUNT: 9440759945, VSP: 9441735157. [HA-13041]

2nd మ్యారేజ్ లకు మాత్రమే! అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయ బడును. నో రిజిస్ట్రేషన్ ఫీ. సంప్ర : 7013226716 [HA-14213]

ఫ్రీ రిజిస్ట్రేషన్. అన్ని కులముల వారికి Govt/సాఫ్ట్‌వేర్/ గెజిటెడ్/MBBS/PG/ NRI/PVT/బిజినెస్/1వ/2వ/లేట్/ AP/ TS 15 సం॥ Exp. Ph: 9100474440 [HA-31363]

ఓం నమః శివాయ! రెండు కుటుంబాలు కలిపే మంచి మధ్యవర్తి కావాలా! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, NRI అన్ని ప్రాంతాలకు పర్సనల్ సర్వీసు. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి. 7093722724. [T-2913]

15లో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriagelines.com ✆ 98490 58673, వాట్సప్: 94401 57931, 94407 85888 [B-613]

Brahmin-Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093016945 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14227]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14227]

Kapu, Kamma పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093016945 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14227]

Madiga-Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14227]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093016945 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14227]

★★

Kalyani Matrimony గౌడ, కాపు మరియు అన్ని కులాలవారి ఉన్నతమైన సాంప్రదాయబద్ధమైన పెండ్లి సంబంధాల కొరకు వెంటనే సంప్ర: Ph: 8500747535, 9533133969 kalyanimatrimony.in [H-801522]

కాలేజీల్లో వసతులు గురించి చెప్పండి

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఉత్తర్వులు



సాక్షి, అమరావతి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అందిస్తున్న కోర్సులు, వసతులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తెలిపేందుకు ఇంటర్మీడియట్ విద్యా మండలి చర్యలు చేపట్టింది. స్పాట్ అడ్మిషన్ల ద్వారా విద్యార్థుల సంఖ్య పెంపునకు తగిన ప్రచారం చేయాల్సిందిగా పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 474 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉండగా, ఇటీవల రెండు దఫాలుగా 504 హైస్కూళ్లను ప్రభుత్వం ప్లస్ స్థాయి పెంచడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఖ్య 978కు పెరిగింది. వీటిలో సంప్రదాయ కోర్సులైన ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులను, ఉన్నత విద్యకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించే పలు కోర్సులు సైతం ఈ కాలేజీల్లో బోధిస్తున్నారు. ముఖ్యంగా వైద్య రంగానికి సంబంధించిన మల్టీ పర్పస్ హెల్త్‌వర్కర్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, సైకోథెరపీ, వ్యవసాయ రంగానికి చెందిన లైవ్ స్టాక్ మేనేజ్‌మెంట్ అండ్ డెయిరీ, సెరికల్చర్, ఫిషరీస్, క్రాప్ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్, హోమ్‌సైన్స్, ఇంజనీరింగ్, ఆఫీస్ అసిస్టెంట్‌షిప్ వంటి పలు కోర్సులు కూడా ఉన్నాయి. వాటి బోధనకు అధ్యాపకులు, ల్యాబ్స్ సదుపాయాలు కల్పించారు. ఈ క్రమంలో వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోను విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, లెక్చరర్స్, స్థానిక మండల విద్యాధికారుల సమన్వయంతో ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. దీంతో పాటు ప్రైవేటు పాఠశాలల వద్ద కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న కోర్సులు, వసతులు, జరిగే మేలును వివరించి స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని సూచించారు.

మొబైల్ తరహాలోనే విద్యుత్‌కూ రీచార్జ్

దేశంలో 19.79 కోట్ల సర్వీసులకు ప్రీపెయిడ్ మీటర్లు అమర్చాలనుకుంటున్న కేంద్రం

- మొబైల్ ఫోన్ మాదిరిగా ముందుగానే రీచార్జ్ చేసుకునే అవకాశం
- రీవ్యాంప్డ్ డి్‌స్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ ద్వారా మార్గదర్శకాలు జారీ
- రాష్ట్రంలో ఇప్పటికే మొదలైన స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ

డిస్కంల వారీగా మొత్తం వ్యవసాయేతర స్మార్ట్ మీటర్ల సంఖ్య (లక్షల్లో)

డిస్కం	మీటర్ల సంఖ్య	సింగిల్‌ఫేజ్	త్రీ ఫేజ్
ఏపీఎస్‌పీడీసీఎల్	12.07	8.36	3.71
ఏపీసీపీడీసీఎల్	15.78	13.22	2.56
ఏపీఈపీడీసీఎల్	9.97	8.82	1.15



సాక్షి, అమరావతి: విద్యుత్ వినియోగదారులందరినీ ప్రీపెయిడ్ మీటర్ల నెట్‌వర్క్ పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్ఎస్)లో భాగంగా దేశవ్యాప్తంగా 19.79 కోట్ల విద్యుత్ సర్వీసులు, 52.19 లక్షల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్), 1.88 లక్షల ఫీడర్లకు ప్రీపెయిడ్ లేదా స్మార్ట్‌మీటర్లు బిగించాలనుకుంటోంది. ఈ మేరకు మీటర్ల బిగింపు, అమలు ప్రక్రియపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ) జారీ చేసింది. ప్రీపెయిడ్ మీటర్లు బిగించుకునేవారు ఒక నెలలో ఎంతమేర విద్యుత్ వాడుతున్నారో ఆ మేరకు విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లకు ముందుగా చెల్లించి రీచార్జ్ చేసుకోవాలి. రీచార్జ్ మొత్తం అయిపోగానే వినియోగదారుల మొబైల్‌కు మూడు సార్లు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం పంపాలి.

ప్రతి కస్టమర్‌కు రూ.300 అరువు ఇచ్చేలా..

ప్రతి వినియోగదారునికీ గరిష్టంగా రూ.300 క్రెడిట్ ఇవ్వాలని కేంద్రం సూచించింది. అంటే రూ.1,000 రీచార్జ్ చేసుకుంటే అదనంగా రూ.300 కరెంట్‌ను వాడుకునే వెసులుబాటు కల్పించాలి. ముందుగా చెల్లించిన రూ.1,000లో వినియోగం పూర్తవుతూ రూ.50 మిగిలి ఉండగానే రీచార్జ్ చేసుకునేలా తొలి సందేశం పంపాలి. రీచార్జ్ మొత్తం అయిపోయాక మరోసారి, క్రెడిట్‌గా ఇచ్చిన రూ.300 కరెంట్‌ను వాడుకున్న తర్వాత మూడోసారి సందేశం ఇచ్చి ఆ తరువాత విద్యుత్ సరఫరా నిలిపివేయాలని (డిస్‌కనెక్ట్) కేంద్రం సూచించింది. వినియోగదారులు మళ్లీ రీచార్జ్ చేసుకున్న 15 నిమిషాల్లోపే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం చేసింది. ప్రీపెయిడ్ మీటర్లు బిగించాక మొబైల్‌లో సంబంధిత యాప్ డౌన్‌లోడ్ చేయాలని, వినియోగదారులు ఈ యాప్ ఆధారంగా విద్యుత్ వినియోగాన్ని నియంత్రించుకోవచ్చని పేర్కొంది. అంటే విద్యుత్ అవసరం లేనప్పుడు మీటర్‌ను ఆఫ్ చేసుకోవడం ద్వారా బిల్లును ఆదా చేసుకోవచ్చు.

రాష్ట్రంలో మొదలైన ప్రక్రియ

విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్డీఎస్ఎస్) పథకంలో భాగంగా స్మార్ట్ మీటర్లను 2025 మార్చిలోపు ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలోని మూడు డిస్కంలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాయి. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ సర్వీసులకు, వాణిజ్య, పరిశ్రమలు, గృహ విద్యుత్ సర్వీసులకు ప్రీ–పెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నాయి. మొదటి విడతలో దక్షిణ డిస్కం పరిధిలో 6.19 లక్షల సింగిల్ ఫేజ్ మీటర్లు, 2.56 లక్షల త్రీ ఫేజ్ మీటర్లను ఏర్పాటు చేయనుండగా.. మధ్య డిస్కం పరిధిలో 7.23 లక్షల సింగిల్ ఫేజ్ మీటర్లు, 1.09 లక్షల త్రీ ఫేజ్ మీటర్లు అమర్చనున్నారు. తూర్పు డిస్కం పరిధిలో 6.09 లక్షల సింగిల్ ఫేజ్ మీటర్లు, 1.15 లక్షల త్రీ ఫేజ్ మీటర్లను అమర్చనున్నారు. స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్ల సరఫరా, నిర్వహణ, ఆపరేషన్ బాధ్యత మొత్తం సర్వీస్ ప్రొవైడర్లదే. ఈ మీటర్లు పెట్టడం వల్ల సమయానుసార (టైం అఫ్‌డే) టారిఫ్ విధానంలో పాల్గొనే అవకాశం వస్తుంది. విద్యుత్ కొనుగోలు ధరలు తక్కువగా ఉండే ఆఫ్ పీక్ సమయంలో వారి వినియోగాన్ని పెంచుకుని టారిఫ్ లాభం పొందే అవకాశం ఉంది. బిల్లును ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఆ బిల్లు మొత్తాన్ని ఒకేసారి కాకుండా అవసరాన్ని బట్టి చెల్లించవచ్చు. విద్యుత్ సరఫరా చేసే సమయం, విద్యుత్ నాణ్యత తెలుసుకునే అవకాశం ఉంది.

శ్రీసిటీని సందర్శించిన జీటో ప్రతినిధుల బృందం

శ్రీసిటీ (వరదయ్యపాళెం(తిరుపతి జిల్లా): చెన్నైలోని జైన్ ఇంటర్ నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో)కు చెందిన 100 మంది సభ్యుల యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ప్రతినిధుల బృందం శనివారం శ్రీసిటీని సందర్శించింది. సంస్థ కన్వీనర్ నమన్ మునోత్ నేతృత్వంలో వచ్చిన బృందానికి శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేశ్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం శ్రీసిటీ ప్రత్యేకతలు, వ్యాపారంతో కలిగే ప్రయోజనాల గురించి వారికి వివరించారు. ప్రతినిధులను ఉద్దేశించి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి శ్రీసిటీలో చేపడుతున్న సామాజిక, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వివరించారు. నివాస ప్రాంతాలు, విద్యా సంస్థలు, రిటైల్ మాల్స్, హోటళ్లు, వినోద కేంద్రాలతో కూడిన సామాజిక సదుపాయాల కల్పనే తమ ప్రాధాన్యమని వివరించారు. ఈ తరుణంలో యువ ఔత్సాహికుల బృందం సందర్శన అత్యంత సముచితంగా భావిస్తున్నామన్నారు. శ్రీసిటీ సందర్శన ఏర్పాట్లపై జీటో ప్రతినిధి ప్రవేశ్ షా శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. టూత్ బ్రెష్‌లు, టీ, కాఫీ, చాక్లెట్లు, కార్న్ ఫ్లెక్స్, ఎఫ్ఎంసీజీ, మొబైల్ ఫోన్లు, ఏసీలు, కార్లు, వంటి వివిధ రకాల రోజువారీ ఉత్పత్తులు ఇక్కడ తయారీ కావడం గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. శ్రీసిటీ పర్యావరణహిత కార్యక్రమాలను కొనియాడారు.



శ్రీసిటీని సందర్శిస్తున్న జీటో ప్రతినిధుల బృందం

మేలు చేసిన పార్టీనే గెలిపిస్తాం

1,245వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ: రానున్న ఎన్నికల్లో తమకు మేలు చేస్తారని నమ్మిన పార్టీనే గెలిపించి.. సత్తా చాటుతామని బహుజన పరిరక్షణ సమితి నాయకులు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లాతుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,245వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో బహుజనులకు ఏ ప్రభుత్వాలు చేయని మేలు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే చేసిందని అన్నారు. దాదాపు 35 లక్షల ఇళ్ల స్థలాలిచ్చి.. వాటిలో పక్కా ఇళ్లను నిర్మించి ఊళ్లకు ఊళ్లను ఏర్పాటు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని తెలిపారు. ఓ జెండా, అజెండా లేకుండా చంద్రబాబును సీఎం కుర్చీలో కూర్చోబెట్టి రాష్ట్రాన్ని భాగాలుగా పంచుకోవాలనే కులవాదుల పార్టీలను, పావలాకళ్యాణ్‌ను ప్రజలు తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు. బాబు, పవన్ కుట్రలు పసిగట్టిన ఆ సామాజిక వర్గం ఇప్పుడు పవన్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు. మూడు రాజధానులపై షర్మిల వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. నాయకులు మాదిగాని గురునాథం, కొమరవల్లి కిషోర్, పులిదాసు, ఈపూరి ఆదాం, బోదాల సలోమి, కారుమూరి పుష్పరాజు, బొలిమేర శ్యామ్యూల్, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.



1న వైఎస్సార్‌సీపీ నూర్‌బాషా ప్రజాప్రతినిధుల సమావేశం

నూర్‌బాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో మార్చి నెల ఒకటో తేదీన వైఎస్సార్‌సీపీ నూర్‌బాషా ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఏపీ నూర్‌బాషా కార్పొరేషన్ చైర్మన్ ఓ రసూల్ చెప్పారు. శనివారం గవర్నర్‌పేటలోని స్వర్ణప్యాలెస్ హోటల్‌లో నూర్‌బాషా ప్రతినిధుల సమావేశం జరిగింది. రసూల్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు ప్రకటించిన స్థానాల్లో నాలుగు స్థానాలు మైనార్టీలకు కేటాయించారన్నారు. రేషన్ కార్డు ఉన్న వాళ్లను సైతం రాజ్యసభకు పంపిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందని తెలిపారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ప్రకటించిన ఉమ్మడి జాబితాలో మైనారిటీలకు ఒక్క స్థానం కూడా లేకపోవడం మైనార్టీల పట్ల ఆపార్టీలకు ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ సుభాని బీ, నూర్‌బాషా రాష్ట్ర యూత్ అధ్యక్షుడు శ్రీనుబాషా, హుస్సేన్, కరీముల్లా, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రసూల్

• తెలంగాణ

వనం చేరిన సమ్మక్క..


సాక్షి ప్రతినిధి, వరంగల్: తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారం మహాజాతర ముగిసింది. నాలుగు రోజులుగా కోటిన్నర మంది భక్తుల మొక్కులందుకున్న వన దేవతలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను శనివారం సాయంత్రం వడ్డెలు (గిరిజన పూజారులు) ప్రత్యేక పూజల మధ్య వనప్రవేశం చేయించారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల వన ప్రవేశం ప్రక్రియ శనివారం సాయంత్రం మొదలై రాత్రి వరకు సాగింది. తల్లులను వనం నుంచి జనంలోకి తీసుకొచ్చిన పూజారులే తిరిగి అడవిలోకి చేర్చారు. పూజల తర్వాత సమ్మక్క తల్లిని గద్దెల ప్రాంగణం నుంచి భక్తులను దాటుకుంటూ ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య నేతృత్వంలోని వడ్డెల బృందం బయటికి తీసుకెళ్లి రాత్రి 7.27 గంటల సమయంలో చిలకలగుట్టకు చేర్చింది. మరోవైపు గద్దెలపై ఉన్న సారలమ్మ రూపాన్ని కాక సారయ్య నేతృత్వంలోని పూజారుల బృందం కన్నెపల్లికి తీసుకెళ్లింది. గద్దెపై ప్రతిష్ఠించిన మొంటె(వెదురుబుట్ట)ను తీసుకుని జంపన్న వాగు మీదుగా కన్నెపల్లికి చేర్చారు.

సీనియర్లకు చంద్రబాబు షాక్

- చింతమనేని, యరపతినేని, దేవినేని ఉమా వంటి నేతలకు తొలి జాబితాలో దక్కని చోటు
- గంటా, కళా వెంకట్రావు, సోమిరెడ్డికీ నిరాశే
- జనసేన పొత్తుతో ఆలపాటి రాజా, గోరంట్ల బుచ్చయ్య చౌదరి సీట్లకు ఎసరు


చింతమనేని


యరపతినేని


దేవినేని ఉమా


గంటా


కళా వెంకట్రావు


సోమిరెడ్డి


ఆలపాటి రాజా


గోరంట్ల

సాక్షి, అమరావతి: అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు పలువురు ముఖ్యులు, సీనియర్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. తొలి జాబితాలో వారి పేర్లు గల్లంతయ్యాయి. అందులో కొందరు మాజీ మంత్రులు కూడా ఉండడం గమనార్హం. చంద్రబాబుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న వారికి సైతం సీట్లు దక్కలేదు. శ్రీకాకుళం జిల్లాలో కళా వెంకట్రావు పేరు తొలి జాబితాలో లేకపోవడంతో పార్టీ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి ఎన్నికలకు సీటు మార్చే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు ప్రస్తుతం సీటు లేకుండా చేశారు. ఆయన కోరుకున్న సీటు ఇచ్చేందుకు నిరాకరించిన చంద్రబాబు.. విజయనగరం జిల్లా చీపురుపల్లి వెళ్లాలని సూచించారు. గంటా అందుకు ఒప్పుకోకపోవడంతో తొలి జాబితాలో ఆయన పేరు కనిపించలేదు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు కూడా చంద్రబాబు షాకిచ్చారు. పవన్ కళ్యాణ్ అభ్యంతరంతో ఆయనకు సీటు ఇచ్చేందుకు వెనుకాడుతూ తొలి జాబితాలో ఆయనకు సీటు ఖరారు చేయలేదు. దీంతో చింతమనేనికి సీటు ఇవ్వడం అనుమానంగా మారింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మాజీ మంత్రి పీతల సుజాతకు సైతం మొండిచేయి చూపారు.

యరపతినేనికి ఎసరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు సీటు దక్కలేదు. తనదే సీటని చెప్పుకుంటూ ఆయన హడావుడి చేస్తున్నా తొలి జాబితాలో చోటు దక్కించుకోలేకపోయారు. ఆయనకు సీటు ఇవ్వడం సాధ్యం కాదని చంద్రబాబు చెప్పినట్లు తెలుస్తోంది. కృష్ణా జిల్లా పెనమలూరులో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు సీటు ఖరారు చేయలేదు. దీన్నిబట్టి ఆ నియోజకవర్గంలో మరొకరికి అవకాశం ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. పల్నాడు జిల్లాలో సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావుకు గురజాల సీటు ఇవ్వకపోడం చర్చనీయాంశంగా మారింది. తొలి జాబితాలో ఆయన పేరు లేదంటే ప్రత్యామ్నాయంగా వేరే ఎవరికైనా ఇస్తారా అనే చర్చ నడుస్తోంది. పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు తొలి జాబితాలో సీటు దక్కలేదు. నెల్లూరులో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేరు ఈ జాబితాలో గల్లంతైంది. ఇప్పటికే ఐదుసార్లు ఆయన ఓడిపోవడంతో ఈసారి సీటు ఇవ్వడం కష్టమేనని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఉదయగిరిలో మాజీ ఎమ్మెల్యే బొలినేని రామారావును పక్కనపెట్టి ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్‌కు సీటివ్వడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పొత్తులో కొట్టుకుపోతున్న నేతలు

జనసేన పొత్తులో కొన్ని సీట్లు పోవడంతో పలువురు సీనియర్లకు సీట్లు గల్లంతయ్యాయి. తెనాలి సీటు నాదెండ్ల మనోహర్‌కు ఇవ్వడంతో మాజీ మంత్రి ఆలపాటి రాజా పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. రాజమండ్రి రూరల్ సీటు పొత్తులో పోయే అవకాశం ఉండడంతో గోరంట్ల బుచ్చయ్య చౌదరికి మొండిచేయే మిగలనుంది. తనకు సీటు గ్యారంటీ అని ఆయన చెప్పుకుంటున్నా, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని స్పష్టమైంది. అవనిగడ్డలో సీనియర్ నేత మండలి బుద్ధప్రసాద్‌కు జాబితాలో చోటు లేకుండా పోవడానికి ఆ సీటు జనసేన పొత్తు ప్రభావమేనని చెబుతున్నారు. విశాఖ జిల్లా పెందుర్తి సీటును బండారు సత్యనారాయణమూర్తికి ఖరారు చేయలేదు. దీంతో ఆసీటు జనసేనకు ఇవ్వడం ఖాయమైనట్లు తెలుస్తోంది.

1500 ఏళ్లనాటి బుద్ధుని విగ్రహం గుర్తింపు

తిరుపతి జిల్లా ఏరూరు గ్రామంలో లభ్యం

చిల్లకూరు (తిరుపతి జిల్లా): తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం ఏరూరు గ్రామంలో పురాతన శివాలయంలో సుమారు 1500 ఏళ్ల నాటి బుద్ధుని విగ్రహాన్ని పురావస్తు అధికారులు శనివారం గుర్తించారు. గ్రామంలోని శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఎన్నో ఏళ్లుగా ఒక దిమ్మపై ధ్యాన ముద్రలో ఉన్న మూడు అడుగుల బుద్ధుని విగ్రహం ఉంది. దీనిపై పరిశోధనలు చేయాలని స్థానిక వెంకటసరస్వతి ఇంగ్లిషు మీడియం స్కూల్ యజమాని ఉడతా వెంకటేశ్వర్లు పురావస్తుశాఖ అధికారులను కోరారు. ఈ క్రమంలో చరిత్ర పరిశోధకుడు రసూల్ అహ్మద్, పురావస్తు అధికారి ఏసుబాబు గ్రామానికి వచ్చి పరిశోధనలు జరిపారు. బుద్ధుని విగ్రహం సుమారు 1500 ఏళ్ల నాటిదని గుర్తించారు. ఈ సందర్భంగా చరిత్ర పరిశోధకుడు రసూల్ అహ్మద్ మాట్లాడుతూ శాతవాహన కాలం నాటి రేవు పట్టణాలైన తీర ప్రాంతంలోని మిద్దెరేవు, కొత్తపట్నం, తమ్మినపట్నం, శ్రీనివాసనత్రం, లింగవరం గ్రామాలతో పాటుగా ఏరూరు వాణిజ్య కేంద్రంగా విరాజిల్లి ఉండవచ్చని తెలిపారు. విగ్రహ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని పురావస్తు అధికారి ఏసుబాబు తెలిపారు.


దేవాలయంలో పురావస్తు శాఖాధికారులు

ఏపీ, తెలంగాణలో ట్రాన్సిషన్ కేర్ సెంటర్లు

- ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన మాదాపూర్ ట్రాన్సిషన్ కేర్ సెంటర్
- మరో 3 నెలల్లో విశాఖలో అందుబాటులోకి...
- ఆర్నెల్లలో విజయవాడ, తిరుపతి, బెంగళూరుల్లో కూడా..
- హెల్త్ ఆన్ అజ్ ఎండీ భరత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రోగులకు హెల్త్ ఆన్ అజ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో నెలకొల్పిన 28 పడకలతో అత్యవసర, వెంటిలేటర్‌తో చికిత్స గదులు, ఫిజియోథెరపీ స్టూడియో, ఔషధ–సర్జికల్ స్టోర్‌తో కూడిన ట్రాన్సిషన్ కేర్ సెంటర్ అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు హెల్త్ ఆన్ అజ్ టెక్నాలజీ ఎండీ భరత్ రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించారు. అన్ని రకాల శస్త్ర, ఐసీయూ చికిత్సానంతర సేవలు ఈ సెంటర్స్‌లో లభిస్తాయని, వైద్య, ఫిజియోథెరపీ సేవలను 24 గంటలూ ఇంటి వద్దకే అందిస్తామని ఆయన తెలిపారు. ఇందుకోసం మొబైల్ యాప్ నుంచే బుక్ చేసుకోవచ్చని, ఇప్పటికే 300 మంది సిబ్బందిని నియమించుకున్నట్లు ఆయన వివరించారు. ఇక మరో మూడు నెలలో విశాఖపట్నంలో 20 పడకలతో ఏర్పాటవుతున్న ట్రాన్సిషన్ కేర్ సెంటర్ అందుబాటులోకి వస్తుందని, ఆరు నెలల్లో విజయవాడ, తిరుపతి, బెంగళూరులో కూడా ప్రారంభిస్తామని తెలిపారు. మూడేళ్లలో వీటి విస్తరణకు రూ.150 నుంచి 175 కోట్ల నిధులను సమీకరిస్తామని పేర్కొన్నారు.

సమన్వయం లేనిచోటే సమన్వయ సభ

- 28న తాడేపల్లిగూడెంలో టీడీపీ, జనసేన బహిరంగ సభ
- ఒకేరోజు వేర్వేరుగా ఏర్పాట్లు పరిశీలించిన ఇరు పార్టీలు
- తొలి జాబితాలో ఖరారు కాని గూడెం టికెట్

సాక్షి ప్రతినిధి, ఏలూరు : ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయంటే.. ఆ రెండు పార్టీల మధ్య పొత్తు ధర్మం ఒకటి ఉంటుంది. ఏ పనైనా కలిసికట్టుగా చేయాలన్న ఓ కట్టుబాటు ఉంటుంది. తాడేపల్లిగూడెంలో టీడీపీ, జనసేనల మధ్య ఇదే కొరవడింది. సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాట్లు దీనికో తాజా ఉదాహరణ. ఈ నెల 28న టీడీపీ, జనసేన సంయుక్తంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించాయి. దీనిలో భాగంగా ఏర్పాట్ల పరిశీలనకు రెండు పార్టీల నాయకులతో కమిటీలు వేస్తామని ప్రకటించారు. కానీ.. జనసేన నేత నాదెండ్ల మనోహర్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నేతలు 100 మందితో సభ జరిగే ప్రత్తిపాడు ప్రాంగణాన్ని శుక్రవారం ఉదయం పరిశీలించి వెళ్లిపోయారు. అంతకు ముందు గురువారం సాయంత్రమే టీడీపీ నాయకులు కూడా సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. పరిశీలన సమయంలో వీరు వారిని, వారు వీరిని పిలవలేదు. నాదెండ్ల మనోహర్ శుక్రవారం ఉదయం పరిశీలించారని తెలియగానే ఆ సాయంత్రమే టీడీపీ జోన్–2 కోఆర్డినేటర్ నేతృత్వంలో తాడేపల్లిగూడెంలో హడావుడిగా సమావేశం పెట్టారు. మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి, టీడీపీ ఇన్‌చార్జి వలవల బాబ్జి, కొందరు మాజీ ఎమ్మెల్యేలు హడావుడిగా ఏర్పాట్లు పరిశీలించి అంతా టీడీపీయే చేస్తోందని, జనసేనది ఏమీ లేదన్నట్టు వ్యవహరించారు. మరోవైపు సభా ప్రాంగణాన్ని తానే మాట్లాడి సెట్ చేశానని, అంతా తామే చేస్తున్నామని జనసేన ఇన్‌చార్జి మౌత్ పబ్లిసిటీ ప్రారంభించారు. ఇలా ఎవరికి వారుగా పనిచేస్తుండటం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

కొనసాగుతున్న మాటల యుద్ధం

తాడేపల్లిగూడెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా వలవల బాబ్జి, జనసేన ఇన్‌చార్జిగా బొలిశెట్టి శ్రీనివాస్ టికెట్ ఆశిస్తూ బరిలో ఉన్నారు. ఇద్దరూ టికెట్ మాదంటే మాదంటూ వారి స్థాయికి మించి భారీగా ప్రకటనలు చేసుకుంటున్నారు. జనసేన మొదట ప్రకటించే సీటు తాడేపల్లిగూడెమేనని బొలిశెట్టి శ్రీనివాస్, 20 ఏళ్ల తరువాత టీడీపీ గెలిచే సీటు తాడేపల్లిగూడెమని వలవల బాబ్జీ ప్రకటించడంతో మాటల యుద్ధం ప్రారంభమైంది. ఒకరి సమావేశాలకు మరొకరు వెళ్లకుండా అదే రోజు కౌంటర్ ప్రోగ్రామ్‌లు నిర్వహించే స్థాయికి ఇది చేరింది. పార్టీలు రెండు దారుల్లో వెళ్తున్న ప్రాంతంలో సభ నిర్వహించనుండటంతో కొత్త చిచ్చు మొదలైందన్న వాదన సర్వత్రా వినిపిస్తోంది. ఇక టీడీపీ, జనసేన తొలి జాబితాలో మొదటి సీటు తాడేపల్లిగూడెం ఉంటుందని నానా హడావుడి చేశారు. తొలి జాబితాను శనివారం ప్రకటించినప్పటికీ, బహిరంగ సభ నేపథ్యంలో వివాదం జరగకుండా టికెట్‌ను పెండింగ్‌లో ఉంచారని తెలుస్తోంది.

వైజాగ్... మరో శాన్‌ఫ్రాన్సిస్కో!

తూర్పు తీరానికి ఆర్థిక శక్తి నగరంగా గుర్తింపు

- వేగవంతమైన నగరీకరణ, ఆర్థిక వృద్ధికి ఆస్కారం
- యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ వ్యాఖ్యలు



సీఐఐ సదస్సులో మాట్లాడుతున్న జెన్నిఫర్ లార్సన్

సాక్షి, విశాఖపట్నం: అన్ని రంగాల్లోనూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ విశాఖ సుందరిని చూసి మంత్రముగ్ధులయ్యారు. వైజాగ్ నగరం ఆర్థిక ప్రాముఖ్యత, వృద్ధి, భౌగోళిక సారూప్యతల్లోనూ, ప్రకృతి రమణీయతలోనూ యూఎస్‌లోని శాన్‌ఫ్రాన్సిస్కోను తలపిస్తోందని కొనియాడారు. శుక్రవారం విశాఖలో జరిగిన సీఐఐ వార్షిక సమావేశంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ తూర్పు తీరానికి విశాఖ ఆర్థిక శక్తిగా మారనుందని, నగరీకరణ వేగం, పెట్టుబడులు, దేశం ఎదుగుదలలో దీని స్థాయి తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని చెప్పారు. భారత్–అమెరికా సంబంధాల బలోపేతానికి కీలకమైన ఫోకస్ ప్రాంతం విశాఖపట్నం అని శ్లాఘించారు. వైజాగ్‌లో దాదాపు ప్రతి కుటుంబానికి యూఎస్‌తో అనుబంధం ఉందన్నారు. తూర్పు నావికాదళ ప్రధాన కేంద్రంగా ఉన్న విశాఖ భారత రక్షణ తయారీలో స్వదేశీకరణకు సహాయ పడటానికి యూఎస్ సైనిక సాంకేతికతను బదిలీ చేసే ఒప్పందంలో కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. ఇలా జెన్నిఫర్ లార్సన్ విశాఖ ప్రాముఖ్యత, అభివృద్ధి, విశిష్టతల గురించి పేర్కొనడం ఇటు వాణిజ్య, వ్యాపార, ఐటీ, పారిశ్రామిక, రక్షణ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. త్వరలో కార్యనిర్వాహక రాజధాని కానున్న విశాఖపై యూఎస్ కాన్సుల్ జనరల్‌కున్న మంచి అభిప్రాయం భవిష్యత్తులో ఈ నగరానికి ప్రయోజనం చేకూరుస్తుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

సీఐఐ కొత్త చైర్మన్‌గా గ్రంధి రాజేష్

సీఐఐ 2024–25 ఆర్థిక సంవత్సరానికి విశాఖపట్నం జోన్ కార్యవర్గాన్ని సీఐఐ ఏపీ చైర్మన్ ఎం.లక్ష్మీప్రసాద్ శనివారం ప్రకటించారు. జోనల్ చైర్మన్‌గా గతంలో వైస్ చైర్మన్‌గా పనిచేసిన గ్రంధి రాజేష్, వైస్ చైర్మన్‌గా వి.అజయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. క్వాలిఫైడ్ కస్టమ్ హౌస్ ఏజెంట్ అయిన రాజేష్‌కు షిప్పింగ్ రంగంలో ఎంతో అనుభవం ఉంది. అజయ్‌కుమార్ విజయ్ నిర్మాణ్ కంపెనీ ఎండీగా ఉన్నారు.


రాజేష్


అజయ్ కుమార్


Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 25 । ఫిబ్రవరి । 2024



దుర్గమ్మ సేవలో...
ఇంద్రకీలాద్రి: బెజవాడ దుర్గమ్మను తమిళ నాడు మయిలదుతురైకు చెందిన ధర్మపురం ఆధీన పీఠాధిపతి పరమాచార్య స్వామిగల్ శనివారం దర్శించుకున్నారు.



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 516.60 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.



వైభవంగా వేణుగోపాలుడి కల్యాణం
కోడూరు: హంసలదీవి వేణుగోపాలుడి కల్యాణం వైభవోపేతంగా సాగింది. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివార్ల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు.

న్యూస్‌రీల్

పానకాల స్వామికి దుర్గగుడి తరఫున పట్టువస్త్రాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని మంగళగిరిలో వేంచేసిన పానకాల లక్ష్మీనరసింహ స్వామికి శనివారం తెప్పోత్సవం నిర్వహించారు. సీతానగరంలో ప్రారంభమైన తెప్పోత్సవం దుర్గాఘాట్‌కు చేరుకోగా స్వామిని దుర్గగుడి ఈఓ కె.ఎస్. రామారావు దర్శించుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. తొలుత స్వామి వారు సీతానగరంలోని శ్రీ మద్విరాంజనేయ సమేత శ్రీకోదండ రామాస్వామి దేవస్థానానికి విచ్చేయగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసంలో స్వామికి కృష్ణానదిలో తెప్పోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఈ ఏడాది నుంచి స్వామికి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం తరఫున పట్టువస్త్రాలను సమర్పిస్తున్నామని పేర్కొన్నారు. స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్గాఘాట్‌లో తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ వైదిక కమిటీ సభ్యులు శంకర శాండిల్య, అర్చకులు పాల్గొన్నారు.

తిరుపతమ్మకు బోనాలు



పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసిన శ్రీతిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్లు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పాలు, పొంగళ్లతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. దీక్ష విరమించిన స్వాములు తెల్లవారుజాము నుంచే మునేరులో స్నానమాచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు.

విభిన్న ప్రతిభావంతులకు రేపు జాబ్‌మేళా

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగులు)కు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 26వ తేదీన మాచవరంలోని పాత ప్రతిభానికేతన్ స్కూల్ రోడ్డులోని తమ సంస్థ కార్యాలయం ఆవరణలో జాబ్‌మేళా జరుగుతుందని గ్రో పీడబ్ల్యూడీ సంస్థ మేనేజర్ జైగణేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే జాబ్ మేళాకు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 34 ఏళ్లలోపు వారు హాజరు కావాలని సూచించారు. బయోడేటా, విద్యార్హత పత్రాలు, డిజెబిలిటీ సర్టిఫికెట్, పాస్ట్ పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు ఒరిజినల్స్‌తో పాటుగా నాలుగు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకురావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 73311 49646 సెల్ నంబరులో సంప్రదించాలని కోరారు.

శనగకు మద్దతు ధర రూ.5,440గా నిర్ణయం

జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్‌కుమార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏపీ మార్క్‌ఫెడ్, జాతీయ సంస్థ నాఫెడ్ తరఫున జిల్లాలో 2023–24వ సంవత్సరంలో రబీ సీజన్‌లో రైతులు పండించిన శనగలకు మద్దతు ధర ప్రకటించారు. క్వింటాకు రూ.5,440 చొప్పున రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ–క్రాప్‌లో శనగ పంటను నమోదు చేసుకున్న రైతులు తమ సమీపంలోని రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సీఎం యాప్‌లో ఈ నెల 27వ తేదీ నుంచి పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

అసంతృప్తి జ్వాలలు

టీడీపీ, జనసేన టికెట్ల కేటాయింపు ప్రకటనతో ఆగ్రహ జ్వాలలు రగులుకున్నాయి. భుజాలు కందేలా టీడీపీ జెండాలు మోసిన తమను కాదని పారాచూట్ నాయకులకు టికెట్లు కేటాయించడంతో పలువురు నాయకులు రాజీనామాలకు సిద్ధమయ్యారు. ఇన్నాళ్లూ తమ ఇమేజ్‌ను వాడుకుని టికెట్ల వద్దకొచ్చేసరికి మొండి చేయి చూపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం తాము కష్టపడితే బలంలేని జనసేనకు టికెట్లు ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జనసేన టికెట్లపై ఆశలు పెట్టుకున్నవారు సైతం అధ్యక్షా అని పిలిచే అవకాశం లేకపోయిందని నిర్వేదంలో తల్లడిల్లుతున్నారు. తమను కాదని టికెట్లు ఇచ్చారుగా.. వారు ఎలా గెలుస్తారో చూస్తామంటూ రెండు పార్టీల నాయకులు సవాళ్లు విసురుతున్నారు.



- టీడీపీ, జనసేన టికెట్ల ప్రకటనతో నిరసనల వెల్లువ
- వంగవీటి రాధాకు మొండి చెయ్యి
- టికెట్ల ప్రకటనతోకుప్పకూలిన బూరగడ్డ
- రాజీనామాకు సిద్ధమైన తిరువూరు టీడీపీ ఇన్‌చార్జి దేవదత్తు
- పెనమలూరు, మైలవరం సీట్లపై వీడని పీటముడి
- విజయవాడ వెస్ట్, అవనిగడ్డ జనసేనకు?

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఎమ్మెల్యే అభ్యర్థుల తొలిజాబితా ప్రకటన ఉమ్మడి కృష్ణా జిల్లాలో టీడీపీ, జనసేన పార్టీలను కకావికలం చేస్తోంది. ఇప్పటికే రగులుకొంటున్న పొత్తుల మంటలపై టికెట్ల కేటాయింపు మరింత అసంతృప్తికి ఆజ్యం పోసింది. దీర్ఘకాలికంగా పార్టీకి సేవ చేస్తున్న వారితో పాటు ఇటీవల పార్టీలో చేరి టికెట్లపై ఆశలు పెట్టుకున్న వారికి మొండి చెయ్యే మిగిలింది.

తిరువూరులో టీడీపీకి షాక్

తిరువూరులో టీడీపీకి షాక్ తగిలింది. టికెట్ ఆశించి భంగపడిన ఇన్‌చార్జి శావల దేవదత్తు పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. పార్టీ నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని అధినేతతో తాడోపేడో తేల్చుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. కె. శ్రీనివాసరావు టికెట్ల ప్రకటన అనంతరం దేవదత్తును కలిసేందుకు ప్రయత్నించగా ఆయన ముఖంచాటేయడం టీడీపీ శ్రేణుల్లో చర్చకు దారితీసింది. ఎన్నికల సమయానికి పారాచూట్ నాయకులను తీసుకొచ్చి తమ నియోజకవర్గంపై రుద్దడం ఏమిటని తిరువూరు తెలుగుతమ్ముళ్లు మండిపడుతున్నారు.

కుప్పకూలిన బూరగడ్డ వేదవ్యాస్

పెడన టీడీపీ టికెట్‌పై గంపెడాశలు పెట్టుకున్న సీనియర్ నేత బూరగడ్డ వేదవ్యాస్ హతాశుడయ్యాడు. తనకు టికెట్ లేదని తెలియడంతో కృత్తివెన్ను మండలం చినపాండ్రాకలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఈ ఘటన జిల్లా టీడీపీలో అసంతృప్తి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది.

ఆ రెండు సీట్లపై పీటముడి

మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, బోడే ప్రసాద్, కేశినేని చిన్ని మధ్య కుర్చీలాట కొనసాగుతోంది. నలుగురికీ ఆశపెడుతూ వస్తున్న చంద్రబాబు చివరికి తమను నట్టేట ముంచుతారని టీడీపీ తమ్ముళ్లు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. మైలవరం, పెనమలూరు సీట్లను ప్రస్తుతానికి ఎవరికీ కేటాయించకపోవడంతో ఆ నలుగురిలో టెన్షన్ కొనసాగుతోంది. చివరికి బాబుగాని, ఆయన కుటుంబ సభ్యులకు గాని సీటు కేటాయించుకుని ఆశావహులందరికీ హ్యాండ్ ఇస్తారేమోనని వారంతా లోలోన మథన పడుతున్నారు.

ఆ రెండూ జనసేనకేనా?

విజయవాడ వెస్ట్, అవనిగడ్డ సీట్లు జనసేనకు కేటాయిస్తారనేది స్పష్టమైంది. దీంతో విజయవాడ వెస్ట్‌లో రక్తంతో చంద్రబాబుపై అభిమానం చాటిన బుద్దా వెంకన్నతోపాటు జలీల్‌ఖాన్, ఎంకే బేగ్, నాగుల్ మీరా వర్గాలు అసంతృప్తితో రగిలిపోతున్నాయి. జనసేనకు టికెట్ కేటాయిస్తే పార్టీపై తిరుగుబాటు చేసేందుకు వారంతా సిద్ధమవుతున్నారు. అవనిగడ్డలో పార్టీ సీనియర్ నేత మండలి బుద్ధప్రసాద్ అయోమయంలో పడ్డారు. చంద్రబాబును నమ్ముకొని తమ కుటుంబ రాజకీయ భవిష్యత్‌ను నాశనం చేసుకున్నానని ఆయన వాపోతున్నట్లు సమాచారం. రాజకీయాలు కళ్ల ముందే మారిపోయాయని, డబ్బు కీలకంగా మారిందని, తొలి జాబితాలో తన పేరు లేకపోవడంతో పంజరంలో నుంచి బయటకు వచ్చిన పక్షిలా స్వేచ్ఛా స్వాతంత్రాలు పొందినట్లు ఉందని సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

వంగవీటి రాధాకు తలుపులు క్లోజ్

విజయవాడ సెంట్రల్ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న వంగవీటి రాధాకు చంద్రబాబు ముఖం చాటేశారు. ఇటీవల లోకేష్ పాదయాత్రలో రాధా ఇమేజ్‌ను వాడుకున్న ఆయన టికెట్ల కేటాయింపునకు వచ్చేసరికి చెయ్యిచ్చారు. చంద్రబాబు తీరుతో రాధా వర్గం రగిలిపోతోంది. కనీసం విజయవాడ తూర్పులో తమకు అవకాశం ఇస్తారని భావించినా అక్కడ కూడా ఆశలు ఫలించలేదు. దీంతో రాధాకు టీడీపీలో తలుపులు మూసేసినట్టే అన్నది స్పష్టమైంది. విజయవాడలో మంచి పట్టు ఉన్న వంగవీటి కుటుంబాన్ని చంద్రబాబు కూరలో కరివేపాకులా తీసిపడేశారని ఆయన అనుచరులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ తూర్పులో అంబసెట్టి వాసు, బత్తిన రాములు జనసేన తరఫున టికెట్ ఆశించారు. టికెట్ల ప్రకటన వారి ఆశలపై నీళ్లు చల్లింది. మరో సారి చంద్రబాబు కాపులను మోసం చేశారని వారు మండిపడుతున్నారు. ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు.

టికెట్ల కేటాయింపు ఇలా...

ఎన్టీఆర్ జిల్లాలో...
విజయవాడ సెంట్రల్‌లో బొండా ఉమా, విజయవాడ ఈస్ట్‌లో గద్దె రామ్మోహన్, నందిగామలో తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేటలో శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), తిరువూరులో కె. శ్రీనివాసరావుకు సీట్లు కేటాయించారు. మైలవరం, విజయవాడ వెస్ట్ సీట్లను ఎవరికీ కేటాయించలేదు.

కృష్ణా జిల్లాలో...
మచిలీపట్నంలో కొల్లురవీంద్ర, గుడివాడలో వెనిగండ్ల రాము, గన్నవరంలో యార్లగడ్డ వెంకట్రావు, పెడనలో కాగిత కృష్ణప్రసాద్, పామర్రులో వర్ల కుమారరాజాకు టికెట్లు కేటాయించారు. అవనిగడ్డ, పెనమలూరు టికెట్లను పెండింగ్‌లో ఉంచారు.

27 నుంచి ఏపీ టెట్ నిర్వహణ

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఏపీ టెట్–2024 ఆన్‌లైన్ పరీక్షలు ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు తెలిపారు. పది కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. విజయవాడలోని ఐయాన్ డిజిటల్ జోన్ (కానూరు), శిరీష ఇన్ఫో టెక్నాలజీస్, పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్‌వీటీ ఇన్ఫోటెక్, శ్రీ విజయదుర్గ ఐటీ ఇన్ఫో సొల్యూషన్స్, శైలేష్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, ఐయాన్ డిజిటల్ జోన్ (కంచికచర్ల), దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఖమ్మం), సనా ఇంజినీరింగ్ కాలేజీ (కోదాడ) తదితర కేంద్రాల్లో ఈ పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ పరీక్ష జరుగుతుందని వివరించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు గంట ముందు హాజరుకావాలని సూచించారు. హాల్ టికెట్‌లో ఫొటో లేని అభ్యర్థులు లేటెస్ట్ ఫొటో, గుర్తింపు కార్డుతో (ఒరిజినల్ ఆధార్, పాన్ కార్డు, ఓటరు కార్డు, బ్యాంక్ పాస్ బుక్)తో హాజరు కావాలని సూచించారు. దరఖాస్తులో పీహెచ్‌సీ పొందుపరిచిన అభ్యర్థులు వైకల్య ధ్రువీకరణ పత్రంతో జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి అనుమతితో సహాయకుడిని పొందొచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ సందేహాల నివృత్తికి కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. పర్యవేక్షకులు సూరిబాబు (94405 06411), సీనియర్ అసిస్టెంట్ జె.చంద్రహరీష్ (87902 58661)ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

క్యారమ్స్ జిల్లా జట్టు ఎంపిక

మచిలీపట్నంటౌన్: రాష్ట్రస్థాయి సీనియర్ అంతర్ జిల్లాల క్యారమ్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టును ఎంపిక చేశారు. జట్టును ఎంపిక చేసేందుకు మచిలీపట్నంలో రెండు రోజులుగా పోటీలు నిర్వహించారు. పురుషుల జట్టుకు ఎం.బద్రి, జి.శ్రీధర్, ఎస్‌కే అబ్దుల్‌జానీ, కల్యాణ్, అచ్యుత్‌రవి, వి.ప్రసాద్, వెటరన్ పురుషుల జట్టుకు కె.అప్పారావు, వై.వి.ఆర్.ప్రసాద్ ఎంపికయ్యారు. కృష్ణాజిల్లా క్యారమ్స్ సంఘం అధ్యక్షుడు గుగ్గిళ్ల మురళీ, ఉపాధ్యక్షుడు గౌర శ్రీహరి, జిల్లా కార్యదర్శి జైపాల్‌సింగ్ ఎంపికైన క్రీడాకారులకు శనివారం జ్ఞాపికలను అందజేసి అభినందించారు. మార్చి రెండు నుంచి నాలుగో తేదీ వరకు గుంటూరులోని ఎల్‌వీఆర్ అండ్ సన్స్ క్లబ్‌లో జరిగే 51వ ఆంధ్రరాష్ట్ర సీనియర్ అంతర్‌జిల్లాల క్యారమ్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఈ క్రీడాకారులు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని మురళీ తెలిపారు.

వైభవంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఆలయ చైర్మన్ రాంబాబు, ఈఓ రామారావు దంపతులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్లు కొలువై ఉన్న ఇంద్రకీలాద్రి కొండచుట్టూ నిర్వహించిన గిరిప్రదక్షిణ శనివారం అంగరంగ వైభవంగా సాగింది. దుర్గగుడి ఘాట్‌రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభమైన గిరిప్రదక్షిణలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఆదిదంపతులు కొలువుతీరారు. ఘాట్‌రోడ్డు వద్ద ఉత్సవమూర్తులకు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈఓ కె.ఎస్.రామారావు దంపతులు పూజలు చేశారు. అనంతరం గిరి ప్రదక్షిణను ప్రారంభించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భక్తజనుల కోలాట నృత్యాల మధ్య గిరిప్రదక్షిణ కుమ్మరిపాలెం, విద్యాధరపురం, నాలుగు స్తంభాల సెంటర్, చెరువుసెంటర్, సితార జంక్షన్, కబేళా, పాలప్రాజెక్టు, చిట్టినగర్, కేటీ రోడ్డు మీదగా కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, రథం సెంటర్ మీదుగా ఆలయానికి చేరుకుంది. ఆలయ ఈఈ కోటేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు, సేవకులకు ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

దుర్గమ్మకు స్వర్ణకవచం అలంకరణ

మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ స్వర్ణకవచంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన ఖడ్గమాలార్చనలో భక్తులు, ఉభయదాతలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

- రోజువారీ నివేదికలు సమర్పించాలి
- అధికారుల మధ్య సమన్వయం కీలకం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాజ్యాంగ స్ఫూర్తితో, ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల వ్యయ నిర్వహణ (ఈఈఎం) విధులను నిష్పక్షపాతంగా, నిబద్ధతతో నిర్వర్తించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో త్వరలో జరిగే సాధారణ ఎన్నికల నిర్వహణపై ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్, అకౌంటింగ్, మీడియా సర్టిఫికేషన్, మీడియా మానిటరింగ్ కమిటీ, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ అధికారులు, సిబ్బందికి శనివారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎన్నికల వ్యయం నిర్వహణకు, బృందాల విధులకు సంబంధించిన విధివిధానాలు, తీసుకోవల్సిన జాగ్రత్తలు, నివేదికలు సమర్పించాల్సిన తీరు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. నగదు, మద్యం, విలువైన వస్తువులు, డ్రగ్స్ మొదలైనవి సీజ్ చేయడానికి సంబంధించిన నిబంధనలతోపాటు ఎన్నికల నైతిక నియమావళి (ఎంసీసీ) ఉల్లంఘనల విషయంలో వివిధ బృందాలు తీసుకోవల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. ఈఈఎం బృందాలు విధులపై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకుని సమన్వయంతో పనిచేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సూచించారు. జిల్లా నోడల్ అధికారులకు ఆయా బృందాలు రోజువారీ నివేదికలను సరైన విధంగా పంపించడం ప్రధానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీసీపీ కృష్ణకాంత్ పటేల్, డీఆర్‌ఓ వి.శ్రీనివాసరావు, ట్రైనర్ చక్రపాణి, ఆర్‌డీఓలు బి.హెచ్.భవానీశంకర్, పి. సాయిబాబు, కె.మాధవి, కేఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్మీడియెట్ పరీక్షలు

మచిలీపట్నంటౌన్: మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని కృష్ణాజిల్లా ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి పి.రవికుమార్ పిలుపునిచ్చారు. నగరంలోని లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల కళాశాలలో శనివారం ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ఆర్ఐఓ రవికుమార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు ఏర్పడినా ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.

క్లుప్తంగా

ఏపీజేఏసీ జిల్లా చైర్మన్‌గా రామకృష్ణ



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఏపీజేఏసీ అమరావతి ఎన్టీఆర్ జిల్లా కమిటీ నూతన చైర్మన్‌గా బత్తిన రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గవర్నర్‌పేటలోని జేఏసీ కార్యాలయంలో శనివారం కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లాలో ఖాళీ స్థానాలను కోఆప్షన్ విధానంలో ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బత్తిన రామకృష్ణ, వైస్ చైర్మన్లుగా కోటేశ్వరి, శ్యాం సురేంద్ర, టి.రాజేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారి చేత ఏపీజేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రమాణం చేయించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్‌చైర్మన్‌లకు పలువురు అభినందనలు తెలిపారు.

బావిలో పడి తల్లీకొడుకు మృతి



భీమవరం(వత్సవాయి) : వ్యవసాయ బావిలోపడి తల్లీకొడుకు మృతిచెందిన ఘటన వత్సవాయి మండలంలోని భీమవరంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ అభిమన్యు కథనం మేరకు..గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్‌రహీమ్‌కి ఓకుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె ఫాతిమూన్(27)కు ఏడేళ్ల కిందట తెలంగాణరాష్ట్రం సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం చేశారు. వీరికి ఇద్దరు మగ పిల్లలు. అయితే ఫాతిమూన్ అనారోగ్యంతో బాధపడు తూ నెల కిందట పుట్టింటికి వచ్చింది. ఇక్కడే వైద్యం చేయించుకుంటున్న ఫాతిమూన్ రెండురోజుల్లో తిరిగి అత్తగారింటికి వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో శని వారం ఉదయం తన చిన్నకుమారుడు హాశీన్(3)ను తీసుకుని బయటకు వెళ్లిన ఫాతిమూన్ తిరిగి ఇంటికి చేరకపోవడంతో కుటుంబసభ్యులు వెదుకడం ప్రారంభించారు. ఈక్రమంలో గ్రామంలోని ఓ వ్యవసాయబావిలో వీరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్ఐ అభిమన్యు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలోని 54 కేంద్రాల్లో ఆదివారం నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుపురోగతిపై శనివారం వీడియో కాన్ఫరెన్స్(వీసీ) నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జేసీ డా.పి.సంపత్ కుమార్, వివిధశాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ, జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష, అసైన్డ్ భూముల హక్కులు, నూతన ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు తదితర అంశాలపై సీఎస్ జవహర్‌రెడ్డి సమీక్షించి వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్ష ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుందన్నారు. జిల్లాలో 24,373మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నట్లు చెప్పారు.ఉదయం 9.30 గంటల నుంచి 10గంటల మధ్య అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఆయా కేంద్రాల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అభ్యర్థి హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ఒరిజినల్ వ్యాలిడ్ ఫొటో గుర్తింపుకార్డు (ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటరు ఐడీ) తీసుకురావాలని సూచించారు. కమిషన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌పై ఫొటో/సిగ్నేచర్ సరిగా కనిపించకుంటే అలాంటి వారు గెజిటెడ్ ఆఫీసర్ చేత అటెస్ట్ చేసిన మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకొచ్చి, ఇన్విజిలేటర్‌కు అందజేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు ఏవైనా సందేహాలుంటే కలెక్టరేట్ ఫోన్ నంబరు0866 2575833లో సంప్రదించాలని కోరారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డాక్టర్ జె.సుమన్, కలెక్టరేట్ డీటీ ఎం.మధుసూదన్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

పెనమలూరు: గంగూరు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గంగూరు పవర్ ఆఫీస్ కాలువకట్టపై నివసించే దేవరపల్లి కుమారి(74) విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపారు.

రేపటి నుంచి మహాశతావధానం



మహాశతావధానం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఈవో రామారావు, నాగఫణిశర్మ తదితరులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): తెలుగువారికే సొంతమైన పద్యవిద్యతో 126మంది కవులచే ఈనెల 26వతేదీ నుంచి ఐదురోజులపాటు శ్రీదుర్గా సౌందర్యలహరి మహాశతావధానం నిర్వహిస్తున్నామని దుర్గగుడి ఈవో కెఎస్.రామారావు తెలిపారు. శ్రీదుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థాన మహామండపంలో శనివారం ఆయన ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మతో కలసి మీడియాతో మాట్లాడారు. 26వతేదీ సోమవారం ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే ఈకార్యక్రమానికి దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేస్తారని ఈవో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి 8గంటల వరకు 126మంది కవులు అమ్మవారి ఆలయంతోపాటు పూజలు, దీక్షలు, విశిష్టతలపై అవధానం చేస్తారన్నారు. విద్యార్థులు, ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం దుర్గాసౌందర్యలహరి మహాశతావధానం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో దుర్గగుడి స్థానాచార్య శివప్రసాద్ శర్మ, డీఈవో లీలాకుమార్, పాలకమండలి సభ్యులు చింకా సింహచలం తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్‌గా కొల్లేటి రమేష్



మధురానగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లేటి రమేష్ నియమితులయ్యారు. రమేష్‌ను కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు అభినందించారు.

ఆపరేషన్ వికటించి బాలిక మృతి



దివ్యశ్రీ

మంగొల్లు(వత్సవాయి): టాన్సిల్స్ ఆపరేషన్ వికటించి బాలిక మృతిచెందిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మంగొల్లులో శనివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు.. జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామానికి చెందిన ముప్పసాని బ్రహ్మయ్య కుమార్తె దివ్యశ్రీ(9)ట్రాన్సిల్స్‌తో ఇబ్బందిపడుతూ తన అమ్మమ్మ గ్రామమైన భీమవరం రావడంతో చికిత్సనిమిత్తం వారు మంగొల్లులోని ఓ ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు తీసుకువెళ్లారు. సదరు వైద్యుడు బాలికకు మత్తుమందు ఇచ్చి ట్రాన్సిల్స్ తొలగించేందుకు యత్నిస్తుండగా తనకు నొప్పిగా ఉందని బాలిక చెప్పడంతో ఆపరేషన్‌ను నిలిపివేసి, తిరిగి కొద్దిసేపటి తర్వాత చేద్దామంటూ బయటికి వెళ్లాడు. సదరు వైద్యుడు తిరిగి వచ్చేలోగా బాలిక దివ్యశ్రీ మృతిచెందింది. అధిక మోతాదులో మత్తుమందు ఇవ్వడమే బాలిక మృతికి కారణమంటూ బంధువులు ఆరోపిస్తున్నారు. బాలిక మృతి ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసులు వెంటనే స్పందించి పరిస్థితిని చక్కబెట్టారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి.అభిమన్యు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి



నాదెండ్ల: భవానీపురానికి చెందిన ఓవ్యక్తి పల్నాడు జిల్లా గణపవరం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. భవానీపురానికి చెందిన షేక్ గౌస్‌పాషా (41)ఓ పండ్ల దుకాణంలో గుమస్తాగా పనిచేస్తుంటాడు. నగదు వసూలు కోసం ద్విచక్రవాహనంపై చిలకలూరిపేటలోని పండ్ల వ్యాపారుల వద్ద వెళ్లి తిరిగి వస్తుండగా, గణపవరం సీఆర్ కళాశాల వద్ద ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



క్లుప్తంగా

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



పటమట(విజయవాడ తూర్పు): పటమటలోని ఎస్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులు వైజ్ఞానిక నమూనా పరికరాలతో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రదర్శనను ఎన్టీఆర్ జిల్లా డీఎస్‌వో డాక్టర్ మైనం హుస్సేన్, ఎస్ఆర్ఐ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సహాయ కార్యదర్శి కొమ్మారెడ్డి చైతన్య, స్టెల్లా కాలేజీ అధ్యాపకులు డాక్టర్ సిస్టమ్ జపమాలిన్, డాక్టర్ ఎం.వాణిలత, జీవిత పరిశీలించి విద్యార్థులను అభినందించారు. భావి భారత పౌరుల జీవితానికి ఈ ప్రదర్శన ఒక మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, ఉప ప్రధానోపాధ్యాయులు సునీత, ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జ్ తుషారా పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో అగ్ని ప్రమాదం



ఆటోనగర్ (విజయవాడ తూర్పు): పాత టైర్ల దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఆటోనగర్ 3వ క్రాస్ రోడ్డులో ప్రమాదవశాత్తూ పాత టైర్ల షాప్‌లో ప్రమాదం జరిగింది. సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అగ్నిమాపకశాఖ అధికారి నరేష్ చెప్పారు. టైర్లు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగినట్టు చెబుతున్నారు. సకాలంలో ఫైర్ సిబ్బంది రావడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ధర్మపథంలో భాగంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో శనివారం విజయవాడకు చెందిన చింతా వెంకట శివరామకృష్ణ కుమార్ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారి పంచ హారతుల సేవ అనంతరం ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై అక్షిత, చంద్రిక, వైష్ణవి, సాయి, హారిక, యశశ్విని, జాన్విక, లిఖితశ్రీ, గ్రీష్మలతోపాటు పలువురు చిన్నారులు అఖిలాండేశ్వరి..చాముండేశ్వరి...! కొలువైతివా.. వంటి కీర్తనలకు చక్కటి హావభావాలతో కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. అనంతరం చిన్నారులకు అమ్మవారి దర్శనం కల్పించి ప్రసాదాలు అందించారు.

సామాజిక న్యాయంతోనే సమాజాభివృద్ధి సాధ్యం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సామాజిక న్యాయంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం అన్నారు. లెనిన్ సెంటర్‌లోని బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యాన శనివారం దళిత, ఆదివాసీలు, బాలికలపై హింసకు వ్యతిరేకంగా రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో జ్యూరీ నిర్వహించారు. జ్యూరీ సభ్యులుగా రిటైర్డ్ జడ్జిలు జయరాజ్, జేసురత్నకుమార్, ఎస్సీ పీసీఆర్ సభ్యుడు రాజేంద్రప్రసాద్, ఎస్టీ అసోసియేషన్ జాతీయ సభ్యులు శ్రీనివాస్‌నాయక్, రత్నప్రదీప్, ప్రొఫెసర్ కుమార్ వ్యవహరించారు. 20 కేసుల వివరాలతో జ్యూరీ కిట్ రూపొందించి దళిత స్త్రీ శక్తి జ్యూరీకి అందజేసింది. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ దళితులు, ఆదివాసీలపై అత్యాచారాలు, హింస జరగడం దారుణమన్నారు. హింస, కుల వివక్షకు మూల కారణాలను గుర్తించి రూపుమాపాలన్నారు. రిటైర్డ్ జడ్జి జయరాజు మాట్లాడుతూ దళిత, ఆదివాసీ స్త్రీలు చైతన్యవంతులు కావాలన్నారు. జేసురత్నకుమార్ మాట్లాడుతూ కేసుల్లో నిందితులకు శిక్షలు పడాలంటే బాధితులు ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. సమావేశంలో దళిత స్త్రీ శక్తి ప్రతినిధులు, బాధితులు పాల్గొన్నారు.

రుణం పేరుతో సొమ్ము స్వాహా

పెనమలూరు: రుణం ఇస్తామని నమ్మించి గుర్తు తెలియని వ్యక్తులు ఓ వ్యక్తి వద్ద రూ.1.20 లక్షల సొమ్ము స్వాహా చేసిన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం తాడిగడప అంబేడ్కర్ కట్టకు చెందిన అంగ్రాజు లక్ష్మణబాబు ప్రైవేటు ఎలక్ట్రీషన్‌గా పని చేస్తాడు. అతను రుణం కోసం ఫోన్‌పే యాప్‌కు చెందిన ధనియా యాప్‌ను గత కొద్ది రోజుల క్రితం ఫోన్ ద్వారా సంప్రదించాడు. రూ.3 లక్షలు రుణం ఇస్తామని వారు తెలిపారు. ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.5,500 చెల్లించాలని చెప్పంతో ఫోన్ పే ద్వారా సొమ్ము చెల్లించాడు. అలా లక్ష్మణబాబు ఆరు దఫాలుగా రూ.1.20 లక్షలు చెల్లించాడు. అయితే అతనికి రుణం సొమ్ము ఇవ్వక పోవటంతో తాను మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- రూ.4.83 కోట్లతో నీటి ట్యాంక్ నిర్మాణం
- 13, 15,16, డివిజన్‌లలో తీరనున్న ప్రజల దాహార్తి
- రామలింగేశ్వరనగర్ వాసుల హర్షం



రామలింగేశ్వరనగర్ రుద్రభూమి ప్రాంతంలో నిర్మించిన నీటి ట్యాంకు

ఆటోనగర్(విజయవాడతూర్పు): నగరవాసుల తాగునీటి సమస్య పరిష్కారానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విశేషంగా కృషి చేసింది. ఆయా ప్రాంతాల్లో గతంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంది. నగర పాలక సంస్థ పరిధిలోని 15,16 డివిజన్‌లలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4.83 కోట్లతో రామలింగేశ్వరనగర్ రుద్రభూమి సమీపంలోని ప్రభుత్వ భూమిలో తాగునీటి ట్యాంకు నిర్మాణ చేపట్టి పనులు పూర్తి చేశారు. 1500 కిలో లీటర్లు సామర్థ్యం ఉన్న ట్యాంక్ నిర్మించారు. ప్రస్తుతం అన్ని పనులు పూర్తయ్యాయి. దీని వల్ల ఈ ప్రాంత ప్రజల దాహార్తి పూర్తిగా తీరింది. ప్రస్తుతం పెయింట్‌లు వేయాల్సి ఉంది. దీని చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులు సైతం పూర్తి చేశారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ హయాంలో పట్టించుకోని పాలకులు..

గత కొన్ని సంవత్సరాల నుంచి టీడీపీ పాలకులు ఈ ప్రాంత లోతట్టు ప్రజలకు కనీసం తాగునీరు అందని ద్రాక్షాలా మారింది. చుక్కనీరు ఇవ్వండి మహా ప్రభో అని స్థానికులు వేడుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ అప్పట్లో కార్యాలయాల చుట్టు తిరిగారు. వీరి మొర ఆలకించకపోవడంతో తాగునీటి కోసం నానా అవస్థలు పడాల్సి వచ్చింది.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే...

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌కు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 15, 16 డివిజన్‌లో పర్యటించినప్పుడు స్థానికులు ఈ సమస్యను విన్నవించారు. దీంతో దేవినేని అవినాష్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తాగునీటి ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. కొద్ది రోజుల్లో ప్రారంభోత్సవానికి అధికారులు సిద్ధం చేస్తున్నారు.

ప్రజల దాహార్తి తీరుస్తున్నాం



జేడీనగర్, కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు కొంత కాలం నుంచి నీటి సమస్యతో అల్లాడిపోయారు. నానా ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ప్రాంతాలన్నీ గుర్తించి శాశ్వత పరిష్కారం కోసం నీటి ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాం. 13,15,16 డివిజన్‌ల ప్రజలకు నీటి సమస్యను పరిష్కరించాం.

– బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్

నీటి సమస్య పరిష్కరించారు



నేను కరకట్ట వద్ద నివశిస్తున్నాను. 40 సంవత్సరాల కిందట బందరు నుంచి వచ్చాను. గతంలో మాకు తాగునీరు సరిగా అందలేదు. గత పాలకులు పైపులైను వేయలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మా ప్రాంతానికి పైపులైను వేశారు. అంతే కాకుండా నీటి ట్యాంకు నిర్మించారు. మా సమస్యను పరిష్కరించారు.

– కె.మోహనరావు, రామలింగేశ్వరనగర్, కరకట్ట

గద్దెపై సీనియర్‌ల గరం గరం

- అభివృద్ధి కళ్లకు కనబడుతుంటే లేదని ఎలా చెప్పగలం ?
- నీ అసమర్థతతో గత ఐదేళ్లు ఏమీ చేయలేక పోయావ్
- నీవు ఉండే డివిజన్, దత్తత డివిజన్‌లో ఏమిచేశావో చెప్పలేవు
- ప్రజలకేం చెప్పగలం అంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ఆ పార్టీ సీనియర్ నాయకులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడ తూర్పు ఎమ్మెల్యే, రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్‌పై ఆ పార్టీ సీనియర్ నాయకులు గరం గరంగా ఉన్నారు. అందుకు ఆయన వ్యవహారశైలే కారణంగా చెబుతున్నారు. ఆయన సొంత (వ్యక్తిగత) ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తూ, నియోజకవర్గంలో అభివృద్ధిని విస్మరించారని ఆ పార్టీ నేతలే అంటున్నారు. దీంతో రానున్న ఎన్నికల్లో సీనియర్ నేతల్లో కొందరూ న్యూట్రల్‌గా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అలాంటి వారిలో పలువురు టీడీపీ కార్పొరేటర్‌లు కూడా ఉండటం విశేషం. గద్దె తెరవెనుక చేసే తప్పుడు పనులెన్నో ఉన్నాయని నిన్న మొన్నటి వరకూ ఆ పార్టీలో ఉండి, ఇప్పుడు బయటకు వచ్చిన వారు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

అభివృద్ధి లేదని ఎలా చెప్పగలం....

నాలుగున్నరేళ్లుగా తూర్పులో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. టీడీపీ కార్పొరేటర్లు ఉన్న డివిజన్‌లలో సైతం రూ. కోట్లు వెచ్చించి పనులు చేస్తున్నారు. అభివృద్ధి కళ్లకు కనిపిస్తుంటే, అసలు అభివృద్ధే లేదని ఎలా చెప్పగలుగుతామని వారు ప్రశ్నిస్తున్నారు. అలా చెబితే ప్రజలు మనల్ని నమ్మే పరిస్థితి ఉండదని అంటున్నారు. గతంలో ఐదేళ్లు రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే చేతకాని తనంతో అభివృద్ధి చేయలేకపోయాడని విమర్శిస్తున్నారు. వైఎస్సార్ సీపీ చేసిన అభివృద్ధిని చెబుతుంటే ఓర్వలేక పోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.

పార్టీ మారుతారంటూ ప్రచారం....

తూర్పు నియోజకవర్గానికి చెందిన ముగ్గురు టీడీపీ కార్పొరేటర్లు పార్టీ మారుతారంటూ రెండు రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. వైఎస్సార్ సీపీ నాయకుల టచ్‌లోకి వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు. వారంతా సీనియర్ లేనని, గద్దె విధానాలు నచ్చకే పార్టీ మారేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. దీనిపై తూర్పులో జోరుగా చర్చ సాగుతోంది.

దత్తత డివిజన్‌ను విస్మరించి..

తూర్పు నియోజకవర్గంలోని పాత 14వ డివిజన్ రామలింగేశ్వరనగర్‌కు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దత్తత తీసుకున్నారు. ఆ డివిజన్‌ను మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని హామీలు గుప్పించారు. కానీ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేక పోయారు. దీంతో మూడేళ్ల కిందట జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆ డివిజన్‌లో తమ పార్టీ అభ్యర్థిని కూడా పోటీ పెట్టకుండా చేతులెత్తేశారు. అంతేకాదు ఆయన నివాసం ఉండే డివిజన్‌లో రోడ్లు కూడా వేయలేక పోయాడని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ డివిజన్‌లో రూ.6 కోట్లు అభివృద్ధి జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఇలా అన్ని వర్గాల వారు గద్దెపై అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు.

కొనసాగుతున్న వీరమ్మ తల్లి తిరునాళ్ల



ఉయ్యూరు: అమ్మా.. వీరమ్మా.. మము బ్రోవుమమ్మా.. అంటూ భక్తులు చల్లని తల్లికి పూజలు జరిపించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. వీరమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. అమ్మవారిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పసుపు, కుంకుమలు సమర్పించారు. మహిళలు పాలపొంగళ్లు సిద్ధం చేసి నైవేద్యం సమర్పించారు. పొట్టేళ్లను మొక్కుబడిగా సమర్పించారు. సంతానం ప్రాప్తించాలని మహిళలు అమ్మవారి సన్నిధిలో పానాచారం చేశారు. బాపట్ల డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు జరిపించారు. ఆలయ కమిటీ అమ్మవారి ప్రసాదాలను అందించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ప్రసాదం పంపిణీని మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని) ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రవిసుధాకర్, పినమాల నాగసుధాకర్ పాల్గొన్నారు. అవురు రాజారావు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పెనమలూరు: విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు అవ్వటంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంకిపాడుకు చెందిన వి.వంశీకృష్ణ ఎలక్ట్రీషన్‌గా పని చేస్తాడు. అతను విజయవాడ నుంచి కంకిపాడుకు బైక్‌పై వస్తుండగా గోసాల చైతన్య కాలేజీ సమీపంలో వన్‌వేలో ఎదురుగా వచ్చిన కారు అతనిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతనికి బలమైన గాయాలయ్యాయి. విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వంశీకృష్ణ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వీఎంసీ ఎన్‌ఎంఆర్ మృతి

మధురానగర్(విజయవాడసెంట్రల్): అజిత్‌సింగ్‌నగర్ ప్లైఓవర్‌మీద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కఠారి నాగరాజ(40) అనే వ్యక్తి మృతి చెందారు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దావు బుచ్చయ్యకాలనీకి చెందిన కఠారి నాగరాజు నగరపాలకసంస్థలో ఎన్‌ఎంఆర్‌గా పని చేస్తున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్న క్రమంలో అజిత్‌సింగ్‌నగర్ ప్లైఓవర్ వద్ద ప్రమాదవశాత్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందారు. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం నడుపుతున్న మురళీకృష్ణ, బైక్‌పై ఉన్న ధనుంజయరావుకు గాయాలు అయ్యాయి. ధనుంజయరావు ఫిర్యాదు మేరకు పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.

నేత్రపర్వంగా శ్రీవారి తెప్పోత్సవం



తెప్పోత్సవంలో స్వామివారు



స్వామివారి శ్రీచక్ర తీర్థస్నాన మహోత్సవం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వేంకటేశ్వరస్వామి వారి చక్రతీర్థ స్నానం పవిత్ర కృష్ణానదిలో శనివారం ఉదయం అత్యంత నేత్రపర్వంగా జరిగింది. వన్‌టౌన్ బ్రాహ్మణవీధిలో వేంచేసి ఉన్న వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం ఉదయం స్వామి వారికి వసంతోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో రంగులు పూసుకుంటూ శ్రీహరి నామస్మరణ మధ్య శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతో కృష్ణానది ఒడ్డున దుర్గాఘాట్‌కు తీసుకెళ్లారు. అక్కడ స్వామి వారి చక్రతీర్థ స్నాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు కృష్ణానదిలో స్నానమాచారించి జైశ్రీమన్నారాయణ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం ఆలయానికి చేరుకున్న ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ప్రముఖ ఆగమ పండితులు ఆలయ ప్రధాన అర్చకులు పొన్నంగిపల్లి శ్రీరామచంద్రమూర్తి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

వైభవంగా తెప్పోత్సవం...

సాయంత్రం ఆలయం నుంచి స్వామి వారి ఉత్సవ మూర్తులను కృష్ణానదికి తీసుకెళ్లారు. అక్కడ నది ఒడ్డున స్వామి వారి తెప్పోత్సవాన్ని నయనానందకరంగా నిర్వహించారు. పర్యాటక శాఖకు చెందిన విజయసిరి వాహనంపై రమణీయంగా పూల, విద్యుత్ అలంకరణ గావించారు. అనంతరం ఆలయం నుంచి మేళతాళాలతో తీసుకెళ్లిన ఉత్సవమూర్తులను ప్రత్యేక ఆసనంపై అధిష్ఠింపజేసి పూజలు నిర్వహించారు. ఒకవైపు మేళతాళాలు, మరోవైపు భజన బృందాల భజనలు, పండితుల వేదనాదాల మధ్య మూడు సార్లు కృష్ణానదిలో ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం ధ్వజ అవరోహణ చేశారు.

ఘనంగా అశ్వవాహన సేవ....

ఆలయ ప్రాంగణంలో అశ్వవాహనంపై ఊరేగిన స్వామివారికి తిరుమంగై ఆళ్వార్ చోర సంవాదం నిర్వహించారు. చోరసంవాద కార్యక్రమాలను అర్చకస్వాములు చక్కగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గుడిపాటి పాపారావు పర్యవేక్షించారు. వైదిక కార్యక్రమాలను శ్రీరామచంద్రమూర్తి నిర్వహించారు. విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొనకళ్ల విద్యాధరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుభాషను పరిరక్షించుకోవాలి

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): తెలుగు భాషకు సాంకేతికతకను సమన్వయం చేస్తూ నేర్చుకోవడం ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు, హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యుడు గారపాటి ఉమామహేశ్వరరావు చెప్పారు. పీబీ సిద్ధార్థ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో తెలుగు భాష పరిరక్షణ-భాషా శాస్త్ర పరిచయం అనే అంశంపై సదస్సు కళాశాల ఆవరణలోని వెబ్‌నార్ హాలులో శనివారం నిర్వహించారు. ఉమామహేశ్వరరావు వక్తగా హాజరై మాట్లాడుతూ తెలుగు భాషలో మాధుర్యం ఉంటుందన్నారు. ఉద్యోగం కోసం ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషను తప్పని సరిగా నేర్చుకోవాలని చెప్పారు. తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. తెలుగుభాష గొప్పతనాన్ని తెలుసుకొని విదేశీయులు నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. ఇతర దేశాల్లోని వారు మొదటిగా వారి మాతృభాషను నేర్చుకోడానికి అధిక ప్రాధాన్యం ఇస్తారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మాట్లాడుతూ నేటి యువతలో తెలుగు భాషపై మమకారం తగ్గిపోతుందన్నారు. ఇటువంటి సమయంలో తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేసి వారికి తెలుగు భాషపై ఆసక్తిని కలిగించడానికి ఇలాంటి సదస్సులు దోహదం చేస్తాయన్నారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు మాట్లాడారు. కళాశాల డీన్ రాజేష్ సి.జంపాల, కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎస్.శివకుమార్, అధ్యాపకులు పి.నీరజ, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ వినియోగంపై అవగాహన



భవానీపురం(విజయవాడపశ్చిమ): వంట గ్యాస్ వాడకంలో మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉంటే తద్వారా తమతో పాటు కుటుంబసభ్యులను కూడా సురక్షితంగా ఉంచినవారవుతారని గ్యాస్ మెకానిక్‌లు అన్నారు. విద్యాధరపురంలోని నాలుగు స్తంభాల సెంటర్‌లో శనివారం భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ అయిన శ్రీభవానీ గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీహరిబాబు ఆధ్వర్యంలో సేఫ్టీ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ కంపెనీ మెకానిక్‌లు సాయి, ఆసిఫ్ మాట్లాడుతూ సురక్షితంగా వంట గ్యాస్‌ను ఎలా వినియోగించాలనే విషయమై మహిళలకు అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ డెలివరి తీసుకునే సమయంలో వినియోగదారుల బిల్లుపై ఉన్న మొత్తాన్ని మాత్రమే చెల్లించాలని, అలాగే బరువు సరిగా ఉన్నదీ లేనిదీ సరిచూసుకోవాలని సూచించారు. అదే విధంగా గ్యాస్ సిలిండర్ వచ్చినప్పుడు డెలివరి బాయ్ వద్ద ఉండే కిట్లతో సిలిండర్ వాషర్, వాల్ లీకులను తనిఖీ చేసుకోవడం మంచిదని చెప్పారు. గ్యాస్ లీకవుతుందని అనుమానం వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1906ను సంప్రదించాలని తెలిపారు. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వినోదాత్మక చిత్రం 'భూతద్దం భాస్కర్ నారాయణ'



సమావేశంలో హీరో శివ కందుకూరి, హీరోయిన్ రాశి సింగ్, కమెడియన్ అరుణ్‌కుమార్

లబ్బీపేట(విజయవాడతూర్పు): కామెడీతో కూడిన పూర్తి వినోదాత్మక చిత్రం భూతద్దం భాస్కర్ నారాయణ అని ఆ సినిమా కథా నాయకుడు శివ కందుకూరి అన్నారు. మార్చి 1న విడుదల కానున్న ఆ చిత్రం యూనిట్ సభ్యులు ప్రమోషన్‌లో భాగంగా శనివారం నగారానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హీరో శివ కందుకూరి మాట్లాడుతూ ఆంధ్రా, కర్ణాటక సరిహద్దులో జరిగిన హత్యలను దిష్టిబొమ్మ హత్యలుగా సాగే కథలో పోలీసులకు అంతుచిక్కని కేసుని హీరో ఎలా పరిష్కరించాడు అనేది సినిమాలో చూడవచ్చునన్నారు. ఒక్క క్లూ కూడా దొరకకుండా హత్యలు చేసే సీరియల్ కిల్లర్ కేసుని డిటెక్టివ్ భూతద్దం భాస్కర్ నారాయణ ఎలా పరిష్కరించాడనేది థ్రిల్లింగ్‌గా ఉంటుందన్నారు. అనంతరం హీరోయిన్ రాశీసింగ్ మాట్లాడుతూ విజయవాడ నుంచి తమ సినిమా ప్రమోషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దుర్గమ్మ దర్శనంతో తమ చిత్ర ప్రమోషన్ ప్రారంభమైందన్నారు. చిన్న చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో కమెడియన్ అరుణ్‌కుమార్, నిర్మాతలు శశిధర్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

మహతీశంకర్ సేవలు వెలకట్టలేనివి



సాహితీ నీరాజనం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న, పింగళి వెంకట కృష్ణారావు, గోళ్ళ నారాయణరావు తదితరులు

విజయవాడ కల్చరల్: డాక్టర్ జంధ్యాల మహతీ శంకర్ తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు వెలకట్టలేనివని పోలవరపు కోటేశ్వరరావు కళాసమితి సమితి వ్యవస్థాపకుడు గోళ్ళ నారాయణరావు అన్నారు. రసభారతి, జీఆర్‌కే పోలవరపు కళాసమితి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం డాక్టర్ జంధ్యాల మహతీ శంకర్ సాహితీ నీరాజనం గ్రంథ ఆవిష్కరణ నిర్వహించారు. నారాయణరావు మాట్లాడుతూ మహతీ శంకర్ పండిత కుటుంబానికి చెందిన వారన్నారు. అధ్యాపకునిగా పని చేస్తూనే అనేక అవధానాల్లో పాల్గొన్నారని చెప్పారు. డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పరిశోధన చేసి దేశీ భాషలతో పాటు 12 భాషల్లో ప్రావీణ్యమున్న వేలూరి శివరామశాస్త్రి కృతులమీద పరిశోధన చేసి డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. విశ్రాంత అధ్యాపకులు పింగళి వెంకట కృష్ణారావు గ్రంథాన్ని ఆవిష్కరించారు. మాజీ మేయర్ జంధ్యాల శంకర్ , సాహితీవేత్తలు పొన్నలూరి లక్ష్మణరావు, డాక్టర్ జీవీ పూర్ణచందు, డాక్టర్ క్రోవి పార్థసారథి, ఉయ్యూరు సాంబిరెడ్డి, డాక్టర్ కావూరి సత్యవతి, డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ మహతీశంకర్ సాహితీ ప్రస్థానం అంశంగా ప్రసంగించారు. జంధ్యాల మహతీ శంకర్ సాహితీ సేవలను వివరించారు. రసభారతి ప్రధాన కార్యదర్శి డాక్టర్ జంధ్యాల పరదేశిబాబు నిర్వహించారు. నగరానికి చెందిన పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల పరిరక్షణ సమితి కార్యవర్గ ప్రమాణ స్వీకారం

జిల్లా అధ్యక్షుడుగా పైలా సతీష్



ప్రమాణ స్వీకారం చేస్తున్న దస్తావేజు లేఖర్ల పరిరక్షణ సమితి ఎన్టీఆర్ జిల్లా కమిటీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా దస్తావేజులేఖర్ల వృత్తి పరిరక్షణ సమితి నూతన కార్యవర్గం ఎన్నికైంది. గాంధీనగర్‌లోని శ్రీపాద హోటల్‌లో శనివారం కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. సమితి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా పైలా సతీష్, ఉపాధ్యక్షుడిగా కొండపల్లి మురళి, ఆరేపల్లి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మాడపాటి కృష్ణ కిషోర్, సంయుక్త కార్యదర్శులుగా పోపూరి నరేష్, యరమాల ఉమామహేశ్వరి, కోశాధికారిగా కొమ్మూరు వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గోనెల దిలీప్ కుమార్, సభ్యులుగా క్షత్రి సత్యనారాయణ సింగ్, కొమ్మూరు వెంకట్రావు షేక్ మీరావలి ప్రమాణం చేశారు. కమిటీ మూడేళ్ల పాటు పదవిలో కొనసాగుతుంది. నూతన కార్యవర్గానికి రాష్ట్ర కమిటీ ప్రతినిధులు తుమ్మల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి గుంటి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు నేరేళ్ల జ్ఞాన సత్యవెంకట నారాయణ, కోశాధికారి చింతకాయల నాగ సత్యనారాయణమూర్తి , పలువురు దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్స్ అభినందనలు తెలిపారు.

ఫార్మా విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న డాక్టర్ సురేష్ వి.చెన్నుపాటి

రామవరప్పాడు: మానవాళికి ఉపయోగపడే సమర్థవంతమైన ఔషధాలు తయారు చేయగలగడానికి ఫార్మా రంగ విద్యార్థులు పరిశోధనాత్మకతపై దృష్టి సారించాలని డాక్టర్ సురేష్ వి.చెన్నుపాటి అన్నారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు విజయ ఫార్మసీ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న 18వ అంతర్జాతీయ ఇండో మలేషియన్ సదస్సు శనివారంతో ముగిసింది. 'ఔషధ రంగంలో ప్రపంచ స్థాయి సవాళ్లు – భవిష్యత్ ప్రణాళికలు' అనే అంశంపై అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెషనల్స్ ఆంధ్రప్రదేశ్ శాఖ, అంతర్జాతీయ మలేషియా శాఖ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు సూక్ష్మమైన విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిశోధనలు చేయాలని సూచించారు. హైదరాబాద్, చెన్నై నుంచి వచ్చిన ప్రొఫెసర్లు షణ్ముఖ సుందరం, సోమనాథ్ డేలు మాట్లాడుతూ.. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇనుమడింపజేసుకుని సమర్థవంతంగా పని చేసే ఔషధాలను పరిశోధించాలన్నారు. అనంతరం ఈ సదస్సులో విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రయోగాలను పరిశీలించి బహుమతులు అందజేశారు. సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వరరావు, అధ్యాపక బృందం, పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష



ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేస్తున్న డాక్టర్ మాచర్ల సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను వేగవంతం చేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని వైద్యాధికారులను ఆదేశించారు. తన కార్యాలయంలో శనివారం ఆమె గ్రామీణ, పట్టణ ప్రాంత వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏఎన్‌ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సుహాసిని మాట్లాడుతూ ఆర్‌సీహెచ్ పోర్టల్ అప్డేట్, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ మిషన్‌లో భాగంగా ఆరోగ్య సిబ్బంది హెల్త్ పర్సనల్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మొదటివిడతతో వైఎస్సార్ కంటి వెలుగు సేవల్లో భాగంగా కళ్లజోళ్లు, ఆరోగ్య శ్రీ కొత్త కార్డులు, ఆరోగ్యశ్రీ బ్రోచర్లను వెంటనే పంపిణీ చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో తక్కువ ప్రగతి సాధించిన సిబ్బంది పనితీరును వ్యక్తిగతంగా సమీక్షించారు. ప్రగతి సాధించని వారిపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఇందుమతి, ఎన్‌హెచ్‌ఎం డీపీయంఓ డాక్టర్ నవీన్, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఫ్యామిలీ

IV

విజయవాడ

ఆదివారం ॥ 25-2-2024





వైరల్

సన్నాఫ్ విరాట్ కోహ్లీ

అనుష్క శర్మ ఈ నెల 15న పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అబ్బాయికి 'అకాయ్' అని పేరు పెట్టినట్లు తెలియజేశాడు విరాట్ కోహ్లీ. అయితే 'అకాయ్' ఫొటోను ఎక్కడా షేర్ చేయలేదు. దీంతో 'అకాయ్' రూపాన్ని రకరకాలుగా ఊహించుకుంటూ అభిమానులు ఏఐ జెనరేటెడ్ ఫొటోలను క్రియేట్ చేశారు. అకాయ్‌ను విరాట్ ఎత్తుకున్నట్లు, విరాట్–అనుష్కలు అకాయ్‌తో ఆడుకుంటున్నట్లు... ఇలా రకరకాలుగా క్రియేట్ చేశారు.

'అకాయ్ ఫొటో షేర్ చేయకుండా విరాట్ కోహ్లీ మంచి పని చేశాడు. చేసి ఉంటే ఇంత అద్భుతమైన చిత్రాలను చూసి ఉండేవాళ్లం కాదు' అంటూ నెటిజనులు ప్రశంసల జల్లు కురిపించారు.

ప్రశంసల వర్షం ఒక కోణం అయితే... సాంకేతిక ఆసక్తి మరో కోణం. 'మీరు ఉపయోగించిన ఏఐ టూల్స్ గురించి వివరంగా తెలుసుకోవాలని ఉంది' అంటూ చాలామంది కామెంట్స్ పెడుతున్నారు.

కరచరణో రసి మణిగణ భూషణ... లుక్... ఐ వాజ్ గోనా గో

శాస్త్రీయ నృత్య వేషధారణ అనగానే శాస్త్రీయ నృత్యమే కళ్ల ముందు కదలాడుతుంది. అలా కాకుండా ర్యాప్ వినిపిస్తే ఎలా ఉంటుంది అని చెప్పడానికి ఈ వీడియో ఉదాహరణ. నటి అదా శర్మ క్లాసికల్ డ్యాన్సర్ వేషంలో అమెరికన్ ర్యాపర్ ఎమెనెమ్ ఐకానిక్ ర్యాప్ 'ర్యాప్ గాడ్' ట్రాక్‌తో 'వావ్' అనిపించింది.



ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ రీల్ వైరల్‌గా మారింది. శర్మను ప్రశంసలతో ముంచెత్తిన వారిలో హీరో అయుష్మాన్ ఖురాన, నటి ఊర్వశీ రౌటేల, ఇండియన్ ర్యాపర్ రఫ్తార్‌లాంటి సెలబ్రిటీ కూడా ఉన్నారు.

యూట్యూట్ ద్వారా 2013లో విడుదలైన 'ర్యాప్ గాడ్' సాంగ్ సూపర్ హిట్ కావడమే కాదు 'మోస్ట్ వర్డ్స్' విశేషంతో 'గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్'లోకి ఎంటర్ అయింది. ఎన్నో అవార్డ్‌లు గెలుచుకుంది.

'లుక్, ఐ వాజ్ గోనా గో ఈజీ ఆన్ యూ నాట్ టు హర్ట్ యువర్ ఫీలింగ్స్
బట్ ఐయామ్ వోన్లీ గోయింగ్ టు గెట్ దిస్ వన్ చాన్స్
సమ్‌థింగ్ రాంగ్. ఐ కెన్ ఫీల్ ఇట్' అని శాస్త్రీయ నృత్య వేషధారణతో కనిపిస్తున్న అదా శర్మ పాడుతుంటే 'వాహ్వా' అనకుండా ఉండలేము.

మంటతో హెయిర్ కట్ చేస్తాడు... మండిపడకండి సార్!

'జుట్టున్నమ్మ ఏ కొప్పు వేసినా అందమే' అన్నారు గానీ 'టాలెంట్ ఉన్న వ్యక్తి కత్తెర ఉపయోగించకుండా హెయిర్ కట్ చేసినా జుట్టుకు అందమే' అని ఎవరూ అనలేదు. విషయంలోకి వస్తే... తమిళనాడులో ఒక బార్బర్ తన కస్టమర్‌కు హెయిర్ కటింగ్ చేయడానికి కత్తెర ముట్టుకోకుండా 'మంట'ను ఉపయోగించాడు. క్లయింట్



జుట్టు కత్తిరించడానికి, స్టైల్ చేయడానికి 'ఫైర్ టార్చ్'ను ఉపయోగించి రకరకాల విన్యాసాలు చేశాడు. 'ఎక్స్'లో ప్రత్యక్షమైన ఈ వీడియో క్లిప్ ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేస్తోంది.

ఇక ఈ వీడియోకు వచ్చిన స్పందన విషయానికి వస్తే... బార్బర్ నైపుణ్యం, ధైర్యాన్ని చాలామంది అభినందించగా కొద్దిమంది మాత్రం 'నీ దుంపతెగ ఇదేమీ దుస్సాహసం' అన్నట్లుగా కామెంట్లు పెట్టారు. 'నెత్తి మీద ఇంత దగ్గరగా మంటను ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలు...' అంటూ చెప్పుకొచ్చారు కొందరు.

క్లయింట్‌కు ఎర్ర వస్త్రం చుట్టి మరీ ప్రయోగంలోకి దిగాడు బార్బర్. రెడ్ క్లాత్ చుట్టడం అనేది యాదృచ్ఛికంగా జరిగిందా లేక 'ఇది ప్రమాదం సుమీ' అని చెప్పకనే చెప్పాలనుకున్నాడో తెలియదు.

క్రికెట్ దేవుడే దిగి వస్తే...

కశ్మీర్‌కు చెందిన పారా క్రికెటర్ అమిర్ హుసేన్ జీవితం వెలిగింది. రెండు చేతులూ లేకపోయినా మెడతో బ్యాట్ పట్టి ఆడే అమిర్ తనను ఇన్‌స్పయిర్ చేసిన క్రికెట్ దేవుడు సచిన్‌ని జీవితంలో కలుస్తాననుకోలేదు. కలిశాడు. అంతేనా? సచిన్ నుంచి ఊహించని బహుమతి అందుకున్నాడు. ఈ వివరం ఏమిటంటే...






సచిన్ టెండూల్కర్ తన భార్య అంజలి, కుమార్తె సారాతో కశ్మీర్ పర్యటనలో ఉన్నాడు. ఇది అతని తొలి కశ్మీర్ పర్యటన అని భోగట్టా. అక్కడి 'చార్సో' అనే ఊళ్లో ఉండే బ్యాట్ల తయారీ కేంద్రాన్ని సచిన్ సందర్శించాడు. అంతే కాదు... అక్కడి 'బిజ్‌బెహారా' ప్రాంతానికి చెందిన పారా క్రికెటర్ అమిర్ హుసేన్‌ను తన హోటల్‌కు పిలిపించుకుని ప్రత్యేకంగా కలిశాడు. అమిర్ హుసేన్ ప్రస్తుతం కశ్మీర్ పారా క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా ఉన్నాడు. పుట్టుకతో చేతులు లేని అమిర్ తన జీవితంలో పేర్కొన్న నిరాశను సచిన్‌ను చూసి ఇన్‌స్పయిర్ అయి క్రికెటర్ కావడంతో పోగొట్టుకున్నాడు. బ్యాట్‌ను మెడ, భుజాల మధ్య పట్టి అతను క్రికెట్ ఆడతాడు. ఈ స్ఫూర్తిమంతమైన గాథను విన్న సచిన్ తన పర్యటన సందర్భంగా అమిర్ హుసేన్‌ను కలిశాడు. 'నిన్ను కలవడం సంతోషం' అని 'ఎక్స్'లో తానే పోస్ట్ పెట్టాడు. సచిన్‌ని చూడగానే ఇలాంటిది తన జీవితంలో జరిగిందా అన్నట్లుగా భావోద్వేగంతో కదిలిపోయాడు అమిర్. 'ఇలాగే నువ్వు మమ్మల్ని ఇన్‌స్పయిర్ చేయి' అని అమిర్‌తో సచిన్ చెప్పాడు. అంతేనా? తను సంతకం చేసిన బ్యాట్ ఇచ్చి అమిర్‌ని తబ్బిబ్బు చేశాడు.

చదువుకో తమ్ముడా... చదువుకో చదువుకుంటే కలలు పండే కాలమే నీదవుతది

దిల్లీలోని కమలానగర్ మార్కెట్‌కు దగ్గరలో ఉన్న ఫుట్‌పాత్‌పై కూర్చున్న ఒక పిల్లాడు శ్రద్ధగా చదువుకుంటూనే మరో వైపు హెయిర్ బ్యాండ్‌లను అమ్ముతున్నాడు. ఇది చూసిన హ్యారీ అనే ఫోటోగ్రాఫర్ పిల్లాడితో మాటలు కలిపాడు.

ఆరో క్లాసు చదువుతున్న పవన్ తన కుటుంబానికి సహాయంగా ఉండడం కోసం ఫుట్‌పాత్‌పై హెయిర్ బ్యాండ్‌లు అమ్ముతుంటాడు. అలా అని చదువును ఎక్కడా నిర్లక్ష్యం చేయడు. ఏ రోజు పాఠాలు ఆ రోజు శ్రద్ధగా చదువుకుంటాడు. తన కుటుంబ స్థితిగతులను హ్యారీకి చెప్పాడు పవన్.

ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో తక్కువ టైమ్‌లోనే పది మిలియన్‌లకు పైగా వ్యూస్‌తో దూసుకుపోయింది. పవన్ కుటుంబానికి అండగా నిలబడడానికి చాలా మంది ముందుకు రావడం మరో విశేషం.



సర్వర్ డ్రోన్ సుందరం

కాఫీ హోటల్ ఏదైనా సర్వర్ గారు సుందరమే అయి ఉంటాడని గతంలో అనుకునేవారు. ఎందుకంటే టిఫిన్ హోటల్స్ తమిళులే నడిపేవారు కాబట్టి. ఇప్పుడు సర్వర్ గారి అడ్రస్ గల్లంతయ్యేలా ఉంది. మనుషులకు జీతాలు ఇవ్వడం కంటే ఒక డ్రోన్‌తో మేనేజ్ చేయొచ్చని కోల్‌కతా రెస్టరెంట్ డిసైడ్ అయ్యింది.



వాన కోసం ఆకాశం వైపు చూడొచ్చుగాని కాఫీ కోసం కూడా చూడొచ్చా? చూడొచ్చు. ఆకాశం నుంచి కాఫీ ఎగిరొచ్చి చేతికి అందుతుంది. ఇది కోల్‌కతా సాల్ట్‌లేక్ సిటీ ఏరియాలోని 'కోల్‌కతా 64' అనే రెస్టరెంట్ వారు తమ కస్టమర్లను ఆకర్షించడానికి వేసిన సాంకేతిక ఎత్తుగడ. ఆకర్షణ. రెస్టరెంట్ లోపల కూచున్న వారికి సర్వర్లు కాఫీ అందించినా బయట తమకు తోచిన చోటులో కూచుని కాఫీని ఆస్వాదించాలంటే డ్రోన్ సుందరం గారే కాఫీని అందిస్తారు. ఈ వీడియో ఇన్‌స్టాలో ప్రత్యక్షం కాగానే 'ఇదేదో బాగానే ఉంది' అని చాలామంది మెచ్చుకుంటున్నారు. అయితే ఈ యంత్రం మనిషిని మాయం చేస్తున్నట్టే. మన దేశంలో మధ్యతరగతి జీవులకు కాఫీ హోటళ్లు, అందులో పని చేసే సర్వర్లు జీవితంలో భాగం. అందుకే సినిమాల్లో, సాహిత్యంలో సర్వర్లు కనపడతారు. కె.బాలచందర్ తీసిన 'సర్వర్ సుందరం'లో నగేశ్ నటించి పేరు గడించాడు. 'శుభలేఖ'లో చిరంజీవి కూడా 'వెయిటర్' అనబడు 'సర్వరే'. ఇటీవలి కాలంలో ఆనంద్ దేవరకొండ నటించిన 'మిడిల్‌క్లాస్ మెలొడీస్' టిఫిన్ సెంటర్ నేపథ్యంలో ఓనర్ కమ్ సర్వర్‌గా హీరో చేసే ఫ్రస్ట్రేషన్‌ను చూపుతుంది. ఏమైనా ఈ డిజిటల్ ఏజ్‌లో 'మాయమవుతున్నాడమ్మ మనిషి' అనుకోక తప్పదు.

హెల్త్

మంచి జనాదరణ పొందిన దంగల్ సినిమాలో నటించిన సుహానీ భట్నాగర్ అనే నటి ఇటీవల తన 19వ ఏట చాలా చిన్నవయసులోనే డర్మటోమయోసైటిస్ అనే వ్యాధితో చనిపోవడంతో... ఈ జబ్బు పేరు పలువురి నోట వినిపించింది. గతంలో అరుదైనదిగానే పేరున్న ఈ ఆరోగ్య సమస్య.. ఇటీవల కాస్త తరచుగా కనిపిస్తుండటం ఆందోళన గొలిపే అంశం. చాలా తీవ్రమైనదిగా పరిగణించే ఈ సమస్యకు పూర్తిగా నయం చేసే చికిత్స లేకపోయినా దీని లక్షణాలను అదుపులో ఉంచడానికి అవసరమైన చికిత్స తీసుకోకపోతే... ఒక్కోసారి ప్రమాదకరంగా పరిణమించే అవకాశమున్న ఈ సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.



ఇటీవల డర్మటో మయోసైటిస్‌తో మృతి చెందిన దంగల్ ఫేమ్ సుహానీ భట్నాగర్

డర్మటో-మయోసైటిస్ అంటే?

డర్మటో మయోసైటిస్ అనే ఈ వ్యాధిలో ప్రధానంగా కండరాలు బలహీనమై, చర్మమూ ప్రభావితమవుతుంది. ఆహారాన్ని మింగలేపోవడం, శ్వాస తీసుకోలేకపోవడం, ఊపిరితిత్తులు పీచులా మారిపోయే 'ఇంటస్టిషియల్ లంగ్ డిసీజ్'కి దారితీయడం వంటి అనేక సమస్యలు ఇందులో కనిపిస్తాయి. కండరాలూ, చర్మంతో పాటు పలు కీలకమైన అవయవాలూ, వ్యవస్థలను దెబ్బతీస్తున్నందున దీన్ని కొన్ని వ్యాధుల సమాహారంలా పరిగణించే 'పాలీమయోసైటిస్' వ్యాధుల్లోనిదిగా పేర్కొంటారు. ఇందులోని మిగతా మయోసైటిస్ వ్యాధులు కాస్త మెల్లగా తమ ప్రభావాన్నీ, లక్షణాలను చూపించినప్పటికీ... 'డర్మటో–మయోసైటిస్' లక్షణాలూ చాలా వేగంగా అభివృద్ధి చెందుతూ వ్యక్తమవుతాయి. తగిన చికిత్స అందకపోతే అవి మరింత తీవ్రతరమవుతాయి.

లక్షణాలు...

ఈ వ్యాధిలో కండరాలు చాలా బలహీనంగా అనిపించడంతో పాటు ఒంటి మీద ర్యాష్ రావడం ఒక ప్రధాన లక్షణం. కొందరిలో నీరసమూ... ర్యాష్ ఒకేసారి కనిపిస్తాయి. మరికొందరిలో ఇవి వేర్వేరు సమయాలలో కనిపించవచ్చు. అంటే వారాలూ, నెలలు ఒక్కోసారి ఏళ్ల తర్వాత కూడా వ్యక్తం కావచ్చు. కండరాల బలహీనత ఎంత ఎక్కువగా ఉంటుందంటే... ● నిటారుగా కూర్చోలేకపోవడం. ● కూర్చున్నవారు కనీసం కుర్చీ / సోఫా నుంచి లేవలేకపోవడం. ● మెట్లు ఎక్కలేకపోవడం ● పక్కకు ఒరిగినవాళ్లు మళ్లీ పైకిలేవలేకపోవడం... ● ఇదే బలహీనత, నిస్సత్తువ గుండె, ఊపిరితిత్తులకూ ఆవరించడంతో శ్వాసతీసుకోవడం కష్టం కావడం, దగ్గు వంటి లక్షణాలూ కనిపిస్తాయి.

● బలహీనతతో పాటు జ్వరం, బరువు తగ్గడం, కండరాల, కీళ్ల నొప్పులు, ఒంటి మీద ర్యాష్.

నిర్ధారణ పరీక్షలు...

● కొన్ని రకాల రక్తపరీక్షలతో డర్మటో–మయోసైటిస్‌ను నిర్ధారణ చేస్తారు. కండరాలు దెబ్బతిన్నాయని సూచించే కొన్ని రకాల మజిల్ ఎంజైమ్‌ల రక్తపరీక్షలతో పాటు, ఆటో యాంటీబాడీస్ (వ్యాధి నిరోధక వ్యవస్థను దెబ్బతీసే సొంత ఇమ్యూన్ కణాల)ను కనుగొనే రక్తపరీక్షలతో దీన్ని నిర్ధారణ చేస్తారు.

● ప్రభావితమైన చర్మం నుంచి ముక్క సేకరించి చేసే 'స్కిన్ బయాప్సీ' కూడా చేస్తారు. దీనివల్ల దేహంలోని ఇన్‌ఫ్లమేషన్‌తో కండరాలు దెబ్బతిన్నాయా లేదా అని పరిశీలించే అవకాశం దొరుకుతుంది. ● కొన్ని సందర్భాల్లో ఎమ్మారై, ఛాతీ ఎక్స్–రే పరీక్షలూ నిర్ధారణకు ఉపకరిస్తాయి. ● అవసరాన్ని బట్టి ఎలక్ట్రో మయోగ్రఫీ (ఈఎమ్‌జీ) అనే పరీక్షతో కండరాలు–నరాల స్పందన ఎలా ఉందో కూడా తెలుసుకోవాల్సి రావచ్చు.

కారణాలు...

ఈ వ్యాధి ఎందుకు వస్తుందనే అంశంపై నిర్దిష్టమైన కారణాలు ఇంకా స్పష్టంగా తెలియవు. జన్యుపరమైన సమస్యలోనూ, వాతావరణం కాలుష్యం, సూర్యుడి తీక్షణమైన కాంతిలో ఎక్కువసేపు గడపడం వల్ల వస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. పర్యావరణ సమస్యలతో పాటు పొగతాగడం, కొన్ని రకాల ఔషధ దుష్ప్రభావాలూ ఇందుకు కారణం కావచ్చని అంచనా. కొన్ని రకాల వైరల్ సమస్యలతో బాధపడ్డవారిలోనూ డర్మటో–మయోసైటిస్ కనిపించడం చాలా సందర్భాల్లో కనిపించింది.

మేనేజ్‌మెంట్ - చికిత్స...

సొంత వ్యాధినిరోధక వ్యవస్థ దేహానికి ప్రతికూలంగా మారే ఆటో ఇమ్యూన్ డిసీజ్ కావడం వల్ల ఈ వ్యాధిని పూర్తిగా నయం చేసే అవకాశం లేదు. అయితే లక్షణాలను అదుపు చేస్తూ, వ్యాధి మరింత పెరగకుండా నియంత్రించే మేనేజ్‌మెంట్ పద్ధతులతో డర్మటో–మయోసైటిస్‌పై అదుపు సాధించాలి. ఇందుకు కార్టికో స్టెరాయిడ్స్‌తో పాటు ఫిజియోథెరపీ లాంటి ఫిజికల్ పద్ధతులు ఎంతగానో ఉపకరిస్తాయి.

● **కార్టికో స్టెరాయిడ్స్** : తీవ్రత ఆధారంగా వీటిని, వీటి మోతాదులను కేవలం డాక్టర్లు మాత్రమే సూచించాలి. వారి పర్యవేక్షణలోనే కార్టికో–స్టెరాయిడ్స్ వాడాల్సి ఉంటుంది. అలాగే టాపికల్ స్టెరాయిడ్స్ అని చెప్పే... పైపూత మందులూ వాడాల్సి రావచ్చు.


● **ఫిజియోథెరపీ** : బలహీనపడ్డ కండరాల్లో బలమూ, సత్తువ నింపడానికి, దెబ్బతిన్న కండరాల్లో మునుపటి శక్తి సాధించడానికి ఫిజియోథెరపీ బాగా ఉపయోగపడుతుంది. డర్మటో–మయోసైటిస్‌లో ఫిజియోథెరపీ చాలా కీలకం.

● **ఇమ్యూనో సప్రెసెంట్ ఔషధాలు** : వ్యాధి నిరోధక వ్యవస్థలో తీవ్రంగా మారి దెబ్బతీస్తున్న కణాల తీవ్రతలను అదుపు చేసే మందులైన ఇమ్యూనో సప్రెసెంట్స్‌ను చాలా సునిశితమైన రీతిలో వాడాలి.

● **ఇంట్రావీనస్ ఇమ్యూనోగ్లోబ్యులిన్ (ఐవీఐజీ)** : ఇమ్యూనో సప్రెసెంట్లతో పాటు... మన రక్తంలోని ప్లాస్మాలోనే ఉండే ఈ స్వాభావికమైన పదార్థాలను బయటనుంచి బాధితులకు ఇవ్వడం అనేది మరో ఆధునిక ప్రత్యామ్నాయ చికిత్స ప్రక్రియల్లో ఒకటి.

● **స్పీచ్ థెరపీ**: అన్ని కండరాల్లాగానే గొంతు కండరాలు బలహీనపడి మాట్లాడటం కష్టమైన వారికి స్పీచ్ థెరపీ ద్వారా మాట్లాడటానికి శిక్షణ ఇవ్వాల్సి రావచ్చు. అలాగే మింగడం కష్టమైన వారికీ ఆ దిశగా సహాయం అవసరం పడవచ్చు. ● వ్యాధి మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఎండల్లో ఎక్కువగా తిరగకపోవడమూ, బాగా ఎండలో తిరగడం తప్పనిసరి అయితే నిపుణుల సలహా మేరకు ఎస్‌పీఎఫ్ 50కి పైన ఉండేవీ, తగిన సన్–స్క్రీన్ లోషన్స్ వాడటం వంటివీ తప్పనిసరి.

ఈ మేనేజ్‌మెంట్ పద్ధతులూ, డాక్టర్ల నిశిత పర్యవేక్షణలో స్టెరాయిడ్స్‌తో పాటు ఇతర మందులూ తీసుకుంటూ ఉన్నట్లయితే తొలుత లక్షణాలు తగ్గి, పరిస్థితులు చాలావరకు నార్మల్ అవుతాయి. ఆ పైన వ్యాధిని అదుపులో ఉంచుకుంటూ దాదాపుగా సాధారణ జీవితాన్ని జీవించే అవకాశాలు కొంతవరకు బాగానే ఉంటాయి. ప్రత్యేకంగా నివారణ అంటూ లేకపోయినా... ఆరోగ్యకరమైన పరిసరాల్లో ఉండటం, పొగతాగడం పూర్తిగా మానేయడం చాలా మంచిది. పైగా ఈ వ్యాధి గొంతును, ఊపిరితిత్తులు, గుండెను ప్రభావితం చేసేదైనందున పొగతాగడం మానేయడం మరింత ఎక్కువ అవసరం.



డాక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్,
సీనియర్ కన్సల్టెంట్
రుమటాలజిస్ట్

● హైపర్‌ట్రైగ్లిజరైడెమియా

ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గించుకోవాల్సిందే!... ఎందుకంటే?

రక్తంలో కొలెస్ట్రాల్ వంటి మరో రకం కొవ్వులే ఈ ట్రైగ్లిజరైడ్స్. రక్తంలో ఈ ట్రైగ్లిజరైడ్స్ మోతాదులు ఉండాల్సిన దానికంటే పెరిగే కండిషన్ 'హైపర్ ట్రైగ్లిజరైడెమియా' అంటారు. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నందున 'హైపర్ ట్రైగ్లిజరైడెమియా' ఉన్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అవసరమైతే మందులు వాడుతూ, వాటిని నియంత్రణలో ఉంచుకోవడం అవసరం.



ట్రైగ్లిజరైడ్స్ అనేవి ఆహారంలో కొవ్వులు ఎక్కువగా తీసుకోవడంతో పాటు... కాలేయంలోంచి కూడా ఉత్పత్తి అవుతాయి. వీటి మోతాదులు పెరగడం ప్రధానంగా గుండెజబ్బుల ముప్పు తెచ్చిపెట్టవచ్చు. అందుకే రక్తపరీక్షల్లో ట్రైగ్లిజరైడ్స్ కొవ్వులు ఎక్కువగా ఉన్నట్లు తేలితే వాటిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.

ముప్పును పెంచే అంశాలివి...

డయాబెటిస్, ప్యాంక్రియాటైటిస్, కిడ్నీ జబ్బులు, హైపోథైరాయిడిజమ్ వంటి సమస్యలు ఉన్నవారిలో ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉండటం మరింత ముప్పు తెచ్చిపెట్టే అంశంగా మారుతుంది.

లక్షణాలు...

● **జీర్ణవ్యవస్థకు సంబంధించి**: వికారం, కొన్నిసార్లు వాంతులు, కొన్ని సందర్భాల్లో కడుపు మధ్యభాగంలో నొప్పి.

● **శ్వాస వ్యవస్థలో** : అతి కష్టమ్మీద శ్వాస తీసుకోవడం.

● **చర్మం మీద** : పసుపుపచ్చ రంగులో ఉబ్బెత్తుగా కొవ్వు పేరుకున్నట్లుగా కనిపించే ప్యాచ్‌లు (గ్జాంథోమాస్). ఈ ప్యాచ్‌లు ఛాతీ, వీపు, పిరుదుల మీద కనిపించవచ్చు.

● **కళ్ల దగ్గర**: కనురెప్పల చివర్లలో, కంటికింద ఉబ్బెత్తుగా కనిపించే సంచుల్లాంటివి.

● **నరాలకు సంబంధించి**: గుండెకు ముప్పు తెచ్చే ఈ ట్రైగ్లిజరైడ్స్ కొన్నిసార్లు మతిమరపు, డిప్రెషన్‌లకూ దారితీయవచ్చు.

నిర్ధారణ.. సాధారణ రక్తపరీక్షల్లో కొవ్వుల మోతాదు తెలుసుకునే లిపిడ్ ఎనాలిసిస్. అవసరాన్ని బట్టి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, టీఎస్‌హెచ్ అనే థైరాయిడ్ పరీక్ష, మూత్రపరీక్ష, కాలేయ పరీక్షలూ నిర్వహిస్తారు.

ట్రైగ్లిజరైడ్స్ తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

రక్తంలో ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉన్నప్పుడు కొన్ని ఆహార నియమాలు పాటించడం ద్వారా వాటిని తగ్గించుకోవాల్సి ఉంటుంది. ఇందుకు జీవనశైలిలో మార్పులు తప్పనిసరి. ● బరువు తగ్గాలి. ఇందుకు ఆహారంలో మార్పులు చేసుకోవాలి. ● పొట్టుతీయని ధాన్యాలు (అంటే... దంపుడు బియ్యం, పొట్టుతీయని రాగులు, గోధుమలు), పొట్టుతీయని పప్పుధాన్యాలు, మొలకెత్తిన గింజలు తీసుకోవాలి. ● కొవ్వులు (శాచ్యురేటెడ్ ఫ్యాట్, కొలెస్ట్రాల్) తక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. తాజా పండ్లు, డ్రైఫ్రూట్స్‌లో పీచు ఎక్కువగా ఉండటం వల్ల అవి ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గించడంలో బాగా ఉపయోగపడతాయి. ● మాంసాహారం తీసుకోవాలనుకునేవారు వారంలో మూడు సార్లు చేపలు తీసుకోవచ్చు. అది కూడా కేవలం ఉడికించి వండినవీ, గ్రిల్డ్ ఫిష్ మాత్రమే తీసుకోవాలి. డీప్ ఫ్రై చేసినవి తీసుకోవడం సరి కాదు. ● కొవ్వుల మోతాదు ఎక్కువగా ఉండే మాంసాహారం (రొయ్యలు, చికెన్ స్కిన్), వేపుళ్లు, నెయ్యి, నేతితో చేసిన స్వీట్స్, బేకరీ ఐటమ్స్‌కు దూరంగా ఉండాలి. ● స్మోకింగ్, ఆల్కహాల్ పూర్తిగా మానేయాలి. ● రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ/వాకింగ్ వంటి వ్యాయామాలు చేయాలి.

మందులు... ట్రైగ్లిజరైడెమియా తీవ్రత ఎక్కువగా ఉన్నవారు డాక్టర్లు సూచించిన మీదట కొన్ని మందులు వాడాల్సి రావచ్చు. దీని తీవ్రత చాలా ఎక్కువగా ఉన్నవారిలో అరుదుగా కొందరిలో 'ప్లాస్మాఫెరిసిస్' అనే ప్రక్రియ అవసరం పడవచ్చు.



డాక్టర్ ప్రవీణ్ కుమార్ కులకర్ణి,
సీనియర్ కన్సల్టెంట్
ఇంటర్నల్ మెడిసిన్
స్పెషలిస్ట్

మెడి టిప్

వెన్ను / నడుము నొప్పా...?

బైక్ ఎర్గానమిక్స్ లోపాల వల్ల కావచ్చు!

వెన్ను నొప్పి, నడుము నొప్పి కనిపించడానికి అనేక కారణాలున్నప్పటికీ... కొన్నిసార్లు బైక్ మీద కూర్చునే విధానంలో తేడాల వల్ల కూడా నొప్పి రావచ్చు. అప్పుడు డ్రైవింగ్‌పరంగా తప్పిదాలు ఏమైనా ఉన్నాయేమోనని ఒకసారి పరీక్షించుకుని, సరిదిద్దుకోవాల్సిన అంశాలివి...

● బైక్‌పై కూర్చున్నప్పుడు వీపు నిటారుగా ఉండి, వెన్ను ఒంగిపోకుండా జాగ్రత్త పడాలి. అయితే కొన్ని స్పోర్ట్స్ బైక్‌లలో సీట్లు మరీ ఏటవాలుగా ఉండి, కూర్చొనే భంగిమ కూడా వాలుగా ఉండి, బాగా ముందుకు వాలినట్లుగా కూర్చోవాల్సి వస్తుంది. ఇలా రూపొందించిన ఫ్యాషన్ బైక్స్ వల్ల వెన్ను నిటారుగా లేక వెన్ను / నడుము నొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ. ● బైక్‌లపై ప్రయాణం చేసేవారు వీపున బ్యాక్‌ప్యాక్ లేదా ల్యాప్‌టాప్ బ్యాగ్స్ పెట్టుకొని వెళ్తుండటం మామూలే. ఈ బ్యాగు బరువు నడుంపైనా భారం పడటం వల్ల కూడా నొప్పి రావచ్చు. అందువల్ల బ్యాగు భారం వీపు మీద పడకుండా, ఆ బరువు సీటు మీద పడేలా, బ్యాగ్ సీట్ మీద ఆనేలా అమర్చుకోవాలి. ● తాము కూడా నిటారుగా, సౌకర్యవంతంగా కూర్చుంటున్నారా లేదా అన్నది చూసుకోవాలి. సిట్టింగ్ పోశ్చర్‌లో లోపాలుంటే సరిదిద్దుకోవాలి.

ఈ జాగ్రత్తల తర్వాత కూడా వెన్ను, నడుము నొప్పి వస్తుంటే ఒకసారి డాక్టర్‌ను సంప్రదించాలి.